నానోపవనశోభాఢ్యా దివ్యవాపీభిరావృతా,
గృహైర్విచిత్రశోభాఢ్యైర్మణిస్తంభమయైః శుభైః. 19

పశ్చిమద్వారమాసాద్య గజవాహాః సహస్రశః,
ఉత్తరే ద్వారి తిష్ఠంతి సాశ్వవాహాః సపత్తయః. 20

తిష్ఠంత్యర్బుదసంఖ్యాతాః ప్రాచ్యామపి తథైవ చ,
రక్షిణో రాక్షసా వీరా ద్వారం దక్షిణమాశ్రితాః. 21

మధ్యకక్షేఽప్యసంఖ్యాతా గజాశ్వరథపత్తయః,
రక్షయంతి సదా లంకాం నానాస్త్రకుశలాః ప్రభో. 22

సంక్రమైర్వివిధైర్లంకా శతఘ్నీభిశ్చ సంయుతా,
ఏవం స్థితేఽపి దేవేశ శృణు మే తత్ర చేష్టితమ్. 23

దశాననబలౌఘస్య చతుర్థాంశో మయా హతః,
దగ్ధ్వా లంకాం పురీం స్వర్ణప్రాసాదో ధర్షితో మయా. 24

శతఘ్న్యః సంక్రమాశ్చైవ నాశితా మే రఘూత్తమ,
దేవ త్వద్దర్శనాదేవ లంకా భస్మీకృతా భవేత్. 25

ప్రస్థానం కురు దేవేశ గచ్ఛామో లవణాంబుధేః,
తీరం సహ మహావీరైర్వానరౌఘైః సమంతతః. 26

శ్రుత్వా హనూమతో వాక్యమువాచ రఘునందనః,
సుగ్రీవ! సైనికాన్సర్వాన్ప్రస్థానాయాభినోదయ. 27

ఇదానీమేవ విజయో ముహూర్తః పరివర్తతే,
అస్మిన్ముహూర్తే గత్వాహం లంకాం రాక్షససంకులామ్. 28

సప్రాకారాం సుదుర్ధర్షాం నాశయామి సరావణామ్,
ఆనేష్యామి చ సీతాం మే దక్షిణాక్షి స్ఫురత్యథః. 29

ఉపవనములు అందగించును. దివ్యములగు దిగుడు బావులు బహుళము. విచిత్ర శోభాభాసమానమగు మణిమయ స్తంభములతో శుభంకరమగు గృహములున్నవి (19). పశ్చిమద్వారమున వేలాది గజ దళములు చేరి యుండగా, ఉత్తరద్వారమున పదాతి దళములతో కూడిన అశ్వదళము నిలిచియుండును (20). అట్టివారే అర్బుద సంఖ్యలో తూర్పుదిక్కునకూడ ఉన్నారు. అంతే సంఖ్యలో దక్షిణ ద్వారము నాశ్రయించి వీరులగు రాక్షసులు రక్షణలో నున్నారు (21). మధ్య ఆవరణలో కూడ అసంఖ్యాకము లైన గజ, అశ్వ, రథ పదాతి దళములున్నవి. ప్రభూ! లంకానగరమును నానాస్త్ర కుశలురు ఎల్లవేళల రక్షించెదరు (22). వివిధములగు సారంగమార్గములు, శతఘ్నులు, లంక అంతట యున్నవి. ఈ విధముగా లంకానగర నిర్మాణమున్నను, నేను అక్కడ చేసినపని వినుము (23).

"రావణుని మూలబలములో నాల్గవవంతు నాచే హతమైనది. లంకాపురి దగ్ధమైనది. స్వర్ణప్రాసాదము ధ్వంసము చేసితిని (24). రఘూత్తమా! శతఘ్నులు, సారంగమార్గములు నాచే నాశనమైనవి. దేవా! నీ దర్శనమైన చాలును లంక భస్మీపటలమగును (25). దేవేశ! బయలుదేరుము! లవణ సముద్రతీరము వెంటనే ఈ వానర వీరవరులతో కలిపి చేరుదము" (26).

హనుమ చెప్పిన మాటలు విని రఘునందనుడు "సుగ్రీవా! సైనికులకు అందరకు బయలుదేరుటకు ఇపుడే ఆజ్ఞనిమ్ము. 'విజయ' ముహూర్తము ఇపుడు నడచు చున్నది. ఈ ముహూర్తమందే లంకకు బయలుదేరి వెళ్లి రాక్షసులతో నిండిన లంకను, దుర్జయమైన దానిని, ప్రాకారములు కలదానిని, రావణ సహితముగా నాశము చేయుదును. సీతను కూడ తిరిగి తీసికొని వత్తును. నా దక్షిణ నేత్రము క్రింది భాగము అదరుచున్నది (27-29).

ప్రయాతు వాహినీ సర్వా వానరాణాం తరస్వినామ్,
రక్షంతు యూథపాః సేనామగ్రే పృష్ఠే చ పార్శ్వయోః. 30

హనూమంతమథారుహ్య గచ్ఛామ్యగ్రేఽంగదం తథా,
ఆరుహ్య లక్ష్మణో యాతు సుగ్రీవ త్వం మయా సహ. 31

గజో గవాక్షో గవయో మైందో ద్వివిద ఏవ చ,
నలో నీలః సుషేణశ్చ జాంబవాంశ్చ తథాపరే. 32

సర్వే గచ్ఛంతు సర్వత్ర సేనాయాః శత్రుఘాతినః,
ఇత్యాజ్ఞాప్య హరీన్ రామః ప్రతస్థే సహలక్ష్మణః. 33

సుగ్రీవసహితో హర్షాత్ సేనామధ్యగతో విభుః,
వారణేంద్రనిభాః సర్వే వానరాః కామరూపిణః. 34

క్ష్వేలంతః పరిగర్జంతో జగ్ముస్తే దక్షిణాం దిశమ్,
భక్షయంతో యయుః సర్వే ఫలాని చ మధూని చ. 35

బ్రువంతో రాఘవస్యాగ్రే హనిష్యామోఽద్య రావణమ్,
ఏవం తే వానరశ్రేష్ఠా గచ్ఛంత్యతులవిక్రమాః. 36

హరిభ్యాముహ్యమానౌ తౌ శుశుభాతే రఘూత్తమౌ,
నక్షత్రైః సేవితౌ యద్వచ్చంద్రసూర్యావివాంబరే. 37

ఆవృత్య పృథివీం కృత్స్నాం జగామ మహతీ చమూః,
ప్రస్ఫోటయంతః పుచ్ఛాగ్రానుద్వహంతశ్చ పాదపాన్. 38

శైలానారోహయంతశ్చ జగ్ముర్మారుతవేగతః,
అసంఖ్యాతాశ్చ సర్వత్ర వానరాః పరిపూరితాః. 39

హృష్టాస్తే జగ్మురత్యర్థం రామేణ పరిపాలితాః,
గతా చమూర్దివారాత్రం క్వచిన్నాసజ్జత క్షణమ్. 40

బలశాలురగు వానరవీరవాహిని ప్రయాణమునకు ముందుకు సాగుగాక! చమూపతులు ముందు వెనుకల, ఇరుప్రక్కల రక్షణ కలుగచేయుదురు గాక! నేను హనుమంతు నధిరోహించి ముందుగా, అంగదుని అధిరోహించి లక్ష్మణుడు, సుగ్రీవా! నీవు నాతో నడువసాగెదము. (30–31). గజ, గవాక్ష, గవయ, మైంద, ద్వివిధ నల, నీల, సుషేణ, జాంబవదాది వీరులు మిగిలినవారు శత్రువుల వధించగల అందరూ సేనలతో నడతురు గాక!''. ఇట్లు వానరులను రాముడు ఆజ్ఞాపించి లక్ష్మణునితో సంతోషము నిండి, సుగ్రీవసహితుడై ఆ ప్రభువు సేనామధ్యమున నుండి బయలుదేరెను. అందరు వానరులు ఏనుగులవంటివారు, కామరూపులు, పెనుబొబ్బలతో, గర్జనలతో, ఫలములు మధువులు భక్షించుచు దక్షిణదిశగా వెడలిరి (32–35).

''రావణుని ఇపుడే సంహరించెదము'' అని రాఘవునిముందు ప్రగల్భములు పలుకుచు, నిరవక్ర విక్రములు వానరశ్రేష్ఠులు ముందుకు సాగిరి (36). వానరవీరులమధ్య వానరులచే గొనిపోబడుచున్న రఘుకుల శ్రేష్ఠులిద్దరు, నక్షత్రములు నిండిన అంబరమున వెలుగు సూర్యచంద్రులవలె శోభించిరి (37). అపారమగు సేనావాహిని నేల యీనినట్లే నడిచినది. వాలముల నేల తాడించుచు, పాదపముల పెకలించి వైచుచు, కొండల నధిగమించుచు, వాయువేగముతో పోయిరి. ఎట గాంచినను అసంఖ్యాకులగు వానరులు, అత్యంత సంతసము నిండి, రామునిచే సంపూర్ణముగా రక్షింపబడియుండగా సేనా సమూహము రాత్రింబవళ్లు నడిచినది. క్షణకాలమైనను విశ్రాంతి తీసికొనలేదు (38–40). మలయసహ్య పర్వత

కాననాని విచిత్రాణి పశ్యన్మలయసహ్యయోః,
తే సహ్యం సమతిక్రమ్య మలయం చ తథా గిరిమ్. 41

ఆయయుశ్చానుపూర్వేణ సముద్రం భీమనిస్స్వనమ్,
అవతీర్య హనూమంతం రామః సుగ్రీవసంయుతః. 42

సలిలాభ్యాశమాసాద్య రామో వచనమబ్రవీత్,
ఆగతాః స్మో వయం సర్వే సముద్రం మకరాలయమ్.43

ఇతో గంతుమశక్యం నో నిరుపాయేన వానరాః,
అత్ర సేనానివేశోఽస్తు మంత్రయామోఽస్య తారణే.
44

శ్రుత్వా రామస్య వచనం సుగ్రీవః సాగరాంతికే,
సేనాం న్యవేశయత్ క్షిప్రం రక్షితాం కపికుంజరైః. 45

తే పశ్యంతో విషేదుస్తం సాగరం భీమదర్శనమ్,
మహోన్నతతరంగాఢ్యం భీమనక్రభయంకరమ్. 46

అగాధం గగనాకారం సాగరం వీక్ష్య దుఃఖితాః,
తరిష్యామః కథం ఘోరం సాగరం వరుణాలయమ్. 47

హంతవ్యోఽస్మాభిరద్యైవ రావణో రాక్షసాధమః,
ఇతి చింతాకులాః సర్వే రామపార్శ్వే వ్యవస్థితాః. 48

రామః సీతామనుస్మృత్య దుఃఖేన మహతావృతః,
విలప్య జానకీం సీతాం బహుధా కార్యమానుషః. 49

అద్వితీయశ్చిదాత్మైకః పరమాత్మా సనాతనః,
యస్తు జానాతి రామస్య స్వరూపం తత్త్వతో జనః. 50

తం న స్పృశతి దుఃఖాది కిముతానందమవ్యయమ్,
దుఃఖహర్షభయక్రోధలోభమోహమదాదయః. 51

సానువుల చిత్రాతిచిత్రములగు వనములు చూచుచు, వారు సహ్యమును, తదుపరి మలయమును అధిగమించి (41), క్రమముగా భయంకరముగా ఘోషించుచున్న సముద్రమును చేరిరి. హనుమ భుజముల నుండి క్రిందికి దిగి, రాముడు సుగ్రీవ సహితుడై సముద్రజలము సమీపించి ఈ మాట చెప్పెను - ''మనమందరము మొసళ్లకు నిలయమగు సముద్రమును చేరుకొంటిమి. ఉపాయము (సాధనము) ఏదియులేక వానరులు సముద్రము దాటలేరు. ఇట సేనా శిబిరములు ఉండుగాక! సముద్ర తరణమును గురించి ఆలోచించెదము (42-44). రాముని మాట విని సుగ్రీవుడు సాగరసమీపమున సేనలను విడియునట్లు చేసెను. వెంటనే వారికి వానరవీరులు రక్షణగా ఏర్పడిరి (45). ఉత్తుంగ తరంగములతో, క్రూరమగు మొసళ్లచే, భయంకరమై భీతి గొలుపు రీతిలోనున్న సాగరమును చూచుచు, చూచుచు విషాదము పొందిరి (46). ''లోతు తెలియనిది, ఆకాశము వలె అవధిలేనిది అయిన ఆ సముద్రమును చూచి దుఃఖితులై ఘోరమగు జలరాశి అయిన సాగరమును ఎటుల దాట గలము? ఆ రావణుడు ఇప్పటికిపుడే చంపబడ తగినవాడు'' అని చింతించుచు అందరును రామునిదగ్గరే చింతాక్రాంతులై నిలిచిరి (47-48). (దేవ) కార్యవశమున మానవుడైన రామ చంద్రుడు సీతను తలచితలచి, గొప్పదుఃఖముచే ఆవరించ బడి, జనకనందినియగు సీత గురించి విలపించెను (49).

అద్వితీయుడు, చిత్స్వరూపుడు, సజాతీయ, విజాతీయ స్వగతభేద రహితుడు, పరమాత్మ సనాతనుడగు రాముని స్వరూపమును తత్త్వపూర్వకముగా తెలిసికొన్న జనుని దుఃఖాదులు స్పృశించనే స్పృశించవు. మరి అట్టియెడ దుఃఖ, హర్ష, భయ, క్రోధ, లోభ, మోహ మదాదులనబడు అజ్ఞాన లక్షణములు ఆనందరూపుడు, అవ్యయుడు అగు

అజ్ఞానలింగాన్యేతాని కుతః సంతి చిదాత్మని.
దేహాభిమానినో దుఃఖం న దేహస్య చిదాత్మనః. 52

చిత్స్వరూపుని యందెట్లుండును? దేహమును గూర్చిన దుఃఖము దేహాభిమానికే గాని, చేతన ఆత్మకు కాదు (50-52). సంప్రసాదము - స్థితప్రజ్ఞావస్థలో ద్వైత ప్రపంచము పూర్తిగా అభావమగుటచేత ఏకైక సుఖస్వరూప మగు బ్రహ్మానుభవమే మిగిలియుండును. అపుడు శుద్ధ చేతన ఆత్మయందు బుద్ధ్యాది త్రిగుణాత్మకమగు మాయా కార్యములు ఉండనే ఉండవు. కావున అచట దుఃఖమునకు తావే లేదు. ఏలయన సుఖదుఃఖాది ద్వంద్వములన్నియు జడాత్మక బుద్ధి ధర్మములే కదా! ఇది నిస్సంశయము (53).

సంప్రసాదే ద్వయాభావాత్సుఖమాత్రం హి దృశ్యతే.
బుద్ధ్యాద్యభావాత్సంశుద్ధే దుఃఖం తత్ర న దృశ్యతే.
అతో దుఃఖాదికం సర్వం బుద్ధేరేవ న సంశయః. 53

రాముడు సాక్షాత్తుగా పరమాత్మ, సనాతన పురుషుడు, నిత్యప్రకాశయుతుడు, నిత్యసుఖ స్వరూపుడు, చేష్టారహితుడు. అట్లయినను అజ్ఞానులగువారికి మాయాగుణసంగతుడై సుఖదుఃఖములను పొందువానివలె గోచరించును (54).

రామః పరాత్మా పురుషః పురాణో
నిత్యోదితో నిత్యసుఖో నిరీహః.
తథాపి మాయాగుణసంగతోఽసౌ
సుఖీవ దుఃఖీవ విభావ్యతేఽబుధైః. 54

ఇది శ్రీమదధ్యాత్మరామాయణాంతర్గత ఉమామహేశ్వరసంవాదములో యుద్ధకాండ ప్రథమ సర్గము ||1||

---- ★★★★ ----

ఓం

# ద్వితీయ సర్గము

## విభీషణ నిష్కాసనము

శ్రీమహాదేవ ఉవాచ

లంకాయాం రావణో దృష్ట్వా కృతం కర్మ హనూమతా,
దుష్కరం దైవతైర్వాపి హ్రియా కించిదవాఙ్ముఖః. 1

ఆహూయమంత్రిణః సర్వానిదం వచనమబ్రవీత్,
హనూమతా కృతం కర్మ భవద్భిర్దృష్టమేవ తత్. 2

ప్రవిశ్య లంకాం దుర్ధర్షాం దృష్ట్వా సీతాం దురాసదామ్,
హత్వా చ రాక్షసాన్వీరానక్షం మందోదరీసుతమ్. 3

దగ్ధ్వా లంకామశేషేణ లంఘయిత్వా చ సాగరమ్,
యుష్మాన్సర్వానతిక్రమ్య స్వస్థోఽగాత్పునరేవ సః. 4

కిం కర్తవ్యమితోఽస్మాభిర్యూయం మంత్రవిశారదాః,
మంత్రయధ్వం ప్రయత్నేన యత్కృతం మే హితం భవేత్. 5

రావణస్య వచః శ్రుత్వా
రాక్షసాస్తమథాబ్రువన్,
దేవ శంకా కుతో రామా
త్తవ లోకజితో రణే. 6

ఇంద్రస్తు బద్ధ్వా నిక్షిప్తః పుత్రేణ తవ పత్తనే,
జిత్వా కుబేరమానీయ పుష్పకం భుజ్యతే త్వయా. 7

యమో జితః కాలదండాద్భయం నాభూత్తవ ప్రభో,
వరుణో హుంకృతేనైవ జితః సర్వేఽపి రాక్షసాః. 8

మయో మహాసురో భీత్యా కన్యాం దత్త్వా స్వయం తవ,
త్వద్వశే వర్తతేఽద్యాపి కిముతాన్యే మహాసురాః. 9

హనూమద్ధర్షణం యత్తు తదవజ్ఞాకృతం చ నః,
వానరోఽయం కిమస్మాకమస్మిన్పౌరుషదర్శనే. 10

శ్రీ మహాదేవుడిట్లు పలికెను - "ఓ పార్వతీ! లంకలో దేవతలకుకూడా చేయరానిదైన పని (ఒకే ఒక్క) హనుమంతునితో చేయబడుట చూచి, రావణుడు సిగ్గుపడి, కొంచెము తలవంచికొని, తన మంత్రులందరిని రావించి, ఈ మాట పలికెను - "హనుమచే చేయబడిన కార్యము మీ అందరిచేతను చూడబడినదే కదా! దుర్ధర్షమైన లంకలో చొరబారి, పరులు చేర నశక్యమగు సీతను చూచి, వీరులగు రాక్షసులను మండోదరి ప్రియపుత్రుడు అక్షుని వధించి (1-3), లంకను దగ్ధము చేసి, సాగరము లంఘించి, మిమ్ముల నందర అతిక్రమించి, మరల అత్యంత సులభముగా సుఖముగా వెడలిపోయినాడు (4). ప్రయత్నపూర్వకముగా ఏది చేసిన నాకు హితము కలుగునో అట్టి కర్తవ్యము మనకు ఏమి ఉండునని, మంత్రవిశారదులగు మీరందరు మంత్రాంగము చేయుదురు గాక!" (5).

రావణుని మాట విని, రాక్షసులు అతని కిట్లు చెప్పిరి - "లోకములన్నియు రణములో జయించిన మీకు దేవా! రాముని గురించి భయమెందులకు? నీ పుత్రునిచే ఇంద్రుడు బంధింపబడి, పట్టణమున నెట్టబడినాడు. ఆట కుబేరుని జయించి తెచ్చుకొన్న పుష్పకము నీ చేతనే కదా అనుభవింపబడుచున్నది (7). యముడు జయింప బడినాడు! ప్రభూ! ఇంక కాలదండ భయము లేనేలేదు. వరుణుడు, మరి ఇతరులగు సర్వరాక్షసులు హుంకారము చేతనే జయింపబడిరి (8). మహాసురుడు మయుడు భీతితో తన కుమార్తెను స్వయముగా సమర్పించి ఇప్పటికిని నీ వశవర్తుడై యున్నాడనగా ఇతర మహాసురుల సంగతి అడుగనేల (9). హనుమంతునిచే జరిగిన అవమాన మంతయు కేవలము మా ఉపేక్ష వలననే చేయబడినది. వీడు వానరుడు! వీనియందు మా పౌరుష ప్రదర్శనమేల యని మేము మిన్నకుంటిమి. అంతియే! మేము అజాగ్రత్తగా

ఇత్యుపేక్షితమస్మాభిః ధర్షణం తేన కిం భవేత్.
వయం ప్రమత్తాః కిం తేన వంచితాః స్మో హనూమతా. 11

జానీమో యది తం సర్వే కథం జీవన్ గమిష్యతి.
అజ్ఞాపయ జగత్కృత్స్నమవానరమమానుషమ్. 12

కృత్వాయాస్యామహే సర్వే ప్రత్యేకం వా నియోజయ.
కుంభకర్ణస్తదా ప్రాహ రావణం రాక్షసేశ్వరమ్. 13

ఆరబ్ధం యత్త్వయా కర్మ స్వాత్మనాశాయ కేవలమ్.
న దృష్టోఽసి తదా భాగ్యా త్త్వం రామేణ మహాత్మనా. 14

యది పశ్యతి రామస్త్వాం జీవన్నాయాసి రావణ.
రామో న మానుషో దేవః సాక్షాన్నారాయణోఽవ్యయః.
15

సీతా భగవతీ లక్ష్మీ రామపత్నీ యశస్వినీ.
రాక్షసానాం వినాశాయ త్వయాఽఽనీతా సుమధ్యమా.
16

విషపిండమివాగీర్య మహామీనో యథా తథా.
ఆనీతా జానకీ పశ్చాత్త్వయా కిం వా భవిష్యతి. 17

యద్యప్యనుచితం కర్మ త్వయా కృతమజానతా.
సర్వం సమం కరిష్యామి స్వస్థచిత్తో భవ ప్రభో. 18

కుంభకర్ణవచః శ్రుత్వా వాక్యమింద్రజిదబ్రవీత్.
దేహి దేవ మమానుజ్ఞాం హత్వా రామం సలక్ష్మణమ్.
సుగ్రీవం వానరాంశ్చైవ పునర్యాస్యామి తేఽన్తికమ్.
19

తత్రాగతో భాగవతప్రధానో
విభీషణో బుద్ధిమతాం వరిష్ఠః.
శ్రీరామపాదద్వయ ఏకతానః
ప్రణమ్య దేవారిముపోపవిష్టః. 20

విలోక్య కుంభశ్రవణాదిదైత్యాన్
మత్తప్రమత్తానతివిస్మయేన.
విలోక్య కామాతురమప్రమత్తో
దశాననం ప్రాహ విశుద్ధబుద్ధిః. 21

న కుంభకర్ణేంద్రజితౌ చ రాజం-
స్తథా మహాపార్శ్వమహోదరౌ తౌ.
నికుంభకుంభౌ చ తథాతికాయః
స్థాతుం న శక్తా యుధి రాఘవస్య. 22

నుండుటచే హనుమంతుడు మమ్ముల వంచించినాడు. అంతియేకాని, ఈ పరాభవమువలన జరిగినదేమి? (10-11). వాని సంగతి మాకు (ముందే) తెలిసియుండిన ప్రాణములతో ఎటుల పోయెడివాడు! అజ్ఞాపించుము. సకలజగత్తును వానర, నరశూన్యము చేసివైచి మరలి వత్తుము. అందరను గాని, ప్రత్యేకముగా కొందరినిగాని నియోగింపుము''. కుంభకర్ణుడు రాక్షసేశ్వరుడగు రావణునికిట్లు చెప్పెను (12-13) - ''అన్నా! నీ చేత జరిగిన ఈ కర్మాచరణము కేవలము నీ నాశనముకొరకే సుమా! నీ అదృష్టమేమనగా మహాత్ముడగు రాముని కంట నీవు పడకుండుట. రావణా! రాముడే నిన్ను చూచి యుండిన నీవు ప్రాణములతో తిరిగివచ్చి యుండెడివాడవు కావు. రాముడు మానవుడు కాడు. సాక్షాత్తుగ దేవుడు, అవ్యయుడగు నారాయణుడు (14-15). సీత భగవతి యగు లక్ష్మి. యశస్వినియగు రామపత్ని. సౌందర్యరాశి యగు నామె సకల రాక్షసకుల నిర్మూలనకై నీచేత గొనిరాబడినది (16). పెను సొరచేప విషపిండము మ్రింగి, ఏ దశను పొందునో (పరితపించి ఎట్లు మరణించునో) అటులే నీచేత జానకి తీసికొనిరాబడినందున యిక వేరే ఏమి జరగగలదు? (17) ప్రభూ! తెలియనితనము చేత ఏ అనుచితకార్యము నీచేత యింతకుముందు చేయబడినదో, దానినంతయు నేను చక్కబరతును. స్వస్థచిత్తుడవగుము'' (18). కుంభకర్ణుని మాటలు విని ఇంద్రజిత్తు ఇట్లనెను - ''దేవా! నాకు అనతి నీయుము. రాముని లక్ష్మణునితో, సుగ్రీవుని వానరులందరితో హతమార్చి తిరిగి నీ సన్నిధికి వచ్చెదను'' (19).

అంతట అక్కడికి భాగవతప్రధానుడు, బుద్ధిమంతులలో శ్రేష్ఠుడు శ్రీరామపాదద్వయ ఏకాంత భక్తుడగు విభీషణుడు వచ్చెను. సభలోనున్న దేవశత్రువగు రావణునికి నమస్కరించి (20). మదోన్మత్తులై యున్న కుంభకర్ణాది దైత్యవీరులను చూచి, కామాతురుడగు దశాననుని చూచి, నిర్మలబుద్ధి కలవాడు కనుక అప్రమత్తుడై ఇట్లు పలికెను (21).

''ఆహవరంగమున రాఘవుని ముందు మోహరించుటకు, రాజా! కుంభకర్ణ ఇంద్రజిత్తులు గాని, మహాపార్శ్వ మహోదరులు కాని, నికుంభ కుంభులు గాని, అతికాయుడు కాని ఎవరికి శక్యము కాదు (22).

సీతాభిధానేన మహాగ్రహేణ
 గ్రస్తోఽసి రాజన్ న చ తే విమోక్షః.
తామేవ సత్కృత్య మహాధనేన
 దత్త్వాభిరామాయ సుఖీ భవ త్వమ్. 23

యావన్న రామస్య శితాః శిలీముఖా
 లంకామభివ్యాప్య శిరాంసి రక్షసామ్.
ఛిన్దంతి తావద్రఘునాయకస్య భో-
 స్తాం జానకీం త్వం ప్రతిదాతుమర్హసి. 24

యావన్నగాభాః కపయో మహాబలా
 హరీంద్రతుల్యా నఖదంష్ట్రయోధినః.
లంకాం సమాక్రమ్య వినాశయంతి తే
 తావద్ద్రుతం దేహి రఘూత్తమాయ తామ్. 25

జీవన్న రామేణ విమోక్ష్యసే త్వం
 గుప్తః సురేంద్రైరపి శంకరేణ.

న దేవరాజాంకగతో న మృత్యోః
 పాతాలలోకానపి సంప్రవిష్టః. 26

శుభం హితం పవిత్రం చ విభీషణవచః ఖలః.
ప్రతిజగ్రాహ నైవాసౌ మ్రియమాణ ఇవౌషధమ్. 27

కాలేన నోదితో దైత్యో విభీషణమథాబ్రవీత్.
మద్దత్తభోగైః పుష్టాంగో మత్సమీపే వసన్నపి. 28

ప్రతీపమాచరత్యేష మమైవ హితకారిణః.
మిత్రభావేన శత్రుర్మే జాతో నాస్త్యత్ర సంశయః. 29

అనార్యేణ కృతఘ్నేన సంగతిర్మే న యుజ్యతే.
వినాశమభికాంక్షంతి జ్ఞాతీనాం జ్ఞాతయః సదా. 30

యోఽన్యస్త్వేవంవిధం బ్రూయాద్వాక్యమేకం నిశాచరః.

హన్మి తస్మిన్ క్షణే ఏవ ధిక్ త్వాం రక్షఃకులాధమమ్. 31

రావణేనైవముక్తస్సన్ పరుషం స విభీషణః.
ఉత్పపాత సభామధ్యాద్గదాపాణిర్మహాబలః. 32

చతుర్భిర్మంత్రిభిః సార్ధం గగనస్థోఽబ్రవీద్వచః.
క్రోధేన మహతావిష్టో రావణం దశకంధరమ్.
వ్యా వినాశముపైహి త్వం ప్రియవాదిన మేవ మామ్. 33

రాజా! సీతాభిధానయగు మకరము చేత నీవు పట్టుబడితివి. ఇక మోక్షము నీకు లేదు. గొప్ప ధనరాశులతో సత్కరించి, అభిరాముడగు రామునకు యిచ్చివేసి నీవు సుఖముగా నుండుము (23).

"స్వామీ! రాముని వాడియగు శరములు లంక యందు వ్యాపించి, రక్కసుల శిరసుల త్రెంచక ముందుగానే, అట్టి రఘునాయక శిరోమణికి నీవే జానకిని అర్పించతగును (24).

"మహాబలులు, సింహేంద్రపరాక్రములు, నఖములు దంతములు ఆయుధములుగా కలవారు, కపివీరులు లంకను ముట్టడించి ముట్టగింపక ముందుగానే, వేగముగా రఘూత్తమునికి సీతను సమర్పించుము (25). అట్లు చేయనిచో అన్నా! దేవాధిపుడగు బ్రహ్మనుండి గాని శంకరుని నుండి గాని, ఇంద్రుని అంకమునందున్నను గాని, మృత్యుదేవత మాటునున్నను, పాతాళలోకము నందు గాని ఎచట ప్రవేశించినను, రామునినుండి ప్రాణములతో బయటపడజాలవు (26)"

మరణించుచున్నవాడు, ఔషధము స్వీకరించ నట్లు, ఖలుడగు రావణుడు శుభంకరము, హితకరము పవిత్రము అగు విభీషణుని ఉపదేశవాక్యమును పరిగ్రహించ లేదు (27). అంతియేకాక మృత్యువుచే ప్రేరేపింప బడినట్లు, రాక్షసుడగు రావణుడు విభీషణునితో ఇట్లనెను "నాచే అనుగ్రహింపబడిన భోగములచే ఒడలుపెంచి, నా రక్షణలోనే బ్రతుకుచు, అతనికి హితముచేయు నాకే విరుద్ధముగా ఇతడు ప్రవర్తించుచున్నాడు. మిత్ర భావము కలవానిగా కనుపట్టు శత్రువు పుట్టినాడు. ఇది నిస్సందేహము (28-29). దుర్జనుడు, కృతఘ్నుడు అగు విభీషణునితో నా సహవాసము సరిపడదు. జ్ఞాతులైనవారు తమ జ్ఞాతుల వినాశమునే కోరుదురు (30). అన్యుడగు ఏ నిశాచరుడైనను ఈ విధముగా ఒక్క పలుకు పలికినను, ఆ క్షణముననే వానిని వధించి యుండెడివాడను. ఛీ! ఛీ! నీవు రాక్షస కులమునందు అధముడవు" (31).

ఈ విధముగా రావణునిచేత పరుషముగా నిందించబడి, మహాబలుడు విభీషణుడు సభామధ్యము నుండి గదాపాణియై, నలుగురు మంత్రులతో గగనమును ఎగసెను. అక్కడ నిలచియుండి క్రోధముచే నాక్రమింప బడి, దశకంధరుడగు రావణునితో ఇట్లు చెప్పెను – 'నీవు వినాశము కొనితెచ్చుకొనకుము. ప్రియవాదినగు నన్ను ధిక్కారమునర్చితివి. నీవు పెద్దన్నవు. తండ్రితో సమానుడవు.

ధిక్కరోషి తథాపి త్వం జ్యేష్ఠో భ్రాతా పితుః సమః.
కాలో రాఘవరూపేణ జాతో దశరథాలయే. 34

కాలీ సీతాభిధానేన జాతా జనకనందినీ.
తావుభావాగతావత్ర భూమేర్భారాపనుత్తయే. 35

తేనైవ ప్రేరితస్త్వం తు న శృణోషి హితం మమ.
శ్రీరామః ప్రకృతేః సాక్షాత్పరస్తాత్సర్వదా స్థితః. 36

బహిరంతశ్చ భూతానాం సమః సర్వత్ర సంస్థితః.
నామరూపాదిభేదేన తత్తన్మయ ఇవామలః. 37

యథా నానాప్రకారేషు వృక్షేష్వేకో మహానలః.
తత్తదాకృతిభేదేన భిద్యతేఽజ్ఞానచక్షుషామ్. 38

పంచకోశాదిభేదేన తత్తన్మయ ఇవాబభౌ.
నీలపీతాదియోగేన నిర్మలః స్ఫటికో యథా. 39

స ఏవ నిత్యముక్తోఽపి స్వమాయాగుణబింబితః.
కాలః ప్రధానం పురుషోఽవ్యక్తం చేతి చతుర్విధః. 40

ప్రధానపురుషాభ్యాం స జగత్కృత్స్నం సృజత్యజః.
కాలరూపేణ కలనాం జగతః కురుతేఽవ్యయః. 41

కాలరూపీ స భగవాన్ రామరూపేణ మాయయా 42

బ్రహ్మణా ప్రార్థితో దేవస్త్వద్వధార్థమిహాగతః.
తదన్యథా కథం కుర్యాత్ సత్యసంకల్ప ఈశ్వరః. 43

హనిష్యతి త్వాం రామస్తు సపుత్రబలవాహనమ్.
హన్యమానం న శక్నోమి ద్రష్టుం రామేణ రావణ. 44

త్వాం రాక్షసకులం కృత్స్నం తతో గచ్ఛామి రాఘవమ్.
మయి యాతే సుఖీ భూత్వా రమస్వ భవనే చిరమ్. 45

విభీషణో రావణవాక్యతః క్షణా-
ద్విసృజ్య సర్వం సపరిచ్ఛదం గృహమ్.
జగామ రామస్య పదారవిందయోః
సేవాభికాంక్షీ పరిపూర్ణమానసః. 46

రాఘవునిపేరిట దశరథుని అంతఃపురమున నీ పాలిట కాలుడు జననమొందినాడు. కాళి సీత యను పేర జనకుని కుమార్తెగా వచ్చినది. భూమి భారమును తగ్గించుటకే వారిరువురు ఇటు దిగివచ్చిరి (32-35). వారిచేతనే ప్రేరేపితుడవై కాబోలు నా చెప్పెడి హితమును చెవిపెట్టుట లేదు. శ్రీరాముడు సాక్షాత్తుగ ప్రకృతికి అవల నిత్యము నిలిచినవాడు (36). వెలుపల, లోపల అంతట సమముగా వ్యాపించి నిలచియున్నవాడు. నిర్మలుడయ్యును, ఆ యా నానారూపాదుల భేదమున తోచుచున్నాడు (37). నానా ప్రకారములగు దారువులందు అగ్నివలె, అజ్ఞానులగు వారికి ఆకృతి భేదముతో వ్యక్తమగును (38). నీలము, పచ్చవంటి రంగుల సామీప్యముచే నిర్మలమగు స్ఫటికము వర్ణములు మారినట్లు కనబడు రీతిని, పంచకోశాది[1] భేదములతో ఆ యా రూపములతో ప్రకాశించును (39). అతడే నిత్యముక్తుడైనను తన మాయాగుణములయందు ప్రతిబింబితుడై కాలము, ప్రధానము, పురుషుడు అవ్యక్తము అని నాల్గువిధములుగా చెప్పబడును (40).

"పుట్టుకలు లేనివాడైనను ప్రధాన, పురుష రూపములతో సృష్టిని చేయుచున్నాడు. అవ్యయుడగు పరమాత్మ కాలరూపియై సంహారము చేయును (41). అట్టి కాలరూపియగు పరమాత్మయే మాయచే రామరూపమున అవతరించినాడు. దేవదేవుడాతడు బ్రహ్మచే ప్రార్థింపబడి నీ వధార్థమే ఇచటికి చేరినాడు. సత్యసంకల్పుడు ఈశ్వరుడు తన ప్రతిజ్ఞను ఎట్లు మార్చును (42-43). రాముడు సపుత్ర బలవాహనముగా నిన్ను వధించితీరును. రావణా! రామునిచే నీవు, మొత్తము రాక్షసకులము హతమార్చబడుట చూడ శక్తుడను కాను. నావల్లనే గదా నీకు కష్టము! మంచిది! యిక నేను వెడలిపోయెదను. నీవు సుఖివై నీ భవనమునందు చిరకాలము ఆనందింపుము (45). ఈవిధముగా పలికి రావణుని మాటవలన క్షణములో సామగ్రితో సహా యింటిని సర్వమును వదలిపెట్టి పరిపూర్ణ మనోరథుడై, మహద్భాగ్యుడై శ్రీరామపాదారవింద సేవాతత్పరుడై, విభీషణుడు వెడలిపోయెను (46).

ఇది శ్రీమదధ్యాత్మరామాయణాంతర్గత ఉమామహేశ్వరసంవాదములో యుద్ధకాండ ద్వితీయ సర్గము ॥2॥

1 పంచకోశములు : అన్నమయ, ప్రాణమయ, మనోమయ, విజ్ఞానమయ, ఆనందమయములు.

ఓం

# తృతీయ సర్గము

## విభీషణ శరణాగతి - సేతుబంధనము

శ్రీమహాదేవ ఉవాచ

విభీషణో మహాభాగశ్చతుర్భిర్మంత్రిభిః సహ,
ఆగత్య గగనే రామసమ్ముఖే సమవస్థితః. 1

ఉచ్చైరువాచ భోః స్వామిన్ రామ రాజీవలోచన,
రావణస్యానుజోఽహం తే దారహర్తుర్విభీషణః. 2

నామ్నా భ్రాత్రా నిరస్తోఽహం త్వామేవ శరణం గతః,
హితముక్తం మయా దేవ తస్య చావిదితాత్మనః. 3

సీతాం రామాయ వైదేహీం ప్రేషయేతి పునః పునః,
ఉక్తోఽపి న శృణోత్యేవ కాలపాశవశం గతః. 4

హంతుం మాం ఖడ్గమాదాయ ప్రాద్రవద్రాక్షసాధమః,
తతోఽచిరేణ సచివైః చతుర్భిః సహితో భయాత్. 5

త్వామేవ భవమోక్షాయ ముముక్షుః శరణం గతః,
విభీషణవచః శ్రుత్వా సుగ్రీవో వాక్యమబ్రవీత్. 6

విశ్వాసార్హో న తే రామ మాయావీ రాక్షసాధమః,
సీతాహర్తుర్విశేషేణ రావణస్యానుజో బలీ. 7

మంత్రిభిః సాయుధైరస్మాన్ వివరే నిహనిష్యతి,
తదాజ్ఞాపయ మే దేవ వానరైర్హన్యతామయమ్. 8

మహ్యైవం భాతి తే రామ బుద్ధ్యా కిం నిశ్చితం వద,
శ్రుత్వా సుగ్రీవవచనం రామః సస్మితమబ్రవీత్. 9

యదీచ్ఛామి కపిశ్రేష్ఠ లోకాన్సర్వాన్సహేశ్వరాన్,
నిమిషార్ధేన సంహన్యాం సృజామి నిమిషార్ధతః. 10

అతో మయాభయం దత్తం శీఘ్రమానయ రాక్షసమ్. 11

శ్రీ మహాదేవుడు ఇట్లు పలికెను - ''పార్వతీ! అనంతరము మహాభాగ్యశాలియగు విభీషణుడు తన నలుగురు మంత్రులతో వచ్చి, ఆకాశమునందే రాముని సమక్షమున నిలిచి యుండెను (1). అతడు ఎలుగెత్తి ఇట్లనెను ''ఓ స్వామీ! రామా! రాజీవలోచనా! నీ భార్యాపహారకుడగు రావణుని తమ్ముడను! విభీషణుడని నన్నందురు. అన్నచే ఇల్లు వెడలగొట్టబడితిని. నిన్నే శరణుకోరితిని. దేవా! ఆ అజ్ఞానికి నా చేత హితము చెప్పబడినది (2-3). వైదేహియగు సీతను రాముని కడకు చేర్చుమని పదే పదే హెచ్చరించినను కాలపాశముల జిక్కి, విననే లేదు (4). నన్ను వధించుటకై కత్తి దూసి, ఆ రాక్షసాధముడు తరిమికొట్టినాడు. అందువలన వెంటనే నా నలుగురు మంత్రులతో భయము కారణమున (5), నిన్నే సంసారము నుండి విడివడుటకు మోక్షార్థినై శరణు జొచ్చితిని''. విభీషణుని మాట విని సుగ్రీవుడిట్లనెను (6).

''రామా! ఈతడు మాయావి. రాక్షసాధముడు. నీ చేత విశ్వసనీయుడు కాడు. అంతకుమించి సీతను హరించిన రావణునికి తమ్ముడు, బలశాలి. సాయుధులగు మంత్రులతో వచ్చి, అవకాశము చూచి మనల వధించగలడు. దేవా! నాకు అనతి నిమ్ము! వానరులతో గూడి వీనిని చంపుదుము గాక! (8) రామా! నాకిట్టుల తోచుచున్నది. నీ మనసున నిశ్చయించినది తెలుపుము''. ఈ మాట విని రాముడు చిరునవ్వుతో ఇట్లనెను (9) -

''కపిశ్రేష్ఠా! నేను తలచుకొన్నచో అర్ధనిమేష మాత్రమున లోకములను, సర్వలోకేశులను సంహరించి, తిరిగి అర్ధనిమేషములో సృజించగలను (10). అందువలన నాచే అతనికి అభయమీయబడినది. వేగమే ఆ రాక్షసుని గొనిరమ్ము (11).




విభీషణ శరణాగతి

సకృదేవ ప్రపన్నాయ తవాస్మీతి చ యాచతే,
అభయం సర్వభూతేభ్యో దదామ్యేతద్వ్రతం మమ. 12

రామస్య వచనం శ్రుత్వా సుగ్రీవో హృష్టమానసః,
విభీషణమథానాయ్య దర్శయామాస రాఘవమ్. 13

విభీషణస్తు సాష్టాంగం ప్రణిపత్య రఘూత్తమమ్,
హర్షగద్గదయా వాచా భక్త్యా చ పరయాఽన్వితః. 14

రామం శ్యామం విశాలాక్షం ప్రసన్నముఖపంకజమ్,
ధనుర్బాణధరం శాంతం లక్ష్మణేన సమన్వితమ్. 15

కృతాంజలిపుటో భూత్వా స్తోతుం సముపచక్రమే. 16

## విభీషణ ఉవాచ

నమస్తే రామ రాజేంద్ర నమః సీతామనోరమ,
నమస్తే చండకోదండ నమస్తే భక్తవత్సల. 17

నమోఽనంతాయ శాంతాయ రామాయామితతేజసే,
సుగ్రీవమిత్రాయ చ తే రఘూణాం పతయే నమః. 18

జగదుత్పత్తినాశానాం కారణాయ మహాత్మనే,
త్రైలోక్యగురవేఽనాదిగృహస్థాయ నమో నమః. 19

త్వమాదిర్జగతాం రామ త్వమేవ స్థితికారణమ్,
త్వమంతే నిధనస్థానం స్వేచ్ఛాచారస్త్వమేవ హి. 20

చరాచరాణాం భూతానాం బహిరంతశ్చ రాఘవ,
వ్యాప్యవ్యాపకరూపేణ భవాన్ భాతి జగన్మయః. 21

త్వన్మాయయా హృతజ్ఞానా నష్టాత్మానో విచేతసః,
గతాగతం ప్రపద్యంతే పాపపుణ్యవశాత్సదా. 22

తావత్సత్యం జగద్భాతి శుక్తికారజతం యథా,
యావన్న జ్ఞాయతే జ్ఞానం చేతసాఽనన్యగామినా. 23

త్వదజ్ఞానాత్సదా యుక్తాః పుత్రదారగృహాదిషు,
రమంతే విషయాన్సర్వానంతే దుఃఖప్రదాన్విభో. 24

ఎవరైనను ఒక్కమారైనను నన్ను శరణాగతి చేసి, 'నేను నీవాడను' అని యాచించిన సర్వ భూతములనుండి అతనికి అభయమును ఇచ్చెదను. ఇది నా వ్రతము'' (12).

రాముని మాటలు విని సుగ్రీవుడు ఆనందముతో ఉప్పొంగినమనసు కలవాడై, అంతట విభీషణుని స్వయముగా కొనివచ్చి, రాఘవుని దర్శింపచేసెను (13). రాఘవునికి విభీషణుడు సాష్టాంగముగా ప్రణామము లాచరించి, ఆనందముతో, గద్గదమైన వాక్కులతో, పరమ భక్తి యుతుడై రాముని, శ్యామాభిరాముని, సువిశాల నేత్రుని ప్రసన్నముఖ కమలుని, ధనుర్బాణధరుని, శాంతుని, లక్ష్మణయుతుని అంజలిబంధమున నిలిచి స్తోత్రము చేయుటకు ఆరంభించెను (14-15). విభీషణుడిట్లు పలికెను - ''రామా! రాజేంద్రా నమోస్తు! సీతామనోరమా! నమః చండకోదండ ధారీ! నమోస్తు! భక్తవత్సలా! నమస్కారము! (17). అనంతునికి నమస్సులు! శాంతునికి అమితతేజశ్శాలికి, రామునికి, సుగ్రీవ మిత్రునికి, రఘుపతికి నమస్కారము (18). ప్రపంచ సృష్టి స్థితి లయ మూలకారణ రూపా! మహాత్మా! త్రిలోక ఆచార్యా! అనాది గృహస్థుడా! నమోనమః (19). రామా! నీవే జగత్తునకు ఆది. నీవు జగత్తును రక్షించువాడవు. నీవే జగత్తునకు లయస్థానమైనవాడవు! నీవే సర్వతంత్ర స్వతంత్రుడవు! (20). జగన్మయా! రాఘవా! స్థావర జంగమములకు వెలుపల లోపల వ్యాపించువాడవై, వ్యాపింప చేయువాడవై నీవే ప్రకాశించెదవు స్వామీ! (21). నీ మాయ చేతనే సదసద్వివేకహీనులై, బుద్ధిహీనులై, మూఢులైనవారు ఎల్లపుడు పాపపుణ్య కర్మలకు వశులై పుట్టుచు, గిట్టుచు మరలమరల అదే స్థితి పొందుచుందురు (22). మానవుడు ఏకాగ్రచిత్తముతో నీ సత్యస్వరూపము ఎరుగనంతవరకు ప్రపంచమును ముత్యపు చిప్పలో వెండివలె భావించును కదా! (23). నిన్నెరుగక పోవుటచేతనే అనుభవాంతము నందు దుఃఖదాయకములగు పుత్రదార గృహాదులైన విషయములలో రమించుచుందురు (24).

త్వమింద్రోఽగ్నిర్యమో రక్షో వరుణశ్చ తథానిలః,
కుబేరశ్చ తథా రుద్రస్త్వమేవ పురుషోత్తమః. 25

త్వమణోరప్యణీయాంశ్చ స్థూలాత్ స్థూలతరః ప్రభో,
త్వం పితా సర్వలోకానాం మాతా ధాతా త్వమేవ హి. 26

ఆదిమధ్యాంతరహితః పరిపూర్ణోఽచ్యుతోఽవ్యయః,
త్వం పాణిపాదరహితశ్చక్షుశ్శ్రోత్రవివర్జితః. 27

శ్రోతా ద్రష్టా గ్రహీతా చ జవనస్త్వం ఖరాంతక,
కోశేభ్యో వ్యతిరిక్తస్త్వం నిర్గుణో నిరుపాశ్రయః. 28

నిర్వికల్పో నిర్వికారో
నిరాకారో నిరీశ్వరః,
షడ్భావరహితోఽనాదిః
పురుషః ప్రకృతేః పరః. 29

మాయయా గృహ్యమాణస్త్వం మనుష్య ఇవ భావ్యసే,
జ్ఞాత్వా త్వాం నిర్గుణమజం వైష్ణవా మోక్షగామినః. 30

అహం త్వత్పాదసద్భక్తినిశ్శ్రేణిం ప్రాప్య రాఘవ,
ఇచ్ఛామి జ్ఞానయోగాఖ్యం సౌధమారోఢుమీశ్వర. 31

నమః సీతాపతే రామ నమః కారుణికోత్తమ,
రావణారే నమస్తుభ్యం త్రాహి మాం భవసాగరాత్. 32

తతః ప్రసన్నః ప్రోవాచ శ్రీరామో భక్తవత్సలః,
వరం వృణీష్వ భద్రం తే వాంఛితం వరదోఽస్మ్యహమ్. 33

విభీషణ ఉవాచ

ధన్యోఽస్మి కృతకృత్యోఽస్మి కృతకార్యోఽస్మి రాఘవ,
త్వత్పాదదర్శనాదేవ విముక్తోఽస్మి న సంశయః. 34

నాస్తి మత్సదృశో ధన్యో
నాస్తి మత్సదృశః శుచిః,
నాస్తి మత్సదృశో లోకే
రామ త్వన్మూర్తిదర్శనాత్. 35

ప్రభూ! నీవే ఇంద్రుడవు. నీవే అగ్నివి, నీవే అర్యముడవు. నీవే నిరృతివి, నీవే వరుణుడవు. నీవే అనిలుడవు. నీవే కుబేరుడవు, నీవే రుద్రుడవు, పురుషోత్తముడవు కూడా నీవే (25). నీవు ఓ ప్రభూ! అణువుకన్నను అతి చిన్న అణురూపుడవు. మహత్తు మించి మహత్స్వరూపుడవు. సర్వలోకములకు నీవే తండ్రివి, తల్లివి, రక్షకుడవు (26). ఆది, మధ్య అంతములు లేనివాడవు. పరిపూర్ణుడవు, అచ్యుతుడవు. అవ్యయుడవు. పాణిపాదములు, చక్షుశ్శ్రోత్రములు లేనివాడవు (27). ఖరాంతకా! సర్వము వినగలుగువాడవు. చూడగలుగు వాడవు. గ్రహించెడువాడవు. వేగమే నీవు. పంచకోశముల కన్న భిన్నుడవు. నిర్గుణుడవు. నిరాశ్రయుడవు (28). నిర్వికల్పుడవు, నిర్వికారుడవు, నిరాకారుడవు. నీకింకొక శాసకుడు లేడు. షడ్విధవికారరహితుడవు. అనాదివి. పురుషుడవు. ప్రకృతి కంటె పరుడవు (29). మాయచేత గ్రసింపబడినవాడవై మానవునివలె భాసింతువు. నిన్ను నిర్గుణునిగా, జన్మరహితునిగా, వైష్ణవులగువారు తెలిసికొని మోక్షము నందుచున్నారు (30). నీ పాద సద్భక్తియను నిచ్చెనను పొంది, ఓ రాఘవా! జ్ఞానయోగమను సౌధమును ఈశ్వరా! నేను అధిరోహింపదలచుచున్నాను (31). సీతాపతికి నమస్కారము! కారుణికోత్తముడగు రామునికి నమస్కారము. రావణ శత్రునకు నమస్కారము. భవ సాగరమునుండి నన్ను కాపాడుము స్వామీ!'' (32)

అంతట భక్తవత్సలుడు శ్రీరాముడు అత్యంత ప్రసన్నుడై ఇట్లనెను - ''నీకు భద్రమగు గాక! నీవు ఏది వాంఛింతువో ఆ వరము కోరుకొనుము. నేను వరప్రదాయకుడను!'' (33).

విభీషణుడిట్లనెను -''ధన్యుడను! కృతకృత్యు డను! రాఘవా! నేను కృతసర్వకార్యుడను. నిశ్శంకగా నీ పాద దర్శనముతోనే ముక్తి నందినవాడనైతి (34). రామా! నీ మూర్తిని దర్శింపగలిగిన కారణమున ఈ లోక మందు నావంటి ధన్యుడు, నా సాటి శుచి (నిస్స్వార్థపరుడు) మరెవ్వరు లేనేలేడు (35). రఘునందనా! కర్మబంధ

కర్మబంధవినాశాయ త్వజ్జ్ఞానం భక్తిలక్షణమ్,
త్వద్ధ్యానం పరమార్థం చ దేహి మే రఘునందన. 36

న యాచే రామ రాజేంద్ర! సుఖం విషయసంభవమ్.
త్వత్పాదకమలే సక్తా భక్తిరేవ సదాఽస్తు మే. 37

ఓమిత్యుక్త్వా పునః ప్రీతో రామః ప్రోవాచ రాక్షసమ్,
శృణు వక్ష్యామి తే భద్రం రహస్యం మమ నిశ్చితమ్. 38

మద్భక్తానాం ప్రశాంతానాం యోగినాం వీతరాగిణామ్,
హృదయే సీతయా నిత్యం వసామ్యత్ర న సంశయః. 39

తస్మాత్త్వం సర్వదా శాంతః సర్వకల్మషవర్జితః,
మాం ధ్యాత్వా మోక్ష్యసే నిత్యం ఘోరసంసారసాగరాత్.
40

స్తోత్రమేతత్పఠేద్యస్తు లిఖేద్యః శృణుయాదపి,
మత్ప్రీతయే మమాభీష్టం సారూప్యం సమవాప్నుయాత్.
41

ఇత్యుక్త్వా లక్ష్మణం ప్రాహ శ్రీరామో భక్తభక్తిమాన్,
పశ్యత్విదానీమేవైష మమ సందర్శనే ఫలమ్. 42

లంకారాజ్యేఽభిషేక్ష్యామి జలమానయ సాగరాత్,
యావచ్చంద్రశ్చ సూర్యశ్చ యావత్తిష్ఠతి మేదినీ. 43

యావన్మమ కథా లోకే తావద్రాజ్యం కరోత్వసౌ,
ఇత్యుక్త్వా లక్ష్మణేనాంబు హ్యానాయ్య కలశేన తమ్. 44

లంకారాజ్యాధిపత్యార్థమభిషేకం రమాపతిః,
కారయామాస సచివైర్లక్ష్మణేన విశేషతః. 45

సాధు సాధ్వితి తే సర్వే వానరాస్తుష్టువుర్భృశమ్,
సుగ్రీవోఽపి పరిష్వజ్య విభీషణమథాబ్రవీత్. 46

విభీషణ! వయం సర్వే రామస్య పరమాత్మనః,
కింకరాస్తత్ర ముఖ్యస్త్వం భక్త్యా రామపరిగ్రహాత్,
రావణస్య వినాశే త్వం సాహాయ్యం కర్తుమర్హసి. 47

వినాశము కొరకైన భక్తిలక్షణయుతమగు నీ తత్త్వ జ్ఞానమును పరమార్థరూపమైన నీ ధ్యానమును కూడ నాకు ప్రసాదింపుము (36). రాజేంద్రా! రాఘవా! విషయములచే లభించు సుఖమును నేను కోరను. నీ పాదకమలములందు నిత్యము తగిలియుండు భక్తి మాత్రమే నాకెపుడు ఉండుగాక!" (37).

రఘునాథుడు 'తథాస్తు' అని పలికి విభీషణునితో మరల ఇట్లనెను - "నీకు శుభమయ్యెడు! నా నిశ్చితమగు ఒక రహస్యమును నీకు తెలిపెద! వినుము! (38). ప్రశాంతులు, యోగులు, వీతరాగులు అయిన నా భక్తుల హృదయములలో నిత్యము సీతాసమేతుడనై యుందును. ఇది నిస్సంశయము (39). అందువలన నీవు సర్వదా శాంతుడవై, సర్వదోషవివర్జితుడవై, నన్ను నిత్యము ధ్యానించి ఘోర సంసారసాగరము నుండి మోక్షము పొందెదవు (40). నన్ను ఆనందింపచేయుటకు నాకు అత్యంత ప్రీతికరమగు ఈ స్తోత్రమును పఠించువాడు, లిఖించువాడు, వినువాడును నా సారూప్యమునే పొందును (41)".

ఇట్లు చెప్పి భక్తవరులకు భక్తుడైన స్వామి శ్రీరాముడు లక్ష్మణునితో అనెను "నా సందర్శనఫలమును ఇతడు ఇపుడే చూచుగాక! (42). సాగరమునుండి జలము కొనిరమ్ము. లంకకు ఈతనిని రాజుగా అభిషేకించెదను. సూర్యచంద్రులు భూమి నిలిచియున్నంతకాలము లోకము నందు నా కథ ప్రచలితమగునంతవరకు ఈతడు రాజ్యము పాలించుగాక!". ఇట్లుచెప్పి, లక్ష్మణునితో కలశముతో తీర్థము తెప్పించి (44), రమాపతియగు రాముడు మంత్రుల చేత ప్రత్యేకముగా లక్ష్మణునిచేత లంకారాజ్యాధిపత్యార్థమై పట్టాభిషేకము చేయించెను (45). అందరు వానరులు 'సాధు సాధు' అని ప్రశంసించిరి. సుగ్రీవుడుకూడ విభీషణుని కౌగలించుకొని ఇట్లనెను (46) - "విభీషణా! మనము అందరము పరమాత్మ యగు రాముని కింకరులము. అందునను భక్తిచేత రామునిచే అనుగ్రహింపబడినవాడ వగుటచేత నీవు ముఖ్యుడవు. రావణ వినాశమందు నీవు తప్పక సాయపడ వలయును". (47)

విభీషణ ఉవాచ

అహం కియాన్సహాయత్వే రామస్య పరమాత్మనః,
కింతు దాస్యం కరోమ్యేఽహం భక్త్యా శక్త్యాహ్యమాయయా. 48

దశగ్రీవేణ సందిష్టః శుకో నామ మహాసురః,
సంస్థితో హ్యంబరే వాక్యం సుగ్రీవమిదమబ్రవీత్. 49

త్వామాహ రావణో రాజా భ్రాతరం రాక్షసాధిపః,
మహాకులప్రసూతస్త్వం రాజాసి వనచారిణామ్. 50

మమ భ్రాతృసమానస్త్వం తవ నాస్త్యర్థవిప్లవః,
అహం యదహరం భార్యాం రాజపుత్రస్య కిం తవ. 51

కిష్కింధాం యాహి హరిభిర్లంకా శక్యా న దైవతైః,
ప్రాప్తుం కిం మానవైరల్పసత్త్వైర్వానరయూథపైః. 52

తం ప్రాపయంతం వచనం తూర్ణముత్ప్లుత్య వానరాః,
ప్రాపద్యంత తదా క్షిప్రం నిహంతుం దృఢముష్టిభిః. 53

వానరైర్హన్యమానస్తు శుకో రామమథాబ్రవీత్,
న దూతాన్ ఘ్నంతి రాజేంద్ర వానరాన్వారయ ప్రభో. 54

రామః శ్రుత్వా తదా వాక్యం శుకస్య పరిదేవితమ్,
మా వధిష్టేతి రామస్తాన్వారయామాస వానరాన్. 55

పునరంబరమాసాద్య శుకః సుగ్రీవమబ్రవీత్,
బ్రూహి రాజన్ దశగ్రీవం కిం వక్ష్యామి వ్రజామ్యహమ్. 56

సుగ్రీవ ఉవాచ

యథా వాలీ మమ భ్రాతా తథా త్వం రాక్షసాధమ,
హంతవ్యస్త్వం మయా యత్నాత్సపుత్రబలవాహనః. 57

బ్రూహి మే రామచంద్రస్య భార్యాం హృత్వా క్వ యాస్యసి,
తతో రామాజ్ఞయా ధృత్వా శుకం బధ్వాన్వరక్షయత్. 58

విభీషణుడనెను - ''పరమాత్ముడగు రామునికి నేను ఏమి సాయమీయగలను! నిష్కల్మషముగా భక్తి యుక్తముగా శక్తివంచనలేక దాస్యము మాత్రము చేయగలను'' (48).

ఈ సమయమున రావణునిచేత పంపబడిన శుకుడను మహారాక్షసుడు ఆకాశమందు నిలిచి సుగ్రీవునికి ఈ మాటచెప్పెను (49) - ''రాక్షసరాజగు రావణుడు నీకు భ్రాత (వంటివాడు). అతడు నీకీ మాటచెప్పెను - సుగ్రీవా! నీవు సద్వంశమున పుట్టినవాడవు. వనచరులకు రాజావు (50). నా సోదరసమానుడవు. నీకు నావల్ల అపకారము జరుగలేదు. రాజపుత్రుని భార్యను నేను అపహరించిన నీకేమి నష్టము! (51) నీవు నీవారితో కిష్కింధకు పొమ్ము. లంకా నగరము దేవతలకే పొంద నసాధ్యము. అట్టియెడ మానవులతో అల్పసత్త్వులగు వానర యూథపులతో సాధ్యమా! (52)''

ఇటుల రావణ సందేశము వినిపించుచుండగనే వానరులు శీఘ్రముగా గాలిలోనికి ఎగసి, వానిని చుట్టుముట్టి వెంటనే దృఢమగు ముష్టిఘాతములతో కొట్టసాగిరి (53). వారలచే దెబ్బలు తినుచున్న శుకుడు రామునితో ఇట్లనెను ''ప్రభో! రాజేంద్రా! దూతలనెవ్వరు ప్రహరించరు. వానరులను వారింపుము!'' (54). రాముడీమాట, శుకుని పరిదేవనము విని, ఆ వానరులందరిని ''అతని చంపవద్దు'' అనుచు వారించెను (55). మరల శుకుడు ఆకసమున కెగసి సుగ్రీవుని ఇట్లనెను - ''రాజా! నేను పోయెదను. దశగ్రీవునకు ఏమి చెప్పుదును. తెలుపుము'' (56).

సుగ్రీవుడిట్లనెను - ''రాక్షసాధమా! నా ప్రయత్నము చేత, సపుత్ర బలవాహనముగా, నా సోదరుడు వాలి ఎటులనో నీవును అటులనే నాచేత వధ్యుడవు (57). చెప్పుము. నా రామచంద్రుని భార్యను అపహరించి నీవు ఎటు పోగలవు'' అని రామాజ్ఞచేత శుకుని బంధించి తన రక్షణమందు ఉండనిచ్చెను (58).

శార్దూలోఽపి తతః పూర్వం దృష్ట్వా కపిబలం మహత్,
యథావత్కథయామాస రావణాయ స రాక్షసః. 59

దీర్ఘచింతాపరో భూత్వా నిశ్శ్వసన్నాస మందిరే,
తతః సముద్రమావేక్ష్య రామో రక్తాంతలోచనః. 60

పశ్య లక్ష్మణ దుష్టోఽసౌ వారిధిర్మాముపాగతమ్,
నాభినందతి దుష్టాత్మా దర్శనార్థం మమానఘ. 61

జానాతి మానుషోఽయం మే కిం కరిష్యతి వానరైః,
అద్య పశ్య మహాబాహో శోషయిష్యామి వారిధిమ్. 62

పాదేనైవ గమిష్యంతి వానరా విగతజ్వరాః,
ఇత్యుక్త్వా క్రోధతామ్రాక్ష ఆరోపితధనుర్ధరః. 63

తూణీరాద్బాణమాదాయ కాలాగ్నిసదృశప్రభమ్,
సంధాయ చాపమాకృష్య రామో వాక్యమథాబ్రవీత్. 64

పశ్యంతు సర్వభూతాని రామస్య శరవిక్రమమ్,
ఇదానీం భస్మసాత్కుర్యాం సముద్రం సరితాం పతిమ్.
65

ఏవం బ్రువతి రామే తు సశైలవనకాననా,
చచాల వసుధా ద్యౌశ్చ దిశశ్చ తమసావృతాః. 66

చుక్షుభే సాగరో వేలాం భయాద్యోజనమత్యగాత్,
తిమినక్రఝషా మీనాః ప్రతప్తాః పరితత్రసుః. 67

ఏతస్మిన్నంతరే సాక్షాత్సాగరో దివ్యరూపధృక్,
దివ్యాభరణసంపన్నః స్వభాసా భాసయన్ దిశః. 68

స్వాంతస్థదివ్యరత్నాని కరాభ్యాం పరిగృహ్య సః,
పాదయోః పురతః క్షిప్త్వా రామస్యోపాయనం బహు.69

దండవత్ప్రణిపత్యాహ రామం రక్తాంతలోచనమ్,
త్రాహి త్రాహి జగన్నాథ రామ త్రైలోక్యరక్షక. 70

అంతకు ముందే శార్దూలుడను రాక్షసుడు కపిసేనావారమును చూచి రావణునికి యథాతథముగా వివరించెను (59). అంతట రావణుడు దీర్ఘ ఆలోచనలో నిమగ్నుడై మందిరములోనే నిట్టూర్చుచు ఉండెను. అట రక్తాంతనేత్రుడు రామభద్రుడు సముద్రమును పరికించి (60) -

''అనఘా! లక్ష్మణా! చూడుము. నేను దర్శించు నిమిత్తమై ఈతని దరిచేరితిని. కాని నన్ను చూచుటకైననూ దుష్టుడగు ఈ సాగరుడు ఇంతవరకు రాలేదు (61). ఇతడు నరుడే కదా! వానరులతో వచ్చినను నన్నేమి చేయగలడు అని తలచినట్లున్నది. చూడుము! మహాబాహూ! నేనిప్పుడే సాగరమును శోషింప చేయుదును (62). వానరులు అలసట లేకుండ పాదముల తోనే (నడచియే) పోగలరు!'' అని పలికి క్రోధమున కన్ను లెఱ్ఱబార, ధనుస్సును ఆరోపించి (63), తూణీరము నుండి బాణము వెడల దిగిచి, కాలాగ్ని సదృశప్రభమగు దానిని సంధించి, ఆకర్ణాంతము లాగి, రాముడీమాట చెప్పెను (64).

''రాముని శర విక్రమమును సర్వభూతములు చూచుగాక! నదీపతియగు సాగరుని ఇపుడే దీనితో భస్మీపటలము చేయుదును (65)''.

రాముడిట్లు పలుకుచుండగనే కొండకోనలతో, భూమి కంపించెను. ఆకాశము, దిక్కులలో చీకట్లు కమ్మెను (66). సాగరము ఘూర్ణిల్లెను. భయముతో తీరము నుండి ఒక యోజనము వెనుకకు సాగరము పారెను. తిమింగిలములు, మొసళ్ళు, సొరచేపలు సంతప్తములై కలత చెందెను (67).

ఈ సమయములో సాగరుడే దివ్యరూపధరుడై దివ్యాభరణములు ధరించి, దశదిశలు తన కాంతులు తేజరిల్ల (68), తనలోని దివ్యరత్నముల కరముల నింపుకొని, రాముని పాదారవిందముల కడ పుష్కలముగా ఉపాయనములుగా ఉంచి (69), సాష్టాంగనమస్కారము చేసి, రక్తాంత లోచనుడగు రామునితో ''రామా! జగన్నాథా! త్రైలోక్యరక్షకా! రక్షింపుము! రక్షింపుము! (70).

జడోఽహం రామ తే సృష్టః సృజతా నిఖిలం జగత్,
స్వభావమన్యథా కర్తుం కః శక్తో దేవనిర్మితమ్. 71

స్థూలాని పంచభూతాని జడాన్యేవ స్వభావతః,
సృష్టాని భవతైతాని త్వదాజ్ఞాం లంఘయంతి న. 72

తామసాదహమో రామ భూతాని ప్రభవంతి హి,
కారణానుగమాత్తేషాం జడత్వం తామసం స్వతః. 73

నిర్గుణస్త్వం నిరాకారో యదా మాయాగుణాన్ప్రభో,
లీలయాంగీకరోషి త్వం తదా వైరాజనామవాన్. 74

గుణాత్మనో విరాజశ్చ సత్త్వాద్దేవా బభూవిరే,
రజోగుణాత్ప్రజేశాద్యా మన్యోర్భూతపతిస్తవ. 75

త్వామహం మాయయా ఛన్నం
లీలయా మానుషాకృతిమ్. 76

జడబుద్ధిర్జడో మూర్ఖః కథం జానామి నిర్గుణమ్,
దండ ఏవ హి మూర్ఖాణాం సన్మార్గప్రాపకః ప్రభో. 77

భూతానామమరశ్రేష్ఠ పశూనాం లగుడో యథా,
శరణం తే వ్రజామీశం శరణ్యం భక్తవత్సల,
అభయం దేహి మే రామ లంకామార్గం దదామి తే. 78

శ్రీరామ ఉవాచ

అమోఘోఽయం మహాబాణః కస్మిన్ దేశే నిపాత్యతామ్,
లక్ష్యం దర్శయ మే శీఘ్రం బాణస్యామోఘపాతినః. 79

రామస్య వచనం శ్రుత్వా కరే దృష్ట్వా మహాశరమ్,
మహోదధిర్మహాతేజా రాఘవం వాక్యమబ్రవీత్. 80

రామోత్తరప్రదేశే తు ద్రుమకుల్య ఇతి శ్రుతః,
ప్రదేశస్తత్ర బహవః పాపాత్మానో దివానిశమ్. 81

బాధంతే మాం రఘుశ్రేష్ఠ తత్ర తే పాత్యతాం శరః,
రామేణ సృష్టో బాణస్తు క్షణాదాభీరమండలమ్. 82

రామా! నీవే సమస్తజగత్తు సృష్టించబడువేళ నేను జడునిగా సృష్టించబడితిని. దేవనిర్మితమగు స్వభావమును అన్యథా మార్చుటకు శక్తి ఎవరికుండును? (71). స్థూలములగు పంచభూతములు స్వభావసిద్ధముగా జడములు. నీచేత సృష్టింపబడిన ఇవిఅన్నియు నీఆజ్ఞను ఉల్లంఘించవు (72). రామా! భూతములు తామసాహంకారమున జన్మించును. కావున కారణము ననువర్తించుచునే ఉండును. కనుక అవి తమోరూప జడములగుట స్వభావ సిద్ధము (73). కాని నీవు నిర్గుణుడవు. నిరాకారుడవు. లీలాపూర్వకముగా మాయాగుణముల నంగీకరించి వైరాజనామము ధరింతువు (74), గుణమయుమైన విరాట్టుని సత్త్వఅంశమునుండి దేవగణములు, రజోఅంశమునుండి ప్రజాపతులు, తమో అంశమునుండి రుద్రగణములు పుట్టినవి (75). అట్టియెడ లీలామానుషవేషధారివి, మాయాచ్ఛన్నుడవైన నిన్ను, జడబుద్ధిని గలిగి జడుడ (జలము)నైన నేను, నిర్గుణునిగా నిన్నెట్లు తెలియగలను? ప్రభూ! మూర్ఖులకు దండప్రయోగమే సన్మార్గ ప్రాపకము (76-77). దేవాది దేవా! పశువులకు దండమేకదా మార్గదర్శకము! భక్తవత్సలా! రామా! భూతేశా! నీకు శరణు! నీవే శరణ్యుడవు. నాకు అభయము ఇమ్ము! లంకకు పోవు మార్గ మిచ్చెదను (78)''

రాముడిట్లనెను - ''నా (ఎక్కుపెట్టిన) బాణము అమోఘము! అమోఘపాతము గల ఈ మహాబాణమునకు శీఘ్రముగా లక్ష్యము చూపుము. ఇది ఏ దేశమున పడవేయుదును?'' (79).

రాముని మాటవిని, అతని చేతియందు శరమును చూచి, మహాతేజుడగు సాగరుడు రాఘవునితో యీ మాట చెప్పెను (80). ''ఇచటికి ఉత్తరమున ద్రుమకుల్యమను ప్రదేశమున పరమపాపాత్ములగువారు రేయింబవళ్లు (81) రఘుశ్రేష్ఠా! నన్ను బాధించుచున్నారు. అక్కడ ఈ శరము వేయబడుగాక!'' రామునిచే విడువబడిన బాణము క్షణములో సాగర బాధక భిల్లులున్న ప్రాంతమును (82),

హత్వా పునః సమాగత్య తూణీరే పూర్వవత్స్థితః,
తతోఽబ్రవీద్రఘుశ్రేష్ఠం సాగరో వినయాన్వితః. 83

నలః సేతుం కరోత్వస్మిన్ జలే మే విశ్వకర్మజః,
సుతో ధీమాన్ సమర్థోఽస్మిన్కార్యే లబ్ధవరో హరిః. 84

కీర్తింజానంతు తే లోకాః సర్వలోకమలాపహామ్,
ఇత్యుక్త్వా రాఘవం నత్వా యయౌ సింధురదృశ్యతామ్.85

తతో రామస్తు సుగ్రీవలక్ష్మణాభ్యాం సమన్వితః,
నలమాజ్ఞాపయచ్ఛీఘ్రం వానరైః సేతుబంధనే. 86

తతోఽతిహృష్టః ప్లవగేంద్రయూథపై-
ర్మహానగేంద్రప్రతిమైర్యుతో నలః,
బబంధ సేతుం శతయోజనాయతం
సువిస్తృతం పర్వతపాదపైర్దృఢమ్. 87

పట్టుబెట్టి తిరిగి వచ్చి యింతకుపూర్వము వలెనే తూణీరమున నిలిచెను. అంతట రాఘవునితో సాగరుడు వినయముగా ఇట్లనెను (83) -

"స్వామీ! విశ్వకర్మ పుత్రుడు నలుడు నా జలమందు సేతువును నిర్మించుగాక! అతడు ధీమంతుడు, సమర్థుడు. ఈ పని చేయుటకు వరములు పొందిన వానర శ్రేష్ఠుడు (84). దీనివలన సర్వలోకదోషాపహరమగు నీ కీర్తిని లోకులు అందరు తెలిసికొందురు". ఇట్లు చెప్పి రాఘవునికి నమస్కరించి సింధురాజు అదృశ్యుడయ్యెను (85). అంతట రాముడు సుగ్రీవ లక్ష్మణులతో కలసి వానరుల సాయముతో శీఘ్రముగా సేతువు బంధనమునకై నలుని ఆజ్ఞాపించెను (86).

అంతట అతి సంతోషముతో మహాపర్వత సన్నిభులగు వానర సేనాపతులతో కలిసి, పర్వతములతో, వృక్షములతో, అతి విశాలమై, నూరు యోజనముల పొడవు కలిగిన దృఢమైన వారధిని నలుడు నిర్మించెను (87).

ఇది శ్రీమదధ్యాత్మరామాయణాంతర్గత ఉమామహేశ్వరసంవాదములో
యుద్ధకాండ తృతీయ సర్గము ॥3॥

---- ★★★★ ----




సేతు బంధనము

ఓం

# చతుర్థ సర్గము

## సముద్ర తరణము - లంకానగర దర్శనము - శుక రావణ సంవాదము

శ్రీమహాదేవ ఉవాచ

సేతుమారభమాణస్తు తత్ర రామేశ్వరం శివమ్,
సంస్థాప్య పూజయిత్వాహ రామో లోకహితాయ చ. 1

ప్రణమేత్సేతుబంధం యో దృష్ట్వా రామేశ్వరం శివమ్,
బ్రహ్మహత్యాదిపాపేభ్యో ముచ్యతే మదనుగ్రహాత్. 2

సేతుబంధే నరః స్నాత్వా దృష్ట్వా రామేశ్వరం హరమ్,
సంకల్పనియతో భూత్వా గత్వా వారాణసీం నరః. 3

ఆనీయ గంగాసలిలం రామేశమభిషిచ్య చ,
సముద్రే క్షిప్తతద్భారో బ్రహ్మ ప్రాప్నోత్యసంశయమ్. 4

కృతాని ప్రథమేనాహ్నా యోజనాని చతుర్దశ,
ద్వితీయేన తథా చాహ్నా యోజనాని తు వింశతిః. 5

తృతీయేన తథా చాహ్నా యోజనాన్యేకవింశతిః,
చతుర్థేన తథా చాహ్నా ద్వావింశతిరితి శ్రుతమ్. 6

పంచమేన త్రయోవింశద్యోజనాని సమంతతః,
బబంధ సాగరే సేతుం నలో వానరసత్తమః. 7

తేనైవ జగ్ముః కపయో యోజనానాం శతం ద్రుతమ్,
అసంఖ్యాతాః సువేలాద్రిం రురుధుః ప్లవగోత్తమాః. 8

ఆరుహ్య మారుతిం రామో లక్ష్మణో ఒ ప్యంగదం తథా,
దిదృక్షూ రాఘవో లంకామారురోహాచలం మహత్. 9

దృష్ట్వా లంకాం సువిస్తీర్ణాం నానాచిత్రధ్వజాకులామ్,
చిత్రప్రాసాదసంబాధాం స్వర్ణప్రాకారతోరణామ్. 10

పరిఖాభిః శతఘ్నీభిః సంక్రమైశ్చ విరాజితామ్,
ప్రాసాదోపరి విస్తీర్ణప్రదేశే దశకంధరః. 11

మంత్రిభిః సహితో వీరైః కిరీటదశకోజ్జ్వలః,
నీలాద్రిశిఖరాకారః కాలమేఘసమప్రభః. 12

రత్నదండైః సితచ్ఛత్రైరనేకైః పరిశోభితః,
ఏతస్మిన్నంతరే బద్ధో ముక్తో రామేణ వై శుకః 13

శ్రీ మహాదేవుడు ఇట్లనెను - "ఓ పార్వతీ! సేతుబంధము నారంభించినవేళ శ్రీరాముడు శివంకరుడగు రామేశ్వరుని స్థాపించి, పూజించి లోకహితముకై కరుణ రసాప్లుతుడై ఇట్లు చెప్పెను - (1).

"ఈ సేతుబంధనము దర్శించి రామేశ్వరునకు నమస్కరించు మానవుడు నా అనుగ్రహముతో బ్రహ్మహత్యాది పాపములనుండి ముక్తుడగును (2). సేతుబంధనమున స్నానముచేసి రామేశ్వరుని దర్శించి సంకల్పించి నియతుడై కాశికి చని, గంగాజలమును తీసికొనివచ్చి రామేశ్వరుని అభిషేకించి తీర్థపాత్రను సముద్రమున వదలిన, ఆ నరుడు నిస్సందేహముగ బ్రహ్మను పొందగలడు (3-4)".

సాగరమున వానరోత్తముడు మొదటినాడు పదునాల్గు యోజనములు, రెండవనాడు ఇరువది యోజనములు, మూడవనాడు ఇరువదియొక్క యోజనములు, నాల్గవనాడు ఇరువదిరెండు యోజనములు, అయిదవనాడు ఇరువదిమూడు యోజనములు సేతువును నిర్మించెనని విందుము (5-7). ఆ వారధిమీదుగనే నూరుయోజనములు అతి వేగముగా దాటి, అసంఖ్యాకులైన వానరవీరులు సువేల పర్వతము ముట్టడించిరి (8).

రాముడు హనుమంతుని, లక్ష్మణుడు అంగదుని భుజముల నధిరోహించి లంకను చూడవలెనను శ్రీరాముని అభిలాషతో, ఎత్తగు సువేల పర్వతముపైకి పోయిరి (9). అత్యంత విశాలము వివిధములగు ధ్వజలు నిలుపబడినది, చిత్రములగు ప్రాసాదములు కలది, బంగారు ప్రాకారములు తోరణములు నిండినది, పరిఘలు శతఘ్నులు సొరంగ మార్గములతో లంక ప్రకాశించుట వారు చూచిరి. ఒక విస్తీర్ణ ప్రదేశములో ప్రాసాదముపై దశకంధరుడు (11) మంత్రులు పరివేష్టించియుండగా, పదికిరీటములతో, నీలాచల శిఖరమువలె బలిష్ఠుడై, కారుమబ్బువంటి మైఛాయతో (12), రత్నదండములున్న అనేక శ్వేత ఛత్రములతో శోభిల్లుచుండెను. ఈ సమయమున రామునిచేత ముందు బద్ధుడై, తదుపరి ముక్తుడైన శుకుడు (13), వానరులచే బాగుగా కొట్టబడి దశాననుని

వానరైస్తాడితః సమ్యగ్దశాననముపాగతః,
ప్రహసన్ రావణః ప్రాహ పీడితః కిం పరైః శుక. 14

రావణస్య వచః శ్రుత్వా శుకో వచనమబ్రవీత్,
సాగరస్యోత్తరే తీరేఽబ్రవం తే వచనం యథా.
తత ఉత్ప్లుత్య కపయో గృహీత్వా మాం క్షణాత్తతః. 15

ముష్టిభిర్నఖదంతైశ్చ హంతుం లోప్తుం ప్రచక్రముః,
తతో మాం రామ రక్షేతి క్రోశంతం రఘుపుంగవః. 16

విసృజ్యతామితి ప్రాహ విసృష్టోఽహం కపీశ్వరైః,
తతోఽహమాగతో భీత్యా దృష్ట్వా తద్వానరం బలమ్. 17

రాక్షసానాం బలౌఘస్య వానరేంద్రబలస్య చ,
నైతయోర్విద్యతే సంధిర్దేవదానవయోరివ. 18

పురప్రాకారమాయాంతి క్షిప్రమేకతరం కురు,
సీతాం వాస్మై ప్రయచ్ఛాశు యుద్ధం వా దీయతాం ప్రభో. 19

మామాహ రామస్త్వం బ్రూహి రావణం మద్వచః శుక,
యద్బలం చ సమాశ్రిత్య సీతాం మే హృతవానసి. 20

తద్దర్శయ యథాకామం ససైన్యః సహబాంధవః,
శ్వఃకాలే నగరీం లంకాం సప్రాకారాం సతోరణామ్. 21

రాక్షసం చ బలం పశ్య శరైర్విధ్వంసితం మయా,
ఘోరరోషమహం మోక్ష్యే బలం ధారయ రావణ. 22

ఇత్యుక్త్వోపరరామాథ రామః కమలలోచనః,
ఏకస్థానగతా యత్ర చత్వారః పురుషర్షభాః. 23

శ్రీరామో లక్ష్మణశ్చైవ సుగ్రీవశ్చ విభీషణః,
ఏత ఏవ సమర్థాస్తే లంకాం నాశయితుం ప్రభో. 24

ఉత్పాట్య భస్మీకరణే సర్వే తిష్ఠంతు వానరాః,
తస్య యాదృగ్బలం దృష్టం రూపం ప్రహరణాని చ. 25

వధిష్యతి పురం సర్వమేకస్తిష్ఠంతు తే త్రయః,
పశ్య వానరసేనాం తామసంఖ్యాతాం ప్రపూరితామ్. 26

గర్జంతి వానరాస్తత్ర పశ్య పర్వతసన్నిభాః,
న శక్యాస్తే గణయితుం ప్రాధాన్యేన బ్రవీమి తే. 27

చేరవచ్చెను. రావణుడు నవ్వుచు అనెను – ''శుక! శత్రువులచే పీడింపబడినట్లున్నావే!'' (14).

రావణుని మాటవిని శుకుడు ఈ మాట చెప్పెను – ''సాగరము ఉత్తరతీరమునందు నీవమాటలు ఉన్నదున్నట్లుగా చెప్పితిని. అంతే! మరుక్షణమే కపివీరులు ఆకాసమున కెగరి నన్ను పట్టుకొని పిడికిలులతో గ్రుద్దుచు, నఖములతో దంతములతో బాధించుచు, దారాపుగ చంపుటకు ప్రయత్నించిరి. అంతట నేను ''రామా! రక్షింపుమని'' ఆక్రోశించగా రాఘవుడు (15-16) – ''వీనిని వదలిపెట్టుడు'' అని చెప్పెను. కపివీరులచేత విడువబడితిని. అక్కడి వానరబలమంతయు చూచి, నేను భయముతో వచ్చితిని (17). దేవదానవులకువలె రాక్షస బలగమునకు వానరేంద్రుని బలగమునకు పొలిక యుండదని పించుచున్నది (18). (ఆ వానరులు) పుర ప్రాకారములు చేరవచ్చెదరు. వెంటనే ఏదియో ఒకటి చేయవలెను. వెంటనే సీతను రామునికి అర్పించుట (లేదా) యుద్ధమునే రామునకు ఇచ్చుట (19), రావణునకు చెప్పుమని రాముడు అన్న మాటలివి ''ఏబలమును నమ్మి సీతను నానుండి అపహరించుకొనిపోయినావో దానిని నీచేత నగునట్లు సైన్యముతో బంధువులతో కూడ ప్రదర్శింపుము. రావణా! రేపటి ఉదయమే నీ లంకానగరము ప్రాకారముల తోరణముల కూడియున్నది, నీ రాక్షసబలమునుకూడా నాచే బాణములతో ధ్వంసము చేయబడుట చూచెదవు. ఘోరమగు క్రోధమును నీపై విడువనున్నాను. నీ బలమును సమీకరించుకొనుము రావణా!'' (20-22) ఇట్లు చెప్పి కమలాక్షుడగు రాముడు చాలించెను అని తెల్పి, ఇంకనూ శుకుడు ఇట్లు చెప్పదొడగెను – 'ఓ ప్రభూ! వానరులందరు ఒక ప్రక్క ఊరక నిలచిపోయినను, లంకను సమూలముగా నాశనము చేయుటకు శ్రీరామ, లక్ష్మణ, సుగ్రీవ, విభీషణులు నలుగురే చాలుదురు (23-24). వానరులందరు లంకను పెకలించి భస్మము చేయ నిలచియున్నారు. నేను అతని (రాముని) బలమును, రూపమును, ఆయుధములను పరికించి చూచినంతవరకు మిగిలిన ముగ్గురు లేకున్నను శ్రీరాముడొక్కడే సమస్త నగరమును నాశము చేయగల సమర్థుడు. అదుగో! అటు చూడుము. అసంఖ్యాకమగు వానరసేన అంతటా వ్యాపించుచున్నది (25-26). చూడుము! చూడుము, పర్వతాకారులగు వానరులు గర్జించు చున్నారు. వారు లెక్కకు అందరు. వారి ప్రాధాన్యము మాత్రము చెప్పెదను (27). అటు లంకకు అభిముఖముగా

ఏష యోఽభిముఖో లంకాం నదంస్తిష్ఠతి వానరః,
యూథపానాం సహస్రాణాం శతేన పరివారితః. 28

సుగ్రీవసేనాధిపతిర్నీలో నామాగ్నినందనః,
ఏష పర్వతశృంగాభః పద్మకింజల్కసన్నిభః. 29

స్ఫోటయత్యభిసంరబ్ధో లాంగూలం చ పునః పునః,
యువరాజోఽంగదో నామ వాలిపుత్రోఽతివీర్యవాన్. 30

యేన దృష్టా జనకజా రామస్యాతీవవల్లభా,
హనూమానేష విఖ్యాతో హతో యేన తవాత్మజః. 31

శ్వేతో రజతసంకాశో మహాబుద్ధిపరాక్రమః,
తూర్ణం సుగ్రీవమాగమ్య పునర్గచ్ఛతి వానరః. 32

యస్త్వేష సింహసంకాశః పశ్యత్యతులవిక్రమః,
రంభో నామ మహాసత్త్వో లంకాం నాశయితుం క్షమః. 33

ఏష పశ్యతి వై లంకాం దిధక్షన్నివ వానరః,
శరభో నామ రాజేంద్ర కోటియూథపనాయకః. 34

పనసశ్చ మహావీర్యో మైందశ్చ ద్వివిదస్తథా,
నలశ్చ సేతుకర్తాసౌ విశ్వకర్మసుతో బలీ. 35

వానరాణాం వర్ణనే వా సంఖ్యానే వా క ఈశ్వరః,
శూరాః సర్వే మహాకాయాః సర్వే యుద్ధాభికాంక్షిణః. 36

శక్తాః సర్వే చూర్ణయితుం లంకాం రక్షోగణైః సహ,
ఏతేషాం బలసంఖ్యానం ప్రత్యేకం వచ్మి తే శృణు. 37

ఏషాం కోటిసహస్రాణి నవ పంచ చ సప్త చ,
తథా శంఖసహస్రాణి తథార్బుదశతాని చ. 38

సుగ్రీవసచివానాం తే బలమేతత్ప్రకీర్తితమ్,
అన్యేషాం తు బలం నాహం వక్తుం శక్తోఽస్మి రావణ. 39

రామో న మానుషః సాక్షాదాదినారాయణః పరః,
సీతా సాక్షాజ్జగద్ధేతుశ్చిచ్ఛక్తిర్జగదాత్మికా. 40

తాభ్యామేవ సముత్పన్నం జగత్స్థావరజంగమమ్,
తస్మాద్రామశ్చ సీతా చ జగతస్తస్థుషశ్చ తౌ. 41

పితరౌ పృథివీపాల తయోర్వైరీ కథం భవేత్,
అజానతా త్వయానీతా జగన్మాతైవ జానకీ. 42

క్షణనాశిని సంసారే శరీరే క్షణభంగురే,
పంచభూతాత్మకే రాజంశ్చతుర్వింశతితత్త్వకే. 43

నిలచి, గర్జించుచు, నిలిచిన వానరుడు, లక్షలాది సేనాపతులచే పరివేష్టితుడైనవాడు సుగ్రీవుని సేనాధిపతి నీలుడు. అతడు అగ్ని నందనుడు. పర్వత శృంగమువలెనున్నవాడు పద్మకేసరవర్ణుడు (28-29), మాటిమాటికి సరభసముతో వాలమును నేలకొట్టుచున్నవాడు యువరాజు అంగద నాముడు, వాలిపుత్రుడు అతి వీర్యవంతుడు (30). రామునికి అత్యంతప్రియమగు జానకి ఎవరిచేత దర్శింపబడెనో, ఎవరిచే నీ కుమారుడు హతుడై పోయెనో అతడే విఖ్యాతుడగు హనుమంతుడు (31). తెల్లనివాడు, వెండి వంటి కాంతివంతుడు, బుద్ధి పరాక్రమములలో గొప్పవాడు. సుగ్రీవుని దగ్గరకు వేగముగా వచ్చి తిరిగి వెనుకకు మరలువాడు (32), సింహమువలె కనవచ్చువాడు, అతుల విక్రముడు రంభుడను పేరుగల మహాసత్త్వుడు. లంకను తానొక్కడు నాశము చేయగల సమర్థుడు (33). రాజేంద్రా! లంకను కాల్చివేయవలెనన్నట్లు చూచుచున్న వానరుడు శరభ నామధేయుడు. కోటియూథపతులకు నాయకుడు (34). మహావీరుడు పనసుడు, మైంద, ద్వివిదుడు, విశ్వకర్మ సుతుడు సేతుకర్తయగు బలీయుడగు నలుడు (35). వానరులందరిని వర్ణించుటకుగాని, లెక్కించుటకుగాని ఎవరు సమర్థులు! అందరు శూరులు, మహాకాయులు! అందరూ యుద్ధమునందు తహతహ లాడుచున్నారు (36). రక్షోగణములతో, లంకానగరమును చూర్ణము చేయుటకు అందరూ శక్తి కలవారే! వీరి ప్రత్యేక బలముల లెక్కచెప్పెదను వినుము (37). ప్రతి ఒక్కరి ఆధీనములో ఇరువదియొక్క వేల కోట్లు, వేలాది శంఖములు, వందలకొలది అర్బుదముల సంఖ్యలో వానరులున్నారు (38). ఇంతవరకు రావణా! నేను సుగ్రీవుని మంత్రుల బలమే చెప్పితిని. మిగిలినవారి బలము చెప్పుటకు నాచేత కాదు (39). రాముడు మానవుడు కాదు. సాక్షాత్తుగా పరుడగు ఆదినారాయణుడు. సీత జగత్తుకు కారణము జగదాత్మికయగు చిచ్ఛక్తియే! (40). స్థావర జంగమాత్మక జగత్తు అంతయు వీరిరువురి వల్లనే జన్మించినది. అందువలన సీతారాములు ఇరువురు జగత్తు సకలమునకు తలిదండ్రులు (41). పార్థివా! వారి శత్రువు ఎట్లు బ్రతుకును? అవివేకముచేత జగన్మాతయగు జానకి నీచే కొనిరాబడినది (42). రాజా! క్షణములో నశించు సంసారమందు క్షణభంగురమగు శరీరమందు ఇరువదినాల్గు తత్త్వములో[1] సముదాయమై (43), మల మాంస అస్థులతో,

[1] ప్రకృతి, బుద్ధి, అహంకారము పదునొకండు ఇంద్రియములు పంచ భూతములు పంచ విషయములు మొత్తము 24.

మలమాంసాస్థిదుర్గంధభూయిష్ఠేఽహంకృతాలయే.
నైవాస్థా వ్యతిరిక్తస్య కాయే తవ జడాత్మకే. 44

యత్కృతే బ్రహ్మహత్యాదిపాతకాని కృతాని తే.
భోగభోక్తా తు యో దేహః స దేహోఽత్ర పతిష్యతి. 45

పుణ్యపాపే సమాయాతో జీవేన సుఖదుఃఖయోః.
కారణే దేహయోగాదినాత్మనః కురుతోఽనిశమ్. 46

యావద్దేహోఽస్మి కర్తాస్మీత్యాత్మాహంకురుతేఽవశః.
అధ్యాసాత్తావదేవ స్యాజ్జన్మనాశాదిసంభవః. 47

తస్మాత్త్వం త్యజ దేహాదావభిమానం మహామతే.
ఆత్మాతినిర్మలః శుద్ధో విజ్ఞానాత్మాచలోఽవ్యయః. 48

స్వాజ్ఞానవశతో బంధం ప్రతిపద్య విముహ్యతి.
తస్మాత్త్వం శుద్ధభావేన జ్ఞాత్వాత్మానం సదా స్మర. 49

విరతిం భజ సర్వత్ర పుత్రదారగృహాదిషు.
నిరయేష్వపి భోగః స్యాచ్ఛ్వసూకరతనావపి. 50

దేహం లబ్ధ్వా వివేకాఢ్యం ద్విజత్వం చ విశేషతః.
తత్రాపి భారతే వర్షే కర్మభూమౌ సుదుర్లభమ్. 51

కో విద్వానాత్మసాత్కృత్వా దేహం భోగానుగో భవేత్.
అతస్త్వం బ్రాహ్మణో భూత్వా పౌలస్త్యతనయశ్చ సన్. 52

అజ్ఞానీవ సదా భోగాననుధావసి కిం ముధా.
ఇతః పరం వా త్యక్త్వా త్వం సర్వసంగం సమాశ్రయ. 53

రామమేవ పరాత్మానం భక్తిభావేన సర్వదా.
సీతాం సమర్ప్య రామాయ తత్పాదానుచరో భవ. 54

విముక్తః సర్వపాపేభ్యో విష్ణులోకం ప్రయాస్యసి.
నో చేద్గమిష్యసేఽధోఽధః పునరావృత్తివర్జితః.
అంగీకురుష్వ మద్వాక్యం హితమేవ వదామి తే. 55

సత్సంగతిం కురు భజస్వ హరిం శరణ్యం
శ్రీరాఘవం మరకతోపలకాంతికాంతమ్.
సీతాసమేతమనిశం ధృతచాపబాణం
సుగ్రీవలక్ష్మణవిభీషణసేవితాంఘ్రిమ్. 56

దుర్గంధమయమై, అహంకార నిలయమై జడాత్మకమగు ఆత్మకన్న భిన్నమగు ఈ శరీరమునందు ఆసక్తి నీకెందులకు! (44). బ్రహ్మహత్యాది పాపములు ఏ శరీరమునకై నీచేత చేయబడినవో, భోగభోక్త యగు ఆ శరీరము ఇక్కడ నేల కలియుటకే యున్నది (45). పుణ్య పాపకర్మల వలన సుఖదుఃఖములు జీవుని అనుసరించుచునే యుండును. అవియే దేహ సంబంధాదులను కల్పించి అహర్నిశము సుఖదుఃఖములు కల్గించును (46). దేహము ఉన్నంతవరకు అజ్ఞానమువలన కర్తను నేనే యని ఆత్మ అహంకరించును. ఈ అధ్యాసము జన్మ నాశాదులవరకే ఉండును (47). మహామతీ! అందువలన నీవు దేహాదుల యందభిమానము వీడుము. ఆత్మ అతినిర్మలము. శుద్ధము, విజ్ఞానమయము, అచలము అవ్యయము (48). అజ్ఞానము కారణముగానే బంధము ఏర్పడును. మోహింపచేయును. అందువలన నీవు నిర్మలభావము కలిగి, ఆత్మను తెలిసి సదా ధ్యానించుము (49). పుత్రదార గృహాదులందు ఎల్లవానియందు వైరాగ్యము పొందుము. కుక్కలుగా, సూకరములుగా దేహము పొందినను, నరకమునందు కూడా భోగములు లభించియే తీరుచున్నవి (50). వివేక యుతమగు దేహమును పొంది, అందునను విశేషరూప మగు ద్విజత్వమును, అంతియేకాక కర్మభూమియగు భారత వర్షమందు జననము సుదుర్లభము (51). ఏ విద్వాంసుడు దేహమునందు ఆత్మభావము పొంది భోగము అనుభవించును? అట్టియెడ బ్రాహ్మణుడవై పుట్టి, పౌలస్త్య తనయుడవై (52), అజ్ఞానివలె ఎల్లవేళల భోగములవెనుక ఏల యిట్లు వృథాగా పరుగులిడుట! ఇప్పటినుండి యైనను నీవు సర్వమునందలి ఆసక్తి వదలి, పరముడగు రామునే ఎల్లపుడు భక్తిభావముతో ఆశ్రయింపుము. రామునకు సీతను సమర్పించి, అతని పాదానుచరుడవు కమ్ము. అన్ని పాపముల నుండి విముక్తుడవై విష్ణులోకము నకు వెళ్లెదవు. లేనిచో దుర్లభమగు మానవజన్మ నొందక, అంతకంతకు అధఃపతితుడవు కాగలవు. యిక ఉద్ధరింప బడుటకు గత్యంతరమే లేదు. నామాటను చెవిని పెట్టుకొనుము. హితమునే చెప్పుచుంటిని (55). సత్పురుషుల నాశ్రయించుము. శరణాగతవత్సలుడు, మరకత మణివర్ణశోభితుడు, సీతాసమేతుడు, ధృతచాప బాణుడు, సుగ్రీవ లక్ష్మణ విభీషణ సేవిత పాదద్వయుడు, తాపహరుడు అగు శ్రీరాఘవుని అనిశము స్మరించుము. భజించుము!" (56).

ఇది శ్రీమదధ్యాత్మరామాయణాంతర్గత ఉమామహేశ్వరసంవాదములో యుద్ధకాండ చతుర్థ సర్గము ।।4।।

---- ★★★★ ---

ఓం

# పంచమ సర్గము

## శుకుని పూర్వచరిత్ర, మాల్యవంత హితోపదేశము, సంగ్రామారంభము

### శ్రీ మహాదేవ ఉవాచ

శ్రుత్వా శుకముఖోద్గీతం వాక్యమజ్ఞాననాశనమ్,
రావణః క్రోధతామ్రాక్షో దహన్నివ తమబ్రవీత్. 1

అనుజీవ్య సుదుర్బుద్ధే గురువద్భాషసే కథమ్,
శాసితాఽహం త్రిజగతాం త్వం మాం శిక్షన్న లజ్జసే. 2

ఇదానీమేవ హన్మి త్వాం కిన్తు పూర్వకృతం తవ,
స్మరామి తేన రక్షామి త్వాం యద్యపి వధోచితమ్. 3

ఇతో గచ్ఛ విమూఢ త్వమ్
ఏవం శ్రోతుం న మే క్షమమ్,
మహాప్రసాద ఇత్యుక్త్వా
వేపమానో గృహం యయౌ. 4

శుకోఽపి బ్రాహ్మణః పూర్వం బ్రహ్మిష్ఠో బ్రహ్మవిత్తమః,
వానప్రస్థవిధానేన వనే తిష్ఠన్ స్వకర్మకృత్. 5

దేవానామభివృద్ధ్యర్థం వినాశాయ సురద్విషామ్,
చకార యజ్ఞవితతిమవిచ్ఛిన్నాం మహామతిః. 6

రాక్షసానాం విరోధోఽభూచ్ఛుకో దేవహితోద్యతః,
వజ్రదంష్ట్ర ఇతి ఖ్యాతస్తత్రైకో రాక్షసో మహాన్. 7

అంతరం ప్రేప్సురాతిష్ఠచ్ఛుకాపకరణోద్యతః,
కదాచిదాగతోఽగస్త్యస్తస్యాశ్రమపదం మునేః. 8

తేన సమ్పూజితోఽగస్త్యో భోజనార్థం నిమంత్రితః,
గతే స్నాతుం మునౌ కుంభసంభవే ప్రాప్య చాంతరమ్. 9

అగస్త్యరూప ధృక్ సోఽపి రాక్షసః శుకమబ్రవీత్,
యది దాస్యసి మే బ్రహ్మన్ భోజనం దేహి సామిషమ్. 10

శ్రీ మహాదేవుడిట్లనెను - "ఓ పార్వతీ! శుక ముఖమునుండి వెలువడిన, అజ్ఞానవినాశకములగు ఆ మాటల విని రావణుడు క్రోధ తామ్రాక్షుడై అతనిని దహించి వేయునట్లు చూచుచు ఇట్లనెను (1) - "ఓరి దుర్బుద్ధీ! నా వలన జీవికతో బ్రతికెడి నీవు ఇట్లు గురువువలె ఎట్లు మాట్లాడెదవు? మూడు లోకములను శాసించినవాడనే! అట్టి వానిని నాకు నీవు ఉపదేశించుటకు సిగ్గులేదా! (2) ఇపుడే నిన్ను వధించియుందును. కాని నీవు ముందు చేసినవి తలచికొని నీవు వధార్హుడవైనను విడిచిపెట్టుచున్నాను (3).

ఇటనుండి పొమ్మూఢుడా! నేనిట్టి మాటలు విన జాలను!". శుకుడు 'మహాప్రసాదమని' పలికి, వణకి పోవుచు గృహమునకు పోయెను (4).

పూర్వము శుకుడు బ్రాహ్మణుడు. బ్రహ్మిష్ఠుడు, బ్రహ్మజ్ఞాని. అతడు వానప్రస్థుడై అడవి యందుండి, ఆశ్రమోచిత కర్మలు ఆచరించుచు దేవతల వృద్ధికొరకు రాక్షసుల వినాశము నుద్దేశించి, మహామతియై యజ్ఞ పరంపరను అవిచ్ఛిన్నముగా చేసెను (5-6). అందువలన శుకుడు రాక్షసులకు విరోధి, దేవతలకు హితుడు అయ్యెను. నాడు వజ్రదంష్ట్రుడను గొప్పరాక్షసుడు ఒకడు ఉండెడివాడు (7). శుకునికి అపకారము చేయనెంచి అవకాశమునకు ఎదురు చూచుచుండెను. ఒకనాడు శుకుని మున్యాశ్రమమునకు అగస్త్యుడు వచ్చెను (8). అగస్త్యుడు శుకునిచే బాగుగా పూజింపబడి, అతనిచే భోజనము చేసి వెడలుటకు ప్రార్థింపబడెను. అగస్త్యముని స్నానమునకు వెడలగా అవకాశమును పొంది (9), ఆ వజ్రదంష్ట్రుడను రాక్షసుడు అగస్త్య రూపము దాల్చి శుకునితో ఇట్లనెను - "బ్రహ్మన్! నాకు భోజనము నీయదలచితివేని మాంసయుత మైన భోజనము పెట్టుము (10). మేకశరీరమునందలి

బహుకాలం న భుక్తం మే మాంసం ఛాగాంగసంభవమ్,
తథేతి కారయామాస మాంసభోజ్యం సవిస్తరమ్. 11

ఉపవిష్టే మునౌ భోక్తుం రాక్షసోఽతీవ సుందరమ్,
శుకభార్యావపుర్ధృత్వా తాం చాంతర్మోహయన్ ఖలః. 12

నరమాంసం దదౌ తస్మై సుపక్వం బహువిస్తరమ్,
దత్త్వైవాంతర్దధే రక్షస్తతో దృష్ట్వా చుకోప సః. 13

అమేధ్యం మానుషం మాంసమగస్త్యః శుకమబ్రవీత్,
అభక్ష్యం మానుషం మాంసం దత్తవానసి దుర్మతే. 14

మహ్యం త్వం రాక్షసో భూత్వా తిష్ఠ త్వం మానుషాశనః,
ఇతి శప్తః శుకో భీత్యా ప్రాహాగస్త్యం మునే త్వయా. 15

ఇదానీం భాషితం మేఽద్య మాంసం దేహీతి విస్తరమ్,
తథైవ దత్తం భో దేవ కిం మే శాపం ప్రదాస్యసి. 16

శ్రుత్వా శుకస్య వచనం ముహూర్తం ధ్యానమాస్థితః,
జ్ఞాత్వా రక్షః కృతం సర్వం తతః ప్రాహ శుకం సుధీః. 17

తవాపకారిణా సర్వం రాక్షసేన కృతం త్విదమ్,
అవిచార్యైవ మే దత్తః శాపస్తే మునిసత్తమ. 18

తథాపి మే వచోఽమోఘమేవమేవ భవిష్యతి,
రాక్షసం వపురాస్థాయ రావణస్య సహాయకృత్. 19

తిష్ఠ తావద్యదా రామో దశాననవధాయ హి,
ఆగమిష్యతి లంకాయాః సమీపం వానరైః సహ. 20

ప్రేషితో రావణేన త్వం చారో భూత్వా రఘూత్తమమ్,
దృష్ట్వా శాపాద్వినిర్ముక్తో బోధయిత్వా చ రావణమ్. 21

తత్త్వజ్ఞానం తతో ముక్తః పరం పదమవాప్స్యసి,
ఇత్యుక్తోఽగస్త్యమునినా శుకో బ్రాహ్మణసత్తమః. 22

మాంసముతో చాలకాలముగా నేను తినలేదు''. 'అటులే' యని శుకుడు పుష్కలముగా మాంసభోజనమే తయారు చేయించెను (11). అగస్త్యుడు భోజనమునకు కూర్చుండగా ఆ రాక్షసుడు అతిసుందరియగు శుకుని భార్యరూపము ధరించి, ఆమెనుకూడ మోహింపచేసి, ఖలుడగు నాతడు వివిధకరములుగా బాగుగా వండిన నరమాంసభోజనము ఆ మునిశ్రేష్ఠునకు వడ్డించెను. అటుల భోజనము వడ్డించి అప్పుట కప్పుటనే రాక్షసుడు అంతర్ధానమయ్యెను. అభక్ష్యనరమాంసమును చూచి అగస్త్యుడు కోపించెను. అగస్త్యుడు శుకునితో ఇట్లనెను - ''దుర్మతీ! అపవిత్రము భుజింపరానిదగు నరమాంసమును ఇచ్చినవాడవైతివి. (12-14). నేటినుండి రాక్షసుడవై నరమాంస భక్షకుడవై చరింతువుగాక!''. ఇటుల శపించ బడిన శుకుడు భీతిల్లి, అగస్త్యునితో ఇట్లనెను - ''మునీశ్వరా! ఇపుడే కదా పుష్కలముగా రకరకములుగా మాంసమిమ్మని మీరు అడిగితిరి! దేవా! అదే ఇచ్చితిని. మరి నాకెందులకీ శాపము (15-16)''

శుకుని యీ మాటలు విని కొంత తడవు ధ్యానమగ్నుడై రాక్షసునిచే చేయబడినదంతయు తెలిసికొని ధీమంతుడగు అగస్త్యుడు శుకునితో ఇట్లనెను (17) ''ఇదంతయు నీకపకారము చేయదలచిన రక్కసుని కృత్యము. మునిసత్తమా! విచారింపబడకయే ఈ శాపము ఈయబడినది (18). అయినను నా మాట అమోఘమే అయితీరును. నీవు రాక్షసరూపము నొంది, రావణ సహాయుడవై నిలువుము. అచట నీవు రావణవధార్థమై లంకానగరమునకు వానర సహాయుడై రాముడు వచ్చునంత వరకు నిలచియుండుము. రావణునిచే నీవు పంపబడి, చారుడవై వెడలి, రఘురాముని దర్శించి శాపము తొలగి, రావణునికి తత్త్వజ్ఞానమును ఉపదేశించి ముక్తుడవై పరమ పదమును పొందగలవు''. ఇటుల అగస్త్యునిచే అనుగ్రహింప బడిన బ్రాహ్మణోత్తముడు శుకుడు (19-22) రాక్షసుడై

బభూవ రాక్షసః సద్యో రావణం ప్రాప్య సంస్థితః,
ఇదానీం చారరూపేణ దృష్ట్వా రామం సహానుజమ్. 23

రావణం తత్త్వవిజ్ఞానం బోధయిత్వా పునర్ద్రుతమ్,
పూర్వవద్బ్రాహ్మణో భూత్వా స్థితో వైఖానసైః సహ.24

వెనువెంటనే రావణుని కొలువుచేరి, ఇప్పటి చారుని రూపములో రాముని రామానుజసహాయుని చూచి (23), రావణునికి తత్త్వోపదేశము చేసి, వెంటనే పూర్వమువలెనే బ్రాహ్మణుడై తన సాటి వానప్రస్థులతో మండసాగెను (24).

తతః సమాగమద్వృద్ధో మాల్యవాన్ రాక్షసో మహాన్,
బుద్ధిమాన్నీతినిపుణో రాజ్ఞో మాతుః ప్రియః పితా. 25

ప్రాహ తం రాక్షసం వీరం ప్రశాంతేనాంతరాత్మనా,
శృణు రాజన్వచో మేఽద్య శ్రుత్వా కురు యథేప్సితమ్.
26

యదా ప్రవిష్టా నగరీం జానకీ రామవల్లభా,
తదాది పుర్యాం దృశ్యన్తే నిమిత్తాని దశానన. 27

ఘోరాణి నాశహేతూని తాని మే వదతః శృణు,
ఖరస్తనితనిర్ఘోషా మేఘా అతిభయంకరాః 28

శోణితేనాభివర్షన్తి లంకాముష్ణేన సర్వదా,
రుదన్తి దేవలింగాని స్విద్యన్తి ప్రచలంతి చ. 29

కాలికా పాండురైర్దంతైః ప్రహసత్యగ్రతః స్థితా,
ఖరా గోషు ప్రజాయంతే మూషకా నకులైః సహ. 30

మార్జారేణ తు యుధ్యన్తి పన్నగా గరుడేన తు,
కరాలో వికటో ముండః పురుషః కృష్ణపింగలః. 31

కాలో గృహాణి సర్వేషాం కాలే కాలే త్వవేక్షతే,
ఏతాన్యన్యాని దృశ్యంతే నిమిత్తాన్యుద్భవంతి చ. 32

అతః కులస్య రక్షార్థం శాంతిం కురు దశానన,
సీతాం సత్కృత్య సధనాం రామాయాశు ప్రయచ్ఛ భోః.
33

అంతట మహాత్ముడు, బుద్ధిమంతుడు నీతిజ్ఞుడు, రావణుని అత్యంతము ఇష్టుడగు మాతామహుడు వృద్ధ రాక్షసుడు మాల్యవంతుడు వచ్చెను (25). రాక్షసేంద్రుడగు రావణునితో ఆతడిట్లనెను - ''రాజా! ప్రశాంతమగు మనసుతో ఇపుడు నా మాటలు విని, నీకు నచ్చిన పని చేయుము. రాముని ప్రియురాలు జానకి ఏనాడు మన నగరమున కాలిడెనో నాయనా! దశాననా! నాటినుండి ఘోరములు రక్షోనాశక సూచకములు అగు శకునములు కానవచ్చుచున్నవి. వాటిని నేను చెప్పెద వినుము! మేఘములు అతి భయంకరములై, తీక్షణమగు ఉరుములతో, గర్జించుచు లంకానగరమును సర్వదా వేడి నెత్తురులు వర్షించు చున్నవి. దేవతామూర్తులు రోదించుచున్నవి. చెమటలు గ్రక్కుచున్నవి. కంపించుచున్నవి (26-29). కాళిక తన పాండుర వర్ణ దంతములు అగుపడునట్లు రాక్షసుల ఎదుట నిలబడి పగలబడి నవ్వుచున్నది. ఆవులు గాడిదలను ఈనుచున్నవి. ఎలుకలు ముంగిసలు పిల్లులతో, పాములు గరుడపక్షులతో పోరుచున్నవి. భయంకరుడు, బీభత్సవదనుడు, బోడితల వాడు, నల్లనిరూపువాడు, కాలపురుషుడు రాక్షసుల ఇండ్లను పదేపదే చూచుచున్నాడు. ఇట్టివి ఇతరములు శకునములు కనిపించుచున్నవి. క్రొత్తవి పుట్టుచున్నవి కూడా (30-32). ఇందువలన రాక్షసకుల రక్షణకై శాంతివిధిని ఆచరించుము. ఓయీ! సీతను సత్కరించి, ధనయుతముగా (సారె సంబారములతో) శ్రీరామునికి అప్పగించుము (33).

రామం నారాయణం విద్ధి విద్వేషం త్యజ రాఘవే,
యత్పాదపోతమాశ్రిత్య జ్ఞానినో భవసాగరమ్. 34

తరంతి భక్తిపూతాన్తాస్తతో రామో న మానుషః,
భజస్వ భక్తిభావేన రామం సర్వహృదాలయమ్. 35

యద్యపి త్వం దురాచారో భక్త్యా పూతో భవిష్యసి,
మద్వాక్యం కురు రాజేంద్ర కులకౌశలహేతవే. 36

తత్తు మాల్యవతో వాక్యం హితముక్తం దశాననః,
న మర్షయతి దుష్టాత్మా కాలస్య వశమాగతః. 37

మానవం కృపణం రామమేకం శాఖామృగాశ్రయమ్,
సమర్థం మన్యసే తేన హీనం పిత్రా మునిప్రియమ్. 38

రామేణ ప్రేషితో నూనం భాషసే త్వమనర్గలమ్,
గచ్ఛ వృద్ధోఽసి బంధుస్త్వం సోఢం సర్వం త్వయోదితమ్. 39

ఇతో మత్కర్ణపదవీం దహత్యేతద్వచస్తవ,
ఇత్యుక్త్వా సర్వసచివైః సహితః ప్రస్థితస్తదా. 40

ప్రాసాదాగ్రే సమాసీనః పశ్యన్వానరసైనికాన్,
యుద్ధాయాయోజయత్సర్వరాక్షసాన్సముపస్థితాన్. 41

రామోఽపి ధనురాదాయ లక్ష్మణేన సమాహృతమ్,
దృష్ట్వా రావణమాసీనం కోపేన కలుషీకృతః. 42

కిరీటినం సమాసీనం మంత్రిభిః పరివేష్టితమ్,
శశాంకార్ధనిభేనైవ బాణేనైకేన రాఘవః. 43

శ్వేతచ్ఛత్రసహస్రాణి కిరీటదశకం తథా,
చిచ్ఛేద నిమిషార్ధేన తదద్భుతమివాభవత్. 44

శ్రీరాముడు నారాయణుడని తెలిసికొనుము. రాఘవుని యందు ద్వేషము వదలుము. ఏ మహానుభావుని పాదము లనెడు నావనాశ్రయించి జ్ఞానులగువారు సంసారసాగరమును తరింతురో, ఆ రాముడు మానవుడు కాడు. అతనిని, సర్వ హృదయ నివాసునిగా తెలిసి, రాముని భక్తిపూర్వకముగా సేవింపుము (34-35). నీవు దురాచారుడవైనను రామభక్తి చేత పవిత్రుడవగుదువు. రాజేంద్రా! రాక్షసకుల క్షేమము కొరకైన నా వాక్యములను అంగీకరింపుము (36)''. ఈ విధమగు మాల్యవంతుని హితవచనములను దుష్టాత్ముడగు దశాననుడు కాలవశముననే సహింపలేకపోయెను (37). అతడిట్లనెను -

''తండ్రీ! ఆ మానవుని, అల్పుని, ఏకాకిని, వానర సాయమును గొన్నవానిని, హీనుని, పితృబహిష్కృతుని, మునిజన ప్రియుని, రాముని సమర్థునిగా ఎటుల తలచు చుంటివి? రాముడే నిన్ను పంపించినట్లున్నది. నీవు ఏ అడ్డు అదుపు లేక మాట్లాడుచున్నావు. పొమ్ము! వృద్ధుడవు, బంధుడవు, కనుకనే నీవన్నదంతయు సహించితిని (38-39). నీ అన్నిమాటలు నాచెవులను అగ్ని కురిపించుచు దహించుచున్నవి''. ఇట్లు చెప్పి మంత్రులందరితో కూడి అటనుండి వెడలిపోయెను (40). తాను ప్రాసాదమును అధిరోహించి కూర్చుండి వానరసైనికులను చూచుచు, తనను చేరియున్న రాక్షసులనందరను యుద్ధమునకు ఆయత్తము చేయసాగెను (41). రావణుడట్లు కిరీటములు ధరించి మంత్రులతో కూర్చుండియుండుట చూచి లక్ష్మణుడు అందించిన ధనువునందుకొని రాముడు అతి కోపముతో (42), అర్ధచంద్రాకృతి గల ఒకేఒక్క బాణముతో అతని సహస్ర సంఖ్యాకములగు వెల్ల గొడుగు లను, పది కిరీటములను ఖండించివేసెను. ఇదంతయు అర్ధనిమేషములో జరుగుట మహాశ్చర్యము (43-44).

లజ్జితో రావణస్తూర్ణం వివేశ భవనం స్వకమ్,
ఆహూయ రాక్షసాన్ సర్వాన్ప్రహస్తప్రముఖాన్ ఖలః. 45

వానరైః సహ యుద్ధాయ నోదయామాస సత్వరః,
తతో భేరీమృదంగాద్యైః పణవానకగోముఖైః. 46

మహిషోష్ట్రైః ఖరైః సింహైర్ద్వీపిభిః కృతవాహనాః,
ఖడ్గశూలధనుః పాశయష్టితోమరశక్తిభిః. 47

లక్షితాః సర్వతో లంకాం ప్రతిద్వారముపాయయుః,
తత్పూర్వమేవ రామేణ నోదితా వానరర్షభాః. 48

ఉద్యమ్య గిరిశృంగాణి శిఖరాణి మహాన్తి చ,
తరూంశ్చోత్పాట్య వివిధాన్యుద్ధాయ హరియూథపాః. 49

ప్రేక్షమాణా రావణస్య తాన్యనీకాని భాగశః,
రాఘవప్రియకామార్థం లంకామారురుహుస్తదా. 50

తే ద్రుమైః పర్వతాగ్రైశ్చ ముష్టిభిశ్చ ప్లవంగమాః,
తతః సహస్రయూథాశ్చ కోటియూథాశ్చ యూథపాః. 51

కోటీశతయుతాశ్చాన్యే రురుధుర్నగరం భృశమ్,
ఆప్లవంతః ప్లవన్తశ్చ గర్జన్తశ్చ ప్లవంగమాః. 52

రామో జయత్యతిబలో లక్ష్మణశ్చ మహాబలః,
రాజా జయతి సుగ్రీవో రాఘవేణానుపాలితః. 53

ఇత్యేవం ఘోషయన్తశ్చ సమం యుయుధిరేఽరిభిః,
హనూమానంగదశ్చైవ కుముదో నీల ఏవ చ. 54

నలశ్చ శరభశ్చైవ మైందో ద్వివిద ఏవ చ,
జాంబవాన్ దధివక్త్రశ్చ కేసరీ తార ఏవ చ. 55

అన్యే చ బలినః సర్వే యూథపాశ్చ ప్లవంగమాః,
ద్వారాణ్యుత్ప్లుత్య లంకాయాః సర్వతో రురుధుర్భృశమ్,
తదా వృక్షైర్మహాకాయాః పర్వతాగ్రైశ్చ వానరాః. 56

నిజఘ్నుస్తాని రక్షాంసి నఖైర్దన్తైశ్చ వేగితాః,
రాక్షసాశ్చ తదా భీమా ద్వారేభ్యః సర్వతో రుషా. 57

సిగ్గుచెందిన రావణుడు వెంటనే తన భవనము లోనికి పోయెను. అంతట దురాత్ముడగు నాతడు ప్రహస్త ప్రముఖులగు రాక్షసుల నందర రావించి (45), సత్వరుడై వానరులతో యుద్ధమునకు ప్రేరేపించెను. అంతట భేరి మృదంగాదుల, పణవ ఆనక గోముఖములు మ్రోయించుచు దున్నలు, ఒంటెలు, గాడిదలు, సింహములు, వ్యాఘ్రములు వాహనములుగా ఖడ్గము, శూలము, ధనుస్సు, పాశము, దండము, తోమరములు, శక్తి మొదలగు ఆయుధములను చేతబట్టి లంకానగర ద్వారమును చేరి వ్యూహములుగా నిలచిరి. అంతకుముందే వానరవీరులు రామునిచేత నాజ్ఞాపించబడిరి (46 - 48). యుద్ధమునకై గొప్పవైన కొండకొమ్ములు, శిలలు, ధరించి నానావిధములగు చెట్లు పెకలించి, ఆ వానరశ్రేష్ఠులు విభాగములుగానున్న రావణుని రాణువను చూచుచు శ్రీరామునికి ప్రియము కలిగించువారై లంకానగరము ముట్టడించిరి (49-50). వేయిమంది యున్న దళములు, కోటిమంది యున్న దళములు, వాని దళవాయిలు, శతకోటి యూథములు, తరులు, గిరిశిఖరులు, పిడికిళ్ళ ఆయుధములుగా లంకానగరమును చుట్టుముట్టిరి. ఎగురుచు, దూకుచు, గర్జించుచు, ఆగడ్తల నీదుచు, వానరవీరులు 'అత్యంత బలశాలి రామునకు జయము! మహాబలి లక్ష్మణునకు కూడ జయము. రాఘవునిచే పాలింపబడు సుగ్రీవ మహారాజునకు జయము'' (51-53). ఇట్లు ఘోషించుచు శత్రువులతో యుద్ధము చేయసాగిరి.

హనుమ, అంగద, కుముద, నీల, నల, శరభ, మైంద, ద్వివిద, జాంబవాన్, దధిముఖ, కేసరీ, తార, ప్రముఖులు, ఇతర బలశాలురగు సర్వ వానర యోధాను యోధులు లంకాద్వారములు లంఘించి, అంతట చుట్టుముట్టిరి. మహాకాయులు తరులతో, వానర వీరులు గిరి శిఖరములతో, నఖములతో, దంతములతో రాక్షసులను వేధిరి, గాయపరిచిరి. అంత భయంకరులగు మహా కాయులు రాక్షసులు కూడా అతికోపముతో (54-57), ద్వారము

నిర్గత్య భిందిపాలైశ్చ ఖడ్గైః శూలైః పరశ్వధైః,
నిజఘ్నుర్వానరానీకం మహాకాయా మహాబలాః. 58

రాక్షసాంశ్చ తథా జఘ్నుర్వానరా జితకాశినః,
తదా బభూవ సమరో మాంసశోణితకర్దమః. 59

రక్షసాం వానరాణాం చ సంబభూవాద్భుతోపమః,
తే హయైశ్చ గజైశ్చైవ రథైః కాంచనసన్నిభైః. 60

రక్షోవ్యాఘ్రా యుయుధిరే నాదయంతో దిశో దశ,
రాక్షసాశ్చ కపీంద్రాశ్చ పరస్పరజయైషిణః. 61

రాక్షసాన్వానరా జఘ్నుర్వానరాంశ్చైవ రాక్షసాః,
రామేణ విష్ణునా దృష్టా హరయో దివిజాంశజాః. 62

బభూవుర్బలినో హృష్టాస్తదా పీతామృతా ఇవ,
సీతాభిమర్శపాపేన రావణేనాభిపాలితాన్. 63

హతశ్రీకాన్ హతబలాన్ రాక్షసాన్ జఘ్నురోజసా,
చతుర్థాంశావశేషేణ నిహతం రాక్షసం బలమ్. 64

స్వసైన్యం నిహతం దృష్ట్వా మేఘనాదోఽతి రుష్టధీః,
బ్రహ్మదత్తవరః శ్రీమానన్తర్ధానం గతోఽసురః. 65

సర్వాస్త్రకుశలో వ్యోమ్ని బ్రహ్మాస్త్రేణ సమంతతః,
నానావిధాని శస్త్రాణి వానరానీకమర్దయన్. 66

వవర్ష శరజాలాని తదద్భుతమివాభవత్,
రామోఽపి మానయన్బ్రాహ్మమస్త్రమస్త్రవిదాం వరః.67

క్షణం తూష్ణీమువాసాథ దదర్శ పతితం బలమ్,
వానరాణాం రఘుశ్రేష్ఠశ్చుకోపానలసన్నిభః. 68

చాపమానయ సౌమిత్రే బ్రహ్మాస్త్రేణాసురం క్షణాత్,
భస్మీకరోమి మే పశ్య బలమద్య రఘూత్తమ! 69

మేఘనాదోఽపి తచ్ఛ్రుత్వా రామవాక్యమతంద్రితః,
తూర్ణం జగామ నగరం మాయయా మాయినోఽసురః.

నుండి వెలికివచ్చి, భిండివాలములు, ఖడ్గములు, శూలములు, పరశువులు మొదలైన ఆయుధములతో వానర సైన్యమును కొట్టిరి (58). విజయదర్పముతో శోభితులైన వానరులు తిరిగి రాక్షసులను మోదిరి. రణరంగమంతయు రక్తమాంసము లతో బురదయై పోవునట్లు, వానర నిశాచరుల యుద్ధము అద్భుతముగా పెచ్చురిల్లెను. రాక్షస శ్రేష్ఠులు గుఱ్ఱములను ఏనుగులను, కాంచనమయములగు తేరులను అధిరోహించి దశదిశలు పిక్కటిల్ల నాదములు చేయుచు, యుద్ధము చేసిరి. పరస్పర జిగీషతో రాక్షసులు వానరులను, వానరులు రాక్షసులను మోదసాగిరి. శ్రీవిష్ణు అవతారమగు రాముని దృష్టిచేత దేవాంశజులైన వానరులు (59-62), అమృతపానము చేసినవారివలె తృప్తులై క్రమముగా బలము పుంజుకొనసాగిరి. సీతాభిమర్శనము చేత రావణ పాలితులగు రాక్షసులు తేజస్సు తగ్గి బలహీనులగుచుండిరి. అప్పుడు వానరులు వినహాత్మ పరాక్రమవంతులై రాక్షసులను వధించసాగిరి. క్రమముగా రావణసైన్యమున రాక్షస బలము నాల్గవవంతు మిగిలెను (63-64).

తన సైన్యము ఇట్లు నిహతమగుటను చూచి మేఘనాథుడు అత్యంత క్రుద్ధుడై, బ్రహ్మదేవుని వరము పొందిన తేజస్వియగు అసురుడు అంతర్ధానము చెందెను. ఆకాశమునందుండి (తాను ఎవరికీ కనిపించకుండా వుండి, అందరిని తాను చూచుచు) బ్రహ్మాస్త్రముతో నానావిధ శస్త్రములను ప్రయోగించి వానరసైన్యమును పీడించెను. అనంతరము అతడు రామునిపై శరపరంపరను వర్షించెను. అది అత్యద్భుతముగా నుండెను. అస్త్రవిదులలో వరిష్ఠుడగు రాముడుకూడా బ్రహ్మాస్త్రమును గౌరవించుటకై తన బలము నేలకూలుచున్నను క్షణకాలము మిన్నకుండెను. అంతట రఘుకులతిలకుడు అత్యంత క్రోధముతో అగ్నివలె ప్రజ్వలించుచు, ''సౌమిత్రీ! నా వింటినిటు కొనిరమ్ము. క్షణములో బ్రహ్మాస్త్రముతో వీనిని భస్మము చేసెదను. రఘూత్తమా (లక్ష్మణా)! నేడు నా బలము చూచెదవు గాని!'' మేఘనాథుడా రాముని మాట విని, కడుంగడు జాగ్రత్తతో మహిత మాయోపాయమతి యగుటచే మాయమై వేగముగా నగరములోనికి పోయెను (65-70). నేలకూలిన

పతితం వానరానీకం దృష్ట్వారామోఽతిదుఃఖితః,
ఉవాచ మారుతిం శీఘ్రం గత్వా క్షీరమహోదధిమ్. 71

తత్ర ద్రోణగిరిర్నామ దివ్యౌషధిసముద్భవః,
తమానయ ద్రుతం గత్వా సంజీవయ మహామతే. 72

వానరౌఘాన్మహాసత్త్వాన్కీర్తిస్తే సుస్థిరా భవేత్,
ఆజ్ఞా ప్రమాణమిత్యుక్త్వా జగామానిలనందనః. 73

ఆనీయ చ గిరిం సర్వాన్వానరాన్వానరర్షభః,
జీవయిత్వా పునస్తత్ర స్థాపయిత్వాయయౌ ద్రుతమ్. 74

పూర్వవద్భైరవం నాదం వానరాణాం బలౌఘతః,
శ్రుత్వా విస్మయమాపన్నో రావణో వాక్యమబ్రవీత్. 75

రాఘవో మే మహాన్ శత్రుః ప్రాప్తో దేవవినిర్మితః,
హంతుం తం సమరే శీఘ్రం గచ్ఛంతు మమ యూథపాః. 76

మంత్రిణో బాంధవాః శూరా యే చ మత్ప్రియకాంక్షిణః,
సర్వే గచ్ఛంతు యుద్ధాయ త్వరితం మమ శాసనాత్. 77

యే న గచ్ఛంతి యుద్ధాయ భీరవః ప్రాణవిప్లవాత్,
తాన్హనిష్యామ్యహం సర్వాన్మచ్ఛాసనపరాఙ్ముఖాన్. 78

తచ్ఛ్రుత్వా భయసంత్రస్తా నిర్జగ్ముః రణకోవిదాః,
అతికాయః ప్రహస్తశ్చ మహానాదమహోదరౌ. 79

దేవశత్రుర్నికుంభశ్చ దేవాంతకనరాంతకౌ,
అపరే బలినః సర్వే యయుర్యుద్ధాయ వానరైః. 80

ఏతే చాన్యే చ బహవః శూరాః శతసహస్రశః,
ప్రవిశ్య వానరం సైన్యం మమన్థుర్బలదర్పితాః. 81

భుశుండీభిందిపాలైశ్చ బాణైః ఖడ్గైః పరశ్వధైః,
అస్త్రైశ్చ వివిధైరస్త్రైర్నిజఘ్నుర్హరియూథపాన్. 82

వానరానీకమును చూచి రాముడు అతిదుఃఖితుడై ఇట్లు మారుతికి చెప్పెను - ''వేగమే పోయి, క్షీరసాగరమునకు చేరి, అట దివ్యౌషధములు ఉత్పన్నమగు ద్రోణగిరి యున్నది. దానిని గొనివచ్చి శీఘ్రమే మహాసత్త్వులగు ఈ వానరవీరులను మరల బ్రతికింపుము. నీ కీర్తి స్థిరమగుగాక''. ''మీ ఆజ్ఞయే చాలును'' అనుచు అనిలనందనుడు వెడలిపోయెను (71-73). వానర వృషభుడు ఆంజనేయుడు ద్రోణగిరిని కొనివచ్చి అందరు మృతవానరులను బ్రతికించి మరల గిరిని పూర్వపుస్థానమందే నిలిపి, తిరిగివచ్చెను (74). వానర వ్యూహమునుండి ఇతఃపూర్వమువలెనే భైరవమగు నాదము విని, రావణుడు ఆశ్చర్యపడి యిట్లనెను (75) - ''దేవతలచే రూపించబడిన రాఘవుడు నాకు పరమశత్రువుగా ఇటకు ప్రాప్తించెను. నా చమూపతులందరు యుద్ధమున అతనిని పట్టుబెట్టుటకు వేగముగా వెడలుదురు గాక! నా శాసనముగా నా ప్రియకాంక్షులగువారు ఎవరెవరుండిరో ఆ యా మంత్రులు బాంధవులు, శూరులు అందరును శీఘ్రముగా యుద్ధమునకు వెడలుదురుగాక! (77). నా శాసనమును ఉల్లంఘించినవారిని, ప్రాణభయముచే భీరులై యుద్ధమునకు పోనివారిని అందరిని నేనే వధించి వేసెదను'' (78). అదివిని భయసంత్రస్తులై, రణకోవిదులగు అతికాయ, ప్రహస్త, మహానాద, మహోదర, దేవశత్రు, నికుంభ, దేవాంతక, నరాంతక - ఇత్యాది వీరులు, ఇతర బలశాలురు అందరు వానరులతో యుద్ధమునకు బయలు వెడలిరి (79-80). వీరును మరి ఇతరులు, వందలవేల శూరులు కపిసైన్యములోనికి చొచ్చుకొనిపోయి బలదర్పితులై వారిని భుశుండి, భిండివాల, బాణ, ఖడ్గ, పరశువులు, ఇతర వివిధములగు ఆయుధములతో హరివీరులను మర్దించసాగిరి (81-82).

తే పాదపైః పర్వతాగ్రై ర్నఖదంష్ట్రైశ్చ ముష్టిభిః,
ప్రాణైర్విమోచయామాసుః సర్వరాక్షసయూథపాన్. 83

వానరవీరులు తరులతో, గిరులతో, నఖ దంష్ట్రములతో, ముష్టిఘాతములతో, రాక్షససేనానాయకులను ప్రాణములనుండి ముక్తులను చేయసాగిరి (83).

రామేణ నిహతాః కేచిత్సుగ్రీవేణ తథాపరే,
హనూమతా చాంగదేన లక్ష్మణేన మహాత్మనా,
యూథపైర్వానరాణాం తే నిహతాః సర్వరాక్షసాః. 84

రామునిచే కొందరు, మరికొందరు సుగ్రీవునిచేత, హనుమ, అంగద, మహాత్ముడగు లక్ష్మణుల పాలబడి మరికొందరు, సర్వ రాక్షసులు వానరసమూహములచేత ప్రాణములు కోల్పోయిరి (84).

రామతేజః సమావిశ్య వానరా బలినోఽభవన్,
రామశక్తివిహీనానామేవం శక్తిః కుతో భవేత్. 85

శ్రీరాముని తేజమావేశించిన కారణమున వానరులు అత్యంత బలిష్ఠులై ప్రబలులైన రాక్షసగణమును ఎదుర్కొనగలిగిరి, లేనిచో వారికి ఇంతటి శక్తి ఎక్కడిది? (85).

సర్వేశ్వరః సర్వమయో విధాతా
మాయామనుష్యత్వవిడమ్బనేన,
సదా చిదానందమయోఽపి రామో
యుద్ధాదిలీలాం వితనోతి మాయామ్. 86

సర్వేశ్వరుడు, సర్వమయుడు, సర్వ నియామకుడు, మాయామానుషరూపము ధరించి తాను సర్వకాలముల చిదానందమయుడైయుండి కూడ, మాయచే మానవరూపము నటించుచు యుద్ధాది లీలలను విస్తరింప జేయుచున్నాడు (86).

ఇది శ్రీమదధ్యాత్మరామాయణాంతర్గత ఉమామహేశ్వరసంవాదములో యుద్ధకాండ పంచమ సర్గము ॥5॥

---- ★★★★ ----

ఓమ్

# షష్ఠ సర్గము

## లక్ష్మణుని మూర్ఛ - రామరావణ సంగ్రామము

## సంజీవనీ ఆనయనము - రావణ కాలనేమి సంవాదము

శ్రీమహాదేవ ఉవాచ

శ్రుత్వా యుద్ధే బలం నష్టమతికాయముఖం మహత్,
రావణో దుఃఖసంతప్తః క్రోధేన మహతావృతః. 1

నిధాయేంద్రజితం లంకారక్షణార్థం మహాద్యుతిః,
స్వయం జగామ యుద్ధాయ రామేణ సహ రాక్షసః. 2

దివ్యం స్యందనమారుహ్య సర్వశస్త్రాస్త్రసంయుతమ్,
రామమేవాభిదుద్రావ రాక్షసేంద్రో మహాబలః. 3

వానరాన్బహుశో హత్వా బాణైరాశీవిషోపమైః,
పాతయామాస సుగ్రీవప్రముఖాన్యూథనాయకాన్. 4

గదాపాణిం మహాసత్త్వం తత్ర దృష్ట్వా విభీషణమ్,
ఉత్ససర్జ మహాశక్తిం మయదత్తాం విభీషణే. 5

తామాపతంతీమాలోక్య విభీషణవిఘాతినీమ్,
దత్తాభయోఽయం రామేణ వధార్హో నాయమాసురః.6

ఇత్యుక్త్వా లక్ష్మణో భీమం చాపమాదాయ వీర్యవాన్,
విభీషణస్య పురతః స్థితోఽకంప ఇవాచలః. 7

సా శక్తిర్లక్ష్మణతనుం వివేశామోఘశక్తితః,
యావన్త్యః శక్తయో లోకే మాయాయాః సంభవంతి హి.8

తాసామాధారభూతస్య లక్ష్మణస్య మహాత్మనః,
మాయాశక్త్యా భవేత్కింవా శేషాంశస్య హరేస్తనోః. 9

తథాపి మానుషం భావమాపన్నస్తదనువ్రతః,
మూర్ఛితః పతితో భూమౌ తమాదాతుం దశాననః.10

శ్రీమహాదేవుడిట్లనెను - ''ఓ పార్వతీ! యుద్ధమునందు అతికాయుని నాయకత్వమున తన మహత్‌బలము నశించుట విని, రావణుడు దుఃఖసంతప్తుడై, అత్యంత క్రోధముతో (1), ఇంద్రజిత్తును లంకానగరమునకు కాపుంచి, మహాతేజస్వి యగు నాతడు స్వయముగా రామునితో తలపడుటకై, తన రాక్షసులతో కదలివెళ్లెను (2). సర్వ శస్త్రాస్త్రములు నిండియున్న దివ్యరథమును అధిరోహించి రావణుడు, ఆ మహాబలశాలియగు రాక్షసేంద్రుడు రామునివంకకే ఉరికెను (3). ఎందరెందరో వానరులను వధించి, సుగ్రీవాది ప్రముఖ వానరవీరులను వానరనాయకులను సర్పముల వంటి బాణములతో నేలకూల్చెను (4). మహాసత్త్వుడగు విభీషణుడు గదాపాణిగా కంటబడగా మయునిచే యీయబడిన గొప్ప శక్తి ఆయుధము విభీషణునిపై విడిచెను (5). విభీషణుని చంపగల ఆ శక్తి ఆయుధము మీదపడుచుండగా చూచి, రామునిచే అభయమీయబడినవాడగుటచే, ఈతడు వధార్హుడు కాడు''నుచు వీరుడు లక్ష్మణుడు భయంకరమగు చాపమును గ్రహించి విభీషణుని ముందు కదలని కొండవలె నిలిచెను (6-7). అమోఘమగు శక్తి కలదగుటచే మయశక్తి లక్ష్మణుని శరీరములోనికి దూసుకొనిపోయెను. లోకములో మాయచే ఎన్ని శక్తులు ఉత్పన్నము కాగలవో అట్టి శక్తులన్నిటికి ఆధారమగు శ్రీమహావిష్ణువు స్వరూపభూతుడగు ఆదిశేషు అంశయైన మహాత్ముడు లక్ష్మణుని ఇట్టి శక్తి ఏమి చేయగలదు? (8-9). అయిన అతడు ఈ సమయమున మానుష భావము ధరించియుండుటచేత మూర్ఛితుడై భూమిపై పడిపోయెను. అతనిని తీసికొనిపోవుటకై దశాననుడు చేతులతో కదల్ప నశక్తుడాయెను. ఇది అతనికి ఆశ్చర్యకరమాయెను. సకల జగత్తుయొక్క

హస్తైస్తోలయితుం శక్తో న బభూవాతివిస్మితః,
సర్వస్య జగతః సారం విరాజం పరమేశ్వరమ్. 11

కథం లోకాశ్రయం విష్ణుం తోలయేల్లఘురాక్షసః,
గ్రహీతుకామం సౌమిత్రిం రావణం వీక్ష్య మారుతిః. 12

ఆజఘానోరసి క్రుద్ధో వజ్రకల్పేన ముష్టినా,
తేన ముష్టిప్రహారేణ జానుభ్యామపతద్భువి. 13

అస్యైశ్చ నేత్రశ్రవణైరుద్వమన్ రుధిరం బహు,
విఘూర్ణమాననయనో రథోపస్థ ఉపావిశత్. 14

అథ లక్ష్మణమాదాయ హనూమాన్ రావణార్దితమ్,
అనయద్రామసామీప్యం బాహుభ్యాం పరిగృహ్య తమ్. 15

హనూమతః సుహృత్త్వేన భక్త్యా చ పరమేశ్వరః,
లఘుత్వమగమద్దేవో గురూణాం గురురప్యజః. 16

సా శక్తిరపి తం త్యక్త్వా జ్ఞాత్వా నారాయణాంశజమ్,
రావణస్య రథం ప్రాగాద్రావణోఽపి శనైస్తతః. 17

సంజ్ఞామవాప్య జగ్రాహ బాణాసనమథో రుషా,
రామమేవాభిదుద్రావ దృష్ట్వా రామోఽపి తం క్రుధా. 18

ఆరుహ్య జగతాం నాథో హనూమంతం మహాబలమ్,
రథస్థం రావణం దృష్ట్వా అభిదుద్రావ రాఘవః. 19

జ్యాశబ్దమకరోత్తీవ్రం వజ్రనిష్పేషనిష్ఠురమ్,
రామో గంభీరయా వాచా రాక్షసేంద్రమువాచ హ. 20

రాక్షసాధమ! తిష్ఠాద్య క్వ గమిష్యసి మే పురః,
కృత్వాపరాధమేవం మే సర్వత్ర సమదర్శినః. 21

యేన బాణేన నిహతా రాక్షసాస్తే జనాలయే,
తేనైవ త్వాం హనిష్యామి తిష్ఠాద్య మమ గోచరే. 22

సారవంతమైనవాడు, విరాట్పురుషుడు, పరమేశ్వరుడు, లోకాశ్రయుడగు విష్ణు(రూపు)ని అల్పుడగు రాక్షసుడు కదలింపగలడా! సౌమిత్రిని ఎత్తికొనిపోవలెనను రావణుని చూచి, ద్రోణగిరి ధరుడు మారుతి (10-12), క్రోధుడై వజ్రసమానమగు తన ముష్టితో రావణుని వక్షమున కొట్టెను. ఆ దెబ్బతిని రావణుడు మోకాళ్లమీదుగా క్రిందపడెను(13). నోటివెంట కంటివెంట చెవులనుండి విరివిగా నెత్తురు ప్రవహించెను. కన్నులు గిరగిర తిరుగుచుండ రథము వెనుకభాగంలో కూలబడెను (14). రావణునిచే గాయపడిన లక్ష్మణుని అంతట హనుమ బాహువులతో ఎత్తికొని రాముని సమీపమునకు గొనివచ్చెను (15).

హనుమంతుని భక్తికి, సౌహార్దమునకు వశుడై భారములలోకెల్ల భార(బరువు) మైనట్టి, పుట్టుకలు లేనివాడు, దేవదేవుడు, పరమేశ్వరుడగు లక్ష్మణుడు తేలికగా మారెను (16). రావణునిచే విడువ బడిన శక్తి, లక్ష్మణుని నారాయణాంశజునిగా ఎరిగి, తిరిగి రావణుని రథమువంకకే వెడలెను. రావణుడును మెల్లగా తెలివి తెచ్చుకొని వింటిని అత్యంత క్రోధముతో అందుకొని రామునిపైకి పరుగిడెను. వానినిచూచి రాముడును క్రోధముతో (17-18), రథస్థుడుగా నున్న రావణుని పరికించి మహా బలశాలియగు హనుమ భుజమెక్కి ఎదురు వెళ్లెను (19). వజ్రాయుధముకూడా పిండి యగునట్టి గొప్ప ధనుష్టంకారము చేసెను. రాక్షసేంద్రునితో రాముడు ఈ విధముగా గంభీరమగు మాటను చెప్పెను (20)- ''రాక్షసాధమా! నా ఎదురుగా నిలుము! నాయందిట్టి అపరాధము చేసినవాడవు, సర్వత్ర సమదర్శినగు నన్ను తప్పించుకొని ఎటుల ఎటు పోగలవు! జనస్థాన మందు నీ రాక్షసులు ఏ బాణముతో నిహతులైరో, ఆ బాణముతోనే నిన్ను చంపెదను. నా ఎదుట నిలుము (21-22)''.

శ్రీరామస్య వచః శ్రుత్వా రావణో మారుతాత్మజమ్,
వహన్తం రాఘవం సంఖ్యే శరైస్తీక్ష్ణైరతాడయత్. 23

హతస్యాపి శరైస్తీక్ష్ణైర్వాయుసూనోః స్వతేజసా,
వ్యవర్ధత పునస్తేజో ననర్ద చ మహాకపిః. 24

తతో దృష్ట్వా హనూమంతం సవ్రణం రఘుసత్తమః,
క్రోధమాహారయామాస కాలరుద్ర ఇవాపరః 25

సాశ్వం రథం ధ్వజం సూతం శస్త్రౌఘం ధనురంజసా
ఛత్రం పతాకాం తరసా చిచ్ఛేద శితసాయకైః. 26

తతో మహాశరేణాశు రావణం రఘుసత్తమః,
వివ్యాధ వజ్రకల్పేన పాకారిరివ పర్వతమ్. 27

రామబాణహతో వీరశ్చచాల చ ముమోహ చ,
హస్తాన్నిపతితశ్చాపస్తం సమీక్ష్య రఘూత్తమః 28

అర్ధచంద్రేణ చిచ్ఛేద తత్కిరీటం రవిప్రభమ్,
అనుజానామి గచ్ఛ త్వ మిదానీం బాణపీడితః. 29

ప్రవిశ్య లంకామాశ్వాస్య శ్వః పశ్యసి బలం మమ,
రామబాణేన సంవిద్ధో హతదర్పోఽథ రావణః 30

మహత్యా లజ్జయా యుక్తో లంకాం ప్రావిశదాతురః,
రామోఽపి లక్ష్మణం దృష్ట్వా మూర్ఛితంపతితం భువి.31

మానుషత్వముపాశ్రిత్య లీలయానుశుశోచ హ,
తతః ప్రాహ హనూమంతం వత్స! జీవయ లక్ష్మణమ్.32

మహౌషధీః సమానీయ పూర్వవద్వానరానపి,
తథేతి రాఘవేణోక్తో జగామాశు మహాకపిః 33

హనూమాన్వాయువేగేన క్షణాత్తీర్త్వా మహోదధిమ్,
ఏతస్మిన్నంతరే చారా రావణాయ న్యవేదయన్. 34

రామేణ ప్రేషితో దేవ హనూమాన్ క్షీరసాగరమ్,
గతో నేతుం లక్ష్మణస్య జీవనార్థం మహౌషధీః. 35

శ్రీరాముని మాటలువిని రావణుడు, రాఘవునిసంగరమున వహించిన మారుతిని తీక్ష్ణములగు బాణములతో కొట్టెను (23). వాడియమ్ములతాకిడి యున్నను, వాయునందనుని తేజస్సు పెరుగుచునే యుండెను. ఆ మహాకపి మరింత గొప్పనాదము చేసెను (24). హనుమంతుడు గాయపడుట గాంచి, రఘూత్తముడు అపరకాలరుద్రునివలె క్రోధమును ధరించెను. వాడియగు బాణములతో అవలీలగా త్రుటిలో అశ్వములతోసహా రావణుని రథమును, ధ్వజమును, సారథిని, శస్త్రములన్నింటిని, వింటిని, ఛత్రమును, పతాకమును వేగముగా కూల్చివేసెను (25-26). వెంటనే మరొక వరిష్ఠమగు వజ్రసమానమగు బాణముతో రఘుసత్తముడు పర్వతమును కూల్చు ఇంద్రునివలె రావణుని వేధించెను (27). రామబాణఘాతికి వీరుడగు రావణుడు చలించెను. తెలివితప్పెను. చేతినుండి విల్లు జారిపడెను. అది చూచి రాఘవుడు (28), సూర్యప్రభాభాసమానమగు అతని కిరీటమును అర్ధచంద్రాకారబాణముతో చీల్చివైచి, ''అనుమతిచ్చితిని పొమ్ము! ఈ బాణములచే నీవు పీడింపబడితివి (29). లంకలోనికే పొమ్ము! సేదతీర్చుకొని మరల రేపు నా బలము చూచెదవు గాని'' అనెను. రామబాణములచే గాయపడి, గర్వము అణగి రావణుడు సిగ్గుతో సత్వరమే లంకను ప్రవేశించెను. రాముడును, తెలివితప్పి భూమిపై పడియున్న లక్ష్మణుని చూచి (31), మానుషత్వమును ఆశ్రయించి లీలాప్రదర్శనమున కన్నట్లు శోకించెను. హనుమతో ఇట్లనెను - ''వత్సా! లక్ష్మణుని బ్రతికింపుము (32). మహౌషధుల గొనివచ్చి, వానరులనుకూడా ఇంతకుపుందు వలెనే బ్రదికించుము''. అట్లేయని రాఘవునిచే ఆజ్ఞాపింపబడిన మహాకపి వేగముగా తరలివెళ్లెను (33). హనుమంతుడు అవలీలగా మహోదధిని వాయు వేగముతో దాటెను. ఈ సమయములో చారులు రావణునికిది నివేదించిరి (34). ''దేవా! రామునిచే పంపబడి లక్ష్మణుని బ్రతికించుటకొరకు మహౌషధులు కొనివచ్చుటకు హనుమంతుడు క్షీరసాగరమునకు వెళ్లినాడు'' (35). చారుల

శ్రుత్వా తద్వారవచనం రాజా చింతాపరోఽభవత్.
జగామ రాత్రావేకాకీ కాలనేమిగృహం క్షణాత్. 36

మాటలు విని రాక్షసరాజు చింతాక్రాంతుడయ్యెను. ఆ రాత్రి ఒంటరిగా క్షణములో కాలనేమి యింటికి పోయెను (36).

గృహాగతం సమాలోక్య రావణం విస్మయాన్వితః.
కాలనేమిరువాచేదం ప్రాంజలిర్భయవిహ్వలః,
అర్ఘ్యాదికం తతః కృత్వా రావణస్యాగ్రతః స్థితః. 37

కిం తే కరోమి రాజేంద్ర కిమాగమనకారణమ్,
కాలనేమిమువాచేదం రావణో దుఃఖపీడితః . 38

తన యింటికి వచ్చిన రావణుని గాంచి ఆశ్చర్యముతో అంజలించి, భయవిహ్వలుడై, అర్ఘ్యాదికములు సమర్పించి రావణునికి ఎదురుగా నిలిచి కాలనేమి యిట్లనెను - ''రాజేంద్రా! నీకు నేనేమి చేయగలవాడను? నీవు వచ్చిన కారణమేమి?''. దుఃఖపీడితుడై రావణుడు కాలనేమితో ఇట్లు చెప్పెను (37-38) -

మమాపి కాలవశతః కష్టమేతదుపస్థితమ్.
మయా శక్త్యా హతో వీరో లక్ష్మణః పతితో భువి. 39

''నాకుకూడ కాలవశమున కష్టము సంప్రాప్తించినది. నా శక్తిచేత వీరుడగు లక్ష్మణుడు హతుడై నేలకొరిగినాడు (39).

తం జీవయితుమానేతుమోషధీర్హనుమాన్ గతః.
యథా తస్య భవేద్విఘ్నస్తథా కురు మహామతే. 40

అతనిని జీవింపచేయుటకై ఓషధులను గొనివచ్చుటకై హనుమ వెడలినాడు, మహామతీ! అతని ప్రయత్నమునకు విఘ్నము ఎటుల జరుగునో అటుల ఆచరింపుము (40).

మాయయా మునివేషేణ మోహయస్వ మహాకపిమ్.
కాలాత్యయో యథా భూయాత్తథా కృత్వైహి మందిరే. 41

మునివేషముతో మాయతో మహాకపిని మాయ చేయుము. ఓషధీప్రయోగ కాలము మీరిపోవునటుల ఆచరించి నేను చెప్పినట్లు చేసి తిరిగి ఇంటికి రమ్ము (41)''.

రావణస్య వచః శ్రుత్వా కాలనేమిరువాచ తమ్.
రావణేశ వచో మేఽద్య శృణు ధారయ తత్త్వతః. 42

రావణుని మాట విని కాలనేమి ఆతనితో ఇట్లనెను - ''రావణప్రభూ! నామాట వినుము. తథ్యమును గమనించుము (42).

ప్రియం తే కరవాణ్యేవ న ప్రాణాన్ ధారయామ్యహమ్,
మారీచస్య యథారణ్యే పురాభూన్మృగరూపిణః. 43

నీకు ప్రియము చేయుదును. నేను ప్రాణములను లెక్కచేయను. ఇంతకుముందు మారీచుడు మృగరూపమునైనపుడు జరిగినట్లుగానే (43),

తథైవ మే న సందేహో భవిష్యతి దశానన,
హతాః పుత్రాశ్చ పౌత్రాశ్చ బాంధవా రాక్షసాశ్చ తే. 44

ఘాతయిత్వాఽసురకులం జీవితేనాపి కిం తవ.
రాజ్యేన వా సీతయా వా కిం దేహేన జడాత్మనా. 45

నిస్సందేహముగా నాకును అట్లే జరుగును. నీ పుత్రులు పౌత్రులు, బంధువులు సేనలలోని రాక్షసులు చంపబడిరి. ఇటుల రాక్షసకులమునకు చేటుదెచ్చిన తర్వాత నీకెందులకు బ్రతుకు! రాజ్యము వలననా! సీత వలననా! జడమగు దేహము వలననా! దేనివలన నీ ప్రయోజనము! (44-45).

సీతాం ప్రయచ్ఛ రామాయ రాజ్యం దేహి విభీషణే,
వనం యాహి మహాబాహో రమ్యం మునిగణాశ్రయమ్. 46

''రామునికి సీతనిమ్ము. విభీషణునకు రాజ్య మిమ్ము. మహాబాహూ! రమ్యమైనది. మునిగణముల ఆశ్రయమగు వనమునకు పొమ్ము (46). ప్రాతఃకాలమున

స్నాత్వా ప్రాతః శుభజలే కృత్వా సంధ్యాదికాః క్రియాః,
తత ఏకాంతమాశ్రిత్య సుఖాసనపరిగ్రహః. 47

విసృజ్య సర్వతః సంగమితరాన్విషయాన్బహిః,
బహిఃప్రవృత్తాక్షగణం శనైః ప్రత్యక్ ప్రవాహయ. 48

ప్రకృతేర్భిన్నమాత్మానం విచారయ సదానఘ,
చరాచరం జగత్కృత్స్నం దేహబుద్ధీంద్రియాదికమ్. 49

ఆబ్రహ్మస్తంబపర్యంతం దృశ్యతే శ్రూయతే చ యత్,
సైషా ప్రకృతిరిత్యుక్తా సైవ మాయేతి కీర్తితా. 50

సర్గస్థితివినాశానాం జగద్వృక్షస్య కారణమ్,
లోహితశ్వేతకృష్ణాదిప్రజాః సృజతి సర్వదా. 51

కామక్రోధాదిపుత్రాద్యాన్ హింసాతృష్ణాదికన్యకాః,
మోహయత్యనిశం దేవమాత్మానం స్వైర్గుణైర్విభుమ్. 52

కర్తృత్వభోక్తృత్వముఖాన్ స్వగుణానాత్మనీశ్వరే,
ఆరోప్య స్వవశం కృత్వా తేన క్రీడతి సర్వదా. 53

శుద్ధోఽప్యాత్మా యయా యుక్తః పశ్యతీవ సదా బహిః,
విస్మృత్య చ స్వమాత్మానం మాయాగుణవిమోహితః 54

యదా సద్గురుణా యుక్తో బోధ్యతే బోధరూపిణా,
నివృత్తదృష్టిరాత్మానం పశ్యత్యేవ సదా స్ఫుటమ్. 55

జీవన్ముక్తః సదా దేహీ ముచ్యతే ప్రాకృతైర్గుణైః,
త్వమప్యేవం సదాత్మానం విచార్య నియతేంద్రియః 56

ప్రకృతేరన్యమాత్మానం జ్ఞాత్వా ముక్తో భవిష్యసి,
ధ్యాతుం యద్యసమర్థోఽసి సగుణం దేవమాశ్రయ.
57

శుభజలములందు స్నానము చేసి, సంధ్యాది క్రియలు పూర్తిచేసి ఏకాంతము కల్పించుకొని సుఖాసనాసీనుడవై, బహిర్వ్యాపారముల విషయములన్నింటి సంగమము విడచి, బాహిరప్రవాహ ప్రవృత్తి గల ఇంద్రియములను మెల్లగా అంతర్ముఖముగా మలచుము (47-48). అనఘుడా! ప్రకృతికంటె భిన్నమగు ఆత్మగురించి విచారింపుము. చరాచర జగత్తు అంతయు, దేహబుద్ధి ఇంద్రియాదులును ఆ బ్రహ్మస్తంబ పర్యంతము కనబడునది, వినబడునది, అది అంతయు ప్రకృతియని పిలిచెదరు. అదియే మాయ అని చెప్పబడును (49-50). అదియే సర్వదా సంసారరూప వృక్షమునకు ఉత్పత్తి స్థితి వినాశములకు కారణమై శ్వేత (సాత్త్విక) లోహిత (రాజస) కృష్ణ (తామస) వర్ణ ప్రజలను ఉత్పత్తి చేయుచున్నది (51). కామక్రోధాది పుత్రులను, హింసా తృష్ణాది కన్యకలను ఉత్పన్నముగావించి, ఆ మాయనే తన గుణములచేత, విభువు, సర్వవ్యాపకమగు ఆత్మను దివారాత్రములు మోహింపచేయుచున్నది (52). అది కర్తృత్వ భోక్తృత్వాదులైన తన గుణములను తన ప్రభువగు ఆత్మయందు ఆరోపించి అతనిని తన వశీభూతుని చేసికొని సదా క్రీడించుచుండును (53).

"మాయతోగూడి ఆత్మ మాయాగుణములచే మోహితమై తన స్వరూపము మరచిపోవుచుండును. తాను నిత్య శుద్ధస్వరూపమయ్యును సదా బాహ్య విషయములను చూచుచుండును (54). జ్ఞానస్వరూపుడగు సద్గురుని ద్వారా ఆత్మను నిర్మల జ్ఞానదృష్టిచే జాగృతము చేసినపుడు అది బాహ్య విషయములనుండి దృష్టిని మరలించుకొని స్వస్వరూపమును మాత్రమే స్పష్టముగా చూడసాగును (55). అపుడు దేహి జీవన్ముక్తుడై ప్రాకృతగుణములనుండి వీడిపోవును. రావణా! నీవు నియతేంద్రియుడవై ఆత్మ యొక్క సత్యస్వరూపమును విచారింపుము (56).

"ప్రకృతికంటె భిన్నమగు ఆత్మను తెలిసి ముక్తుడవు కాగలవు. నీవు ధ్యానము చేయుటకు అసమర్థుడ వైన సగుణమగు దేవుని సమాశ్రయింపుము (57).

హృత్పద్మకర్ణికే స్వర్ణపీఠే మణిగణాన్వితే,
మృదుశ్లక్ష్ణతరే తత్ర జానక్యా సహ సంస్థితమ్. 58

వీరాసనం విశాలాక్షం విద్యుత్పుంజనిభాంబరమ్,
కిరీటహారకేయూరకౌస్తుభాదిభిరన్వితమ్. 59

నూపురైః కటకైర్భాంతం తథైవ వనమాలయా,
లక్ష్మణేన ధనుర్ద్వంద్వకరేణ పరిసేవితమ్. 60

ఏవం ధ్యాత్వా సదాత్మానం రామం సర్వహృది స్థితమ్,
భక్త్యా పరమయా యుక్తో ముచ్యతే నాత్ర సంశయః. 61

హృదయమను మృదువైన స్వచ్ఛమైన పద్మకర్ణికయందు, మణిగణములు పొదిగిన స్వర్ణపీఠమున జానకితో కూడి యున్న వీరాసనస్థితుని విశాలాక్షుని, విద్యుత్పుంజము వెలుగులు చిందెడి వస్త్రము ధరించినవానిని కిరీటహార కేయూర కౌస్తుభాది ఆభరణముల ధరించిన వానిని, నూపుర, కటక, వనమాలలతో ప్రకాశించువానిని, రెండు విండ్లు చేబూని లక్ష్మణుడు సేవింప నిలిచినవాని, రాముని, సర్వహృదయ నివాసుని, పరమభక్తితో ధ్యానించినవాడు నిస్సంశయముగా ముక్తుడగును (58-61).

శృణు త్వై చరితం తస్య భక్తైర్నిత్యమనన్యధీః,
ఏవం చేత్పూర్వకృతాణి పాపాని చ మహాన్త్యపి,
క్షణాదేవ వినశ్యంతి యథాగ్నేస్తూలరాశయః. 62

"అతని చరితమును ధీశాలులగు భక్తులద్వారా, అనన్యమనస్కుడవై వినుము. ఇటులొనర్చిన పాపములు ఎంతటి ఘనమైనవైనను అగ్నిలోపడిన దూదివలె క్షణములో నాశము కాగలవు (62).

భజస్వ రామం పరిపూర్ణమేకం
విహాయ వైరం నిజభక్తియుక్తః,
హృదా సదా భావితభావరూప -
మనామరూపం పురుషం పురాణమ్. 63

"పరిపూర్ణుడు అద్వితీయుడగు రాముని వైరము వీడి, నిజభక్తియుతుడవై, సకల హృదయములలో భావింపబడు భావమే రూపుగట్టినవానిని, నామ, రూప రహితుని పురాణ పురుషుని సేవింపుము" (63).

ఇది శ్రీమదధ్యాత్మరామాయణాంతర్గత ఉమామహేశ్వరసంవాదములో యుద్ధకాండ షష్ఠ సర్గము ॥6॥

---- ★★★★ ----

ఓం

# సప్తమ సర్గము

## కాలనేమి వధ - లక్ష్మణుడు తేరుకొనుట - కుంభకర్ణుని మేలుకొలుపు

శ్రీమహాదేవ ఉవాచ

కాలనేమివచః శ్రుత్వా రావణోఽమృతసన్నిభమ్,
జజ్వాల క్రోధతామ్రాక్షః సర్పిరద్భిరివాగ్నిమత్. 1

నిహన్మి త్వాం దురాత్మానం మచ్ఛాసనపరాఙ్ముఖమ్,
పరైః కించిద్గృహీత్వా త్వం భాషసే రామకింకరః. 2

కాలనేమిరువాచేదం రావణం దేవ కిం క్రుధా,
న రోచతే మే వచనం యది గత్వా కరోమి తత్. 3

ఇత్యుక్త్వా ప్రయయౌ శీఘ్రం కాలనేమిర్మహాసురః,
నోదితో రావణేనైవ హనూమద్విఘ్నకారణాత్. 4

స గత్వా హిమవత్పార్శ్వం తపోవనమకల్పయత్,
తత్ర శిష్యైః పరివృతో మునివేషధరః ఖలః 5

గచ్ఛతో మార్గమాసాద్య వాయుసూనోర్మహాత్మనః,
తతో గత్వా దదర్శాథ హనూమానాశ్రమం శుభమ్. 6

చింతయామాస మనసా శ్రీమాన్పవననందనః,
పురా న దృష్టమేతన్మే మునిమండలముత్తమమ్. 7

మార్గో విభ్రంశితో వా మే భ్రమో వా చిత్తసంభవః,
యద్వా విశ్యాశ్రమపదం దృష్ట్వా మునిమశేషతః. 8

పీత్వా జలం తతో యామి ద్రోణాచలమనుత్తమమ్,
ఇత్యుక్త్వా ప్రవివేశాథ సర్వతో యోజనాయతమ్. 9

ఆశ్రమం కదలీశాలఖర్జూరపనసాదిభిః,
సమావృతం పక్వఫలైర్నమ్రశాఖైశ్చ పాదపైః 10

వైరభావవినిర్ముక్తం శుద్ధం నిర్మలలక్షణమ్,
తస్మిన్మహాశ్రమే రమ్యే కాలనేమిః స రాక్షసః 11

ఇంద్రయోగం సమాస్థాయ చకార శివపూజనమ్,
హనూమానభివాద్యాహ గౌరవేణ మహాసురమ్. 12

శ్రీ మహాదేవుడు ఇట్లనెను - ''పార్వతీ! అమృతమువంటి కాలనేమి మాటలు విని, రావణుడు క్రాగియున్న నేతియందు నీటిచుక్క పడినట్లు జ్వలించుచు క్రోధముతో కన్నులెఱ్ఱజేసి యిట్లనెను (1)- ''నా శాసనము వ్యతిరేకించిన నిన్ను వధించివేసెదను. ఓరి రామకింకరా! శత్రువునుండి లంచము స్వీకరించి యిటుల పలుకు చుంటివా!''(2). కాలనేమి రావణునితో ఇట్లనెను - ''దేవా! ఎందులకీ క్రోధము? నా వచనము మీకు రుచింపనిచో, నీవేమి చెప్పితివో అదియే చేసెదను'' (3). ఇట్లు చెప్పి, మహాసురుడు కాలనేమి రావణచోదితుడై హనుమత్కార్యమును భంగపరచుటకు శీఘ్రముగా పయన మయ్యెను (4). ఖలుడగు అతడు హిమవత్పర్వత ప్రాంతమున కేగి, అచట శిష్యగణముతోనున్న ముని వేషము ధరించి ఒక తపోవనమును కల్పించెను (5).

మార్గమునపోవుచు, మహాత్ముడగు వాయు సూనుడు అచటికేగి, శుభంకరమగు ఆశ్రమమును దర్శించెను (6). శ్రీమంతుడగు హనుమంతుడు మనసులో యిట్లు తలపోసెను - ''ఈ ఉత్తమమగు మునిమండలము ఇంతకుముందు నా కంటబడి యుండలేదే (7)!

''దారి తప్పితినా! మతి తప్పితినా!'' అనుకొనుచు ''కానిమ్ము! ఆశ్రమములోనికేగి, ఋషులనందర దర్శించి, తీర్థము తీసికొని, ద్రోణాచలమునకు పోయెదను గాక!'' అని ప్రవేశించెను. ఆ ఆశ్రమము యోజనము వ్యాపించి యున్నది. అరటి, సాల, ఖర్జూర, పనస మొదలగు చెట్లు నిండియుండగా, పక్వములైన ఫలముల భారమునకు వంగిన చెట్లతో, వైరభావము వదలిపెట్టిన జంతుజాలముతో, శుద్ధము, నిర్మలమును, రమ్యమును అయిన ఆ ఆశ్రమ మందు రాక్షసుడగు కాలనేమి ఇంద్రజాలవిద్యతో, శివపూజ చేయుచు కనవచ్చెను. హనుమంతుడు అత్యంత గౌరవముతో ఆ రాక్షసునికి నమస్కరించి ఇట్లు పలికెను (12) - ''భగవన్!

భగవన్ రామదూతోఽహం హనూమాన్నామ నామతః,
రామకార్యేణ మహతా క్షీరాబ్ధిం గంతుముద్యతః. 13

తృషా మాం బాధతే బ్రహ్మన్నుదకం కుత్ర విద్యతే,
యథేచ్ఛం పాతుమిచ్ఛామి కథ్యతాం మే మునీశ్వర. 14

తచ్ఛ్రుత్వా మారుతేర్వాక్యం కాలనేమిస్తమబ్రవీత్,
కమణ్డలుగతం తోయం మమ త్వం పాతుమర్హసి. 15

భుంక్ష్వ చేమాని పక్వాని ఫలాని తదనంతరమ్,
నివసస్వ సుఖేనాత్ర నిద్రామేహి త్వరాస్తు మా. 16

భూతం భవ్యం భవిష్యం చ జానామి తపసా స్వయమ్,
ఉత్థితో లక్ష్మణః సర్వే వానరా రామవీక్షితాః. 17

తచ్ఛ్రుత్వా హనుమానాహ కమండలుజలేన మే,
న శామ్యత్యధికా తృష్ణా తతో దర్శయ మే జలమ్. 18

తథేత్యాజ్ఞాపయామాస వటుం మాయావికల్పితమ్,
వటో దర్శయ విస్తీర్ణం వాయుసూనోర్జలాశయమ్. 19

నిమీల్య చాక్షిణీ తోయం పీత్వాఽగచ్ఛ మమాంతికమ్,
ఉపదేక్ష్యామి తే మంత్రం యేన ద్రక్ష్యసి చౌషధీః 20

తథేతి దర్శితం శీఘ్రం వటునా సలిలాశయమ్,
ప్రవిశ్య హనుమాంస్తోయమపిబన్మీలితేక్షణః 21

తతశ్చాగత్య మకరీ మహామాయా మహాకపిమ్,
అగ్రసత్తం మహావేగాన్మారుతిం ఘోరరూపిణీ. 22

తతో దదర్శ హనుమాన్ గ్రసన్తీం మకరీం రుషా,
దారయామాస హస్తాభ్యాం వదనం సా మమార హ.
23

తతోఽన్తరిక్షే దదృశే దివ్యరూపధరాంగనా,
ధాన్యమాలీతి విఖ్యాతా హనూమంత మథాబ్రవీత్. 24

త్వత్ప్రసాదాదహం శాపాత్ విముక్తాస్మి కపీశ్వర,
శప్తాహం మునినా పూర్వ మప్సరాః కారణాంతరే. 25

రామదూతను నేను! హనుమ నామధేయుడ! గొప్పదగు రామకార్యార్థినై క్షీరాబ్ధికి పోవ నుద్యమించినవాడను (13). మునిపుంగవా! నేను దాహార్తుడను. జల మెచ్చటనున్నది? తెలుపుడు. యథేచ్ఛగా త్రాగకోరుచున్నాను (14)''. మారుతి యాడిన యీ మాట విని కాలనేమి యిట్లనెను - ''నా కమండలమున నున్న నీటిని నీవు త్రాగవచ్చును (15). తదనంతరము పక్వములైన ఈ ఫలములు భుజింపుము. ఇచట సుఖముగా నివసింపుము, నిద్రింపుము, త్వరపడవలదు (16). జరిగినది, జరుగుచున్నది, జరుగనున్నది అంతయు తపశ్శక్తిచే తెలిసికొందును. శ్రీరాముని కటాక్షవీక్షణము చేతనే లక్ష్మణుడు, ఇతర వానరులు చేతనులై నిలిచినారు (17)''. అదివిని హనుమ ఇట్లనెను - ''నాకున్నట్టి దప్పి, మీయొక్క కమండలజలము వలన శమింపదు. జలాశయము చూపుడు'' (18).

'అట్లే' యని అతడు మాయా కల్పితమగు వటునితో ఇట్లు చెప్పెను - ''బ్రహ్మచారీ! ఈ పవనసుతునికి విస్తీర్ణమగు సరస్సును చూపింపుము. హనుమా! కన్నులు మూసికొని నీరు త్రావి నా దగ్గరకు మరలిరమ్ము! ఔషధిని చూపింపగల మంత్రమును నీకుపదేశించెదను''(20). ''అట్లే'' యని సరస్సు వటువుచే హనుమకు దర్శింపచేయ బడెను. హనుమ కన్నులుమూసికొని నీరు త్రాగెను (21). అంతట అక్కడికి ఘోరరూపిణి, మహామాయాస్వరూపిణి యగు ఆడుమొసలి వచ్చి మహాకపి యగు హనుమను శీఘ్రముగా పట్టి మ్రింగసాగెను (22). తనను మ్రింగి వేయుచున్న మకరిని చూచి, క్రోధముతో తన చేతితో దాని నోటిని చీల్చివైచి, చంపివేసెను (23).

అంతలో అంతరిక్షములో దివ్యరూపము ధరించి, ధాన్యమాలిని యను నామె కనిపించినది. ఆమె ఇట్లు చెప్పినది - ''కపీశ్వరా! నీ ప్రసాదముచేత నేను శాపము నుండి విముక్తురాలనైతిని. నేనొక అప్సరసను. ఒక ముని వలన కారణాంతరముచే శపింపబడితిని (25). ఈ ఆశ్రమమున

ఆశ్రమే యస్తు తే దృష్టః కాలనేమిర్మహాసురః,
రావణప్రహితో మార్గే విఘ్నం కర్తుం తవానఘ. 26

మునివేషధరో నాసౌ మునిర్విప్రవిహింసకః,
జహి దుష్టం గచ్ఛ శీఘ్రం ద్రోణాచలమనుత్తమమ్. 27

గచ్ఛామ్యహం బ్రహ్మలోకం త్వత్స్పర్శాద్ధతకల్మషా,
ఇత్యుక్త్వా సా యయౌ స్వర్గం హనూమానప్యథాశ్రమమ్.
28

ఆగతం తం సమాలోక్య కాలనేమిరభాషత,
కిం విలంబేన మహతా తవ వానరసత్తమ. 29

గృహాణ మత్తో మంత్రాంస్త్వం దేహి మే గురుదక్షిణామ్.
ఇత్యుక్తో హనుమాన్ముష్టిం దృఢం బద్ధ్వాహ రాక్షసమ్.
30

గృహాణ దక్షిణామేతా,మిత్యుక్త్వా నిజఘాన తమ్,
విసృజ్య మునివేషం స కాలనేమిర్మహాసురః. 31

యుయుధే వాయుపుత్రేణ నానామాయావిధానతః,
మహామాయికదూతోఽసౌహనూమాన్మాయినాంరిపుః.
32

జఘాన ముష్టినా శీర్ష్ణి భగ్నమూర్ధా మమార సః.
తతః క్షీరనిధిం గత్వా దృష్ట్వా ద్రోణం మహాగిరిమ్. 33

అదృష్ట్వా చౌషధీస్తత్ర గిరిముత్పాట్య సత్వరః,
గృహీత్వా వాయువేగేన గత్వా రామస్య సన్నిధిమ్. 34

ఉవాచ హనుమాన్ రామ మానీతోఽయం మహాగిరిః.
యదుక్తం కురు దేవేశ విలంబో నాత్ర యుజ్యతే. 35

శ్రుత్వా హనూమతో వాక్యం రామః సంతుష్టమానసః,
గృహీత్వా చౌషధీః శీఘ్రం సుషేణేన మహామతిః. 36

చికిత్సాం కారయామాస లక్ష్మణాయ మహాత్మనే.
తతః సుప్తోత్థిత ఇవ బుద్ధ్వా ప్రోవాచ లక్ష్మణః. 37

తిష్ఠ తిష్ఠ క్వ గంతాసి హన్మీదానీం దశానన,
ఇతి బ్రువంతమాలోక్య మూర్ధ్న్యవఘ్రాయ రాఘవః.38

నీచే చూడబడినవాడు కాలనేమియను రాక్షసుడు. అనఘా! నీమార్గములో విఘ్నము కలిగించుటకు రావణునిచే పంపబడినాడు. అతడు మునివేషధారి మాత్రమే. ముని కాదు. ముని విప్రహింసకుడు. దుష్టుడగువానిని చంపి శీఘ్రముగా ద్రోణాచలమునకు పొమ్ము (27). నీ స్పర్శనముచేత హతకల్మషనై బ్రహ్మలోకమునకు పోయెదను" అని చెప్పి, ఆమె బ్రహ్మలోకమునకు పోయెను. హనుమకు శ్రమయు తీరెను (28).

తిరిగివచ్చుచున్న అతనినిచూచి కాలనేమి యిట్లనెను - "వానరశ్రేష్ఠా! ఇంత ఆలస్యము చేసితివేమి? నీవు నా వద్దనుండి మంత్రమును తీసికొమ్ము. నాకు గురుదక్షిణ నిమ్ము". ఇట్లు చెప్పబడి హనుమ పిడికిలి బిగించి కాలనేమితో ఇట్లనెను - "తీసికొను నీ'దక్షిణ' ను" అని చెప్పి, వానిని ముష్టితో కొట్టెను. మహాసురుడు కాలనేమి మునివేషము వదలిపెట్టి (30-31), నానామాయలు ప్రదర్శించుచు వాయుపుత్రునితో యుద్ధము చేసెను. మహామాయకు అధిపతియగు భగవానుడు రాముని దూత యగు హనుమంతుడు మాయావి అయిన శత్రువును (32), శిరస్సుపై పిడికిలితో కొట్టెను. తలపగిలి వాడు మరణించెను. అంతట హనుమ పాలసముద్రము దరి చేరి, ద్రోణగిరి చూచి (33), ఓషధుల గుర్తింపరాక, పర్వతము మొత్తము పెకలించి తీసికొని వాయువేగముతో రామసన్నిధికి పోయి (34), హనుమ ఇట్లనెను - "రామా! మహాపర్వతమునే కొనివచ్చితిని. తగినది ఏదో దేవేశ! నీవే చేయుము. ఆలస్య మిచట పనికిరాదు" (35). హనుమ మాటలకు మహామతి యగు రాముడు సంతసించి, ఔషధము తీసికొని శీఘ్రముగా సుషేణుని చేత (36), మహాత్ముడగు లక్ష్మణునకు చికిత్స చేయించెను. అంతట లక్ష్మణుడు నిదురనుంచి మేల్కొనిన వానివలె ఇట్లనెను - "నిలు! నిలు! ఎచటికి పోయెదవు! ఇపుడే నిన్ను చంపివేసెదను దశాననా!". ఇట్లు పలుకుచున్న అతనిని చూచి, మూర్ధము వాసన చూచి, రాఘవుడు (38)



హనుమంతుడు సంజీవన పర్వతమును తెచ్చుట – లక్ష్మణుని జీవింపచేయుట

మారుతిం ప్రాహ వత్సాద్య త్వత్ప్రసాదాన్మహాకపే!
నిరామయం ప్రపశ్యామి లక్ష్మణం భ్రాతరం మమ. 39

ఇత్యుక్త్వా వానరైః సార్థం సుగ్రీవేణ సమన్వితః,
విభీషణమతేనైవ యుద్ధాయ సమవస్థితః. 40

పాషాణైః పాదపైశ్చైవ
పర్వతాగ్రైశ్చ వానరాః,
యుద్ధాయాభిముఖా భూత్వా
యయుః సర్వే యుయుత్సవః. 41

రావణో వివ్యథే రామబాణైర్విద్ధో మహాసురః.
మాతంగ ఇవ సింహేన గరుడేనేవ పన్నగః. 42

అభిభూతోఽగమద్రాజా రాఘవేణ మహాత్మనా,
సింహాసనే సమావిశ్య రాక్షసానిదమబ్రవీత్. 43

మానుషేణైవ మే మృత్యుమాహ పూర్వం పితామహః,
మానుషో హి న మాం హన్తుం శక్తోఽస్తి భువి కశ్చన.44

తతో నారాయణః సాక్షాన్మానుషోఽభూన్న సంశయః,
రామో దాశరథిర్భూత్వా మాం హన్తుం సముపస్థితః.
45

అనరణ్యేన యత్పూర్వం శప్తోఽహం రాక్షసేశ్వర,
ఉత్పత్స్యతే చ మద్వంశే పరమాత్మా సనాతనః . 46

తేన త్వం పుత్రపౌత్రైశ్చ బాంధవైశ్చ సమన్వితః,
హనిష్యసే న సందేహ ఇత్యుక్త్వా మాం దివం గతః. 47

స ఏవ రామః సంజాతో మదర్థే మాం హనిష్యతి,
కుంభకర్ణస్తు మూఢాత్మా సదా నిద్రావశం గతః. 48

తం విబోధ్య మహాసత్త్వమానయంతు మమాంతికమ్.
ఇత్యుక్తాస్తే మహాకాయాస్తూర్ణం గత్వా తు యత్నతః.49

విబోధ్య కుంభకర్ణం నిన్యూ రావణసన్నిధిమ్,
నమస్కృత్య స రాజానమాసనోపరి సంస్థితః. 50

మారుతితో ఇట్లనెను -''వత్సా! ఇపుడు నీదయవలన, మహాకపీశ్వరా! సంజీవననగాహారా! నా సోదరుని ఆరోగ్యవంతునిగా చూచుచున్నాను'' (39). ఇట్లు చెప్పి వానరులందరితో సుగ్రీవుని కూడుకొని, విభీషణుని అభిప్రాయముననుసరించియే, యుద్ధమునకై నిలబడెను (40). రాలతో, చెట్లతో, పర్వత శిఖరములతో, వానరులందరు యుద్ధమునకు అభిముఖులై, యుద్ధోత్సాహముతో ముందుకు కదలిరి (41).

అట మహాసురుడు రావణుడు రామబాణములచే గాయపడి, సింహముచే పీడింపబడిన మాతంగము వలె గరుడునిచేత పామువలె, చాల బాధపడుచుండెను (42). మహాత్ముడగు రాఘవునిచే అవమానింపబడిన రాజా రావణుడు సింహాసనముపై కూర్చుండి రాక్షసులతో ఇట్లు చెప్పెను (43).

''పూర్వము బ్రహ్మదేవుడు నాకు మృత్యువు మానవుని వలననే అని చెప్పెను. కాని లోకములో ఏ మానవునికి నన్ను చంపగల శక్తి లేదు (44). అందువలన సాక్షాత్తు నారాయణుడే మానవుడై యుండవలె! ఇది నిస్సంశయము. అతడు దాశరథీరాముడై నన్ను హతమార్చ ఇట నిలిచియుండవలె! (45). అనరణ్యునిచేత నేను ఒకపుడు శపించబడితిని. 'రాక్షసరాజా! నా వంశమునందే సనాతనుడగు పరమాత్మ ఆవిర్భవించగలడు (46). వానిచేత నీవు పుత్ర పౌత్ర బంధు సహితుడవై నిహతుడవు కాగలవు. ఇది నిశ్చయము' అని చెప్పి అతడు దివంగతు డయ్యెను (47). అతడే రాముడై నాకొరకు జనించి నన్ను చంపగలడు. కుంభకర్ణుడు మూఢాత్ముడు. సదా నిద్రావశుడై యుండును (48).

ఆ మహాసత్త్వుని మేలుకొల్పి నా దగ్గరకు తీసికొనిరండు''. ఇట్లు చెప్పబడి వారు, ఆ మహాకాయుని వద్దకు వేగమే పోయి, అతి ప్రయత్నముపై (49) మేల్కొల్పి కుంభకర్ణుని రావణసన్నిధికి గొనిపోయిరి. అతడు రాజునకు నమస్కరించి, ఆసనముపై కూర్చుండెను (50).

తమాహ రావణో రాజా భ్రాతరం దీనయా గిరా,
కుంభకర్ణ నిబోధ త్వం మహత్కష్టముపస్థితమ్. 51

రామేణ నిహతాః శూరాః పుత్రాః పౌత్రాశ్చ బాంధవాః,
కిం కర్తవ్యమిదానీం మే మృత్యుకాల ఉపస్థితే. 52

ఏష దాశరథీ రామః సుగ్రీవసహితో బలీ,
సముద్రం సబలస్తీర్త్వా మూలం నః పరికృంతతి. 53

యే రాక్షసా ముఖ్యతమాస్తే హతా వానరైర్యుధి,
వానరాణాం క్షయం యుద్ధే న పశ్యామి కదాచన. 54

నాశయస్వ మహాబాహో యదర్థం పరిబోధితః,
భ్రాతురర్థే మహాసత్త్వ! కురు కర్మ సుదుష్కరమ్. 55

శ్రుత్వా తద్రావణేంద్రస్య వచనం పరిదేవితమ్,
కుంభకర్ణో జహాసోచ్చైర్వచనం చేదమబ్రవీత్. 56

పురా మంత్రవిచారే తే గదితం యన్మయా నృప,
తదద్య త్వాముపగతం ఫలం పాపస్య కర్మణః. 57

పూర్వమేవ మయా ప్రోక్తో రామో నారాయణః పరః,
సీతా చ యోగమాయేతి బోధితోఽపి న బుధ్యసే. 58

ఏకదాఽహం వనే సానౌ విశాలాయాం స్థితో నిశి,
దృష్టో మయా మునిః సాక్షాన్నారదో దివ్యదర్శనః. 59

తమబ్రవం మహాభాగ కుతో గన్తాసి మే వద,
ఇత్యుక్తో నారదః ప్రాహ దేవానాం మంత్రణే స్థితః 60

తత్రోత్పన్నముదంతం తే వక్ష్యామి శృణు తత్త్వతః,
యువాభ్యాం పీడితా దేవాః సర్వే విష్ణుముపాగతాః.61

ఊచుస్తే దేవదేవేశం స్తుత్వా భక్త్యా సమాహితాః,
జహి రావణమక్షోభ్యం దేవ త్రైలోక్యకణ్టకమ్. 62

రావణుడంత తన సోదరునితో, దీనమగు మాటలు ఇట్లు చెప్పెను - ''కుంభకర్ణా! నీవు వినుము గొప్ప కష్టము నెత్తిన బడినది. మనవారలు శూరులు, పుత్రులు, పౌత్రులు, బాంధవులు అందరు రామునిచే హతులైరి. ఇపుడు కర్తవ్య మేమి? మృత్యుకాలము నిలిచియున్నది (51). మహా బలవంతుడగు దాశరథీరాముడు సుగ్రీవునితో సముద్రమును తన బల(గ)ముతో దాటి, మన మూలబలము నాశము చేయుచున్నాడు (52-53). రాక్షసులలో ఎవరు ముఖ్యతములనుకొంటిమో వారందరు వానరులచే యుద్ధములో హతులైరి. కాని యుద్ధములో వానరుల నాశము కనవచ్చుట లేదు (54). మహాబాహూ! వానరులను నాశము చేయుమని ప్రబోధించితిని. సోదరుని కొరకై, నాయనా మహాబలా! బహుదుష్కరమగు ఈ కర్మ చేయుము (55)''.

రావణుని దైన్య, దుఃఖపూరితములగు మాటలు విని కుంభకర్ణుడు వికటాట్టహాసము చేసి ఈ మాట చెప్పెను - ''ఇంతకుముందు మంత్రాంగము చేయునాడు నేనేమి పలికియుంటినో అది యిపుడు నీ పాపకర్మఫలముగా సంప్రాప్తించినది (57). పూర్వమే నాచే రాముడు పరుడు, నారాయణుడని, సీత యోగమాయయని బోధింపబడి కూడ, తెలియనైతివి (58). ఒకనాడు వనములో రాత్రివేళ విశాలమగు రాతిపై కూర్చుండియుంటిని. ఆ సమయమున దివ్యదర్శనుడగు ముని సాక్షాత్తుగా నారదుడే కనిపించెను. అతనిని నేను ''మహాభాగా! ఎచటికి పోవుచుంటివి'' అని అడిగితిని. అతడు ఇట్లు చెప్పెను - ''దేవతల రహస్య మంత్రాంగములో నుంటిని. అచ్చట పుట్టిన విషయమును నీకు తెలిపెదను. వినుము. తత్త్వము విమర్శించికొనుము. మీ ఇద్దరిచేత పీడింపబడిన దేవతలు అందరు విష్ణుని కడకు పోయిరి (59-61). వారు దేవదేవుని, ఈశుని భక్తి యుతులై స్తుతులతో ''దేవ త్రైలోక్య కంటకుడగువాడు, ఎవరికిని ఎదిరింపరానివాడు అగు రావణుని చంపుము (62).

మానుషేణ మృతిస్తస్య కల్పితా బ్రహ్మణా పురా,
అతస్త్వం మానుషో భూత్వా జహి రావణకంటకమ్.63

తథేత్యాహ మహావిష్ణుః సత్యసంకల్ప ఈశ్వరః,
జాతో రఘుకులే దేవో రామ ఇత్యభివిశ్రుతః. 64

స హనిష్యతి వః సర్వానిత్యుక్త్వా ప్రయయౌ మునిః,
అతో జానీహి రామం త్వం పరం బ్రహ్మ సనాతనమ్.65

త్యజ వైరం భజస్వాద్య మాయామానుషవిగ్రహమ్,

భజతో భక్తిభావేన ప్రసీదతి రఘూత్తమః. 66

భక్తిర్జనిత్రీ జ్ఞానస్య భక్తిర్మోక్షప్రదాయినీ,
భక్తిహీనేన యత్కించిత్కృతం సర్వమసత్సమమ్. 67

అవతారాః సుబహవో విష్ణోర్లీలానుకారిణః,
తేషాం సహస్రసదృశో రామో జ్ఞానమయ శ్శివః. 68

రామం భజంతి నిపుణా మనసా వచసాఽనిశమ్,
అనాయాసేన సంసారం తీర్త్వా యాంతి హరేః పదమ్.69

యే రామమేవ సతతం భువి శుద్ధసత్త్వా
ధ్యాయంతి తస్య చరితాని పఠంతి సంతః,
ముక్తాస్త ఏవ భవభోగమహాహిపాశైః
సీతాపతేః పదమనంతసుఖం ప్రయాంతి. 70

పూర్వము బ్రహ్మదేవునిచేత మానవునిచేతనే అతని మృత్యువు కల్పింపబడినది. అందువలన నీవు మానవుడవై అవతరించి రావణకంటకుని చంపుము'' (63). ''అట్లే'' యని మహావిష్ణువు అనెను. సత్యసంకల్పుడు, ఈశ్వరుడు, దేవుడు రఘుకులములో అవతరించి రాముడను పేర విఖ్యాతుడయ్యెను (64). మనల నందరను అతడు సంహరింపగలడని ఋషి చెప్పి వెడలిపోయెను. కావున రాముడు సనాతనుడు పరబ్రహ్మమని తెలిసికొనుము (65).

''వైరము మానుము. మాయామానుష లీలా వేషధారిని, ఇపుడే భజింపుము. భక్తిభావముతో సేవించిన రఘూత్తముడు అనుగ్రహించును (66). భక్తియే జ్ఞానమునకు తల్లి. భక్తియే మోక్షమును ఇచ్చు సాధనము. భక్తిహీనముగా ఏది చేసినను అది అంతయు చేయని దానితో సమానము (67). విష్ణులీలలను చూపు అవతారములు చాల కలవు. వాటియందు వేయింటికి సమానమైనది, కల్యాణకరము, జ్ఞానమయము అయినది రామావతారము (68). నేర్పరియగువాడు మనసా, వచసా రామునే భజించును. అతడు చాల సుకరముగా సంసారమును దాటి హరిపదమును చేరును (69).

''ఏ మానవుడు భూమండలమందు, శుద్ధసత్త్వుడై రామునే ధ్యానించునో, అతని చరితములను ఎల్లపుడు పఠించునో, అతడు గొప్ప భోగములనెడు పాము పాశము (కాట్లు) నుండి తప్పించుకొనినవాడే! అతడు అనంత సుఖరూపమగు సీతాపతి పదమును చేరును'' (70).

ఇది శ్రీమదధ్యాత్మరామాయణాంతర్గత ఉమామహేశ్వరసంవాదములో యుద్ధకాండ సప్తమ సర్గము ।।7।।

---- ★★★★ ----

ఓం

# అష్టమ సర్గము

## కుంభకర్ణ వధ

**శ్రీమహాదేవ ఉవాచ**

కుంభకర్ణవచః శ్రుత్వా భ్రుకుటీవికటాననః,
దశగ్రీవో జగాదేదమాసనాదుత్పతన్నివ. 1

త్వమానీతో న మే జ్ఞాన
బోధనాయ సుబుద్ధిమాన్,
మయా కృతం సమీకృత్య
యుధ్యస్వ యది రోచతే. 2

నోచేద్గచ్ఛ సుషుప్త్యర్థం నిద్రా త్వాం బాధతేఽధునా,
రావణస్య వచః శ్రుత్వా కుంభకర్ణో మహాబలః 3

రుష్టోఽయమితి విజ్ఞాయ
తూర్ణం యుద్ధాయ నిర్యయౌ,
స లంఘయిత్వా ప్రాకారం
మహాపర్వతసన్నిభః. 4

నిర్యయౌ నగరాత్తూర్ణం క్షిపయన్ హరిసైనికాన్,
స ననాద మహానాదం సముద్రమభినాదయన్. 5

వానరాన్ కాలయామాస బాహుభ్యాం భక్షయన్ రుషా,
కుంభకర్ణం తదా దృష్ట్వా సపక్షమివ పర్వతమ్. 6

దుద్రువుర్వానరాః సర్వే కాలాంతకమివాఖిలాః,
భ్రమంతం హరివాహిన్యాం ముద్గరేణ మహాబలమ్. 7

కాలయంతం హరీన్వేగాద్భక్షయంతం సమంతతః,
చూర్ణయంతం ముద్గరేణ పాణిపాదైరనేకధా. 8

కుంభకర్ణం తదా దృష్ట్వా గదాపాణిర్విభీషణః,
ననామ చరణం తస్య భ్రాతుర్జ్యేష్ఠస్య బుద్ధిమాన్. 9

విభీషణోఽహం భ్రాతుర్మే దయాం కురు మహామతే,
రావణస్తు మయా భ్రాతః బహుధా పరిబోధితః. 10

శ్రీమహాదేవుడిట్లనెను - ఓ పార్వతీ! కుంభకర్ణుడాడిన ఈ మాటలు విని కనుబొమలు ముడివడగా ముఖము భయంకరముకాగా, దశగ్రీవుడు సింహాసనము పైనుండి ఎగయుచున్నాడో యన్నట్లు, ఈ మాటలనెను - ''బుద్ధిమంతుడా! నన్ను జ్ఞానబోధచేసి ఉద్ధరింపుమని నిన్ను పిలువనంపలేదు. నీకు మనసున నచ్చిన, నా చేసిన పనిని సమగ్రముగా గ్రహించి యుద్ధము చేయుము. అటుల కాదో! వెంటనే పొమ్ము! ఇపుడు నిద్దుర నిన్ను బాధించు చున్నట్లున్నది. పోయి గాఢనిదుర పొమ్ము!''. రావణుని ఈ మాట విని మహాబలశాలియగు కుంభకర్ణుడు ''నా మాటలకు ఇతడు కోపగించుకొనెను'' అని తెలిసికొని వెంటనే యుద్ధమునకే బయలు దేరెను. మహాపర్వతసన్నిభుడగు నతడు (ఏ ద్వారమునుండి వెలికివచ్చుట కష్టము కనుక) ప్రాకారమును లంఘించి (1-4), నగరమునుండి వెంటనే బయలుదేరెను. సముద్రముకూడా మారుమ్రోగు నట్లు వానరసైన్యము కలగుండుపడునట్లు, గొప్ప సింహనాదమును చేసెను (5). అతడు రోషముతో వానరులను పట్టి భక్షించుచు బాహువులతో నలిపివేయ సాగెను. కుంభకర్ణుని, రెక్కలుగల పర్వతము వంటివానిని చూచి, అందరు వానరులు యముని చూచి పారెడు ప్రాణుల వలె కాలికి బుద్ధిచెప్పిరి. మహాబలుడగు కుంభకర్ణుడు ముద్గరము ధరించి రణరంగమున వానరసేనలో తిరుగుచు, గగ్గోలు పరచుచు, వానరులను యథేచ్ఛగా భక్షించుచు, ముద్గరముచే, చేతులచేత, పాదములచేత, అనేకరకములుగా నలిపివేయుచుండగా చూచి, గదాపాణి అయిన విభీషణుడు బుద్ధిమంతుడు కావున తన అన్న చరణములకు ప్రణమిల్లెను (6-8).

''అన్నా! నేను విభీషణుడను. అనుగ్రహించుము. మహామతీ! అన్నయగు రావణుడును నాచేత చాలవరకు బోధింపబడినాడు. సీతను రామునకు వప్పగించుము. రాముడు సాక్షాత్తు జనార్దనుడు. ఇంత చెప్పినను వినలేదు;

సీతాం దేహీతి రామాయ రామః సాక్షాజ్జనార్దనః,
న శృణోతి చ మాం హంతుం ఖడ్గముద్యమ్య చోక్తవాన్.11

ధిక్ త్వాం గచ్ఛేతి మాం హత్వా పదా పాపైరావృతః,
చతుర్భిర్మంత్రిభిః సార్ధం రామం శరణమాగతః. 12

తచ్ఛ్రుత్వా కుంభకర్ణోఽపి జ్ఞాత్వా భ్రాతరమాగతమ్,
సమాలింగ్య చ వత్స త్వం జీవ రామపదాశ్రయాత్. 13

కులసంరక్షణార్థాయ రాక్షసానాం హితాయ చ,
మహాభాగవతోఽసి త్వం పురా మే నారదాచ్ఛ్రుతమ్.14

గచ్ఛ తాత మమేదానీం దృశ్యతే న చ కించన,
మదీయో వా పరో వాపి మదమత్తవిలోచనః. 15

ఇత్యుక్తో ఽశ్రుముఖో భ్రాతుశ్చరణావభివంద్య సః,
రామపార్శ్వముపాగత్య చింతాపర ఉపస్థితః. 16

కుంభకర్ణోఽపి హస్తాభ్యాం పాదాభ్యాం పేషయన్హరీన్,
చచార వానరీం సేనాం కాలయన్ గంధహస్తివత్. 17

దృష్ట్వా తం రాఘవః క్రుద్ధో వాయవ్యం శస్త్రమాదరాత్,
చిక్షేప కుంభకర్ణాయ తేన చిచ్ఛేద రక్షసః. 18

సముద్గరం దక్షహస్తం తేన ఘోరం ననాద సః,
స హస్తః పతితో భూమావనేకానర్దయన్ కపీన్. 19

పర్యంతమాశ్రితాః సర్వే వానరా భయవేపితాః,
రామరాక్షసయోర్యుద్ధం పశ్యంతః పర్యవస్థితాః. 20

కుంభకర్ణశ్ఛిన్నహస్తః సాలముద్యమ్య వేగతః,
సమరే రాఘవం హంతుం దుద్రావ తమథోఽచ్ఛినత్.21

సాలేన సహితం వామహస్తమైంద్రేణ రాఘవః,
ఛిన్నబాహుమథాయాంతం నర్దంతం వీక్ష్య రాఘవః. 22

(సరికదా) పాపాత్ములతో నిండిన సభలోనే ఖడ్గమునెత్తి చంపబూని పలికెను ''ఛీఛీ! నీవు (నా ఎదుట నుండి) పావమ్మావలకు!'' అని పాదముతో నన్ను తన్నినాడు. అందువలన నా నలుగురు మంత్రులతో రాముని శరణు జొచ్చితిని'' (9 - 12).

అది విని కుంభకర్ణుడును తన సోదరుడు వచ్చెనని తెలిసి, ఆలింగనము చేసికొని ఇట్లనెను - ''వత్సా! మన వంశము రక్షింయుటకు (నిలుపుటకు) (యుద్ధము ముగిసిన తరువాత చావగా మిగిలిన) రాక్షసుల హితము కొరకు, నీవు శ్రీరామపదాశ్రయమును పొంది జీవింపుము తండ్రీ! నీవు పరమ భాగవతోత్తముడవు. మున్ను నారదుడు చెప్పగా వినియుంటిని. నాయనా! ఇపుడే ఇటునుండి తొలగిపొమ్ము! మదమత్త లోచనములున్న నాకిపుడు నావాడో, పెరవాడో తెలియకున్నది, కానరాకున్నది'' (14-15). ఇట్లు చెప్పబడి విభీషణుడు కన్నులనీరు నిండగా రాముని ప్రక్కకు వచ్చిచేరి చింతాక్రాంతుడై నిలబడెను (16).

అట కుంభకర్ణుడు చేతులతో, పాదములతో వానరులను మర్దించుచు మదపుటేనుగువలె యథేచ్ఛగా వానర సేనను కలగుండు పెట్టుచు తిరుగుచుండెను (17). అతనినిచూచి రాఘవుడు పరమక్రుద్ధుడై వాయువ్యాస్త్ర ప్రభావ గరిమను దృష్టియందుంచుకొని, దానిని కుంభకర్ణునిపై ప్రయోగించెను. కుంభకర్ణుని ముద్గరము పట్టుకొన్న దక్షిణహస్తము, ఆ బాణముచేత నరుకబడెను. అతడు భయంకరముగా ఘోరనాదము చేసెను. అతని హస్తము భూమిపై పడుచు అనేకములగు వానరులను అణచివేసెను (18-19). చుట్టుప్రక్కల ఉన్న వానరు లందరు భయముతో కంపించుచు రామ కుంభకర్ణ యుద్ధమును చూచుచు నిలచిపోయిరి (20). ఒక చెయ్యి తెగినను కుంభకర్ణుడు (రెండవ చేతితో) ఒక సాలమును పెరికి వేగముగా యుద్ధమున రాముని చంపుటకు పరుగెత్తెను. రాఘవుడంత సాలముతో సహా దానిని ధరించిన ఎడమచేతిని ఇంద్రాస్త్రముతో నరకివేసెను. చేతులు నరకబడినను, గర్జనలతో నిలిచిన అతనిని చూచి (21-22), రాఘవుడు రెండు తీక్ష్ణములగు అర్ధ


కుంభకర్ణ వధ

ద్వావర్ధచంద్రౌ నిశితావాదాయాస్య పదద్వయమ్,
చిచ్ఛేద పతితౌ పాదౌ లంకాద్వారి మహాస్వనౌ. 23

నికృత్తపాణిపాదోఽపి కుంభకర్ణోఽతిభీషణః,
వడవాముఖవద్వక్త్రం వ్యాదాయ రఘునందనమ్. 24

అభిదుద్రావ నినదన్రాహుశ్చంద్రమసం యథా,
అపూరయచ్ఛితాగ్రైశ్చ సాయకైస్తద్రఘూత్తమః. 25

శరపూరితవక్త్రోఽసౌ చుక్రోశాతిభయంకరః,
అథ సూర్యప్రతీకాశమైంద్రం శరమనుత్తమమ్. 26

వజ్రాశనిసమం రామశ్చిక్షేపాసురమృత్యవే,
స తత్పర్వతసంకాశం స్ఫురత్కుండలదంష్ట్రకమ్. 27

చకర్త రక్షోఽధిపతేః శిరో వృత్రమివాశనిః,
తచ్ఛిరః పతితం లంకాద్వారి కాయో మహోదధౌ. 28

శిరోఽస్య రోధయద్ద్వారం కాయో నక్రాద్యమార్దయత్,
తతో దేవాః సఋషయో గంధర్వాః పన్నగాః ఖగాః. 29

సిద్ధా యక్షా గుహ్యకాశ్చ అప్సరోభిశ్చ రాఘవమ్,
ఈడిరే కుసుమాసారై ర్వర్షంతశ్చాభినందితాః. 30

ఆజగామ తదా రామం ద్రష్టుం దేవమునీశ్వరః,
నారదో గగనాత్తూర్ణం స్వభాసా భాసయన్ దిశః. 31

రామమిందీవరశ్యామముదారాంగం ధనుర్ధరమ్,
ఈషత్తామ్రవిశాలాక్షమైంద్రాస్త్రాంచితబాహుకమ్. 32

దయార్ద్రదృష్ట్యా పశ్యంతం వానరాన్ శరపీడితాన్,
దృష్ట్వా గద్గదయా వాచా భక్త్యా స్తోతుం ప్రచక్రమే. 33

నారద ఉవాచ

దేవదేవ జగన్నాథ పరమాత్మన్ సనాతన,
నారాయణాఖిలాధార విశ్వసాక్షిన్నమోఽస్తు తే. 34

చంద్రాకార బాణములను సంధించి పాదములు రెండూ నరికివేసెను. ఆ రెండుపాదములు గొప్పధ్వనితో లంకా నగర ద్వారముకడ పడినవి (23).

కాలు చేతులు నరుకబడినను, అతి భీషణుడగు కుంభకర్ణుడు బడబాగ్నివలె నోరుతెరచి గర్జించుచు రాహువు చంద్రుని వంకకు కదలునట్లు రఘుచంద్రుని వంకకు రాసాగెను. వాడి శిలీముఖము (బాణము)లను ప్రయోగించి అతని నోటిని రాఘవుడు నింపివేసెను (24-25). బాణములు నిండిన నోటితో అతడు అతి భయంకరముగా ఆక్రోశించెను. అంతట సూర్యప్రభా భాసమానమగు ఇంద్రాస్త్రమును వజ్రాయుధమువంటి దానిని కుంభకర్ణుని వధింప రాముడు వదలెను. పర్వతము వంటిది, కుండలములు మకర దంష్ట్రకములు (కర్ణాభరణ విశేషము) ప్రకాశించుచుండగా, వృత్రాసురుడు వజ్రాయుధము చేత వలె, కుంభకర్ణుని శిరస్సు తెగిపడెను. శిరము లంకా ద్వారమున, మొండెము సముద్రమున పడెను (26-28). శిరస్సు లంకాద్వారము మూసివేసెను. కాయము సముద్రములో మొసళ్లకు ఆహారమయ్యెను. అంతట ఋషిసహితులై దేవతలు గంధర్వ, నాగ, ఖగ, యక్ష, గుహ్యక అప్సరసలతో రాఘవునిపై పుష్పవర్షము కురిపించుచు నమస్కరించి స్తోత్రము చేసిరి. దేవ మునీశ్వరుడు నారదుడు ఆకాశమునుండి తన కాంతితో నాల్గుదిక్కులు ప్రకాశింపచేయుచు, రాముని చూడవచ్చెను. (29-31). రాముని ఇందీవరశ్యాముని, ఉదారాంగుని ధనుర్ధరుని, కొలుకులు కొంచెము ఎఱ్ఱబారిన విశాలాక్షుని, ఇంద్రాస్త్రమములతో శోభించు భుజములు కలవానిని, శరపీడితులగు వానరులను దయార్ద్రదృక్కుల చూచువానిని, రాముని చూచి, గద్గదమగు మాటలతో, భక్తితో స్తోత్రము చేయ మొదలిడెను (32-33).

నారదుడిట్లు స్తుతించెను – ''దేవదేవ! జగన్నాథా! పరమాత్మా! సనాతనా! నారాయణా! అఖిలాధారా! విశ్వసాక్షీ! నీకు నమస్కారములు (34). స్వామీ! నీవు

విశుద్ధజ్ఞానరూపోఽపి త్వం లోకానతివంచయన్,
మాయయా మనుజాకారః సుఖదుఃఖాదిమానివ. 35

త్వం మాయయా గుహ్యమానఃసర్వేషాం హృది సంస్థితః,

స్వయంజ్యోతిస్స్వభావస్త్వం వ్యక్త ఏవామలాత్మనామ్. 36

ఉన్మీలయన్ సృజస్యేతన్నేత్రే రామ జగత్త్రయమ్,
ఉపసంహ్రియతే సర్వం త్వయా చక్షుర్నిమీలనాత్. 37

యస్మిన్సర్వమిదం భాతి యతశ్చైతచ్చరాచరమ్,
యస్మాన్న కించిల్లోకేఽస్మింస్తస్మై తే బ్రహ్మణే నమః. 38

ప్రకృతిం పురుషం కాలంవ్యక్తావ్యక్తస్వరూపిణమ్,
యం జానంతి మునిశ్రేష్ఠాస్తస్మై రామాయ తే నమః. 39

వికారరహితం శుద్ధం జ్ఞానరూపం శ్రుతిర్జగౌ,
త్వాం సర్వజగదాకారమూర్తిం చాప్యాహ సా శ్రుతిః.40

విరోధో దృశ్యతే దేవ వైదికో వేదవాదినామ్,
నిశ్చయం నాధిగచ్ఛంతి త్వత్ప్రసాదం వినా బుధాః. 41

మాయయా క్రీడతో దేవ న విరోధో మనాగపి,
రశ్మిజాలం రవేర్యద్వద్దృశ్యతే జలవద్భ్రమాత్. 42

భ్రాంతిజ్ఞానాత్తథా రామ త్వయి సర్వం ప్రకల్ప్యతే,
మనసోఽవిషయో దేవ రూపం తే నిర్గుణం పరమ్. 43

కథం దృశ్యం భవేద్దేవ దృశ్యాభావే భజేత్కథమ్,
అతస్తవావతారేషు రూపాణి నిపుణా భువి. 44

భజంతి బుద్ధిసంపన్నాస్తరంత్యేవ భవార్ణవమ్,
కామక్రోధాదయస్తత్ర బహవః పరిపంథినః. 45

భీషయంతి సదా చేతో మార్జారా మూషకం యథా,
త్వన్నామ స్మరతాం నిత్యం త్వద్రూపమపి మానసే. 46

త్వత్పూజానిరతానాంతేకథామృతపరాత్మనామ్,
త్వద్భక్తసంగినాం రామ సంసారో గోష్పదాయతే. 47

విశుద్ధ విజ్ఞాన ఘనరూపుడవైనను, లోకములను వంచించుటకు నీ మాయచే మనుష్యాకృతి దాల్చి, సుఖదుఃఖాదులు కలవానివలె, మాయచే అంతర్యామి రూపుడవుగా, అందరి అంతఃకరణములలో నిండి యున్నాడవు. స్వభావతః స్వయం ప్రకాశము కలవాడవు. విమలాత్ములకు దర్శనమిచ్చువాడవు (35-36). రామా! ఈ జగత్త్రయమును నీవు నీ కన్నుల తెరచుచు సృజించెదవు. కన్నులు మూసి, జగత్తును ఉపసంహరించెదవు (37). ఎవనియందు సమస్త జగము వెలుగుచున్నదో! ఎవనినుండి ఈ చేతన, అచేతనమగు ప్రపంచము ఉద్భవించినదో ఎవనికన్న భిన్నముగా ఈ ప్రపంచము కాదో అట్టి పరబ్రహ్మమునకు నమస్కారము (38). ఎవనిని ప్రకృతిగా, పురుషునిగా, కాలముగా, వ్యక్త అవ్యక్తరూపునిగా మునిశ్రేష్ఠులు తెలియుదురో, అట్టి రామా! నీకు నమస్కారము (39) నీవు వికారరహితుడవని, విశుద్ధుడవని, జ్ఞాన స్వరూపుడవని శ్రుతి పలికినది. అదియే శ్రుతి మరల సర్వజగత్తుగా మారు సాకారమూర్తివని పలికినది (40). దేవా! బుధు లైనవారు నీ అనుగ్రహము లేనిదే వేదవిదుల వైదిక వచనములలో సందర్భపడు విరోధములను విషయమున నిశ్చయమునకురాలేరు (41). నీవు మాయతో లీలలు చేయుదువు. శ్రుతులలో పరస్పర విరోధము లేదు. ఒక్కొక్కసారి సూర్యకిరణముల సమూహము భ్రమచే జలమువలె దృశ్యమానమగును (42). రామా! అట్టి భ్రాంతి వలననే సర్వము (సృష్టి) నీచే కల్పించబడుచున్నది. దేవా! నీ రూపము మనసునకు అందనిది. నిర్గుణమైనది. పరమమైనది (45). దేవా! నీ మాయచే కాకున్న నీ రూపము ఎటుల కానవచ్చును? కానరానపుడు భజించుట ఎట్లు? అందువలన సంసారసాగరము తరించుటకై లోకము నందు బుద్ధిమంతులు, నిపుణులు నీ అవతారముల రూపములను భజించెదరు. కాని కామక్రోధాది శత్రువు లిచట మూషకమును మార్జాలమువలె ఎప్పుడును భయపెట్టుచునే యుండును. రామా! నిత్యము మనసులో నీ నామము, నీ రూపము స్మరించుచునేయుండి నీ పూజయందు నిరతులై యుండి నీ కథామృతమునందే హృదయము నిలిపి, నీ భక్తులతోడి సావాసము చేయువారికి, సంసారము ఆవుపాదమువలె చిన్నదియే అగును (44-47).

అతస్తే సగుణం రూపం ధ్యాత్వాఽహం సర్వదా హృది,
ముక్తశ్చరామి లోకేషు పూజ్యోఽహం సర్వదైవతైః. 48

రామ త్వయా మహత్కార్యం కృతం దేవహితేచ్ఛయా,
కుంభకర్ణవధేనాద్య భూభారోఽయం గతః ప్రభో.49

శ్వో హనిష్యతి సౌమిత్రిరింద్రజేతారమాహవే,
హనిష్యసేఽథ రామ త్వం పరశ్వో దశకంధరమ్. 50

పశ్యామి సర్వం దేవేశ సిద్ధైః సహ నభోగతః,
అనుగృహీష్వ మాం దేవ గమిష్యామి సురాలయమ్.
51

"అందువలన నీ సగుణరూపమునే సర్వదా హృదయములో ధ్యానించుచు బంధముక్తుడనై, సర్వలోకములలో, సర్వదేవతలతో పూజింపబడువాడనై నేను సంచరించుచున్నాను (48). ప్రభూ! దేవతలకు హితము చేయు తలపున, మీచే ఒక గొప్ప పని సాధించబడినది. కుంభకర్ణ వధతో భూమి భారము అపనయించినది. (49). రేపు సౌమిత్రి యుద్ధమున ఇంద్రజిత్తును చంపగలడు, ఆ మరునాడు రామా! నీవు రావణుని సంహరింతువు (50). దేవేశ! ఆకాశమునందుండి, సిద్ధులందరితో నేని దృశ్యమును చూచెదనుగాక! దేవ! నన్నునుగ్రహింపుము! స్వర్గమునకు పోయెదను (51)".

ఇత్యుక్త్వా రామమామంత్ర్య నారదో భగవానృషిః,
యయౌ దేవైః పూజ్యమానో బ్రహ్మలోకమకల్మషమ్.
52

ఇట్లు చెప్పి రామునివద్ద వీడుకోలుపొంది, భగవత్ స్వరూపుడగు నారదమహర్షి దేవతలచే పూజింపబడుచు నిర్మలమగు బ్రహ్మలోకమునకు వెడలిపోయెను (52).

భ్రాతరం నిహతం శ్రుత్వా కుంభకర్ణం మహాబలమ్,
రావణః శోకసంతప్తో రామేణాక్లిష్టకర్మణా. 53

మూర్ఛితః పతితో భూమావుత్థాయ విలలాప హ,
పితృవ్యం నిహతం శ్రుత్వా పితరం చాతివిహ్వలమ్. 54

ఇంద్రజిత్ప్రాహ శోకార్తం త్యజ శోకం మహామతే,
మయి జీవతి రాజేంద్ర మేఘనాదే మహాబలే. 55

దుఃఖస్యావసరః కుత్ర దేవాంతక మహామతే,
త్యజ త్వం దుఃఖమఖిలం స్వస్థో భవ మహీపతే. 56

సర్వం సమీకరిష్యామి హనిష్యామి చ వై రిపూన్,
గత్వా నికుంభిలాం సద్యస్తర్పయిత్వా హుతాశనమ్. 57

లబ్ధ్వా రథాదికం తస్మాదజేయోఽహం భవామ్యరేః,
ఇత్యుక్త్వా త్వరితం గత్వా నిర్దిష్టం హవనస్థలమ్. 58

రక్తమాల్యాంబరధరో రక్తగంధానులేపనః,
నికుంభిలాస్థలే మౌనీ హవనాయోపచక్రమే. 59

మహాబలశాలి, సోదరుడు అగు కుంభకర్ణుడు అద్భుతకార్యములను అవలీలగా చేయగలుగు రాముని చేతపడి కూలెనని, రావణుడు శోకార్తుడై మూర్ఛితుడై నేలకొరిగెను. మరల తెలివి తెచ్చుకొన్న తరువాత విలపించెను. పినతండ్రి మరణించెనని విని ఇంద్రజిత్తు శోకవిహ్వలుడు, శోకార్తుడు అయిన తండ్రితో ఈ మాట చెప్పెను - "మహామతీ! శోకముడుగుడు! మహాబలుడను, మేఘనాథుడను నేను జీవించియుండగా రాజేంద్రా! దుఃఖింపనవసరమేమి ఉన్నది! దేవాంతకా! మహామతీ! అంతటి దుఃఖమును వదలివేయుడు. రాజా! శాంతచిత్తుడవు కమ్ము! (53-56). సర్వబలములు సమీకరించెదను. శత్రువులందరను మట్టి గరిపించెదను. నికుంభిలకు పోయి, అగ్నిదేవునికి తృప్తియొనర్చి వెంటనే రథాదికములగు యుద్ధోపకరణములు పొంది, శత్రువులకు అజేయుడనయ్యెదను". ఇట్లు చెప్పి నిర్దిష్టమైన యజ్ఞస్థలమునకు పోయి (57-58), రక్త మాల్యములు, ఎఱ్ఱనివస్త్రములు ధరించి, రక్తచందనము మేనున అలది నికుంభిలా వాటికయందు, మౌనవ్రతము నవలంబించి, హవనమునకు సమకట్టెను (59).

విభీషణోఽథ తచ్ఛ్రుత్వా మేఘనాదస్య చేష్టితమ్,
ప్రాహ రామాయ సకలం హోమారంభం దురాత్మనః. 60

సమాప్యతే చేద్ధోమోఽయం మేఘనాదస్య దుర్మతేః,
తదాఽజేయో భవేద్రామ మేఘనాదః సురాసురైః. 61

అతః శీఘ్రం లక్ష్మణేన ఘాతయిష్యామి రావణిమ్,
ఆజ్ఞాపయ మయా సార్ధం లక్ష్మణం బలినాం వరమ్,
హనిష్యతి న సందేహో మేఘనాదం తవానుజః. 62

శ్రీరామచంద్ర ఉవాచ

అహమేవాగమిష్యామి హంతుమింద్రజితం రిపుమ్,
ఆగ్నేయేన మహాస్త్రేణ సర్వరాక్షసఘాతినా. 63

విభీషణోఽపి తం ప్రాహ నాసావన్యైర్నిహన్యతే,
యస్తు ద్వాదశ వర్షాణి నిద్రాహారవివర్జితః. 64

తేనైవ మృత్యుర్నిర్దిష్టో బ్రహ్మణాఽస్య దురాత్మనః,
లక్ష్మణస్తు అయోధ్యాయా నిర్గమ్యాఽయాత్త్వయా సహ. 65

తదాది నిద్రాహారాదీన్న జానాతి రఘూత్తమ,
సేవార్థం తవ రాజేంద్ర జ్ఞాతం సర్వమిదం మయా. 66

తదాజ్ఞాపయ దేవేశ లక్ష్మణం త్వరయా మయా,
హనిష్యతి న సందేహః శేషః సాక్షాద్ధరాధరః. 67

త్వమేవ సాక్షాజ్జగతామధీశో
నారాయణో లక్ష్మణ ఏవ శేషః,
యువాం ధరాభారనివారణార్థం
జాతౌ జగన్నాటకసూత్రధారౌ. 68

మేఘనాథుని యీ ప్రయత్నమును గురించి విభీషణుడు విని దురాత్ముడగు వాని హోమారంభ విషయమును అంతయును రామునకు ఎరిగించెను (60). ''రామా! మేఘనాథుడారంభించిన ఈ హోమము నిర్విఘ్నముగా సమాప్తి అయిన, అతడు సురాసురులకును అజేయుడగును (61). అందువలన శీఘ్రముగా బలశాలి యగు లక్ష్మణునిచేత ఇంద్రజిత్తును వధింపచేసెదను. ఆజ్ఞాపింపుము. నాతోడ లక్ష్మణుని పంపుము. నీ తమ్ముడు ఇంద్రజిత్తును చంపియే తీరును. ఇందు ఏ సందేహమును లేదు! (62).

శ్రీరామచంద్రుడిట్లనెను - ''నా శత్రువును ఇంద్రజిత్తును, సర్వరాక్షస సంహారము గావించునట్టి ఆగ్నేయాస్త్రముతో వధించుటకు నేనే వచ్చెదను (63)''. విభీషణుడు అతనితో ఇట్లనెను - ''పన్నెండు వత్సరములు నిద్రాహారములు వదిలియున్న వానిచేత తప్ప అన్యులచేత అతడు వధింపబడడని, అట్టివానిచే వధింపబడునని, దురాత్ముడగు ఇంద్రజిత్తు మరణము నిర్దిష్టమైనది, లక్ష్మణుడు నీతో సహా అయోధ్యనుండి నిర్గమించినది మొదలు నీ సేవార్థము నిద్రాహారాదులు ఎరుగడయ్యెను. రాజేంద్రా! ఇదంతయు నాకు తెలియును. దేవేశ! ఆలసింపక, లక్ష్మణుని నాతో పంపుటకు ఆజ్ఞనిమ్ము. సాక్షాత్తు ధరాధరుడగు శేషుడు ఇతడు. నిస్సందేహముగా ఇంద్రజిత్తును చంపగలడు'' (64-67).

''నీవే సాక్షాత్తుగ జగదీశ్వరుడవగు నారాయణుడవు. నీ సాన్వయగు శేషుడే లక్ష్మణుడు. మీ యిద్దరు జగన్నాటక సూత్రధారులు. భూభార నివారణార్థము అవతరించినారు'' (68).

ఇది శ్రీమదధ్యాత్మరామాయణాంతర్గత ఉమామహేశ్వరసంవాదములో యుద్ధకాండ అష్టమ సర్గము ॥8॥

---- ★★★★ ----

ఓమ్

# నవమ సర్గము

## మేఘనాద వధ

### శ్రీమహాదేవ ఉవాచ

విభీషణవచః శ్రుత్వా రామో వాక్యమథాబ్రవీత్,
జానామి తస్య రౌద్రస్య మాయాం కృత్స్నాం విభీషణ. 1

స హి బ్రహ్మాస్త్రవిచ్ఛూరో
మాయావీ చ మహాబలః,
జానామి లక్ష్మణస్యాపి
స్వరూపం మమ సేవనమ్. 2

జ్ఞాత్వైవాఽఽసమహం తూష్ణీం
భవిష్యత్కార్యగౌరవాత్,
ఇత్యుక్త్వా లక్ష్మణం ప్రాహ
రామో జ్ఞానవతాం వరః. 3

గచ్ఛ లక్ష్మణ సైన్యేన మహతా జహి రావణిమ్,
హనూమత్ప్రముఖైః సర్వైర్యూథపైః సహ లక్ష్మణ. 4

జాంబవాన్ ఋక్షరాజోఽయం సహ సైన్యేన సంవృతః,
విభీషణశ్చ సచివైః సహ త్వామభియాస్యతి. 5

అభిజ్ఞస్తస్య దేశస్య జానాతి వివరాణి సః,
రామస్య వచనం శ్రుత్వా లక్ష్మణః సవిభీషణః. 6

జగ్రాహ కార్ముకం శ్రేష్ఠమన్యద్భీమపరాక్రమః,
రామపాదాంబుజం స్పృష్ట్వా హృష్టః సౌమిత్రిరబ్రవీత్. 7

అద్య మత్కార్ముకాన్ముక్తాః శరా నిర్భిద్య రావణిమ్,
గమిష్యంతి హి పాతాలం స్నాతుం భోగవతీజలే. 8

ఏవముక్త్వా స సౌమిత్రిః పరిక్రమ్య ప్రణమ్య తమ్,
ఇంద్రజిన్నిధనాకాంక్షీ యయౌ త్వరితవిక్రమః. 9

శ్రీమహాదేవుడిట్లనెను - ''పార్వతీ! విభీషణు డాడిన ఈ వచనములను విని శ్రీరామచంద్రుడు ఇట్లనెను - ''విభీషణా! ఆ భయంకర రాక్షసుని మాయలు నాకు తెలియును (1).

''అతడు బ్రహ్మాస్త్రవేత్త, శూరుడు, మాయావి, మహాబలుడు కూడ. యిక లక్ష్మణునియొక్క యథార్థ స్వరూపమును, సేవాతత్పరతను ఎఱుగుదును (2). ఇంతయు తెలిసియుండియు, భావికార్యగరిమను దృష్టి యందుంచికొని వనవాసకాలమున అతని నిద్రాహారాదుల త్యాగనిరతిని నివారించకుండా తూష్ణీభావమున నుంటిని''.

ఇట్లు చెప్పి జ్ఞానశ్రేష్ఠుడగు రాముడు లక్ష్మణునితో యిట్లనెను (3) - ''లక్ష్మణా! పోయిరమ్ము! గొప్ప సైన్యముతో కదలివెళ్లి ఇంద్రజిత్తును వధింపుము! లక్ష్మణా! హనుమంతు డాదిగా గల ప్రముఖులతో పోయిరమ్ము! (రెండుసార్లు 'లక్ష్మణా' యనుట ఆదరాతిశయముతో, కార్యగౌరవముతో అని గమనించదగును) (4). ఇతడు భల్లూకరాజగు జాంబవంతుడు సైన్యపరివేష్టితుడై, మంత్రులతోడ విభీషణుడు నిన్ను అనుసరించెదరు గాక! (5). అతడు అభిజ్ఞుడు. నీవు వెడలవలసిన ప్రదేశము వివరములు (ప్రవేశించుటకు అవకాశములు) తెలిసిన వాడును'' రాముని మాటలు విని విభీషణునితో కలసి, లక్ష్మణుడు (6), మరొక్క శ్రేష్ఠమగునదియగు వింటిని ధరించెను. మహాపరాక్రమవంతుడగు సౌమిత్రి శ్రీరాముని చరణాంబుజములకు మ్రొక్కి, సంతోషముప్పొంగ యిట్లనెను (7)- ''ఇపుడు నా వింటినుండి వెడలు శరములు ఇంద్రజిత్తును చీల్చివైచి, పాతాళలోకమున భోగవతీ జలముల స్నానమాడుటకు పోగలవు! (8)'' ఇట్లు చెప్పి సౌమిత్రి రామునికి ప్రదక్షిణము చేసి నమస్కరించి అవక్ర విక్రముడు, అతడు ఇంద్రజిత్తును వధింప నుత్సాహముతో వెడలెను (9). వేలాదిమంది వానరులగూడి హనుమంతుడు

వానరైర్బహుసాహస్రైర్హనూమాన్ పృష్ఠతోఽన్వగాత్.
విభీషణశ్చ సహితో మంత్రిభిస్త్వరితం యయౌ. 10

జాంబవత్ప్రముఖా ఋక్షాః సౌమిత్రిం త్వరయాన్వయుః.
గత్వా నికుంభిలాదేశం లక్ష్మణో వానరైః సహ. 11

అపశ్యద్బలసంఘాతం దూరాద్రాక్షససంకులమ్.
ధనురాయమ్య సౌమిత్రిర్యత్తోఽభూద్భూరివిక్రమః. 12

అంగదేన చ వీరేణ జాంబవాన్ రాక్షసాధిపః.
తదా విభీషణః ప్రాహ సౌమిత్రిం పశ్య రాక్షసాన్. 13

యదేతద్రాక్షసానీకం మేఘశ్యామం విలోక్యతే
అస్యానీకస్య మహతో భేదనే యత్నవాన్ భవ. 14

రాక్షసేంద్రసుతోఽప్యస్మిన్ భిన్నే దృశ్యో భవిష్యతి.
అభిద్రవాశు యావద్వై నైతత్కర్మ సమాప్యతే. 15

జహి వీర దురాత్మానం హింసాపరమధార్మికమ్.
విభీషణవచః శ్రుత్వా లక్ష్మణః శుభలక్షణః. 16

వవర్ష శరవర్షాణి రాక్షసేంద్రసుతం ప్రతి.
పాషాణైః పర్వతాగ్రైశ్చ వృక్షైశ్చ హరియూథపాః. 17

నిర్జఘ్నుః సర్వతో దైత్యాంస్తేఽపి వానరయూథపాన్.
పరశ్వథైః శితైః ప్రాసైరసిభిర్యష్టితోమరైః. 18

నిర్జఘ్నుర్వానరానీకం తదా శబ్దో మహానభూత్.
స సంప్రహారస్తుములః సంజజ్ఞే హరిరక్షసామ్. 19

ఇంద్రజిత్స్వబలంసర్వమర్ద్యమానం విలోక్య సః.
నికుంభిలాం చ హోమం చ త్యక్త్వా శీఘ్రం వినిర్గతః. 20

రథమారుహ్య సధనుః క్రోధేన మహతాగమత్,
సమాహ్వయన్స సౌమిత్రిం యుద్ధాయ రణమూర్ధని. 21

సౌమిత్రే మేఘనాదోఽహం మయా జీవన్న మోక్ష్యసే.
తత్ర దృష్ట్వా పితృవ్యం స ప్రాహ నిష్ఠురభాషణమ్. 22

అతని వెనుకనే నడచెను. నలుగురు మంత్రులతో విభీషణుడు త్వరిత గతిని అనుసరించెను (10). భల్లూకప్రముఖులు జాంబవంతుని నాయకత్వమున సౌమిత్రిని ఉత్సాహముగా అనుసరించిరి. ఈ విధముగా లక్ష్మణుడు వానరుల గూడి, నికుంభిల చేరి దూరమునుండియే రాక్షస సంకులముగా నున్న శత్రు బలమును చూచెను. మహాపరాక్రమశాలి సౌమిత్రి ధనుస్సును చేతబట్టి అంగద, జాంబవంత, రాక్షసాధిపుడగు విభీషణాదులతో జాగరూకతతో యుద్ధమునకు ఆయత్తమయ్యెను. అంతట విభీషణుడు లక్ష్మణునితో యిట్లనెను – '' ఈ రాక్షసులను చూడుము. కారుమబ్బువలె కానవచ్చు రాక్షస స్కంధావారము చూచితివా! ఈ గొప్ప వాహినిని నాశముచేయుటకు ప్రయత్నము చేయుము (12-14). ఇది (సైన్యము) నాశము అయిన పిదప ఇంద్రజిత్తు కనరాగలడు. అతడు అతని యాగకర్మ పూర్తి చేయకమునుపే అతని వంకకు తరలుము (15). దురాత్ముడు, హింసాపరుడు, అధార్మికుడు అగు ఇంద్రజిత్తును, ఓ వీరుడా! వధింపుము''. ఈ మాటలు విని శుభలక్షణుడగు లక్ష్మణుడు రావణుని కుమారుని దెసలో శరవర్షము కురిపించెను. పెద్దపెద్ద శిలలతో, గిరి శిఖరులతో, వృక్షములతో వానరులు అందరు రాక్షసులను ప్రహరించిరి. వారును వానరయోధులను పరశువులతో, వాడియగు బల్లెములతో, ఖడ్గ, దండ, తోమరాదులతో (16-18) మోదిరి. గొప్ప కోలాహలముతో, వానర రాక్షస సంగ్రామము ఘోరముగా జరుగసాగెను (19).

ఈ విధముగా రాక్షస సేన నుగ్గు నూచమగుట చూచి, ఇంద్రజిత్తు హోమమును పూర్తి గావింపకయే సగమున విడిచిపెట్టి శీఘ్రముగా నికుంభిలా స్థానము నుండి బయలువెడలెను (20). ధన్వియై రథము నధిరోహించి అధిక క్రోధముతో రణరంగమున సౌమిత్రిని యుద్ధమునకు పురిగొల్పెను (21). ''సౌమిత్రీ! నేను మేఘనాదుడను. నేను బ్రతికియుండగా నిన్ను విడువను''. అంతట అట పినతండ్రిని చూచి నిష్ఠురముగా ఇట్లు మాట్లాడెను (22)

ఇహైవ జాతః సంవృద్ధః సాక్షాద్భ్రాతా పితుర్మమ,
యస్త్వం స్వజనముత్సృజ్య పరభృత్యత్వమాగతః. 23

కథం ద్రుహ్యసి పుత్రాయ పాపీయానసి దుర్మతిః,
ఇత్యుక్త్వా లక్ష్మణం దృష్ట్వా హనూమత్పృష్ఠతః స్థితమ్. 24

ఉద్యదాయుధనిస్త్రింశే రథే మహతి సంస్థితః,
మహాప్రమాణముద్యమ్య ఘోరం విస్ఫారయంధనుః. 25

అద్య వో మామకా బాణాః ప్రాణాన్ప్రాస్యంతి వానరాః,
తతః శరం దాశరథిః సంధాయామిత్రకర్షణః. 26

ససర్జ రాక్షసేంద్రాయ క్రుద్ధః సర్ప ఇవ శ్వసన్,
ఇంద్రజిద్రక్తనయనో లక్ష్మణం సముదైక్షత. 27

శక్రాశనిసమస్పర్శైర్లక్ష్మణేనాహతః శరైః,
ముహూర్తమభవన్మూఢః పునః ప్రత్యాహృతేంద్రియః. 28

దదర్శావస్థితం వీరం వీరో దశరథాత్మజమ్,
సోఽభిచక్రామ సౌమిత్రిం క్రోధసంరక్తలోచనః. 29

శరాన్ ధనుషి సంధాయ లక్ష్మణం చేదమబ్రవీత్,
యది తే ప్రథమే యుద్ధే న దృష్టోమే పరాక్రమః. 30

అద్య త్వాం దర్శయిష్యామి తిష్ఠేదానీం వ్యవస్థితః,
ఇత్యుక్త్వా సప్తభిర్బాణైరభివివ్యాధ లక్ష్మణమ్. 31

దశభిస్తు హనూమంతం తీక్ష్ణధారైః శరోత్తమైః,
తతః శరశతేనైవ సంప్రయుక్తేన వీర్యవాన్. 32

క్రోధద్విగుణసంరబ్ధో నిర్బిభేద విభీషణమ్,
లక్ష్మణోఽపి తథా శత్రుం శరవర్షైరవాకిరత్. 33

తస్య బాణైః సుసంవిద్ధం కవచం కాంచనప్రభమ్,
వ్యశీర్యత రథోపస్థే తిలశః పతితం భువి. 34

తతః శరసహస్రేణ సంక్రుద్ధో రావణాత్మజః,
బిభేద సమరే వీరం లక్ష్మణం భీమవిక్రమమ్. 35

వ్యశీర్యతాపతద్దివ్యం కవచం లక్ష్మణస్య చ,
కృతప్రతికృతాన్యోన్యం బభూవతురభిద్రుతౌ. 36

- ''నీ స్వజనమును విడచి నీవు పరులకు దాసుడవైతివో, వారిమధ్య ఇక్కడనే జన్మించితివి. పెరిగితివి. నా తండ్రి నీకు స్వయముగా అన్న! (23). పుత్రుడగు నాకు ద్రోహమెందుకు చేయుచుంటివి? నీవు పాపాత్ముడవు, దుర్మతివి''. ఇట్లు దూషించి హనుమంతుని భుజములపై నున్న లక్ష్మణుని చూచి (24), తీక్ష్ణశస్త్రములు కల గొప్పరథమందు నిలచి ఘోరము, దీర్ఘము అగు గొప్ప బలిష్ఠమగు ధనువు నెత్తి నారి బిగించి భీషణ టంకారము చేసి (25), ''ఇపుడు నా బాణములు వానరుల ప్రాణము త్రావుగాక!'' అనెను. అంతట శత్రు కర్షణుడగు లక్ష్మణుడు రోషముతో బుసలుకొట్టు సర్పము వలె, బాణమొకటి సంధించి వదలెను. ఇంద్రజిత్తు కన్ను లెఱ్ఱబడ లక్ష్మణుని చూచెను (26-27).

లక్ష్మణునిచే వదలబడిన వజ్రాయుధము తాకిడి వంటి స్పర్శగల బాణములచేత కొట్టబడి, ముహూర్త కాలము మూర్ఛనొంది, మరల కొంతవడికి తెప్పరిల్లెను (28). వీరుడగు అతడు వీరుడగు దశరథాత్మజుని ఎదురుగా నిలచియుండగా చూచి, క్రోధముతో ఎఱ్ఱబడిన కన్నులతో అటు పరుగెత్తెను (29). శరమును ధనువున సంధించి, లక్ష్మణునితో ఈ మాట చెప్పెను - ''మొదటి యుద్ధమున నా పరాక్రమము నీవు చూచి యుండనట్లయిన (30), నేను నీకిపుడే చూపెదను. ఎదుట నిలచి యుండుము''. ఇట్లని ఏడుబాణములతో లక్ష్మణుని నొప్పించెను (31). వాడియంచుగల పది ఉత్తమములగు బాణములతో హనుమంతుని, నూరు బాణములతో విభీషణుని, రెట్టించిన కోపముతో వీరాధివీరుడగు ఇంద్రజిత్తు నొప్పించెను. లక్ష్మణుడుకూడా అదే విధముగా శత్రువుపై బాణవర్షము కురిపించసాగెను (32-33). ఆ బాణములచే ఇంద్రజిత్తు బంగారు రంగు కలిగిన కవచము తుత్తునియలు కాగా, రథము వెనుక భాగమునకు జారిపడి, నేలపై పడిపోయెను (34). అంతట మేఘనాదుడు మరింత కోపించి భీమవిక్రముడు వీరుడగు లక్ష్మణుని వేలాది బాణములతో నొప్పించెను (35). అందువలన లక్ష్మణుని దివ్యకవచము గూడా చీలిపోయెను. ఇట్లు ఒకరికి మరొకరు పోటియై పోటరులై ప్రతిక్రియలు చేయుచు యుద్ధము చేయసాగిరి (36). వారిద్దరు దీర్ఘముగా నిశ్శ్వసించుచు సంకుల


మేఘనాద (ఇంద్రజిత్) వధ
J.M.Prasad

అభీక్ష్ణం నిశ్శ్వసంతౌ తౌ యుధ్యేతాం తుములం పునః,
శరసంవృతసర్వాంగౌ సర్వతో రుధిరోక్షితౌ. 37

సుదీర్ఘకాలం తౌ వీరావన్యోన్యం నిశితైః శరైః,
అయుధ్యేతాం మహాసత్త్వౌ జయాజయవివర్జితౌ. 38

ఏతస్మిన్నంతరే వీరో లక్ష్మణః పంచభిః శరైః,
రావణేః సారథిం సాశ్వం రథం చ సమచూర్ణయత్. 39

చిచ్ఛేద కార్ముకం తస్య దర్శయన్ హస్తలాఘవమ్,
సోఽన్యత్తు కార్ముకం భద్రం సజ్యం చక్రే త్వరాన్వితః.40

తచ్చాపమపి చిచ్ఛేద లక్ష్మణస్త్రిభిరాశుగైః,
తమేవ ఛిన్నధన్వానం వివ్యాధానేకసాయకైః. 41

పునరన్యత్సమాదాయ కార్ముకం భీమవిక్రమః,
ఇంద్రజిల్లక్ష్మణం బాణైః శరైరాదిత్య సన్నిభైః. 42

బిభేద వానరాన్సర్వాన్బాణైరాపూరయన్ దిశః,
తత ఐంద్రం సమాదాయ లక్ష్మణో రావణిం ప్రతి. 43

సంధాయాకృష్య కర్ణాంతం కార్ముకం దృఢనిష్ఠురమ్,
ఉవాచ లక్ష్మణో వీరః స్మరన్ రామపదాంబుజమ్. 44

ధర్మాత్మా సత్యసంధశ్చ రామో దాశరథిర్యది,
త్రిలోక్యామప్రతిద్వంద్వస్తదేనం జహి రావణిమ్. 45

ఇత్యుక్త్వా బాణమాకర్ణాద్వికృష్య తమజిహ్మగమ్,
లక్ష్మణః సమరే వీరః ససర్జేంద్రజితం ప్రతి. 46

స శరః సశిరస్త్రాణం శ్రీమజ్జ్వలితకుణ్డలమ్,
ప్రమథ్యేంద్రజితః కాయాత్పాతయామాస భూతలే. 47

తతః ప్రముదితా దేవాః కీర్తయంతో రఘూత్తమమ్,
వవర్షుః పుష్పవర్షాణి స్తువంతశ్చ ముహుర్ముహుః. 48

జహర్ష శక్రో భగవాన్ సహ దేవైర్మహర్షిభిః,
ఆకాశేఽపి చ దేవానాం శుశ్రువే దుందుభిస్వనః. 49

సమరము చేయసాగిరి. వారిరువురి దేహములందు అంతట శరములునిండి, గాయములు రక్తము స్రవించుచుండెను (37). జయాపజయములన్నవి లేక మహాబలశాలు లిద్దరు, సుదీర్ఘకాలము పరస్పరము బాణ ప్రయోగములు గాయపరచుకొనుచు యుద్ధము చేసిరి (38).

ఇంతలో లక్ష్మణుడు ఐదుబాణములతో ఇంద్రజిత్తు సారథిని, అశ్వముల కూడిన రథమును చూర్ణము చేసెను (39). హస్తలాఘవము ప్రదర్శించుచు, అతని ధనుస్సును విరిచెను. ఇంద్రజిత్తు వెంటనే ఆలసించక మరొకవింటికి నారి బిగించెను (40). మూడు బాణములతో దానిని కూడ లక్ష్మణుడు విరుగగొట్టెను. అటుల విరిగిన ధనుస్సు కలవాడై, అనేక ఇతర బాణములచే వ్యథితుడైన ఇంద్రజిత్తు భీమవిక్రముడై, మరొక వింటిని చేబూని, సూర్యుని తేజస్సుగల వాడియగు బాణముల వానరులందరిని గాయపరచెను. దిశలన్నియు బాణములతో నింపివేసెను. అంతట ఇంద్రజిత్తు వధకై ఇంద్రాస్త్రమును తీసికొని (40-43), సంధించి దృఢము, కఠోరమగు వింటినారిని ఆకర్ణాంతములాగి, రాముని పాదాంబుజములు స్మరించుచు వీరుడు లక్ష్మణుడు ఇట్లనెను- ''శ్రీరామ చంద్రుడు ధర్మాత్ముడే యగునేని, సత్యసంధుడే యగునేని, దశరథవరతనయుడే యగునేని, ముల్లోకముల తిరుగులేని మహావీరుడగునేని, యీ బాణము రావణ పుత్రుని వధించుగాక!'' అని (44-45) చెప్పి, బాణమును కర్ణాంతము లాగి సూటిగా ఇంద్రజిత్తుపైకి వదలెను (46). ఆ శరము ఇంద్రజిత్తును శిరస్త్రాణము ప్రముఖముగా జ్వలించు కుండలములతో సహా నరకి, మొండెమును భూమిపై పడవేసెను (47).

అంతట అత్యంత సంతోషము చెందిన దేవతలు రఘూత్తముని కీర్తించుచు, మాటిమాటికి స్తోత్రము చేయుచు, పుష్పవృష్టి కురిపించిరి (48). దేవతలతో, మహర్షులతో కూడిన దేవేంద్ర భగవానుడు అత్యంత ఆనందము పొందెను. ఆకాశమునందు దేవదుందుభి ధ్వానములు మారు మ్రోగెను (49). ఆకాశము నిర్మల

విమలం గగనం చాసీత్ స్థిరాభూద్విశ్వధారిణీ,
నిహతం రావణిం దృష్ట్వా జయజల్పసమన్వితః. 50

గతశ్రమః స సౌమిత్రిః శఙ్ఖమాపూరయద్రణే,
సింహనాదం తతః కృత్వా జ్యాశబ్దమకరోద్విభుః. 51

తేన నాదేన సంహృష్టా వానరాశ్చ గతశ్రమాః,
వానరేంద్రైశ్చ సహితః స్తువద్భిర్హృష్టమానసైః. 52

లక్ష్మణః పరితుష్టాత్మా దదర్శాభ్యేత్య రాఘవమ్,
హనూమద్రాక్షసాభ్యాం చ సహితో వినయాన్వితః. 53

వవన్దే భ్రాతరం రామం జ్యేష్ఠం నారాయణం విభుమ్,
త్వత్ప్రసాదాద్రఘుశ్రేష్ఠ హతో రావణిరాహవే. 54

శ్రుత్వా తల్లక్ష్మణాద్భుక్త్వా తమాలింగ్య రఘూత్తమః,
మూర్ధ్న్యవఘ్రాయ ముదితః సస్నేహమిదమబ్రవీత్.
55

సాధు లక్ష్మణ తుష్టోఽస్మి కర్మ తే దుష్కరం కృతమ్,
మేఘనాదస్య నిధనే జితం సర్వమరిందమ. 56

అహోరాత్రైస్త్రిభిర్వీరః కథంచిద్వినిపాతితః,
నిస్సపత్నః కృతోఽస్మ్యద్య నిర్యాస్యతి హి రావణః. 57

పుత్రశోకాన్మయా యోద్ధుం
తం హనిష్యామి రావణమ్. 58

మేఘనాదం హతం శ్రుత్వా లక్ష్మణేన మహాబలమ్,
రావణః పతితో భూమౌ మూర్ఛితః పునరుత్థితః,
విలలాపాతిదీనాత్మా పుత్రశోకేన రావణః. 59

పుత్రస్య గుణకర్మాణి సంస్మరన్ పర్యదేవయత్,
అద్య దేవగణాః సర్వే లోకపాలా మహర్షయః. 60

హతమింద్రజితం జ్ఞాత్వా సుఖం స్వప్స్యన్తి నిర్భయాః,
ఇత్యాది బహుశః పుత్రలాలసో విలలాప హ. 61

మాయెను. విశ్వధారిణి భూమి (పాపభారముతో కంపించుచున్న భూమి) స్థిరమయ్యెను. రావణపుత్రుని మరణమునకు జయజయధ్వనులు వినవచ్చెను (50).

విభుడగు సౌమిత్రి భారము దిగినవాడై రణము నందు శంఖము పూరించి, సింహనాదము చేసి, ధనుష్టంకారము చేసెను (51). ఆ నాదములతో వానరు లందరు విశ్రాంతులైరి. అందరు తృప్తమానసులై వానరేంద్రుల గూడి లక్ష్మణుని పొగడిరి (52). లక్ష్మణుడు సంతోషము చెందినవాడై, హనుమ, విభీషణయుతుడై వినయమున రాఘవుని చేరి దర్శించెను (53). విభుని, నారాయణుని, జ్యేష్ఠుని, రామునికి లక్ష్మణుడు నమస్కరించి - "రఘుశ్రేష్ఠా! నీ ప్రసాదము వలన ఇంద్రజిత్తు యుద్ధమున వధింపబడినాడు (54)".

లక్ష్మణుని భక్తిచూచి, రఘూత్తముడు అతనిని ఆలింగనము చేసికొని సంతోషముతో మూర్ధమును ఆఘ్రాణించి స్నేహముతో ఇట్లనెను - "భళీ! లక్ష్మణా! నేను తృప్తుడను. దుష్కరకార్యము సాధించితివి. మేఘనాదుని వధతో సర్వము (యుద్ధము) జయించ బడినది. అరిందమా! మూడు రాత్రులు, మూడు పగళ్లు నిరంతర సంగ్రామము చేసి, ఎట్లో శత్రువీరుని అంతము చేసితివి. నేను శత్రుహీనుడనైతిని. ఇపుడు రావణుడు స్వయముగా పుత్రశోకముతో నాతో యుద్ధమునకై బయలువెడలి రాగలడు. ఆ రావణుని నేను వధించెదను" (55-58).

మహాబలుడగు లక్ష్మణునిచే మేఘనాదుడు హతమయ్యెనని విని రావణుడు మూర్ఛిల్లి నేలపై పడెను. పిదప తెలివొంది పుత్రశోకముతో అతిదీనాత్ముడై విలపించ సాగెను (59). పుత్రుని గుణములను కర్మలను తలచి తలచి దుఃఖించెను. ఇపుడు దేవగణములు సర్వ లోకపాలురు, మహర్షులు ఇంద్రజిత్తు హతుడయ్యెనని తెలిసి నిర్భయులై సుఖముగా నిద్రింతురు" అనుచు ఎన్నియో విధముల పుత్రప్రేమతో విలపించెను (60-61).

తతః పరమసంక్రుద్ధో రావణో రాక్షసాధిపః,
ఉవాచ రాక్షసాన్సర్వాన్నిశాశయిషురాహవే. 62

స పుత్రవధసంతప్తః శూరః క్రోధవశం గతః,
సంవీక్ష్య రావణో బుద్ధ్యా హంతుం సీతాం ప్రదుద్రువే. 63

ఖడ్గపాణిమథాయాంతంక్రుద్ధం దృష్ట్వా దశాననమ్,
రాక్షసీమధ్యగా సీతా భయశోకాకులాஉభవత్. 64

ఏతస్మిన్నంతరే తస్య సచివో బుద్ధిమాన్ శుచిః,
సుపార్శ్వో నామ మేధావీ రావణం వాక్యమబ్రవీత్. 65

నను నామ దశగ్రీవ సాక్షాద్వైశ్రవణానుజః,
వేదవిద్యావ్రతస్నాతః స్వకర్మపరినిష్ఠితః. 66

అనేకగుణసంపన్నః కథం స్త్రీవధమిచ్ఛసి.
అస్మాభిః సహితో యుద్ధే హత్వా రామం చ లక్ష్మణమ్,
ప్రాప్స్యసే జానకీం శీఘ్రమిత్యుక్తః స న్యవర్తత. 67

తతో దురాత్మా సుహృదా నివేదితం
వచః సుధర్మ్యం ప్రతిగృహ్య రావణః,
గృహం జగామాశు శుచా విమూఢధీః
పునః సభాం చ ప్రయయౌ సుహృద్వృతః. 68

అంతట రాక్షసాధిపుడు రావణుడు పరమక్రుద్ధుడై సర్వరాక్షసులతో ఇట్లనెను - ''శత్రువులనందర మట్టి కలువుడు''. పుత్రవధాజనిత శోకసంతప్తుడు, క్రోధము నిండినవాడు రావణుడు ఏదియో ఆలోచించి సీతను చంపివేయ పరుగిడెను (63). ఖడ్గపాణియై వచ్చుచున్న క్రోధావేశపరుడగు రావణుని చూచి రాక్షసస్త్రీల మధ్య నున్న సీత భయశోకములతో విలవిలలాడెను (64).

ఈ అవకాశమున బుద్ధిమంతుడు శుచియు అగు సుపార్శ్వుడను పేరుగల మంత్రి రావణునితో యిట్లనెను - ''దశగ్రీవా! సాక్షాత్తు కుబేరుని తమ్ముడవు, వేదవిద్యావ్రత స్నాతుడవు, స్వకర్మరతుడవు, అనేక గుణ సంపన్నుడవు, స్త్రీని ఎట్లు వధింపగోరెదవు? మా అందరితో, యుద్ధమునకు వచ్చి, రామ లక్ష్మణులను వధించి వేగమే జానకిని పొందుము''. ఇది విని రావణుడు మరలెను (65-67).

మంచి హృదయము కలవాడగు మంత్రి చెప్పిన ధర్మయుతమగు మాట విని, రావణుడు ఇంటికి చేరెను. వెంటనే శోకముతో కింకర్తవ్యతా జ్ఞాన హీనతతో, మరల తన బంధువులతో సభాప్రవేశము చేసెను.

ఇది శ్రీమదధ్యాత్మరామాయణాంతర్గత ఉమామహేశ్వరసంవాదములో యుద్ధకాండ నవమ సర్గము ॥9॥

---- ★★★★ ----

ఓం

# దశమ సర్గము

## రావణ యజ్ఞ విధ్వంసము - రావణ మండోదరీ సంవాదము

శ్రీమహాదేవ ఉవాచ

స విచార్య సభామధ్యే రాక్షసైః సహ మంత్రిభిః,
నిర్యయౌ యేఽవశిష్టాస్తై రాక్షసైః సహ రాఘవమ్. 1

శలభః శలభైర్యుక్తః ప్రజ్వలంతమివానలమ్,
తతో రామేణ నిహతాః సర్వే తే రాక్షసా యుధి. 2

స్వయం రామేణ నిహతస్తీక్ష్ణబాణేన వక్షసి,
వ్యథితస్త్వరితం లంకాం ప్రవివేశ దశాననః. 3

దృష్ట్వా రామస్య బహుశః పౌరుషం చాప్యమానుషమ్,
రావణో మారుతేశ్చైవ శీఘ్రం శుక్రాంతికం యయౌ. 4

నమస్కృత్య దశగ్రీవః శుక్రం ప్రాంజలిరబ్రవీత్,
భగవన్ రాఘవేనైవం లంకా రాక్షసయూథపైః. 5

వినాశితా మహాదైత్యా నిహతాః పుత్రబాంధవాః,
కథం మే దుఃఖసందోహస్త్వయి తిష్ఠతి సద్గురౌ. 6

ఇతి విజ్ఞాపితో దైత్యగురుః ప్రాహ దశాననమ్,
హోమం కురు ప్రయత్నేన రహసి త్వం దశానన. 7

యది విఘ్నో న చేద్ధోమే తర్హి హోమానలోత్థితః. 8

మహాన్ రథశ్చ వాహాశ్చ చాపతూణీరసాయకాః
సంభవిష్యంతి తైర్యుక్తస్త్వమజేయో భవిష్యసి. 9

గృహాణ మంత్రాన్మద్దత్తాన్ గచ్ఛ హోమం కురు ద్రుతమ్,

ఇత్యుక్తస్త్వరితం గత్వా రావణో రాక్షసాధిపః. 10

గుహాం పాతాలసదృశీం మందిరే స్వే చకార హ,
లంకాద్వారకపాటాది బద్ధ్వా సర్వత్ర యత్నతః. 11

హోమద్రవ్యాణి సంపాద్య యాన్యుక్తాన్యాభిచారకే,
గుహాం ప్రవిశ్య చైకాంతే మౌనీ హోమం ప్రచక్రమే. 12

శ్రీమహాదేవుడిట్లనెను-''రాక్షసులతో మంత్రులతో సభలో మంత్రాంగము చాలించి, మిగిలిన రాక్షససేనల కూడగట్టుకొని, బాగుగా మండెడి అగ్ని వంకకు ఒక మిడుత మిగిలిన మిడుతలదండును కొనిపోయినట్లుగా రామునిపైకి దాడి వెడలెను. అందరు రాక్షసులు రామునిచేత నిహతులైరి (1-2).

స్వయముగా రాముని యమ్ము తన రొమ్మున చిమ్మగా గాయపడి దశాననుడు లంకాప్రవేశము చేసెను (3). రాముని అనన్య సామాన్యము, అతిమానుషము అగు పరాక్రమము, మారుతి దివ్య విక్రమము యోచించి, వేగముగా శుక్రాచార్యుని సన్నిధికి పోయెను (4). శుక్రునికి నమస్కరించి అంజలిబద్ధుడై దశగ్రీవుడు ఇట్లు చెప్పెను - ''రాక్షస చమూపతులున్న లంక రాఘవుడొక్కనిచేత వినాశమైనది. మహాత్ములగు రాక్షసులు వధింపబడిరి. పుత్ర బాంధవులు మడసిరి. మీవంటి సద్గురువులుండియు నాకెందులకీ దుఃఖపరంపర! (5-6)''

ఇట్లడుగబడి శుక్రుడు రావణుని కిట్లనెను - ''నాయనా! దశాననా! నీవు ప్రయత్నపూర్వకముగా రహస్యముగా హోమము చేయుము (7). మధ్యలో విఘ్నము కలగని పక్షమున ఆ హోమానలమునుండి ఆవిర్భవించు గొప్ప రథము గుఱ్ఱములు చాప తూణీర సాయకములు పరిగ్రహించిన నీవజేయుడవు కాగలవు? (8-9). నాచే యీయబడు మంత్రము స్వీకరింపుము. వెడలుము. వేగమే హోమము చేయుము''. ఇట్లు చెప్పబడి రాక్షసరాజగు రావణుడు త్వరితముగా వెడలి (10), తన మందిరములో పాతాళగుహవంటి దానిని తయారు చేయించెను. లంకాద్వార కవాటములన్నియు జాగ్రత్తగా బంధించి (11), చెప్పబడిన అభిచారిక హోమద్రవ్యము లను సంపాదించి, గుహను ప్రవేశించి, ఏకాంతమున మౌనము వహించి హోమము ప్రారంభించెను (12).

ఉత్థితం ధూమమవాలోక్య మహాంతం రావణానుజః,
రామాయ దర్శయామాస హోమధూమం భయాకులః. 13

పశ్య రామ దశగ్రీవో హోమం కర్తుం సమారభత్,
యది హోమః సమాప్తః స్యాత్తదాఽజేయో భవిష్యతి. 14

అతో విఘ్నాయ హోమస్య
ప్రేషయాఽఽశుహరీశ్వరాన్,
తథేతి రామః సుగ్రీవ
సమ్మతేనాంగదం కపిమ్. 15

హనూమత్ప్రముఖాన్వీరానాదిదేశ మహాబలాన్,
ప్రాకారం లంఘయిత్వా తే గత్వా రావణమందిరమ్. 16

దశకోట్యః ప్లవఙ్గానాం గత్వా మందిరరక్షకాన్,
చూర్ణయామాసురశ్వాంశ్చ గజాంశ్చ న్యహనన్ క్షణాత్. 17

తతశ్చ సరమా నామ ప్రభాతే హస్తసంజ్ఞయా,
విభీషణస్య భార్యా సా హోమస్థానమసూచయత్. 18

గుహాపిధానపాషాణమంగదః పాదఘట్టనైః,
చూర్ణయిత్వా మహాసత్త్వః ప్రవివేశ మహాగుహామ్. 19

దృష్ట్వా దశాననం తత్ర మీలితాక్షం దృఢాసనమ్,
తతోఽంగదాజ్ఞయా సర్వే వానరా వివిశుర్ద్రుతమ్. 20

తత్ర కోలాహలం చక్రుస్తాడయంతశ్చ సేవకాన్,
సంభారాంశ్చిక్షిపుస్తస్య హోమకుండే సమంతతః. 21

స్రువమాచ్ఛిద్య హస్తాచ్చ రావణస్య బలాద్రుషా,
తేనైవ సంజఘానాశు హనూమాన్ ప్లవగాగ్రణీః. 22

ఘ్నంతి దంతైశ్చ కాష్ఠైశ్చ వానరాస్తమితస్తతః
న జహౌ రావణో ధ్యానం హతోఽపి విజిగీషయా. 23

ప్రవిశ్యాంతఃపురే వేశ్మన్యంగదో వేగవత్తరః,
సమానయచ్చ కేశబంధే ధృత్వా మందోదరీం శుభామ్. 24

విభీషణుడు లంకాభవంతినుండి బయటికెగయుచున్న హోమధూమమును చూచి, భయాకులుడై విరివిగానున్న హోమధూమమును రామునకు చూపెను. ''రామా! చూడుము! రావణుడు హోమమును ప్రారంభించినాడు. హోమమే నిర్విఘ్నముగా ముగిసిన అతడజేయుడే యగును. అందువలన హోమవిఘ్నముకొరకు త్వరగా వానరవీరుల పంపుము'' అని చెప్పగా 'అట్లే' యని రాముడు సుగ్రీవుని అనుమతితో అంగదుని (13-15), ఆంజనేయాది ప్రముఖవీరులను బలశాలురను ఆదేశించెను. వారందరు ప్రాకారములమీదుగా దూకి రావణమందిరమున ప్రవేశించి పదికోట్ల వానరులు మందిర రక్షకులను ఊచకోత కోసిరి. క్షణములో అశ్వ, గజ సైన్యములను తుత్తునియలు చేసిరి (16-17). అంతట విభీషణుని భార్య సరమ అనునావిడ ఉదయసమయమున (దండు వెడలుట రాత్రి జరిగినది) చేతిసంజ్ఞతో హోమ స్థానమును సూచించెను (18). మహాసత్త్వుడు అంగదుడు పాద ఘట్టనలతో, గుహను మూసిన కవాటమును పగులగొట్టి, గుహలో ప్రవేశించెను (19). అచట కన్నులు మూసికొని, స్థిరాసనమున నుండియున్న దశాననుని చూచెను. అంగదుని ఆనతితో వానరులందరు అతివేగముగా గుహలో ప్రవేశించిరి (20). సేవకులను మోదుచు, అంతటా హోమకుండమునందు హోమద్రవ్యములు సంభారములు విసరుచు, కోలాహలము చేయసాగిరి. రావణుని చేతినుండి బలిమిని స్రువము లాగికొని కపివీరుడగు హనుమ దానితోనే రావణుని ప్రహరించెను (22). వానరులందరు రెండుప్రక్కలనుండి దంతములతో కాష్ఠములతో కొరుకుట, కొట్టుట చేయుచున్నను, జయించు నిచ్ఛతో రావణుడు ధ్యానమును విడువలేదు (23).

అంతట అంగదుడు అంతఃపురము ప్రవేశించి వేగముగా పోయి శుభదర్శనురాలగు మండోదరిని కేశపాశమును పట్టుకొని ఈడ్చుకొని వచ్చెను (24). రావణుని ముందే ఆమె

రావణస్యైవ పురతో విలపంతీమనాథవత్,
విదదారాంగదస్తస్యాః కంచుకం రత్నభూషితమ్. 25

ముక్తా విముక్తాః పతితాః సమంతాద్రత్నసంచయైః
శ్రోణీసూత్రం నిపతితం త్రుటితం రత్నచిత్రితమ్. 26

కటిప్రదేశాద్విస్రస్తా నీవీ తస్యైవ పశ్యతః
భూషణాని చ సర్వాణి పతితాని సమంతతః. 27

దేవగంధర్వకన్యాశ్చ నీతా హృష్టైః ప్లవంగమైః,
మందోదరీ రురోదాథ రావణస్యాగ్రతో భృశమ్. 28

క్రోశంతీ కరుణం దీనా జగాద దశకంధరమ్,
నిర్లజ్జోఽసి పరైరేవం కేశపాశే వికృష్యతే. 29

భార్యా తవైవ పురతః కిం జుహోషి న లజ్జసే,
హన్యతే పశ్యతో యస్య భార్యా పాపైశ్చ శత్రుభిః. 30

మర్తవ్యం తేన తత్రైవ జీవితాన్మరణం వరమ్,
హా మేఘనాద తే మాతా క్లిశ్యతే బత వానరైః. 31

త్వయి జీవతి మే దుఃఖమీదృశం చ కథం భవేత్
భార్యా లజ్జా చ సంత్యక్తా భర్త్రా మే జీవితాశయా. 32

శ్రుత్వా తద్దేవితం రాజా మందోదర్యా దశాననః,
ఉత్తస్థౌ ఖడ్గమాదాయ త్యజ దేవీమితి బ్రువన్. 33

జఘానాంగదమవ్యగ్రః కటిదేశే దశాననః,
తదోత్సృజ్య యయుః సర్వే విధ్వంస్య హవనం మహత్. 34

రామపార్శ్వముపాగమ్య తస్థుః సర్వే ప్రహర్షితాః. 35

రావణస్తు తతో భార్యామువాచ పరిసాంత్వయన్,
దైవాధీనమిదం భద్రే జీవతా కిం న దృశ్యతే,
త్యజ శోకం విశాలాక్షి జ్ఞానమాలంబ్య నిశ్చితమ్. 36

అనాథవలె విలపించుచుండగా అంగదుడు రత్నభూషితమైన ఆమె కంచుకమును చింపివేసెను (25). రత్నములు ముత్యములన్నియు క్రింద చెదరిపడినవి. రత్నములతో కూర్చిన కటిసూత్రము క్రిందపడి తెగినది (26). అందరు చూచుచుండగనే ఆమె నీవీ బంధము (పోకముడి) కటినుండి క్రిందకు జారసాగినది. భూషణ సమూహమంతయు చెల్లాచెదరుగ పడినది (27). ఇతర వానరవీరులచేత (రావణుని యజ్ఞము భంగము కాగలదను) సంతోషమున ఇతర దేవ, గంధర్వ కన్యలు కూడ లాగికొనిరాబడిరి. మండోదరి రావణుని కన్నెదుట అత్యంతము విలపింపసాగెను (28). ఆక్రోశించుచు కరుణ పుట్టునట్లు, దీనముగా దశకంధరునితో ఇట్లనెను - ''ఓరీ! ఇంత సిగ్గుమాలిన వాడవా! పరుడెవ్వడో వచ్చి, నీభార్యను నన్ను కన్నెదుట జుట్టుపట్టి యీడ్చినను హోమము చేయుదువా! సిగ్గులేదా నీకు! పాపాత్ములగు శత్రువులు, ఎవని భార్యను అతని కన్నుల ముందే వేధించుచుందురో అట్టివాడు చావవలెను. వానికి బ్రతుకుకంటె మరణమే మేలు! అయ్యో మేఘనాదా! నీ తల్లి వానరులచే వేధింపబడుచున్నది తండ్రీ! (29-31). నీవు జీవించియుండిన నాకిట్టి దుఃఖమెటుల కలిగి యుండెడిది! నా భర్త తన జీవితమును నిలుపుకొనుటకై భార్యను, సిగ్గునుకూడ వదలిపెట్టినాడే!'' (32).

మండోదరి పరిదేవనము విని రాక్షసరాజు రావణుడు లేచి నిలిచి ఖడ్గము దూసి, ''దేవిని విడువుము'' అని గర్జించెను. అంగదుని నడుముపై దశాననుడు తీవ్రముగా మోదెను. తాము చేయుపని వదలి, మహా హవనమును విధ్వంసము చేసి వానరులందరు వెనుకకు మరలిరి (33-34). అందరు పరమ సంతోషమున రాముని కడకు వచ్చి నిలిచిరి (35).

అట రావణుడు భార్యను ఓదార్చుచు ఇటుల పలికెను - ''భద్రే! అన్నియు దైవాధీనములు. జీవించి యున్నచో అన్నియు చూడవలసియుండును. శోకము విడువుము. నిశ్చలమగు జ్ఞానము పొందుము (36). అజ్ఞానమునుండి

అజ్ఞానప్రభవః శోకః శోకో జ్ఞానవినాశకృత్,
అజ్ఞానప్రభవాహంధీః శరీరాదిష్వనాత్మసు. 37

తన్మూలః పుత్రదారాది సంబంధః సంసృతిస్తతః,
హర్షశోకభయక్రోధ లోభమోహస్పృహాదయః. 38

అజ్ఞానప్రభవా హ్యేతే జన్మమృత్యుజరాదయః,
ఆత్మా తు కేవలం శుద్ధో వ్యతిరిక్తో హ్యలేపకః. 39

ఆనందరూపో జ్ఞానాత్మా సర్వభావవివర్జితః,
న సంయోగో వియోగో వా విద్యతే కేనచిత్సతః. 40

ఏవం జ్ఞాత్వా స్వమాత్మానం త్యజ శోకమనిందితే,
ఇదానీమేవ గచ్ఛామి హత్వా రామం సలక్ష్మణమ్. 41

ఆగమిష్యామి నోచేన్మాం దారయిష్యతి సాయకైః,
శ్రీరామో వజ్రకల్పైర్వై తతో గచ్ఛామి తత్పదమ్. 42

తదా త్వయా మే కర్తవ్యా క్రియా మచ్ఛాసనాత్ప్రియే,
సీతాం హత్వా మయా సార్ధం త్వం ప్రవేక్ష్యసి పావకమ్. 43

ఏవం శ్రుత్వా వచస్తస్య రావణస్యాతిదుఃఖితా,
ఉవాచ నాథ మే వాక్యం శృణు సత్యం తథా కురు. 44

శక్యో న రాఘవో జేతుం త్వయా చాన్యైః కదాచన,
రామో దేవవరః సాక్షాత్ప్రధానపురుషేశ్వరః. 45

మత్స్యో భూత్వా పురా కల్పే మనుం వైవస్వతం ప్రభుః,
రరక్ష సకలాపద్భ్యో రాఘవో భక్తవత్సలః. 46

రామః కూర్మోఽభవత్పూర్వం లక్షయోజనవిస్తృతః,
సముద్రమథనే పృష్ఠే దధార కనకాచలమ్. 47

హిరణ్యాక్షోఽతిదుర్వృత్తో హతోఽనేన మహాత్మనా,
క్రోడరూపేణ వపుషా క్షోణీముద్ధరతా క్వచిత్. 48

శోకము పుట్టును. శోకము జ్ఞానమును వినాశము చేయునది. అజ్ఞానము వలననే శరీరాదులగు అనాత్మ పదార్థములందు 'అహం' బుద్ధి కలుగును (37). దేహాభిమానమువలన భార్యాపుత్రాది సంబంధము తద్వారా సంసారము! హర్షశోక భయక్రోధ లోభ మోహ స్పృహాదులు తదుపరి అనుసరించును (38). అజ్ఞానము చేతనే జన్మ మృత్యు జరాదులు పుట్టును. ఆత్మ నిరంజనము, శుద్ధము. ప్రకృతికన్న భిన్నము. అసంగము (39). అది ఆనందరూపము. జ్ఞానమయము, సమస్త భావ రహితము. సత్యస్వరూపమునకు సంయోగవియోగములు ఉండవు (40). ఇటుల తత్త్వము తెలిసి ఓ పుణ్యశీలా! శోకము వీడుము. ఇపుడే పోయెదను. రాముని, లక్ష్మణునితో సహా వధించెద (41). తిరిగి వచ్చెద! కాకున్న శ్రీరాముడు వజ్రకల్పములగు శరముల నన్ను చీల్చివేయగలడు. అపుడు అతని పదమునకే పోవుదును. అట్టి యెడ నా శాసనముగా ఒక కర్తవ్యము నీకున్నది. ప్రియా! సీతను వధించి, నీవు నాతో (శరీరముతో) అగ్ని ప్రవేశము చేయుదువు గాక! (42-43)''

ఈ పలుకులు రావణుడు పలుకగా విని ఆమె అతి దుఃఖితయై ఇట్లనెను – ''నాథా! నా మాట వినుడు. సత్యము ఇది. అటులనే చేయుడు (44). నీ చేత గాని, మరి ఇతరులచేతగాని, రాముడు జయింపబడ నశక్యుడు. రాముడు దేవవరుడు. సాక్షాత్ ప్రధాన పురుషేశ్వరుడు (45). రాఘవుడే భక్తవత్సలుడై ఒకనాడు మత్స్యమై ఇంతకుముందు కల్పమున వైవస్వత మనువును అన్ని ఆపదలనుండి రక్షించెను (46).

'' ఈ రాముడే పూర్వకాలమున లక్ష యోజనముల కూర్మమై మేరుగిరిని సముద్రమథనకాలమున వెన్నున మోచినాడు (47). హిరణ్యాక్షుడు అతి దుర్వృత్తుడు. ఈతని చేతనే హతుడైనాడు. నాడీతడు సూకర రూపమున భూమిని ఉద్ధరించినాడు (48). రఘునందనుడే మునుపు

త్రిలోకకంటకం దైత్యం హిరణ్యకశిపుం పురా,
హతవాన్నారసింహేన వపుషా రఘునందనః. 49

విక్రమైస్త్రిభిరేవాసౌ బలిం బద్ధ్వా జగత్రయమ్,
ఆక్రమ్యాదాత్సురేంద్రాయ భృత్యాయ రఘుసత్తమః. 50

రాక్షసాః క్షత్రియాకారా జాతా భూమేర్భరావహాః,
తాన్ హత్వా బహుశో రామో భువం జిత్వా హ్యదాన్మునేః.
51

స ఏవ సామ్ప్రతం జాతో రఘువంశే పరాత్పరః,
భవదర్థే రఘుశ్రేష్ఠో మానుషత్వముపాగతః. 52

తస్య భార్యా కిమర్థం వా హృతా సీతా వనాద్బలాత్,
మమ పుత్రవినాశార్థం స్వస్యాపి నిధనాయ చ. 53

ఇతః పరం వా వైదేహీం ప్రేషయస్వ రఘూత్తమే,
విభీషణాయ రాజ్యం తు దత్త్వా గచ్ఛామహే వనమ్. 54

మందోదరీవచః శ్రుత్వా రావణో వాక్యమబ్రవీత్,
కథం భద్రే రణే పుత్రాన్ భ్రాతౄన్ రాక్షసమండలమ్. 55

ఘాతయిత్వా రాఘవేణ జీవామి వనగోచరః,
రామేణ సహ యోత్స్యామి రామబాణైః సుశీఘ్రగైః. 56

విదార్యమాణో యాస్యామి తద్విష్ణోః పరమం పదమ్,
జానామి రాఘవం విష్ణుం లక్ష్మీం జానామి జానకీమ్,
జ్ఞాత్వైవ జానకీ సీతా మయానీతా వనాద్బలాత్. 57

రామేణ నిధనం ప్రాప్య యాస్యామీతి పరం పదమ్,
విముచ్య త్వాం తు సంసారాద్గమిష్యామి సహ ప్రియే. 58

నారసింహ శరీరముతో త్రిలోక కంటకుడగు రాక్షసరాజు హిరణ్యకశిపుని చీల్చినాడు (49). ఈ రఘుసత్తముడే బలిని బంధించి మూడుపాదములతో ముల్లోకముల ఆక్రమించి తన భృత్యుడగు ఇంద్రునికిచ్చినాడు (50). భూభారము కల్గించువారై క్షత్రియుల రూపములో జన్మించిన రాక్షసులను చాలవారులు చంపి, ఈ రాముడే భార్గవరాముడై భువనములు గెలిచి కశ్యపునకు దాన మిచ్చినాడు (51). ఆతడే ప్రస్తుతము, పరాత్పరుడు రఘువంశమున కేవలము నీ వధార్థమై మానుషరూపము దాల్చినాడు. రఘుశ్రేష్ఠుడుగా వచ్చినాడు (52). ఆతని భార్యను వనమునుండి బలత్కారముగా ఎందులకు గొనివచ్చినట్లు! కేవలము నా కుమారుని మరణము కొరకు స్వయముగా నీ ప్రాణము పోగొట్టుకొనుటకే గదా! (53) ఇకనైనను వైదేహిని రాముని కడకు పంపుడు. విభీషణునికి రాజ్యము నిచ్చి మనము అడవులకు పోవుదము (54)''

మండోదరి మాటలను విని రావణుడిట్లనెను - ''భద్రా! రణమునందు పుత్రభ్రాతృ రాక్షస మండలమును రాఘవునిచేత సంహరింపజేసి నేను ఎటుల వనవాసిగా జీవనము గడపగలను? రామునితోనే యుద్ధము చేసెదను. అతి వేగముగల రామబాణములతో చీల్చబడి, ఆ విష్ణువు యొక్క పరమపదమునకు వెడలి పోయెదను. రాఘవుడు సాక్షాత్తు విష్ణువు అని జానకి లక్ష్మియని నేను ఎరుగుదును. ఇది తెలిసియే జానకి సీత బలవంతముగా కొనిరాబడినది (55-57).

''రామునిచే హతుడనై పరమపదము పోవలె ననియే ఈ పని చేసితిని. ఓ ప్రేయసీ! నిన్ను వదలి, నేను అన్యస్త్రీలతో ఈ లోకము వీడిపోవుదును (నీవు దక్క ఇతర స్త్రీలందరు నా సహగామినులగుదురు గాక!) (58).

పరానందమయీ శుద్ధా
సేవ్యతే యా ముముక్షుభిః,
తాం గతిం తు గమిష్యామి
హతో రామేణ సంయుగే. 59

ప్రక్షాల్య కల్మషాణీహ ముక్తిం యాస్యామి దుర్లభామ్. 60

రామునితో యుద్ధమునందు హతుడనై, ముముక్షువులచేత సేవింపబడు పరమానందమయము, శుద్ధము అగు దివ్యగతిని పొందెదను. నా కల్మషములన్ని క్షాళన చేసికొని దుర్లభమగు ముక్తిని పొందెదను (59-60).

క్లేశాదిపంచకతరంగయుతం భ్రమాఢ్యం
దారాత్మజాప్తధనబంధురుషాభియుక్తమ్,
ఔర్వానలాభనిజరోషమనంగజాలం
సంసారసాగరమతీత్య హరిం వ్రజామి. 61

"అవిద్య, అస్మిత, రాగ, ద్వేష, అభినివేశము అనబడు ఐదు క్లేశముల తరంగములు, భ్రమయను సుడిగుండములు, స్త్రీ పుత్ర స్వజన, విభవ, బంధువు అనెడు సొరచేపలు, క్రోధమను బడబాగ్ని కామమను వలలు (ఉచ్చు) కలిగిన యీ సంసారసాగరము దాటిపోయి విష్ణుసన్నిధిని చేరెదను (61).

ఇది శ్రీమదధ్యాత్మరామాయణాంతర్గత ఉమామహేశ్వరసంవాదములో
యుద్ధకాండ దశమ సర్గము ॥10॥

---- ★★★★ ----

ఓం

# ఏకాదశ సర్గము

## రామ రావణ సంగ్రామము - రావణ నిధనము

### శ్రీమహాదేవ ఉవాచ

ఇత్యుక్త్వా వచనం ప్రేమ్ణా రాజ్ఞీం మందోదరీం తదా
రావణః ప్రయయౌ యోద్ధుం రామేణ సహ సంయుగే. 1

దృఢం స్యందనమాస్థాయ వృతో ఘోరైర్నిశాచరైః
చక్రైః షోడశభిర్యుక్తం సవరూథం సకూబరమ్. 2

పిశాచవదనైర్ఘోరైః ఖరైర్యుక్తం భయావహమ్.
సర్వాస్త్రశస్త్రసహితం సర్వోపస్కరసంయుతమ్. 3

నిశ్చక్రామాథ సహసా రావణో భీషణాకృతిః,
ఆయాంతం రావణం దృష్ట్వా భీషణం రణకర్కశమ్. 4

సంత్రస్తాభూత్తదా సేనా వానరీ రామపాలితా. 5

హనూమానథ చోత్ప్లుత్య రావణం యోద్ధుమాయయౌ.

ఆగత్య హనుమాన్ రక్షోవక్షస్యతులవిక్రమః. 6

ముష్టిబంధం దృఢం బద్ధ్వా తాడయామాస వేగతః,
తేన ముష్టిప్రహారేణ జానుభ్యామపతద్రథే. 7

మూర్ఛితోఽథ ముహూర్తేన రావణః పునరుత్థితః,
ఉవాచ చ హనూమంతం శూరోఽసి మమ సమ్మతః. 8

హనూమానాహ తం ధిఙ్మాం యస్త్వం జీవసి రావణ,
త్వం తావన్ముష్టినా వక్షో మమ తాడయ రావణ. 9

పశ్చాన్మయా హతః ప్రాణాన్మోక్ష్యసే నాత్ర సంశయః,
తథేతి ముష్టినా వక్షో రావణేనాపి తాడితః. 10

విఘూర్ణమాననయనః కించిత్కశ్మలమాయయౌ.
సంజ్ఞామవాప్య కపిరాడ్రావణం హంతుముద్యతః. 11

తతోఽన్యత్ర గతో భీత్యా రావణో రాక్షసాధిపః,
హనూమానంగదశ్చైవ నలో నీలస్తథైవ చ. 12

శ్రీమహాదేవుడిట్లనెను - ''పార్వతీ! ఈ విధముగ మహారాణి మందోదరిని ప్రేమపూర్వకముగా ఆశ్వాసించి, రామునితో యుద్ధమునకై రావణుడు ఆయత్తమాయెను (1). ఘోరముగా నుండు ఆకారముగల రాక్షసులు పరివేష్టించి యుండగా, పదహారు చక్రములు, రథకవచము, కూబరములు దృఢముగా నున్న రథమునధిరోహించి (2), చూపరులకు భయము కలిగించు ఘోర పిశాచ వదనములు గల గాడిదలను పూన్చి, సర్వవిధములగు శస్త్రాస్త్రములు యుద్ధసామగ్రి నింపి, భీషణాకృతితో వేగముగా రావణుడు బయలుదేరెను. రణకర్కశుడు, భీషణుడునగు రావణుడు వచ్చుట చూచి (3-4), రామపాలితమగు వానరసేన భయపడిపోయెను (5). రావణుడు యుద్ధమునకు వచ్చుటచూచి, అతుల విక్రముడగు ఆంజనేయుడు ముందునకురికి, రాక్షసరాజు వక్షమును దృఢమగు ముష్టి బంధమున వేగముగా పొడిచెను. ఆ పిడికిటిపోటునకు రావణుడు మోకాళ్లపై రథమున బోరగిలపడెను (6-7). ఒక ముహూర్తకాలము మూర్ఛితుడై, రావణుడు పునరుత్థితుడై, హనుమంతునితో ఇట్లనెను - ''నేను మెచ్చిన శూరుడవులే!'' అని శ్లాఘించెను (8). అంతట హనుమ ''ఛీ! నా పిడికిటి పోటునకు నీవు బ్రతికియున్నందులకు నాకే నిందయగుగాక! కానిమ్ము! రావణా! నీవు నీ ముష్టితో నన్ను ప్రహరింపుము చూతము గాక! (9). ఆ తరువాత నా పిడికిలిదెబ్బ రుచిచూచి యిక నీవు ప్రాణములు విడిచెదవు! ఇది నిస్సంశయము''. అనగా 'అట్లే' యనిన రావణుని ముష్టిఘాతము వక్షమును తాకగా (10), కన్నులు బైరులుకమ్మి, కొంచెముసేపు కలతబారెను. కొంతతడవునకు తెప్పరిల్లి మరల కపిరాజు రావణుని అంతము చేయ నుద్యమించెను (11). కాని రాక్షసాధిపుడగు రావణుడు మరొకచోటికి పోగా, హనుమ, అంగద, నల, నీలురు నలువురు (12) ఒకచోటు చేరి, ఎదురుగా అగ్నివర్ణ,

చత్వారః సమవేత్యాగ్రే దృష్ట్వా రాక్షసపుంగవాన్,
అగ్నివర్ణం తథా సర్పరోమాణం ఖడ్గరోమకమ్. 13

తథా వృశ్చికరోమాణం నిర్జఘ్నుః క్రమశోఽసురాన్,
చత్వారశ్చతురో హత్వా రాక్షసాన్ భీమవిక్రమాన్,
సింహనాదం పృథక్ కృత్వా రామపార్శ్వముపాగతాః. 14

తతః క్రుద్ధో దశగ్రీవః సందశ్య దశనచ్ఛదమ్. 15

వివృత్య నయనే క్రూరో రామమేవాన్వధావత,
దశగ్రీవో రథస్థస్తు రామం వజ్రోపమైః శరైః. 16

ఆజఘాన మహాఘోరైర్ధారాభిరివ తోయదః,
రామస్య పురతః సర్వాన్వానరానపి వివ్యథే. 17

తతః పావకసంకాశైః శరైః కాంచనభూషణైః,
అభ్యవర్షద్రణే రామో దశగ్రీవం సమాహితః. 18

రథస్థం రావణం దృష్ట్వా భూమిష్ఠం రఘునందనమ్,
ఆహూయ మాతలిం శక్రో వచనం చేదమబ్రవీత్. 19

రథేన మమ భూమిష్ఠం శీఘ్రం యాహి రఘూత్తమమ్,
త్వరితం భూతలం గత్వా కురు కార్యం మమానఘ। 20

ఏవముక్తోఽథ తం నత్వా మాతలిర్దేవసారథిః,
తతో హయైశ్చ సంయోజ్య హరితైః స్యందనోత్తమమ్.
21

స్వర్గాజ్జయార్థం రామస్య హ్యుపచక్రామ మాతలిః,
ప్రాంజలిర్దేవరాజేన ప్రేషితోఽస్మి రఘూత్తమ. 22

రథోఽయం దేవరాజస్య విజయాయ తవ ప్రభో,
ప్రేషితశ్చ మహారాజ ధనురైంద్రం చ భూషితమ్. 23

అభేద్యం కవచం ఖడ్గం దివ్యతూణీయుగం తథా,
ఆరుహ్య చ రథం రామ రావణం జహి రాక్షసమ్. 24

మయా సారథినా దేవ వృత్రం దేవపతిర్యథా,
ఇత్యుక్తస్తం పరిక్రమ్య నమస్కృత్య రథోత్తమమ్. 25

సర్పరోమ, ఖడ్గరోమక, వృశ్చిక రోములను నలుగురు రాక్షసులను గాంచిరి. వారితో యుద్ధము చేయ నారంభించి, భీమవిక్రములగు ఆ నలుగురిని హతమార్చి విడివిడిగా సింహనాదములు చేసి శ్రీరాముని సన్నిధి చేరిరి (13-14). అంతట దశగ్రీవుడు పండ్లు పటపట గీటుచు, కన్నులు పెద్దవి చేసి క్రూరముగా చూచుచు, రాముని వంక పరువెత్తెను. రావణుడు రథస్థుడై యున్నను (రాముడు పాదచారియై యుండగా) మేఘము అఖండమగు భీకర జలధారలు కురియునటుల రామునిపై వజ్రాయుధముల వంటి శరములతో వేధించెను. రాముని వెనుకనున్న వానరులును చాలా నొప్పించబడిరి (16-17). అంతట రాముడు సుసమాహితుడై అగ్నివలె జ్వలించునవి, బంగారముతో అలంకృతములు (పోతపోయబడినవి) అయిన శరములను రావణునిపై ఎదురు వర్షించెను (18). రథముపై రావణుని, నేలను నిలచియున్న రాముని చూచి, ఇంద్రుడు మాతలిని రప్పించి ఈ మాట చెప్పెను (19)- ''నా రథమును శీఘ్రముగా నేలను నిలిచియున్న రఘూత్తముని కడకు గొనిపొమ్ము. నీవు వేగముగా భూతలమునకు పోయి, ఓ అనఘుడా! నా కార్యము చేయుము (20)''.

ఇట్లు చెప్పబడి దేవసారథి యగు మాతలి ఆతనికి నమస్కరించి ఆకుపచ్చని అశ్వములను రథమునకు పూన్చి రాముని జయమునకై దివినుండి భువికి కొనివచ్చి రామునిచేరి, అంజలించి-''రఘూత్తమా! దేవరాజు పంపగా వచ్చితిని (21-22). ఇది ఇంద్రరథము. ప్రభూ! నీ జయము కొరకై పంపబడినది. మహారాజా! ఇది సర్వాలంకారమండితమగు ఇంద్రధనుస్సు. అభేద్య కవచము, ఖడ్గము, దివ్యములగు కవచొనలు. రామా! రథము నధిరోహింపుము! రాక్షసుని వధింపుము! నేను సారథినై యుండగా, దేవేంద్రుడు వృత్రుని వధించినట్లు నీ వితనిని వధింపుము''. ఇట్లు అతనిచే చెప్పబడి ప్రదక్షిణము చేసి రథమునకు నమస్కరించి, లోకములను సుసంపన్నము చేయుటకై రాఘవుడు ఆ రథము నధిరోహించెను. అంతట మహాత్ముడగు రామునకు, ధీమంతుడగు రావణునకు భయంకరము, రోమహాంచకమగు ఘోరయుద్ధము


రామ-రావణ యుద్ధము
J. K. Prasad

ఆరురోహ రథం రామో లోకాన్ లక్ష్మ్యా నియోజయన్,
తతోఽభవన్మహాయుద్ధం భైరవం రోమహర్షణమ్. 26

మహాత్మనో రాఘవస్య రావణస్య చ ధీమతః,
ఆగ్నేయేన చ ఆగ్నేయం దైవం దైవేన రాఘవః. 27

అస్త్రం రాక్షసరాజస్య జఘాన పరమాస్త్రవిత్,
తతస్తు ససృజే ఘోరం రాక్షసం చాస్త్రమస్త్రవిత్,
క్రోధేన మహతావిష్టో రామస్యోపరి రావణః. 28

రావణస్య ధనుర్ముక్తాః సర్పా భూత్వా మహావిషాః,
శరాః కాంచనపుఙ్ఖాభా రాఘవం పరితోఽపతన్. 29

తైః శరైః సర్పవదనైర్వమద్భిరనలం ముఖైః,
దిశశ్చ విదిశశ్చైవ వ్యాప్తాస్తత్ర తదాభవన్. 30

రామః సర్పాంస్తతో దృష్ట్వా సమన్తాత్పరిపూరితాన్,
సౌపర్ణమస్త్రం తద్ఘోరం పురః ప్రావర్తయద్రణే. 31

రామేణ ముక్తాస్తే బాణా భూత్వా గరుడరూపిణః,
చిచ్ఛిదుః సర్పబాణాంస్తాన్ సమన్తాత్సర్పశత్రవః. 32

అస్త్రే ప్రతిహతే యుద్ధే రామేణ దశకంధరః,
అభ్యవర్షత్తతో రామం ఘోరాభిః శరవృష్టిభిః. 33

తతః పునః శరానీకై రామమక్లిష్టకారిణమ్,
అర్దయిత్వా తు ఘోరేణ మాతలిం ప్రత్యవిధ్యత. 34

పాతయిత్వా రథోపస్థే రథకేతుం చ కాంచనమ్,
ఐంద్రానశ్వానభ్యహనద్రావణః క్రోధమూర్ఛితః. 35

విషేదుర్దేవగంధర్వాశ్చారణాః పితరస్తథా,
ఆర్తాకారం హరిం దృష్ట్వా వ్యథితాశ్చ మహర్షయః. 36

వ్యథితా వానరేంద్రాశ్చ బభూవుః సవిభీషణాః,
దశాస్యో వింశతిభుజః ప్రగృహీతశరాసనః. 37

దదృశే రావణస్తత్ర మైనాక ఇవ పర్వతః,
రామస్తు భ్రుకుటిం బద్ధ్వా క్రోధసంరక్తలోచనః. 38

కొనసాగెను. రాక్షసరాజు ప్రయోగించిన ఆగ్నేయాస్త్రమును ఆగ్నేయాస్త్రముతోను, దైవమును దైవముతోను, అస్త్రవిద్యావిశారదుడగు రాఘవుడు త్రుంచివేసెను. అంతట క్రోధావిష్టుడై అస్త్రవేత్తయగు రావణుడు రామునిపై ఘోరమగు రాక్షసాస్త్రమును ప్రయోగించెను (23-28).

రావణ ధనుర్విముక్తములై, బంగారుపింజల కాంతిగల బాణములు మహావిషసర్పములుగా రూపు ధరించి, రాఘవునికి నలువంకల ముట్టడించసాగినవి (29). ఆ బాణములు సర్పవదనములు కలిగి ముఖములనుండి నిప్పులు క్రక్కుచు దిశలు విదిశలు (మూలలు) అన్నిటిని ముట్టుముట్టుచు వ్యాపించసాగినవి (30). రాముడు సర్వత్ర వ్యాపించియున్న సర్పములనుగాంచి ఎదురుగా నడచునట్లు రణాంగణమున ఘోరమగు గారుడాస్త్రమును ప్రవర్తింప చేసెను (విడిచిపెట్టెను)(31). రామునిచే విడువబడిన గరుడముఖ శిలీముఖములు ఎక్కడికక్కడ సర్పబాణములను ఖండించసాగినవి (32). యుద్ధమునందు రాముని చేత తన ప్రశస్తాస్త్రము ప్రతిహతమగుట చూచి, రామునిపై ఘోరములగు బాణవర్షధారలు ఎదురు వర్షించెను (33). అఘటనఘటనాసమర్థుడగు రాముని రావణుడు శరవర్షముతో వేధించి, మాతలిని గూడ ఘోరముగా గాయపరచెను (34). అంతియేగాక రావణుడు క్రోధోన్మత్తుడై కాంచనమయమగు రాముని కేతనము విరిగి రథము వెనుక పడునట్లు చేసెను. ఇంద్రాశ్వములనుకూడ బాణములతో నొప్పించెను (35).

భగవానుని ఆర్తసదృశమగు ఆకృతిని చూచి, గంధర్వ, చారణ, పితరులు విషాదము పొందిరి. మహర్షులు మనసున నొచ్చుకొనిరి (36). వానర సేనావీరులు, విభీషణుడు కూడా వ్యథ చెందిరి. రావణుడు పదితలలతో ఇరువది చేతులతో శరాసనములతో మైనాక పర్వతము వలె కానవచ్చెను. అంతట రాముడు కనుబొమలు ముడిచి కన్నులెఱ్ఱచేసి (37-38),

కోపం చకార సదృశం నిర్దహన్నివ రాక్షసమ్,
ధనురాదాయ దేవేంద్రధనురాకారమద్భుతమ్. 39

గృహీత్వా పాణినా బాణం కాలానలసమప్రభమ్,
నిర్దహన్నివ చక్షుర్భ్యాం దదృశే రిపుమంతికే. 40

పరాక్రమం దర్శయితుం తేజసా ప్రజ్వలన్నివ,
ప్రచక్రమే కాలరూపీ సర్వలోకస్య పశ్యతః. 41

వికృష్య చాపం రామస్తు రావణం ప్రతివిధ్య చ,
హర్షయన్వానరానీకం కాలాంతక ఇవాబభౌ. 42

క్రుద్ధం రామస్య వదనం దృష్ట్వా శత్రుం ప్రధావతః,
తత్రసుః సర్వభూతాని చచాల చ వసుంధరా. 43

రామం దృష్ట్వా మహారౌద్రముత్పాతాంశ్చ సుదారుణాన్,
త్రస్తాని సర్వభూతాని రావణం చావిశద్భయమ్. 44

విమానస్థాః సురగణాః సిద్ధగంధర్వకిన్నరాః,
దదృశుః సుమహాయుద్ధం లోకసంవర్తకోపమమ్,
ఐంద్రమస్త్రం సమాదాయ రావణస్య శిరోఽచ్ఛినత్. 45

మూర్ధానో రావణస్యాథ బహవో రుధిరోక్షితాః,
గగనాత్ప్రపతంతి స్మ తాలాదివ ఫలాని హి. 46

న దినం న చ వై రాత్రిర్న సంధ్యా న దిశోఽపి వా,
ప్రకాశంతే న తద్రూపం దృశ్యతే తత్ర సంగరే. 47

తతో రామో బభూవాథ విస్మయావిష్టమానసః,
శతమేకోత్తరం ఛిన్నం శిరసాం చైకవర్చసామ్. 48

న చైవ రావణః శాంతో దృశ్యతే జీవితక్షయాత్,
తతః సర్వాస్త్రవిద్ధీరః కౌసల్యానందవర్ధనః. 49

అస్త్రైశ్చ బహుభిర్యుక్తశ్చింతయామాస రాఘవః,
యైర్యైర్హతా దైత్యా మహాసత్త్వపరాక్రమాః. 50

త ఏతే నిష్ఫలం యాతా రావణస్య నిపాతనే,
ఇతి చింతాపరే రామే సమీపస్థో విభీషణః. 51

రాక్షసుని దహించివేయగలుగు నంతటి కోపమును ప్రదర్శించెను. ఇంద్రధనుస్సువంటి అద్భుతమగు ధనువును అందుకొని కాలాగ్నివంటి ప్రభ కలిగిన బాణము సంధించి కన్నులతోనే దహింమనటుల ఎదురుగానున్న శత్రువును చూచెను (40). కాల స్వరూపు డగు రాముడు తేజస్సుతో ప్రజ్వలించుచు, సర్వలోకములు చూచుచుండగా పరాక్రమమును దర్శింపచేయుటకు ఉపక్రమించెను (41). వానరసేనను ఆనందపరచుచు వింటిని ఆకర్షించి రాముడు రావణుని వింటిని విరిచి, కాలాంతకునివలె శోభించెను (42).

శత్రువుపై ముందుకు వచ్చి పడుచున్న రాముని క్రోధమునిండిన ముఖమును గాంచి, సర్వభూతములు భయపడినవి. భూమి కంపించినది (43). మహారౌద్రముగా నున్న రాముని చూచి దారుణమగు ఉత్పాతములు గమనించి సర్వభూతములు కంపింపగా రావణుని కూడా భయము ఆవేశించెను (44). విమానముల పైనుండి, సురగణములు సిద్ధ గంధర్వ కిన్నరులు, సర్వలోక ప్రళయమువంటి రామ రావణ సంగ్రామమును చూచిరి. రాముడు ఇంద్రాస్త్రము ప్రయోగించి రావణుని శిరములు ఖండించెను (45). రావణుని అనేక శిరస్సులు నెత్తురులోడుచు తాటిపండ్లవలె ఆకసమునుండి రాలిపడసాగినవి (46). ఆ సమయమున దినములు, రాత్రులు, సంధ్యలు, దిశలు ఏవియును కనిపించుట లేదు. ఆ సంగరమున రావణుని రూపము కూడ కానరాకుండెను (47).

అంతట రాముడు ఆశ్చర్యముతో తలమునక లాయెను. ''ఒకే వర్చస్సు గల నూట ఒక్క శిరములు నాచే ఖండింపబడినవి. కాని రావణుడు జీవితక్షయము నొందినట్లు కనబడుట లేదు'' అని లోలోన సర్వాస్త్ర విదుడు, ధీరుడు, కౌసల్యాప్రియపుత్రుడు ఎన్నియో అస్త్రములుండియు చింతించసాగెను. ఈ బాణములతోడనే మహా సత్త్వ పరాక్రములగు దైత్యులు వధింపబడిరి. ఇవన్నియు రావణ వధార్థము విఫలములైనవి''. ఇట్లు చింతించుచున్న రాముని సమీపమునందున్న విభీషణుడు (48-51)

ఉవాచ రాఘవం వాక్యం బ్రహ్మదత్తవరో హ్యసౌ,
విచ్ఛిన్నా బాహవోఽప్యస్య విచ్ఛిన్నాని శిరాంసి చ. 52

ఉత్పత్స్యంతి పునః శీఘ్రమిత్యాహ భగవానజః,
నాభిదేశేఽమృతం తస్య కుండలాకారసంస్థితమ్. 53

తచ్ఛోషయానలాస్త్రేణ తస్య మృత్యుస్తతో భవేత్,
విభీషణవచః శ్రుత్వా రామః శీఘ్రపరాక్రమః. 54

పావకాస్త్రేణ సంయోజ్య నాభిం వివ్యాధ రక్షసః,
అనంతరం చ చిచ్ఛేద శిరాంసి చ మహాబలః. 55

బాహూనపి చ సంరబ్ధో రావణస్య రఘూత్తమః,
తతో ఘోరాం మహాశక్తిమాదాయ దశకంధరః. 56

విభీషణవధార్థాయ చిక్షేప క్రోధవిహ్వలః,
చిచ్ఛేద రాఘవో బాణైస్తాం శత్రైర్హేమభూషితైః. 57

దశగ్రీవశిరశ్ఛేదాత్తదా తేజో వినిర్గతమ్,
మ్లానరూపో బభూవాథ ఛిన్నైః శీర్షైర్భయంకరైః. 58

ఏకేన ముఖ్యశిరసా బాహుభ్యాం రావణో బభౌ,
రావణస్తు పునః క్రుద్ధో నానాశస్త్రాస్త్రవృష్టిభిః. 59

వవర్ష రామం తం రామస్తథా బాణైర్వవర్ష చ,
తతో యుద్ధమభూద్ఘోరం తుములం లోమహర్షణమ్. 60

అథ సంస్మారయామాస మాతలీ రాఘవం తదా,
విసృజాస్త్రం వధాయాస్య బ్రాహ్మం శీఘ్రం రఘూత్తమ. 61

వినాశకాలః ప్రథితో యః సురైః సోఽద్య వర్తతే,
ఉత్తమాంగం న చైతస్య ఛేత్తవ్యం రాఘవ త్వయా. 62

నైవ శీర్ష్ణి ప్రభో వధ్యో వధ్య ఏవ హి మర్మణి,
తతః సంస్మారితో రామస్తేన వాక్యేన మాతలేః. 63

రాఘవునికి ఈ వాక్యము చెప్పెను – "రాఘవా! ఇతడు బ్రహ్మవరప్రసాది. బాహువులు ఎన్నిమారులు విచ్ఛిన్నమైనను, శిరసులు త్రుంచబడినను, మరల మరల వేగమే తిరిగి మొలచునని బ్రహ్మవరమిచ్చి యున్నాడు. అతని నాభిదేశమునందు కుండలాకారముగా అమృతమున్నది (52–53). దానిని శోషింపచేయుటకు అనలాస్త్రము ప్రయోగించిన అతని మృత్యువు సంభవమగును!". విభీషణుని ఈ మాట విని రాముడు అపారితపరాక్రముడై (54), ఆగ్నేయాస్త్రముతో సంధించి రావణుని నాభిని భేదించెను. అటుపిమ్మట మహాబలుడగు రాముడు రావణుని శిరములు (55), బాహువులును ఖండించెను. అంతట దశకంధరుడు ఘోరమగు శక్తిని గ్రహించి (56). క్రోధవిహ్వలుడై విభీషణుని అంతమొందించుటకు విసరెను. అంతట రఘునాథుడు బంగారముచే పోతపోయబడిన వాడియగు బాణమున శక్తిని దునుమాడెను (57).

రావణుని శిరస్సులు ఖండనమొందగా అతని తేజస్సు వెడలిపోయెను. తెగిన తలలవలన, అతడు వికార రూపియై, భయంకరుడై, తేజోవిహీనుడాయెను (58). ఒకే ప్రధానశిరస్సుతో, రెండుచేతులతో అతడు నిలిచెను. అట్లయినను రావణుడు మరల రామునిపై క్రోధముతో నానా శస్త్రాస్త్రములను (59) వర్షించసాగెను. రామునివంక నాతడు అట్లు బాణములు కురిపించగా యుద్ధము ముమ్మరమై రోమహర్షణమై పెచ్చురిల్లెను (60). అంతట మాతలి రాఘవునికి ఈ విధముగా గుర్తుచేసెను – "రఘుశ్రేష్ఠా! శీఘ్రముగా వీనివధార్థమై బ్రహ్మాస్త్రము ప్రయోగింపుము (61). దేవతలు ఈతని నాశముకొరకై నిర్ణయించిన సమయము ఆసన్నమైనది. రాఘవా! నీచేత ఛేదింపబడ వలసినది ఈతని శిరస్సు కాదు (62). శిరము తెగిన ఈతడు మరణించడు. మర్మస్థానమును (హృదయమును) ఛేదించిన వధింపబడగలడు". ఈ విధముగా మాతలి మాటలను రాముడు తలపునకు తెచ్చుకొని (63), వెంటనే శ్రీరామచంద్రుడు


రావణ వధ
T. M. Prasad

జగ్రాహ స శరం దీప్తం నిశ్శ్వసంతమివోరగమ్,
యస్య పార్శ్వే తు పవనః ఫలే భాస్కరపావకౌ. 64

శరీరమాకాశమయం గౌరవే మేరుమందరౌ,
పర్వస్వపి చ విన్యస్తా లోకపాలా మహౌజసః. 65

జాజ్వల్యమానం వపుషా భాతం భాస్కరవర్చసా,
తముగ్రమస్త్రం లోకానాం భయనాశనమద్భుతమ్. 66

అభిమంత్ర్య తతో రామస్తం మహేషుం మహాభుజః,
వేదప్రోక్తేన విధినా సందధే కార్ముకే బలీ. 67

తస్మిన్సంధీయమానే తు రాఘవేణ శరోత్తమే,
సర్వభూతాని విత్రేసుశ్చచాల చ వసుంధరా. 68

స రావణాయ సంక్రుద్ధో భృశమానమ్య కార్ముకమ్,
చిక్షేప పరమాయత్తస్తమస్త్రం మర్మఘాతినమ్. 69

స వజ్ర ఇవ దుర్ధర్షో వజ్రపాణివిసర్జితః,
కృతాంత ఇవ ఘోరాస్యో న్యపతద్రావణోరసి. 70

స నిమగ్నో మహాఘోరః
శరీరాంతకరః పరః,
బిభేద హృదయం తూర్ణం
రావణస్య మహాత్మనః. 71

రావణస్యాహరత్ప్రాణాన్వివేశ ధరణీతలే,
స శరో రావణం హత్వా రామతూణీరమావిశత్. 72

తస్య హస్తాత్పపాతాశు సశరం కార్ముకం మహత్,
గతాసుర్భ్రమివేగేన రాక్షసేంద్రోఽపతద్భువి. 73

తం దృష్ట్వా పతితం భూమౌ హతశేషాశ్చ రాక్షసాః,
హతనాథా భయత్రస్తా దుద్రువుః సర్వతోదిశమ్. 74

బుసకొట్టుచున్న సర్పమువంటి ఒక పరమ తేజస్వంతమగు అస్త్రమును అందుకొనెను. దాని పార్శ్వభాగమున పవనుని, పములికి యందు సూర్యాగ్నులను, శరీరమునందు ఆకాశమయ (విస్తృతి)ని, గురుత (బరువు)లో సుమేరు, మందరా చలములను, కణుపులయందు మహాతేజోవంతులగు లోకపాలురను స్థాపించెను (64-65). దాని ఆకారము అత్యంత దేదీప్యమానమై యున్న కారణమున అది సూర్యుని వలె ప్రకాశించుచుండెను. అప్పుడు బలిష్ఠుడు, అజాను బాహుడగు శ్రీరాముడు సమస్త లోకముల భయములను బాపునట్టిదియు, అత్యంతము ఉగ్రమై, అద్భుతమైన ఆ అస్త్రమును ధనుర్వేదోక్త విధిచే అభిమంత్రించి తన కార్ముకమందు సంధించెను (66-67). రాఘవుడు ఆ ఉత్తమాస్త్రమును సంధించగా సమస్త ప్రాణులు కలత చెందినవి. భూమి కంపించినది. ఆ సమయమున అతడు అత్యంత క్రోధితుడై రావణుని వధించుటకే వింటిని ఆకర్ణాంతము లాగి మిక్కిలి జాగరూకతతో మర్మఘాతక మగు అస్త్రమును ప్రయోగించెను (69). అంతట కాలుని వలె అతి భయంకరముఖము గలిగి, వజ్రపాణియగు ఇంద్రునిచే ప్రయోగింపబడిన వజ్రాయుధమువలె అతి దుస్సహమైన ఆ శరము రావణుని వక్షస్థలమున అతి వేగముగా నాటుకొనెను (70). మహాభయంకరము, శరీరాంతకారియు నగు ఆ అస్త్రము మహాకాయుడగు రావణుని శరీరము లోనికి చొచ్చుకొని పోయి వెంటనే అతని హృదయమును చీల్చివైచెను (71). అది రావణుని ప్రాణములను అంతమొందించి పిమ్మట పృథ్విలోనికి చొచ్చుకొని పోయెను. ఈ విధముగా రావణుని వధించిన ఆ బాణము తిరిగి శ్రీరామ తూణీరమును వచ్చి చేరెను (72).

రామబాణధాటికి రావణునికి హస్తమునుండి వరిష్ఠమగు విల్లు, శరముతో సహా జారిపడిపోయెను. రావణుడు శరీరము ప్రాణములు వెడలిపోగా వేగముగా పరిభ్రమించి (గుండ్రముగా తిరిగి) నేలపై పడిపోయెను (73). హతశేషులగు రాక్షసులు రావణుడు నిహతుడగుట చూచి తమ నాయకుడు మరణించగా, భయము చెంది అన్ని దిశలకు పరుగులు తీసిరి (74). విజయమునుచే

దశగ్రీవస్య నిధనం విజయం రాఘవస్య చ,
తతో వినేదుః సంహృష్టా వానరా జితకాశినః. 75

వదంతో రామవిజయం రావణస్య చ తద్వధమ్,
అథాంతరిక్షే వ్యనదత్సౌమ్యస్త్రిదశదుందుభిః. 76

పపాత పుష్పవృష్టిశ్చ సమంతాద్రాఘవోపరి,
తుష్టువుర్మునయః సిద్ధాశ్చారణాశ్చ దివౌకసః. 77

అథాంతరిక్షే ననృతుః సర్వతోఽప్సరసో ముదా,
రావణస్య చ దేహోత్థం జ్యోతిరాదిత్యవత్స్ఫురత్.78

ప్రవివేశ రఘుశ్రేష్ఠం దేవానాం పశ్యతాం సతామ్,
దేవా ఊచురహో భాగ్యం రావణస్య మహాత్మనః. 79

వయం తు సాత్త్వికా దేవా విష్ణోః కారుణ్యభాజనాః,
భయదుఃఖాదిభిర్వ్యాప్తాః సంసారే పరివర్తినః. 80

అయం తు రాక్షసః క్రూరో బ్రహ్మహాతీవ తామసః,
పరదారరతో విష్ణుద్వేషీ తాపసహింసకః. 81

పశ్యత్సు సర్వభూతేషు రామమేవ ప్రవిష్టవాన్,
ఏవం బ్రువత్సు దేవేషు నారదః ప్రాహ సుస్మితః. 82

శృణుతాత్ర సురా యూయం ధర్మతత్త్వవిచక్షణాః,
రావణో రాఘవద్వేషాదనిశం హృది భావయన్. 83

భృత్యైః సహ సదా రామచరితం ద్వేషసంయుతః,
శ్రుత్వా రామాత్స్వనిధనం భయాత్సర్వత్ర రాఘవమ్.
84

పశ్యన్ననుదినం స్వప్నే
రామమేవానుపశ్యతి,
క్రోధోఽపి రావణస్యాశు
గురుబోధాధికోఽభవత్. 85

అత్యుత్సాహులైన వానరులు రావణవధను, రాఘవుని అసామాన్య విజయమును ఘోషించుచు సింహనాదములు చేసిరి (75). ''రామునకు జయము - రావణునకు క్షయము'' అను పలుకులతో అంతరిక్షమునందు కూడా త్రిదశ దుందుభులు మారుమ్రోగినవి (76).

వెంటనే రాఘవునిపై పుష్పవృష్టి కురిసినది. మునులు, సిద్ధులు, చారణులు, దేవతలు స్వామిని స్తుతించ సాగిరి (77). అంతరిక్షమున అప్సరలేమలు ఆనందమున ఆడిరి. రావణుని దేహమునుండి వెలువడిన ఆదిత్య సన్నిభమై ప్రకాశించెడి జ్యోతి (78), దేవతలు అందరు చూచుచుండగా రఘుశ్రేష్ఠునిలో ప్రవేశించెను. దేవతలు అందరు ఇట్లు చెప్పసాగిరి -''అహో! మహాత్ముడగు రావణుడు ఎంత అదృష్టవంతుడు! (79). మనము సాత్త్వికులము, దేవతలము, శ్రీమన్నారాయణు దయా పాత్రులము, అయినను భయ దుఃఖాదులచే ఆక్రమింపబడి సంసారమునందు ప్రవర్తించుచున్నాము (80). ఈ రావణుడో! రాక్షసుడు! క్రూరుడు! బ్రహ్మఘ్నుడు! తామసుడు! పరస్త్రీరతుడు! విష్ణుద్వేషి! తాపసుల హింసించువాడు (81). అయినను సర్వభూతములు చూచుచుండగా ఆ రామునియందు లీనము అయినాడు - అహో!'' ఇట్లు మాటలాడు దేవతలతో నారదుడు చిరునగవుతో యిట్లు చెప్పెను (82).

''సురలారా! ధర్మతత్త్వము తెలిసినవారు మీరు! కావున వినుడు. రావణుడు నిరంతరము ద్వేషసంయుతు డైనను భృత్యుల కూడి, రామచరితము వినుచు, రాఘవుని ద్వేషభావముతో హృదయమున భావించుచు (83), రామునివలననే తనకు మృత్యువు రాగలదని భయపడుచునే రాఘవుని సర్వేసర్వత్ర దర్శించుచు, అనుదినము స్వప్నములో రామునే అనన్యముగ చూచెడివాడు. ఇట్టి క్రోధముకూడా రావణునికి గురువు యొక్క తత్త్వోపదేశము కన్నను అధిక సత్ప్రదమై ఉండెను (85).

రామేణ నిహతశ్చాంతే నిర్ధూతాశేషకల్మషః,
రామసాయుజ్యమేవాప రావణో ముక్తబంధనః. 86

చివరగా రామునిచేత హతము చేయబడి, సకల కల్మషములు తొలగించుకొనినాడు. రామసాయుజ్యమును పొంది, సంసార బంధమునుండి విముక్తుడైనాడు (86).

పాపిష్ఠో వా దురాత్మా పరధన
పరదారేషు సక్తో యది స్యా-
న్నిత్యం స్నేహాద్భయాద్వా రఘుకులతిలకం
భావయన్సంపరేతః,
భూత్వా శుద్ధాంతరంగో భవశతజనితా-
నేకదోషైర్విముక్తః
సద్యో రామస్య విష్ణోః సురవరవినుతం
యాతి వైకుంఠమాద్యమ్. 87

" ఎంతటి మహాపాపియైనను, దురాత్ముడైనను, పరధన పరస్త్రీలందు అనురక్తుడైనను, అనునిత్యము ప్రేమతో గాని, భయముతో గాని రఘుకులతిలకుడగు శ్రీరామచంద్రభగవానుని చింతనము చేయుచు దేహము చాలించినచో, అతడు శుద్ధాంతరంగుడై, వందలాది జన్మములలో సముపార్జించిన నానావిధ పాపములనుండి విడివడి శీఘ్రముగా దేవశ్రేష్ఠుడు బ్రహ్మచే స్తుతింపబడిన, ఆద్యమైన విష్ణుస్వరూపుడగు శ్రీరామచంద్రుని పరమపదము వైకుంఠమునకు చేరును" (87).

హత్వా యుద్ధే దశాస్యం త్రిభువనవిషమం
వామహస్తేన చాపం
భూమౌ విష్టభ్య తిష్ఠన్నితరకరధృతం
భ్రామయన్బాణమేకమ్,
ఆరక్తోపాంతనేత్రః శరదలితవపుః
సూర్యకోటిప్రకాశో
వీరశ్రీబంధురాంగస్త్రిదశపతినుతః
పాతు మాం వీరరామః. 88

"ముల్లోకములకు కంటకప్రాయుడైన దశాననుని యుద్ధమున వధించి తన వామహస్తమందలి ధనువును నేలపై ఆనించి నిలచిన కోదండరాముడు, రెండవచేత బాణమును లీలగా అటునిటు త్రిప్పుచు, కనుకొలకులు ఎఱ్ఱబారియున్న లీలారాముడు, శరములచే గాయములైన శరీరము కోటి సూర్యప్రభలతో ప్రకాశించుచున్నవాడు, పరాక్రమశ్రీతో విలసిల్లెడు మనోహరాంగములు గలవాడు, దేవరాజగు ఇంద్రునిచే స్తుతింపబడు శ్రీవీర అభిరామ రాముడు నన్ను రక్షించుగాక!" (88).

ఇది శ్రీమదధ్యాత్మరామాయణాంతర్గత ఉమామహేశ్వరసంవాదములో
యుద్ధకాండ ఏకాదశ సర్గము ॥11॥

---- ★★★★ ----

ఓం

# ద్వాదశ సర్గము

## విభీషణ పట్టాభిషేకము - సీత అగ్నిప్రవేశము

### శ్రీమహాదేవ ఉవాచ

రామో విభీషణం దృష్ట్వా హనూమంతం తథాంగదమ్,
లక్ష్మణం కపిరాజం చ జాంబవంతం తథా పరాన్. 1

పరితుష్టేన మనసా సర్వానేవాబ్రవీద్వచః,
భవతాం బాహువీర్యేణ నిహతో రావణో మయా. 2

కీర్తిః స్థాస్యతి వః పుణ్యా యావచ్చంద్రదివాకరౌ,
కీర్తయిష్యంతి భవతాం కథాం త్రైలోక్యపావనీమ్. 3

మయోపేతాం కలిహరాం యాస్యంతి పరమాం గతిమ్,
ఏతస్మిన్నంతరే దృష్ట్వా రావణం పతితం భువి. 4

మందోదరీముఖాః సర్వాః స్త్రియో రావణపాలితాః,
పతితా రావణస్యాగ్రే శోచన్త్యః పర్యదేవయన్. 5

విభీషణః శుశోచార్తః శోకేన మహతావృతః,
పతితో రావణస్యాగ్రే బహుధా పర్యదేవయత్. 6

రామస్తు లక్ష్మణం ప్రాహ బోధయస్వ విభీషణమ్,
కరోతు భ్రాతృసంస్కారం కిం విలంబేన మానద. 7

స్త్రియో మందోదరీముఖ్యాః పతితా విలపంతి చ,
నివారయతు తాః సర్వా రాక్షసీ రావణప్రియాః. 8

ఏవముక్తోఽథ రామేణ లక్ష్మణోఽగాద్విభీషణమ్,
ఉవాచ మృతకోపాంతే పతితం మృతకోపమమ్. 9

శోకేన మహతావిష్టం సౌమిత్రిరిదమబ్రవీత్,
యం శోచసి త్వం దుఃఖేన కోఽయం తవ విభీషణ.10

శ్రీమహాదేవుడిట్లనెను - ''ఓ పార్వతీ! అంతట రాముడు విభీషణుని, హనుమంతుని, అంగదుని, లక్ష్మణుని, వానరరాజు సుగ్రీవుని, జాంబవంతుని, తక్కినవారందరను చూచి (1), సంతుష్టమైన మనస్సుతో అందరిని ఉద్దేశించి యీ మాట చెప్పెను - ''మీ అందరి బాహుబలము వలన రావణుడు నా చేత నిహతుడైనాడు (2). మీ అందరి పవిత్రకీర్తి సూర్యచంద్రులున్నంతకాలము నిలుచుగాక! కలిదోషహరమగు, త్రైలోక్యపావనమును అగు నాతో కూడిన మీ కథను కీర్తించువారలు పరమ పదమును పొందుదురు గాక!''

రావణుడు నేలపై పడియుండగా మండోదరి మొదలగు రావణస్త్రీలు అందరు రావణుని శరీరము ముందు కూలబడి శోకముతో విలపించసాగిరి (3-5).

విభీషణుడు దుఃఖముతో, ఆర్తితో, శోకవిహ్వలుడై రావణుని శరీరము ముందు ఒరిగిపోయి, పలురకములుగా విలపించెను (6). విభీషణునితో ఈ మాటలు చెప్పుమని రాముడు లక్ష్మణునితో ఇట్లనెను - ''అభిమానధనుడా! వృథా ఆలస్యము చేయకుండా సోదరునకు అంతిమ సంస్కారము చేయుము (7). మండోదరి మొదలగు ప్రముఖులైన స్త్రీలు పొరలుచు దుఃఖించుచున్నారు. రావణప్రియులగు రాక్షసస్త్రీలను ఊరడించి అటనుండి తొలగించుము'' (8). ఇట్లు చెప్పబడి లక్ష్మణుడు విభీషణుని దగ్గరకు పోయెను. మరణించినవాని ప్రక్కన శోకసంతప్తుడై మృతప్రాయుని వలె పడియున్న విభీషణునితో సౌమిత్రి ఇట్లు చెప్పెను -

''ఓ విభీషణా! ఎవరి కొరకు నీవు దుఃఖముతో విలపించుచుంటివో, అతడు నీకేమగును? (9-10)

త్వం వాస్య కతమః స్వప్తైః పురేదానీమతః పరమ్
యద్వత్స్రోయోఘపతితాః సికతా యాంతి తద్వశాః. 11

సంయుజ్యంతే వియుజ్యంతే తథా కాలేన దేహినః
యథా ధానాసు వై ధానా భవంతి న భవంతి చ. 12

ఏవం భూతేషు భూతాని ప్రేరితానీశమాయయా
త్వం చేమే వయమన్యే చ తుల్యాః కాలవశోద్భవాః. 13

జన్మమృత్యూ యదా యస్మాత్తదా తస్మాద్భవిష్యతః
ఈశ్వరః సర్వభూతాని భూతైః సృజతి హంత్యజః. 14

ఆత్మస్సృష్టైరస్వతంత్రైర్ని రపేక్షోఽపి బాలవత్
దేహేన దేహినో జీవా దేహాద్దేహోఽభిజాయతే. 15

బీజాదేవ యథా బీజం దేహాన్య ఇవ శాశ్వతః
దేహిదేహవిభాగోఽయమవివేకకృతః పురా. 16

నానాత్వం జన్మనాశశ్చ
క్షయో వృద్ధిః క్రియాఫలమ్
ద్రష్టురాభాంత్యతద్ధర్మా
యథాగ్నేర్దారువిక్రియాః. 17

త ఇమే దేహసంయోగా -
దాత్మనా భాంత్యసద్గ్రహాత్
ప్రపా యథా తథా చాన్యత్ -
ధ్యాయతోఽసత్సదాగ్రహాత్. 18

ప్రసుప్తస్యానహంభావాత్తదా భాతి న సంసృతిః
జీవతోఽపి తథా తద్వద్విముక్తస్యానహంకృతేః. 19

తస్మాన్మాయామనోధర్మం
జహ్యహమ్మమతాభ్రమమ్
రామభద్రే భగవతి
మనో ధేహ్యాత్మనీశ్వరే. 20

ఇంతకుపుముందు, ఇపుడు, ఇకముందు నీవు అతనికి ఏమగుదువు? జలప్రవాహమున పడిఉన్న ఇసుక ప్రవాహాధీనమై పోవుచుండును. అట్లే కాలాధీనమైన దేహములు కలియుచుండును. విడివడుచుండును. ధాన్యమునుండి ధాన్యము పుట్టును. ఒకపుడు పుట్టక పోవచ్చును. పుట్టినవి నశించును (నశించుట తథ్యము) (ధాన్యముతో ధాన్యమునకు పితాపుత్రాది సంబంధభావన ఉండదు. కావుననే ధాన్య ఉత్పత్తి నాశములో హర్షశోకాదులు కలుగవు. ఇవి మనకు కూడా అన్వయించును) ఇటులే భగవత్ప్రేరితమగు మాయతో ప్రాణులనుండి ప్రాణులు పుట్టును. కొన్నిమార్లు పుట్టకను పోవచ్చును. పుట్టినవి గిట్టుట తప్పదు కదా! అందుచే జననమరణములలో హర్షశోకాదులు మనలో కలుగకూడదు. నీవు, వీరు, మేము, ఇతరులు అందరము సమానముగా కాల వశమున ఉండెడి వారమే. జనన, మరణములు ఎపుడు, ఎవరి వలన కలుగవలయునో, అపుడు వారివలననే కలుగుచుండును. బాలుడు తాను బొమ్మలను చేయును. చేసినవానిని తానే పెడగొట్టును. చేయుటలో, పెడగొట్టుటలో వానికి హర్షశోకములు లేనటుల, జన్మలేనివాడైనను ఈశ్వరుడు అనపేక్షియై (రాగద్వేషములు లేకున్నను) తన చేత సృజించబడిన అస్వతంత్రములగు ప్రాణులతో ఇతర ప్రాణులను సృజించును, నశింపచేయును. దేహ సంయోగము వలన జీవుడు దేహి యగుచున్నాడు. బీజము నుండి మరియొక బీజము పుట్టినట్లు దేహమునుండి మరియొక దేహము పుట్టును. పుట్టునది దేహమేకాని, దేహి కాదు. దేహి, దేహముకన్న విలక్షణుడు, శాశ్వతుడు. నిజమునకు దేహి, దేహవిభాగము మొదటినుండియు అవివేకమువలన ఏర్పడినది. నానాత్వము, జన్మమరణ ములు, క్షయము, వృద్ధి, కర్మ, కర్మ ఫలములు (పాపపుణ్య ములు) దేహధర్మములే కాని ఆత్మధర్మములు కావు. ఇది అగ్నిలో దారువికారములవలె గోచరించును. వాస్తవముగా ఇవి అగ్నివికారములు కావు. అనగా కాలుచున్న అగ్ని కట్టెను అనుసరించి కాలుచుండును. కాలుచున్నపుడు అగ్ని వంకర గాను, చక్కగాను, గుండ్రముగా, పొడుగుగా, కనబడును. కనపడునది అగ్ని. కాని వాస్తవమునకు దానిలో కనబడు

సర్వభూతాత్మని పరే
మాయామానుషరూపిణి
బాహ్యేంద్రియార్థసంబంధ
అత్యాజయిత్వా మనః శనైః. 21

తత్ర దోషాన్దర్శయిత్వా
రామానందే నియోజయ.
దేహబుద్ధ్యా భవేద్భ్రాతా
పితా మాతా సుహృత్ప్రియః. 22

విలక్షణం యదా దేహాత్
జానాత్యాత్మానమాత్మనా.
తదా కః కస్య వా బంధుర్భ్రాతా
మాతా పితా సుహృత్. 23

మిథ్యాజ్ఞానవశాజ్జాతా
దారాగారాదయః సదా.
శబ్దాదయశ్చ విషయా
వివిధాశ్చైవసంపదః. 24

బలం కోశో భృత్యవర్గో
రాజ్యం భూమిః సుతాదయః.
అజ్ఞానజాత్వాత్సర్వే తే
క్షణసంగమభంగురాః. 25

అథోత్తిష్ఠ హృదా రామం భావయన్ భక్తిభావితమ్,
అనువర్తస్వ రాజ్యాది భుంజన్ప్రారబ్ధమన్వహమ్. 26

భూతం భవిష్యదభజన్వర్తమానమథాచరన్,
విహరస్వ యథాన్యాయం భవదోషైర్న లిప్యసే. 27

ఆకారము దారువునకుండునది అని తెలియవలెను. అటులే దాహశాంతికై కొలదిసేపటి నిమిత్తము చలివేంద్రమును చేరినవారికి పరస్పర సంబంధములతో పనిలేనట్లుగా ఈ ప్రపంచమున జన్మించినవారలకు భ్రాతృత్వాది పరస్పర సంబంధములును తాత్కాలికములే కాని వాస్తవములు కావు. ఏలనన, ఆత్మ అవికారి. జీవుడు దేహసంయోగవుచే 'అసత్'ను గ్రహించుటవలన దేహధర్మములు ఆత్మలో భాసించు చున్నవి. 'అసత్' ను 'సత్' అని గ్రహించుట చేత నానాత్వజన్మమరణాది భావములు కలుగుచుండును. అంతేగాక, జీవితుడైన వ్యక్తి గాఢనిద్రలో ఉన్నప్పుడు అహంభావము ఉండనందున ప్రపంచము భాసించనట్లుగా, అహంకారము లేనివానికి సంసారము భాసించదు. అనగా దేహాభిమానము తొలగినవాడు జీవన్ముక్తుడే యగును. కావున నీవు మాయారూప మనోధర్మములగు అహంకార, మమకార భ్రాంతిని విడువుము. ఇంద్రియములు బాహ్య విషయముల మనస్సంబంధము విడిపించి, సర్వ భూతాత్మస్వరూపుడు, ఈశ్వరుడు, పరతత్త్వుడు, మాయామానుష రూపుడగు శ్రీరామభద్రునియందు మనస్సునుంచుము. ఆ విషయము లందు (బాహ్య) దోషములనుచూపి, పరమానందరూపుడగు రామునియందు నిలుపుము. దేహబుద్ధితోనే పితృ మాతృ భ్రాతృ బుద్ధులు కలుగుచుండును. ఆత్మ దేహము కంటె విలక్షణమని తెలిసినచో ఎవరు ఎవరికి భ్రాత, పిత, మాత, మిత్రుడు అగుదురు? మిథ్యాజ్ఞానమువలననే దారాగారాదులు, శబ్దాది విషయములు, పలు సంపదలు, బలము, కోశము, భృత్యవర్గము, రాజ్యము, భూమి, పుత్రాదులు - ఇవి యన్నియు కలుగుచుండును. ఇవి క్షణకాలములో కలిసి, నశించునవిగా తెలియుము (10-25).

కావున లెమ్ము! భక్తి చేత మాత్రమే హృదయమున నిలచెడి స్వామి రాముని సదా హృదయమున భావించుము, ప్రారబ్ధమగు రాజ్యాదులను అనుభవించుటయందు అనువర్తించుము (26). జరిగినది, జరుగబోవునది వీని గురించి విచారింపవలదు. వర్తమాన మనుసరించుము, న్యాయమార్గము వీడక వర్తమానము అనుభవింపుము. అపుడు సంసార దోషము నిన్ను అంటదు (27).

అజ్ఞాపయతి రామస్త్వాం యద్భ్రాతుః సాంపరాయికమ్,
తత్కురుష్వ యథాశాస్త్రం రుదతీశ్చాపి యోషితః. 28

నివారయ మహాబుద్ధే లంకాం గచ్ఛంతు మా చిరమ్,
శ్రుత్వా యథావద్వచనం లక్ష్మణస్య విభీషణః. 29

త్యక్త్వా శోకం చ మోహం చ
రామపార్శ్వముపాగమత్,
విమృశ్య బుద్ధ్యా ధర్మజ్ఞో
ధర్మార్థసహితం వచః. 30

రామస్యైవానువృత్త్యర్థముత్తరం పర్యభాషత,
నృశంసమనృతం క్రూరం త్యక్తధర్మవ్రతం ప్రభో. 31

నార్హోఽస్మి దేవ సంస్కర్తుం పరదారాభిమర్శినమ్,
శ్రుత్వా తద్వచనం ప్రీతో రామో వచనమబ్రవీత్.32

మరణాంతాని వైరాణి నివృత్తం నః ప్రయోజనమ్,
క్రియతామస్య సంస్కారో మమాప్యేష యథా తవ.33

రామాడు నిన్ను ఆజ్ఞాపించినాడు. నీ అన్నకు చేయవలసిన ఔర్ధ్వదైహిక క్రియలు యథాశాస్త్రము గావింపుము. రోదించెడు స్త్రీలను కూడ శాంతింపచేయుము. మహామతీ! వీరందరు నగరములోనికి పోవుదురుగాక! ఆలస్యము వలదు''. ఈ మాటలు లక్ష్మణుడు చెప్పగా విభీషణుడు విని (28-29), శోకము, మోహము విడచి రాముని సమీపమునకు వచ్చెను. ధర్మజ్ఞుడగు విభీషణుడు మనమున ఏదియో ఆలోచించి రాముని మనసును అనుసరింపదలచియే ధర్మార్థసహితముగా ప్రత్యుత్తరముగా (లక్ష్మణునిద్వారా చెప్పించిన మాటలకు బదులుగా) ఇట్లనెను -''ప్రభూ! ఈ నృశంసుడు, మిథ్యావాది, క్రూరుడు, ధర్మవ్రతము వదలినవాడు (30), అయిన రావణుడు పరదారాభిమర్శికూడ. ఇట్టివాడు ఊర్ధ్వక్రియలు కావింప కొనుటకు అనర్హుడు''. ఆ మాటవిని రాముడు ప్రీతి పూర్వకముగా ఈ మాట చెప్పెను-''సోదరా! మరణము వరకే వైరములన్నవి నిలచియుండును. ప్రస్తుతము మన ప్రయోజనము పూర్తి అయినది. ఇతనికి సంస్కారములు చేయుము. ఇతడు నీకెట్టివాడో నాకును అట్లే (31-33).

రామాజ్ఞాం శిరసా ధృత్వా శీఘ్రమేవ విభీషణః,
సాన్త్వవాక్యైర్మహాబుద్ధిం రాజ్ఞీం మందోదరీం తదా. 34

సాంత్వయామాస ధర్మాత్మా ధర్మబుద్ధిర్విభీషణః,
త్వరయామాస ధర్మజ్ఞః సంస్కారార్థం స్వబాంధవాన్.
35

చితాం నివేశ్య విధివత్పితృమేధవిధానతః,
ఆహితాగ్నేర్యథా కార్యం రావణస్య విభీషణః. 36

తథైవ సర్వమకరోద్బంధుభిః సహ మంత్రిభిః,
దదౌ చ పావకం తస్య విధియుక్తం విభీషణః. 37

స్నాత్వా చైవార్ద్రవస్త్రేణ తిలాన్దర్భాభిమిశ్రితాన్,
ఉదకేన చ సమ్మిశ్రాన్ప్రదాయ విధిపూర్వకమ్. 38

శీఘ్రముగా రామాజ్ఞ శిరసా వహించి, విభీషణుడు బుద్ధిశాలిని యగు మండోదరిని సానునయ వాక్యములతో ఓదార్చెను. ధర్మాత్మ, ధర్మబుద్ధి, ధర్మజ్ఞుడు అయిన విభీషణుడు తన బంధువులను రావణ సంస్కారమునకై తొందరపెట్టెను (34 - 35). విధివిధానమును అనుసరించి పితృమేధ విధానముతో ఆహితాగ్ని యగు వానికి జరుపబడు పద్ధతిలో, చితిని పేర్చి బంధువులు మంత్రులందరు కూడి యుండ రావణునికి అంత్యక్రియలు చేసెను. విధియుక్తముగా చితికి నిప్పు అంటించెను (36-37). స్నానము చేసి, తడి వస్త్రములతో తిలలు, దర్భలు కలిసిన నీటితో విధిపూర్వకముగా జలాంజలి నిచ్చెను (38).

ప్రదాయ చోదకం తస్మై మూర్ధ్నా చైనం ప్రణమ్య చ
తాః స్త్రియోఽనునయామాస సాన్త్వముక్త్వా పునః పునః. 39

గమ్యతామితి తాః సర్వా వివిశుర్నగరం తదా,
ప్రవిష్టాసు చ సర్వాసు రాక్షసీషు విభీషణః. 40

రామపార్శ్వముపాగత్య తదాతిష్ఠద్వినీతవత్,
రామోఽపి సహ సైన్యేన ససుగ్రీవః సలక్ష్మణః. 41

హర్షం లేభే రిపూన్ హత్వా యథా వృత్రం శతక్రతుః,
మాతలిశ్చ తదారామం పరిక్రమ్యాభివన్ద్య చ. 42

అనుజ్ఞాతశ్చ రామేణ యయౌ స్వర్గం విహాయసా,
తతో హృష్టమనా రామో లక్ష్మణం చేదమబ్రవీత్. 43

విభీషణాయ మే లంకారాజ్యం దత్తం పురైవ హి,
ఇదానీమపి గత్వా త్వం లంకామధ్యే విభీషణమ్. 44

అభిషేచయ విప్రైశ్చ మంత్రవద్విధిపూర్వకమ్,
ఇత్యుక్తో లక్ష్మణస్తూర్ణం జగామ సహ వానరైః. 45

లంకాం సువర్ణకలశైః సముద్రజలసంయుతైః,
అభిషేకం శుభం చక్రే రాక్షసేంద్రస్య ధీమతః. 46

తతః పౌరజనైః సార్ధం నానోపాయనపాణిభిః,
విభీషణః ససౌమిత్రిరుపాయనపురస్కృతః. 47

దండప్రణామమకరోద్రామస్యాక్లిష్టకర్మణః,
రామో విభీషణం దృష్ట్వా ప్రాప్తరాజ్యం ముదాన్వితః. 48

కృతకృత్యమివాత్మానమమన్యత సహానుజః,
సుగ్రీవం చ సమాలింగ్య రామో వాక్యమథాబ్రవీత్. 49

సహాయేన త్వయా వీర జితో మే రావణో మహాన్,
విభీషణోఽపి లంకాయామభిషిక్తో మయానఘ. 50

ఉదకము సమర్పించిన తరువాత శిరసు వంచి నమస్కరించి సాంత్వవచనములు మరలమరల చెప్పుచు, స్త్రీలను ఓదార్చినవాడాయెను (39). ''మీరందరు నగరమునకు వెడలుదురు గాక!'' అని చెప్పగా వారును నగరమున కేగిరి. అందరు రాక్షసస్త్రీలు నగరము చేరుకొన్న తరువాత విభీషణుడు (40) వినయముతో రాముని సన్నిధిని చేరెను. రాముడు కూడా సైన్యముతో సుగ్రీవునితో లక్ష్మణునితో కూడి యుండి వృత్రుని చంపిన ఇంద్రునివలె తన శత్రువును హతమార్చి ఆనందము పొందెను. మాతలి కూడా రామునికి ప్రదక్షిణము చేసి, అభివందనము ఆచరించి (41-42), రామునిచే అనుజ్ఞ పొంది ఆకాశమార్గమున స్వర్గమునకు వెడలెను. అంత సంతోషాంతరంగుడై రాముడు లక్ష్మణునితో ఇట్లనెను (43) -

''లంకానగరము ఇంతకుముందే విభీషణునికి నాచే ఈయబడినది. ఇపుడు నీవు వెడలి, విభీషణునికి లంకారాజ్యాధిపత్యమును విప్రులతో మంత్రపూర్వకముగా అప్పగించుటకు పట్టాభిషేకము జరుపుము''. ఇట్లు చెప్పబడి లక్ష్మణుడు వేగమే వానరులతో కూడి వెళ్ళెను (44-45). సువర్ణ కలశములతో సముద్రజలము తెప్పించి ధీమంతుడగు రాక్షసేంద్రునికి రాజ్యాభిషేక ఉత్సవమును జరిపించెను (46). అంతట పౌరజనులు నానావిధములగు కానుకలు గొనిరాగా, సౌమిత్రినికూడి, విభీషణుడు ఉపాయనములతో వచ్చి, రామునికి సాష్టాంగదండ ప్రణామము లాచరించెను. అఘటన ఘటనాసమర్థుడగు రాముడు విభీషణుని రాజ్యము పొందినవానిగాచూచి సంతోషము కలవాడై (47-48), తమ్మునితోకూడి, తననుతాను కృతకృత్యునిగా భావించెను. సుగ్రీవుని ఆలింగనము చేసికొని రాముడు ఇట్లనెను (49) - ''వీరా! నీ సహాయముతో గొప్పవాడగు రావణుడు జయించబడెను. అనఘా! నాచే విభీషణుడు కూడా లంకాభిషిక్తుడు చేయబడెను (50)''.

తతః ప్రాహ హనూమంతం పార్శ్వస్థం వినయాన్వితమ్,
విభీషణస్యానుమతేర్గచ్ఛ త్వం రావణాలయమ్. 51

జానక్యై సర్వమాఖ్యాహి రావణస్య వధాదికమ్,
జానక్యాః ప్రతివాక్యం మే శీఘ్రమేవ నివేదయ. 52

ఏవమాజ్ఞాపితో ధీమాన్ రామేణ పవనాత్మజః,
ప్రవివేశ పురీం లంకాం పూజ్యమానో నిశాచరైః. 53

ప్రవిశ్య రావణగృహం శింశపామూలమాశ్రితామ్,
దదర్శ జానకీం తత్ర కృశాం దీనామనిన్దితామ్. 54

రాక్షసీభిః పరివృతాం ధ్యాయంతీం రామమేవ హి,
వినయావనతో భూత్వా ప్రణమ్య పవనాత్మజః. 55

కృతాంజలిపుటో భూత్వా ప్రహ్వో భక్త్యాఽగ్రతః స్థితః,
తం దృష్ట్వా జానకీ తూష్ణీం స్థిత్వా పూర్వస్మృతిం యయౌ.

జ్ఞాత్వా తం రామదూతం సా హర్షాత్సౌమ్యముఖీ బభౌ,
స తాం సౌమ్యముఖీం దృష్ట్వా తస్యైపవననందనః,
రామస్య భాషితం సర్వమాఖ్యాతుముపచక్రమే. 57

దేవి రామః ససుగ్రీవో విభీషణసహాయవాన్,
కుశలీ వానరాణాం చ సైన్యైశ్చ సహలక్ష్మణః. 58

రావణం ససుతం హత్వా సబలం సహ మంత్రిభిః,
త్వామాహ కుశలం రామో రాజ్యే కృత్వా విభీషణమ్. 59

శ్రుత్వా భర్తుః ప్రియం వాక్యం హర్షగద్గదయా గిరా,
కిం తే ప్రియం కరోమ్యద్య న పశ్యామి జగత్త్రయే. 60

సమం తే ప్రియవాక్యస్య రత్నాన్యాభరణాని చ,
ఏవముక్తస్తు వైదేహ్యా ప్రత్యువాచ ప్లవంగమః. 61

రత్నౌఘాద్వివిధాద్వాపి దేవరాజ్యాద్విశిష్యతే,
హతశత్రుం విజయినం రామం పశ్యామి సుస్థిరమ్. 62

తస్య తద్వచనం శ్రుత్వా మైథిలీ ప్రాహ మారుతిమ్,
సర్వే సౌమ్యా గుణాః సౌమ్య త్వయ్యేవ పరినిష్ఠితాః. 63

వినయాన్వితుడై పార్శ్వమున నిలిచిన హనుమను చూచి "విభీషణుని అనుమతి పొంది, నీవు రావణాలయము (లంక) ప్రవేశించి రావణవధాదికము జానకికి తెలిపి, ఆమె ప్రత్యుత్తరము నాకు శీఘ్రమే నివేదింపుము" (51 - 52). ఇట్లు రామునిచే అజ్ఞాపింప బడి ధీమంతుడగు సంజీవనగాహర్త, రాక్షసులచే స్తుతించ బడుచు లంకను ప్రవేశించెను (53). రావణగృహము చేరి, శింశుపాపాదప పాదమున కూర్చుండి కృశయై, దీనయై, పుణ్యశాలియగు ఆమెను, రాక్షసస్త్రీలచే పరివేష్టింపబడి, రామునే ధ్యానించెడి జానకికి వినయముతో తలవంచి, నమస్కరించి (54-55), అంజలి బంధముతో అత్యంత భక్తితో ముందు నిలచెను. అతనిని చూచి జానకి కొంతసేపు మౌనము వహించెను. పూర్వస్మృతి కలిగి అతని రామ దూతగా గుర్తించి ఆమె ఆనందముతో సౌమ్యమగు భావముతో చూచెను. ఆమెను ప్రసన్నభావము కలిగినదానిగా చూచి పవనసుతుడు రాముడు చెప్పిన దంతయు చెప్పుట ప్రారంభించెను (56-57). "దేవీ! రాముడు సుగ్రీవ, విభీషణ సహాయుడై, వానరసైన్యముతో లక్ష్మణునితో క్షేమముగా యున్నాడు (58). రావణుని సుత బలమంత్రియుతముగా హతమార్చి రాజ్యమునకు విభీషణుని రాజును చేసి, నీ క్షేమమును అడిగినాడు (59)". ఈ మాట, భర్తయొక్క ప్రియ వాక్యమును విని, హర్షగద్గద మగు స్వరముతో "ఈ మూడు లోకములలో నీకు ప్రియ మైనది ఏది ఈయతగునో కానరాకున్నది. నీ ప్రియ వాక్యమునకు ప్రతిగా యివ్వుటకు రత్నములు ఆభరణములు ఏవియు సాటిరావు". ఈ విధముగా జానకి పలికిన పలుకులు విని హనుమ యిట్లనెను (60-61) - "అమ్మా! శత్రువును నాశమొనర్చి స్వస్థచిత్తుడై విజయము పొందిన రాముని చూచితిని. ఇది వివిధములగు రత్నసమూహముల కన్నను దేవ రాజ్యాధిపత్యము కన్నను గొప్పది" (62). అతని ఆ మాటలు విని మైథిలి అతనితో యిట్లనెను - "సౌమ్యుడా! అన్నివిధములగు ఉత్తమ గుణములు నీయందే నిలిచి యున్నవి (63). రాముని వేగమే చూడ నేను కోరు

రామం ద్రక్ష్యామి శీఘ్రం మామాజ్ఞాపయతు రాఘవః.
తథేతి తాం నమస్కృత్య యయౌ ద్రష్టుం రఘూత్తమమ్.
64

జానక్యా భాషితం సర్వం రామస్యాగ్రే న్యవేదయత్.
యన్నిమిత్తోఽయమారంభః కర్మణాం చ ఫలోదయః.65

తాం దేవీం శోకసంతప్తాం ద్రష్టుమర్హసి మైథిలీమ్.
ఏవముక్తో హనుమతా రామో జ్ఞానవతాం వరః. 66

మాయాసీతాం పరిత్యక్తుం జానకీమనలే స్థితామ్.
ఆదాతుం మనసా ధ్యాత్వా రామః ప్రాహ విభీషణమ్.
67

గచ్ఛ రాజన్ జనకజామానయాశు మమాంతికమ్.
స్నాతాం విరజవస్త్రాఢ్యాం సర్వాభరణభూషితామ్. 68

విభీషణోఽపి తచ్ఛ్రుత్వా జగామ సహమారుతిః.
రాక్షసీభిః సువృద్ధాభిః స్నాపయిత్వా తు మైథిలీమ్. 69

సర్వాభరణసంపన్నామారోప్య శిబికోత్తమే.
యాష్టీకైర్బహుభిర్గుప్తాం కంచుకోష్ణీషిభిః శుభామ్.70

తాం ద్రష్టుమాగతాః సర్వే వానరా జనకాత్మజామ్.
తాన్వారయంతో బహవః సర్వతో వేత్రపాణయః.71

కోలాహలం ప్రకుర్వంతో రామపార్శ్వముపాయయుః.
దృష్ట్వా తాం శిబికారూఢాం దూరాదథ రఘూత్తమః.
72

విభీషణ కిమర్థం తే వానరాన్వారయంతి హి.
పశ్యంతు వానరాః సర్వే మైథిలీం మాతరం యథా. 73

పాదచారేణ సాయాతు జానకీ మమ సన్నిధిమ్.
శ్రుత్వా తద్రామవచనం శిబికాదవరుహ్య సా. 74

పాదచారేణ శనకై
రాగతా రామసన్నిధిమ్.
రామోఽపి దృష్ట్వా తాం
మాయాసీతాం కార్యార్థనిర్మితామ్. 75

ఉన్నాను. శీఘ్రముగా రాఘవుడు నన్ను ఆజ్ఞాపించు గాక!'' ఇట్లనగా 'అట్లే' యని ఆమెకు చెప్పి, నమస్కరించి రఘురాముని దర్శింప హనుమ బయలుదేరెను (64). జానకి చెప్పినదంతయు రామునిముందు నివేదించెను. ''దేవా! ఏ నిమిత్తమున ఈ కర్మ ప్రారంభింపబడినదో అది ఫలవంతమైనది (65). శోకసంతప్తయైన ఆ జానకీదేవిని చూడుము''. ఇటుల హనుమద్వారా చెప్పబడి జ్ఞానులలో శ్రేష్ఠుడు రాముడు (66) మాయాసీతను పరిత్యజించి, అగ్నిలో నున్న జానకిని తిరిగి పొందుటకు మనసున ఆలోచించి విభీషణునితో యిట్లనెను (67) - ''రాజా! పొమ్ము! స్నానముచేసి శుద్ధమగు నిర్మలమగు వస్త్రములు ధరించి సర్వాభరణభూషితురాలైన జానకిని నా సన్నిధికి తీసికొని రమ్ము!'' (68). విభీషణుడది విని మారుతితో లంకానగరము చేరి, వృద్ధురాండ్రగు రాక్షసస్త్రీలచే సీతను స్నానము చేయించి, సర్వాభరణభూషితను గావించి, పల్లకిలో ఎక్కించి పొడవైన చొక్కాను, తలపాగను ధరించి, దండధారులైన అనేక రక్షకులు వెంటరాగా (69-70), శుభకరియగు సీతను తీసికొనిరాసాగెను. ఆమెను చూచుటకు వచ్చిన సర్వ వానరవీరులను వేత్రపాణులు సర్వవిధముల వారించుచు (71), కోలాహలము చేయుచు, రాముని సన్నిధికి కొనివచ్చిరి.

ఆమెను పల్లకి ఎక్కినదానిగా దూరమునుండియే చూచి, రఘూత్తముడు - ''విభీషణా! వానరులను వారు ఎందుకు వారించుచున్నారు? వానరులందరు తల్లిని చూచినట్లు జానకిని చూచెదరు గాక! (72-73). జానకి పాదచారియై నా వద్దకు వచ్చుగాక!''. ఈ మాట ఆమె విని, శిబిక దిగి(74), పాదచారిణియై నెమ్మదిగా రాముని సన్నిధికి వచ్చెను. రాముడును కార్యార్థమై తాను విరచించిన మాయాసీతను చూచి (75),

అవాచ్యవాదాన్బహుశః ప్రాహ తాం రఘునందనః,
అస్పృష్యమాణా సా సీతా వచనం రాఘవోదితమ్. 76

లక్ష్మణం ప్రాహ మే శీఘ్రం ప్రజ్వాలయ హుతాశనమ్,
విశ్వాసార్థం హి రామస్య లోకానాం ప్రత్యయాయ చ.77

రాఘవస్య మతం జ్ఞాత్వా లక్ష్మణోఽపి తథైవ హి,
మహాకాష్ఠచయం కృత్వా జ్వాలయిత్వా హుతాశనమ్.78

రామపార్శ్వముపాగమ్య తస్థౌ తూష్ణీమరిందమః,
తతః సీతా పరిక్రమ్య రాఘవం భక్తిసంయుతా. 79

పశ్యతాం సర్వలోకానాం దేవరాక్షసయోషితామ్,
ప్రణమ్య దేవతాభ్యశ్చ బ్రాహ్మణేభ్యశ్చ మైథిలీ. 80

బద్ధాంజలిపుటా చేదమువాచాగ్నిసమీపగా,
యథా మే హృదయం నిత్యం నాపసర్పతి రాఘవాత్.81

తథా లోకస్య సాక్షీ మాం సర్వతః పాతు పావకః,
ఏవముక్త్వా తదా సీతా పరిక్రమ్య హుతాశనమ్. 82

వివేశ జ్వలనం దీప్తం నిర్భయేన హృదా సతీ. 83

దృష్ట్వా తతో భూతగణాః ససిద్ధాః
సీతాం మహావహ్నిగతాం భృశార్తాః,
పరస్పరం ప్రాహురహో న సీతాం
రామః శ్రియం స్వాం కథమత్యజజ్జ్ఞః. 84

రఘునందనుడు ఆమెగూర్చి అవాచ్యములగు మాటలను పలుగా మాట్లాడెను. రాఘవుని మాటలు వినిన ఆ సీత, సహించలేక ''లక్ష్మణా! శీఘ్రమే చితి పేర్చుము. రాముని విశ్వాసము కొరకు లోకములో ప్రత్యయము కొరకు అగ్ని రగుల్కొల్పుము'' అనెను (76-77). రాఘవుని మనసు తెలిసి లక్ష్మణుడుకూడ వెంటనే పెద్దచితి ఏర్పరచి, అగ్నిని దరికొల్పెను (78). రామునివద్దకు చేరి ఉదాసీనుడై నిలిచెను. అంతట సీత రామునకు భక్తిపూర్వకముగ ప్రదక్షిణము చేసి (79), సర్వలోకములు దేవ రాక్షస స్త్రీలు చూచుచుండగా దేవతలకు, బ్రాహ్మణులకు మైథిలి ప్రణమిల్లి (80), అంజలించి అగ్ని సమీపమునకు ఏగుచు ఈ మాట చెప్పెను - ''నా హృదయము ఏనాడు రాఘవునిదప్ప అన్యము నెరుగనిదైనచో ఆ లోకసాక్షి నన్ను రక్షించుగాక! అగ్ని సర్వవిధముల రక్షించుగాక!''. ఇట్లుచెప్పి సీత అగ్నికి ప్రదక్షిణము చేసి (81-82), జ్వలించు అగ్నిగర్భము లోనికి నిర్భయహృదయురాలై ప్రవేశించెను (83).

సిద్ధులు భూతగణములు సీత అట్లు మహాగ్ని జ్వాల ప్రవేశించుట చూచి, మిక్కిలి ఆర్తి చెంది పరస్పరము ఇట్లు చెప్పుకొనిరి - ''అహో! తన లక్ష్మీ స్వరూపమగు ఈ సీతను సర్వజ్ఞుడైన రాముడు ఎట్లు పరిత్యజించెనో!'' (84).

ఇది శ్రీమదధ్యాత్మరామాయణాంతర్గత ఉమామహేశ్వరసంవాదములో యుద్ధకాండ ద్వాదశసర్గము ||12||

---- ★★★★ ----

ఓమ్

# త్రయోదశ సర్గము

## అగ్నిదేవుని ప్రత్యక్షము - దేవకృత శ్రీరామస్తుతి - అయోధ్యానగర ప్రయాణము

### శ్రీమహాదేవ ఉవాచ

తతః శక్రః సహస్రాక్షో యమశ్చ వరుణస్తథా,
కుబేరశ్చ మహాతేజాః పినాకీ వృషవాహనః. 1

బ్రహ్మా బ్రహ్మవిదాం శ్రేష్ఠో మునిభిః సిద్ధచారణైః,
ఋషయః పితరః సాధ్యా గంధర్వాప్సరసోరగాః. 2

ఏతే చాన్యే విమానాగ్ర్యైరాజగ్ముర్యత్ర రాఘవః,
అబ్రువన్ పరమాత్మానం రామం ప్రాంజలయశ్చ తే. 3

కర్తా త్వం సర్వలోకానాం
సాక్షీ విజ్ఞానవిగ్రహః,
వసూనామష్టమోఽసి త్వం
రుద్రాణాం శంకరో భవాన్. 4

ఆదికర్తాసి లోకానాం బ్రహ్మా త్వం చతురాననః,
అశ్వినౌ ఘ్రాణభూతౌ తే చక్షుషీ చంద్రభాస్కరౌ. 5

లోకానామాదిరంతోఽసి
నిత్య ఏకః సదోదితః,
సదా శుద్ధః సదా బుద్ధః
సదా ముక్తోఽగుణోఽద్వయః. 6

త్వన్మాయాసంవృతానాం త్వం భాసి మానుషవిగ్రహః,
త్వన్నామ స్మరతాం రామ సదా భాసి చిదాత్మకః. 7

రావణేన హృతం స్థానమస్మాకం తేజసా సహ,
త్వయాద్య నిహతో దుష్టః పునః ప్రాప్తం పదం స్వకమ్. 8

ఏవం స్తువత్సు దేవేషు బ్రహ్మా సాక్షాత్పితామహః,
అబ్రవీత్ప్రణతో భూత్వా రామం సత్యపథే స్థితమ్. 9

శ్రీమహాదేవుడు ఇట్లనెను - ఓ పార్వతీ! ఆ సమయమున సహస్రాక్షుడు ఇంద్రుడు, యముడు, వరుణుడు, కుబేరుడు, గొప్ప తేజశ్శాలి, పినాకపాణి, వృషభవాహనుడగు శంకరుడు (1),ముని సిద్ధచారణులతో కూడిన బ్రహ్మవిదులలో శ్రేష్ఠుడు బ్రహ్మ, ఋషులు, పితరులు, సాధ్యులు, గంధర్వులు, అప్సరసలు, నాగులు, ఇంకను అనేకులు ఇతరులు శ్రేష్ఠ విమానములలో, రాఘవుడున్నచోటికి కదలివచ్చిరి. పరమాత్ముడగు రామునికి వారందరు అంజలించి ఇట్లు చెప్పిరి (2-3).

''సర్వలోకములకు కర్తవు నీవు. సాక్షివి. విజ్ఞాన మూర్తివి. వసువులలో ఎనిమిదవవాడవు. రుద్రులలో శంకరుడవు (4). లోకములకు తొలికర్తవు నీవు. చతుర్ముఖ బ్రహ్మవు నీవే! అశ్వినులు నీకు ఘ్రాణేంద్రియము. కన్నులు చంద్రసూర్యులు. లోకములకు ఆద్యంతములు నీవు. నిత్యుడవు. సజాతీయ విజాతీయ స్వగతభేద రహితుడవు. నిత్యప్రకాశ స్వరూపుడవు. నిత్యశుద్ధుడవు, బుద్ధుడవు, ముక్తుడవు, నిర్గుణుడవు, అద్వయుడవు (6). నీ మాయచే నీవే ఆచ్ఛాదింపబడి మానుషరూపిగా అగుపడెదవు. నీ నామమును సదా స్మరించువారికి రామచంద్రా! నీవు చిదాత్మకుడవుగా భాసించెదవు (7).

''ఈ రావణునిచేత మా తేజస్సులతో సహా, స్థానములు కూడ అపహరించబడినవి. నీచేత నాతడు ఇపుడు వధింపబడినాడు. మేము మా మా పదములను తిరిగి పొందితిమి (8)''.

ఈ విధముగా దేవతలు స్తుతించుచుండగా, సాక్షాత్తుగా పితామహుడు బ్రహ్మ సత్యపథమునందు స్థిరుడై నిలచు రామునికి నమస్కరించి, ఇట్లనెను - ''సమస్త ప్రాణులకు స్థితికి కారణభూతుడవు, ఆత్మజ్ఞానవిదులచేత హృదయములందు ధ్యానింపబడు వాడవు,

బ్రహ్మోవాచ

వందే దేవం విష్ణుమశేషస్థితిహేతుం
త్వామధ్యాత్మజ్ఞానిభిరంతర్హృది భావ్యమ్.
హేయాహేయద్వంద్వవిహీనం పరమేకం
సత్తామాత్రం సర్వహృదిస్థం దృశిరూపమ్. 10

ప్రాణాపానౌ నిశ్చయబుద్ధ్యా హృది రుద్ధ్వా
ఛిత్త్వా సర్వం సంశయబంధం విషయౌఘాన్.
పశ్యంతీశం యం గతమోహా యతయస్తం
వందే రామం రత్నకిరీటం రవిభాసమ్. 11

మాయాతీతం మాధవమాద్యం జగదాదిం
మానాతీతం మోహవినాశం మునివంద్యమ్.
యోగిధ్యేయం యోగవిధానం పరిపూర్ణం
వందే రామం రంజితలోకం రమణీయమ్. 12

భావాభావప్రత్యయహీనం భవముఖ్యై-
ర్యోగాసక్తైరర్చితపాదాంబుజయుగ్మమ్.
నిత్యం శుద్ధం బుద్ధమనంతం ప్రణవాఖ్యం
వందే రామం వీరమశేషాసురదావమ్. 13

త్వం మే నాథో నాథితకార్యాఖిలకారీ
మానాతీతో మాధవరూపోఽఖిలధారీ.
భక్త్యా గమ్యో భావితరూపో భవహారీ
యోగాభ్యాసైర్భావితచేతః సహచారీ. 14

త్వామాద్యంతం లోకతతీనాం పరమీశం
లోకానాం నో లౌకికమానైరధిగమ్యమ్.
భక్తిశ్రద్ధాభావసమేతైర్భజనీయం
వందే రామం సుందరమిందీవరనీలమ్. 15

రాగద్వేషములను ద్వంద్వములు లేనివాడవు. పరముడవు, అద్వితీయుడవు, సత్తామాత్రుడవు, సర్వహృదయములందు ఉండువాడవు, జ్ఞాన(సాక్షి) రూపుడవు విష్ణుభగవానుడవు అగు రాముడవైన నీకు నమస్కరించెదను (10).

''మోహరహితులగువారలు నిశ్చితమగు బుద్ధి ద్వారా ప్రాణమును అపానమును తమ హృదయముల నిరోధించి, ప్రయత్నశీలురై తమ సమస్త బంధములు సంశయములు విషయవాసనలు ఛేదించుకొని, ఏ ఈశ్వరుని దర్శింతురో అట్టి రత్నకిరీటమండితుని, సూర్య సమ భాసమానుడగు రామచంద్రునికి నమస్కరింతును (11).

''రాముని, మాయాతీతుని, మాధవుని, ఆద్యుని, జగత్కారణుని, అప్రమేయుని, మోహవినాశకుని, మునివంద్యుని, యోగిధ్యేయుని, యోగవిధాయకుని, పరిపూర్ణుని, లోకరంజితుని, రమణీయుని, రాముని నమస్కరించెదను (12).

ఉనికి, లేమి యను ప్రత్యయములు లేనివాడు, యోగాసక్తులు, శంకరాది ముఖ్యులచే అర్చించబడిన పాద యుగళుడు, నిత్యుడు, శుద్ధుడు, బుద్ధుడు అనంతుడు, ప్రణవాఖ్యుడు, వీరుడు, సకల రాక్షస నిరాసకుడు రామునకు నమస్కరించెదను (13).

''స్వామీ! నీవే నా నాథుడవు (నియామకుడవు). ప్రార్థించబడి సకలకార్యములను సాధించువాడవు, దేశకాల వస్తువులతో అపరిచ్ఛిన్నుడవు, మాధవరూపుడవు, అఖిల జీవధారకుడవు, భక్త్యుపాయ సాధ్యుడవు, భావిత సకల రూపుడవు, భవహరుడవు, యోగాభ్యాసశీలురగు శుద్ధ చిత్తులకు సహచరుడవు (14).

''రామా! సుందరరూపా! ఇందీవర నీలకల్పా! లోక సమూహములకు నీవే ఆద్యుడవు, నీవే అంత్యము. పరముడవు, సర్వలోకమహేశ్వరుడవు. లౌకిక ప్రమాణాతీతుడవు. భక్తి శ్రద్ధలు మనసున నిండినవారిచే సేవించబడువాడవు (15).

కో వా జ్ఞాతుం త్వామతిమానం గతమానం
మాయాసక్తో మాధవ శక్తో మునిమాన్యమ్,
వృందారణ్యే వందితవృందారకవృందం
వందేరామం భవముఖవంద్యం సుఖకందమ్. 16

నానాశాస్త్రైర్వేదకదంబైః ప్రతిపాద్యం
నిత్యానందంనిర్విషయజ్ఞానమనాదిమ్
మత్సేవార్థం మానుషభావం ప్రతిపన్నం
వందేరామం మరకతవర్ణం మథురేశమ్. 17

శ్రద్ధాయుక్తో యః పఠతీమం స్తవమాద్యం
బ్రాహ్మం బ్రహ్మజ్ఞానవిధానం భువి మర్త్యః,
రామం శ్యామం కామితకామప్రదమీశం
ధ్యాత్వా ధ్యాతా పాతకజాలైర్విగతః స్యాత్. 18

శ్రుత్వా స్తుతిం లోకగురోర్విభావసుః
స్వాంకే సమాదాయ విదేహపుత్రికామ్,
విభ్రాజమానాం విమలారుణద్యుతిం
రక్తాంబరాం దివ్యవిభూషణాన్వితామ్. 19

ప్రోవాచ సాక్షీ జగతాం రఘూత్తమం
ప్రపన్నసర్వార్తిహరం హుతాశనః,
గృహాణ దేవీం రఘునాథ జానకీం
పురా త్వయా మయ్యవరోపితాం వనే. 20

విధాయ మాయాజనకాత్మజాం హరే
దశాననప్రాణవినాశనాయ చ,
హతో దశాస్యః సహ పుత్రబాంధవై-
ర్నిరాకృతోఽనేన భరో భువః ప్రభో. 21

తిరోహితా సా ప్రతిబింబరూపిణీ
కృతా యదర్థం కృతకృత్యతాం గతా
తతోఽతిహృష్టం పరిగృహ్య జానకీం
రామః ప్రహృష్టః ప్రతిపూజ్య పావకమ్. 22

నీకు నమస్కారము!

"మాధవా! ప్రత్యక్షాది ప్రమాణములకు అతీతుడవు, నివూరరహితుడవు. కావున మాయాసక్తుడగువాడు నిన్నెట్టుల ఎఱుగగలడు? మునిమాన్యుడవు. బృందావనమున సకలదేవతలచే స్తుతింపబడినవాడవు. శంకరాదులచే స్తూయమానుడవు. ఆనందఘన స్వరూపుడవు. రామా! నీకు నమస్కారము (16).

"రామా! మరకత మణివర్ణా! మథురానాథా![1] నీవు నానాశాస్త్రములచేత, వేదముల చేత ప్రతిపాద్యుడవు. నిత్యానందుడవు. విశుద్ధ జ్ఞానస్వరూపుడవు. అనాదివి. మా కార్యము సిద్ధింపచేయుటకై మానవ రూపమున అవతరించిన స్వామీ! నమస్కారము (17)"

బ్రహ్మజ్ఞాన విధాయకము, శ్రేష్ఠమగు ఈ బ్రహ్మ స్తవమును శ్రద్ధాయుక్తుడై పఠించు భూమండలమందలి మానవుడు కామితకామప్రదుని, ఈశుని, శ్యామలవర్ణుని, రాముని ధ్యానించి, పఠించినవాడు స్వామి అనుగ్రహమున సమస్త పాతకములనుండి దూరమగును (18).

లోకగురువగు బ్రహ్మ చేసిన ఈ స్తుతి విని అగ్నిదేవుడు కాంతితో ప్రకాశించునది, విమల అరుణ ద్యుతి కలిగినది, రక్తాంబరములు, దివ్యాభరణములు ధరించినదియు అగు వైదేహిని తన ఒడియందుంచుకొని (ప్రత్యక్షమై) (19),

జగత్తునకు సాక్షి, ప్రపన్నార్తిహరుడు అగు రామునితో అగ్ని ఇట్లనెను - "రఘునాథా! నీవింతకు ముందు వనములో నా యందు న్యాసముగా నుంచిన జానకీదేవిని తీసికొనుము (20)".

"ఓ ప్రభూ! హరీ! రావణుని ప్రాణహరణకై మాయాసీతను కల్పించి, దశాస్యుని సపుత్ర బాంధవముగా నిరాసము చేసి, భూభారమును అపనయించితివికదా! (21). దేనికొరకై నీవు ప్రతిబింబ రూపిణిగా సీతను కల్పించితివో ఆమె కృతకృత్యురాలై, తిరోహితమైనది" అని చెప్పగా రాముడు అతి సంతోషముతో జానకిని తీసికొని, అగ్నిని బాగుగా పూజించెను (22).

1 రామావతారమున మధురానగరాధిపతి లవణాసురుడు. అతనిని వధించి శత్రుఘ్నుడు రాజగును. ఉత్తరకాండలో యీ సన్నివేశము కానవచ్చును. కృష్ణావతార కాలములో కృష్ణుడు ఆవిర్భవించినది మధురానగరమే. ఇట రామకృష్ణులకు అభేదము సూచింపబడినది.

స్వాంకే సమావేశ్య సదానపాయినీం
శ్రియం త్రిలోకీజననీం శ్రియః పతిః.
దృష్ట్వాథ రామం జనకాత్మజాయుతం
శ్రియా స్ఫురంతం సురనాయకో ముదా.
భక్త్యా గిరా గద్గదయా సమేత్య
కృతాంజలిః స్తోతుమథోపచక్రమే. 23

నిత్యానపాయని, త్రిలోకజనని యగు లక్ష్మిని (జానకిని) లక్ష్మీపతియగు రాముడు తన ఒడియందు కూర్చుండబెట్టుకొనెను. జానకీయుతుడై లక్ష్మీవైభవముతో ప్రకాశించెడు రామచంద్రునిగాంచి, సురనాయకుడు దేవేంద్రుడు ఆనందము చెంది, మాటల గాద్గదికమొదవ అంజలించి భక్తితో స్తుతించుటకు ఉపక్రమించెను.

ఇంద్ర ఉవాచ

భజేఽహం సదా రామమిందీవరాభం
భవారణ్యదావానలాభాభిధానమ్.
భవానీహృదా భావితానందరూపం
భవాభావహేతుం భవాదిప్రపన్నమ్. 24

ఇంద్రుడిట్లనెను – ''రాముని ఇందీవరశ్యాముని, సంసారమనెడు ఘోరాటవి దహించు అగ్నినాముని, పార్వతీ హృదయమందు ఎల్లపుడు ధ్యానింపబడు ఆనంద రూపుని, ఉనికి లేమి యను భావముల నెరుగనివాని, శంకరాదుల శరణ్యుని రాముని సదా సేవింతును (24).

సురానీకదుఃఖౌఘనాశైకహేతుం
నరాకారదేహం నిరాకారమీడ్యమ్.
పరేశం పరానందరూపం వరేణ్యం
హరిం రామమీశం భజే భారనాశమ్. 25

''సకల దేవతాగణముల దుఃఖనాశక కారణుడు, నరాకారదేహుడు, నిరాకారుడు, వందనీయుడు, పరేశుడు, పరమానందరూపుడు, శ్రేష్ఠుడు, తాపత్రయ హరుడు, ఈశుడు, భూభారనాశకుడు అగు రాముని స్తుతించెదను (25).

ప్రపన్నాఖిలానందదోహం ప్రపన్నం
ప్రపన్నార్తినిఃశేషనాశాభిధానమ్.
తపోయోగయోగీశభావాభిభావ్యం
కపీశాదిమిత్రం భజే రామమిత్రమ్. 26

''శరణాగతులకు సర్వవిధ ఆనందదాయకుడు, సర్వలోకశరణ్యుడు, శరణాగతుల ఆర్తిని పూర్తిగా తొలగించ గల నామధేయుడు. తపస్సుచే, యోగముచే, యోగీశ్వరుల ద్వారా భావించబడువాడు. సుగ్రీవాదులకు స్నేహితుడు, రామరూపియగు సూర్యునికి నమస్కారము (26).

సదా భోగభాజాం సుదూరే విభాంతం
సదా యోగభాజామదూరే విభాంతమ్.
చిదానందకందం సదా రాఘవేశం
విదేహాత్మజానందరూపం ప్రపద్యే. 27

సర్వదా భోగలాలసులైనవారికి అందనియంత దూరమున నుండెడివాడు, సర్వదా యోగశాస్త్ర అధ్యయన శీలురకు అత్యంత సమీపమున ప్రకాశించెడివాడు, చిదానందకందుడు, వైదేహీదేవి ఆనందస్వరూపుడు, రాఘవేంద్రుడు – అతనికి నా నమస్కారము (27). అతనిని శరణు వేడెదను.

మహాయోగమాయావిశేషానుయుక్తో
విభాసీశ లీలానరాకారవృత్తిః
త్వదానందలీలాకథాపూర్ణకర్ణాః
సదానందరూపా భవంతీహ లోకే. 28

''స్వామీ! నీవు నీ మహాయోగమాయా గుణముల యుక్తుడవై నరరూపలీలతో ప్రకాశించెదవు. ఈశా! నీ ఆనందమయములగు లీలాకథనమున నిండిన చెవులు కలవారు ఇహలోకమందే సదానందరూపు లగుదురు (28).

అహం మానపానాభిమత్తప్రమత్తో
న వేదాఖిలేశాభిమానాభిమానః,
ఇదానీం భవత్పాదపద్మప్రసాదాత్
త్రిలోకాధిపత్యాభిమానో వినష్టః. 29

"ప్రభూ! నేను సమ్మానములచే, సోమపానములచే ఉన్మత్తుడనైయుంటిని. అఖిలేశుడనను, దురభిమానమున ఎవరిని లెక్కింపకుండెడివాడను. ఇపుడు నీ పాద పద్మముల అనుగ్రహముచేత త్రిలోకాధిపత్యగర్వము సర్వము ఖర్వమైనది (29).

స్ఫురద్రత్నకేయూరహారాభిరామం
ధరాభారభూతాసురానీకదావమ్,
శరచ్చంద్రవక్త్రం లసత్పద్మనేత్రం
దురావారపారం భజే రాఘవేశమ్. 30

"రాఘవేశా! ప్రకాశించు రత్న కేయూరహారములు ధరించి అందగించెడి రావా! భూభార భూతులగు రాక్షసులనెడు అడవికి దావానల స్వరూపమా! శరత్కాల చంద్రునివంటి మోము గల స్వామీ ! అందమైన పద్మములవంటి నేత్రములు కలవెలతేడా! దుస్తరమాయకు అతీతమైనవాడా! నిన్ను నేను భజింతును (30).

సురాధీశనీలాభ్రనీలాంగకాంతిం,
విరాధాదిరక్షోవధాల్లోకశాంతిమ్,
కిరీటాదిశోభం పురారాతిలాభం
భజే రామచంద్రం రఘూణామధీశమ్. 31

ఇంద్రనీలమణిమేఘమువంటి శ్యామవర్ణముతో ప్రకాశించు స్వామి, విరాధాది రాక్షసుల వధించి లోకములకు శాంతి ప్రసాదించిన స్వామి, కిరీటాది ఆభరణములు శోభించు స్వామి, మహాదేవుని సర్వస్వమగు స్వామి, రఘువంశాధీశుని, రాముని భజింతును (31).

లసచ్చంద్రకోటిప్రకాశాదిపీఠే
సమాసీనమంకే సమాదాయ సీతామ్,
స్ఫురద్ధేమవర్ణాం తడిత్పుంజభాసం
భజే రామచంద్రం నివృత్తార్తితంద్రమ్. 32

"ప్రకాశించు బంగారువన్నె కలిగి, మెరపులు ముద్దకట్టిన కాంతి కలిగిన సీతను అంకమందు కూర్చుండ బెట్టుకొని, కోటిచంద్రుల కాంతితో వెలుగు సింహాసనమున ఆసీనుడైయున్న దుఃఖ ఆలస్యరహితుడగు రామచంద్రునకు నమస్కరించెదను (32)".

తతః ప్రోవాచ భగవాన్
భవాన్యా సహితో భవః,
రామం కమలపత్రాక్షం
విమానస్థో నభః స్థలే. 33

అంతట భవానీసహితుడైన శంకరభగవానుడు ఆకాశమందు విమానమందుండి కమలపత్రాక్షుడగు రామునికి ఇట్లు చెప్పెను - (33)

ఆగమిష్యామ్యయోధ్యాయాం
ద్రష్టుం త్వాం రాజ్యసత్కృతమ్,
ఇదానీం పశ్య పితరమస్య దేహస్య రాఘవః. 34

"నేను అయోధ్యా నగరమునకు వత్తును. రాజ్య పట్టాభిషిక్తుడవగు నిన్ను చూచెదను. ఈ సమయమున ఈ దేహమునందున్న నీకు తండ్రియగు దశరథుని దర్శించుమయ్యా! రాఘవా!" (34).

తతోఽపశ్యద్విమానస్థం రామో దశరథం పురః,
ననామ శిరసా పాదౌ ముదా భ్రాత్రా సహానుజః. 35

అంతట రాముడు ఎదురుగా విమానము నందున్న దశరథుని చూచెను. ఆనందముతో, భక్తితో, తమ్మునితో కూడి శిరసువంచి పాదములకు ప్రణమిల్లెను (35).

ఆలింగ్య మూర్ధ్న్యవఘ్రాయ రామం దశరథోఽబ్రవీత్,
తారితోఽస్మి త్వయా వత్స సంసారాద్దుఃఖసాగరాత్. 36

ఇత్యుక్త్వా పునరాలింగ్య యయౌ రామేణ పూజితః,
రామోఽపి దేవరాజం తం దృష్ట్వా ప్రాహ కృతాంజలిమ్. 37

మత్కృతే నిహతాన్ సంఖ్యే
వానరాన్ పతితాన్ భువి,
జీవయాశు సుధావృష్ట్యా
సహస్రాక్ష మమాజ్ఞయా. 38

తథేత్యమృతవృష్ట్యా తాన్ జీవయామాస వానరాన్,
యే యే మృతా మృధే పూర్వం తే తే సుప్తోత్థితా ఇవ,
పూర్వవద్బలినో హృష్టా రామపార్శ్వముపాయయుః. 39

నోత్థితా రాక్షసాస్తత్ర
పీయూషస్పర్శనాదపి,
విభీషణస్తు సాష్టాంగం
ప్రణిపత్యాబ్రవీద్వచః. 40

దేవ మామనుగృహ్ణీష్వ మయి భక్తిర్యదా తవ,
మంగళస్నానమద్య త్వం కురు సీతాసమన్వితః. 41

అలంకృత్య సహ భ్రాత్రా శ్వో గమిష్యామహే వయమ్,
విభీషణవచః శ్రుత్వా ప్రత్యువాచ రఘూత్తమః. 42

సుకుమారోఽతిభక్తో మే భరతో మామపేక్షతే,
జటావల్కలధారీ స శబ్దబ్రహ్మసమాహితః. 43

కథం తేన వినా స్నానమలంకారాదికం మమ,
అతః సుగ్రీవముఖ్యాం స్త్వం పూజయాశు విశేషతః. 44

పూజితేషు కపీంద్రేషు పూజితోఽహం న సంశయః,
ఇత్యుక్తో రాఘవేణాశు స్వర్ణరత్నాంబరాణి చ. 45

దశరథుడు, రాముని ఆలింగనము చేసికొని మూర్ధమును అఘ్రాణించి ఇట్లనెను - ''వత్సా! నీచేత సంసారరూపి, దుఃఖసాగరమునుండి తరింపబడితిని నాయనా!'' (36). ఇట్లు చెప్పి మరల ఆలింగనము చేసికొని రామునిచే పూజింపబడి వెడలిపోయెను. అంతట రాముడు అంజలిబద్ధుడైన దేవేంద్రుని చూచి యిట్లనెను (37).

''సహస్రాక్షా! నాకొరకై యుద్ధమందు వధింపబడి, నేలకొరిగిన వానరులందరిని అమృతము కురిపించి వేగమే నా ఆజ్ఞగా వారిని బ్రతికింపుము (38)''

''అటులనే యగుగాక!'' అనుచు దేవేంద్రుడు అమృతవృష్టి కురిపించి వానరులనందర జీవింపచేసెను. ఇంతకుముందు ఎవరెవరు యుద్ధమున చంపబడిరో వారందరు నిద్రనుండి లేచినవారివలె, పూర్వమువలెనే సంపూర్ణమగు బలముతో అత్యంత సంతోషముతో రాముని సన్నిధి చేరిరి (39). కాని అమృతస్పర్శ కలిగినను రాక్షసులు మాత్రము జీవించి తిరిగిరాలేదు.[1] అంతట విభీషణుడు సాష్టాంగపడి ఈ మాట చెప్పెను (40)- ''దేవా! నాయందలి ప్రేమదిచే నన్ను అనుగ్రహింపుము. సీతాసమన్వితుడవై ఇపుడు మంగళస్నానమాచరింపుము (41). సోదరునితో కూడి అలంకరించుకొని రేపు మన మందరము వెళ్లెదము''. విభీషణుని మాటలువిని రఘూత్తముడు సమాధానము చెప్పెను - ''విభీషణా! అట సుకుమారుడు, అత్యంత భక్తుడు, జటావల్కలధారి, నిరంతరము ప్రణవబ్రహ్మను (నన్నే) ధ్యానించువాడు అగు భరతుడు నాకై ఎదురు చూచుచుండును (42-43). అతడు లేకుండ నాకు మాత్రము స్నానము, అలంకారము మొదలగునవి ఎట్లు? అందువలన నీవు వెంటనే సుగ్రీవాది వానరవీరులను విశేషముగా గౌరవింపుము. వారందరు పూజింపబడగా, నేను పూజించబడినట్లే. ఇది నిస్సంశయము''. ఇట్లు రాఘవునిచే చెప్పబడి, వెంటనే బంగారము, రత్నములు, వస్త్రములను (44-45),

[1] దీనికి రెండువిధముల సమాధానమున్నది. (1) భగవదిచ్ఛానుసారము (రాముని ఆజ్ఞ ప్రకారము) వానరులే బ్రతికిరి. (2) రామబాణఘాతికి మరణించిన రాక్షసులు ముక్తులైరి కదా! ముక్తులైనవారు అమృతస్పర్శమున్నను తిరిగి భూమిపై జన్మించరు.

వవర్ష రాక్షసశ్రేష్ఠో యథాకామం యథారుచి,
తతస్తాన్పూజితాన్దృష్ట్వా రామో రత్నైశ్చ యూథపాన్. 46

అభినంద్య యథాన్యాయం విససర్జ హరీశ్వరాన్,
విభీషణసమానీతం పుష్పకం సూర్యవర్చసమ్. 47

ఆరురోహ తతో రామస్తద్విమానమనుత్తమమ్,
అంకే నిధాయ వైదేహీం లజ్జమానాం యశస్వినీమ్. 48

లక్ష్మణేన సహ భ్రాత్రా విక్రాంతేన ధనుష్మతా,
అబ్రవీచ్చ విమానస్థః శ్రీరామః సర్వవానరాన్. 49

సుగ్రీవం హరిరాజం చ అంగదం చ విభీషణమ్,
మిత్రకార్యం కృతం సర్వం భవద్భిః సహ వానరైః. 50

అనుజ్ఞాతా మయా సర్వే యథేష్టం గంతుమర్హథ,
సుగ్రీవ ప్రతియాహ్యాశు కిష్కింధాం సర్వసైనికైః. 51

స్వరాజ్యే వస లంకాయాం మమ భక్తో విభీషణ,
న త్వాం ధర్షయితుం శక్తాః సేంద్రా అపి దివౌకసః. 52

అయోధ్యాం గంతుమిచ్ఛామి రాజధానీం పితుర్మమ,
ఏవముక్తాస్తు రామేణ వానరాస్తే మహాబలాః. 53

ఊచుః ప్రాంజలయః సర్వే రాక్షసశ్చ విభీషణః,
అయోధ్యాం గంతుమిచ్ఛామస్త్వయా సహ రఘూత్తమ. 54

దృష్ట్వా త్వామభిషిక్తం తు కౌసల్యామభివాద్య చ,
పశ్చాద్వృణీమహే రాజ్యమనుజ్ఞాం దేహి నః ప్రభో. 55

రామస్తథేతి సుగ్రీవవానరైః సవిభీషణః,
పుష్పకం సహనూమాంశ్చ శీఘ్రమారోహ సాంప్రతమ్. 56

ఏయే వానరులు ఏయే విధముల కోరుకొనిరో, వారివారి అభిరుచులను అనుసరించి విభీషణుడు పుష్కలముగా ఇచ్చెను. అట్లు సేనాపతులందరు రత్నములతో (శ్రేష్ఠమగు వస్తువులతో) పూజింపబడుట చూచి రాముడు (46), హరీశ్వరులనందరిని అభినందించి, యథావిధిగా వారిని వీడ్కొలిపెను. ఇంతలో సూర్యకాంతి గల పుష్పకవిమానము విభీషణునిచే కొనిరాబడినది (47).

అంతట రాముడు యశస్వినియగు వైదేహి సిగ్గుదొంతరలలో నుండగా, అంకమందిడుకొని, ఉత్తమ మగు పుష్పకవిమానమును అధిరోహించెను. పరాక్రమశాలి, ధనుర్ధారులలో శ్రేష్ఠుడు, అతని సోదరుడు లక్ష్మణుడును ప్రక్కనే ఉండెను. విమానమందుండి శ్రీరాముడు సర్వవానరులతో (48-49), వానరరాజు సుగ్రీవునితో, అంగదునితో, విభీషణునితో ఇట్లు చెప్పెను - ''సర్వవానరులతో మీచేత మిత్రకార్యము సర్వము నెరవేరినది (50). నాచే అనుమతింపబడి, మీ అందరు యథేష్టముగా వెడలవచ్చును. సుగ్రీవా! సర్వసైనికులతో కిష్కింధకు త్వరగా పొమ్ము. నీ రాజ్యమునందు, ఈ లంకయందు విభీషణా! నా భక్తియుతుడవై నివసింపుము. ఇంద్ర సహితులైన దేవతలు సహితము నిన్ను పీడింప జాలరు (51-52). నా తండ్రి రాజధానియగు అయోధ్యా నగరమునకు నేను వెళ్లగోరుచున్నాను''.

ఈ మాటలు చెప్పగానే రామునితో బలశాలులు అగు వానరులు అందరూ (53), విభీషణుడు కూడా, అంజలించి చెప్పిరి - ''రఘూత్తమా! మేమందరము నీతో అయోధ్య రావలయునని కోరుచుంటిమి. నిన్ను రాజ్యాభిషిక్తునిగా చూచి, కౌసల్యామాతకు నమస్కరించి, తిరిగి మా మా రాజ్యములు చేరుకొందుము. ప్రభూ! మాకు అనుజ్ఞ నిమ్ము'' (54-55).

రాముడు 'అట్లే'యని ''సుగ్రీవా! వానరులు, విభీషణుడు, హనుమ మొదలగు అందరు వెంటనే పుష్పకము అధిరోహింపుడు'' అనెను (56). అంతట సుగ్రీవుడు తన

తతస్తు పుష్పకం దివ్యం సుగ్రీవః సహ సేనయా
విభీషణశ్చ సామాత్యః సర్వే చారురుహుర్ద్రుతమ్. 57

సైన్యముతో, విభీషణుడు తన అందరు మంత్రులతో, అందరును పుష్పకమును వెంటనే అధిరోహించిరి (57).

తేష్వారూఢేషు సర్వేషు కౌబేరం పరమాసనమ్,
రాఘవేణాభ్యనుజ్ఞాతముత్పపాత విహాయసా. 58

అటుల అందరూ ఆరోహించగనే, కుబేరుని వాహనమగు పుష్పకము (రాముని సంకల్పబలమున అంతమందికి తగిన స్థలముండునటుల వ్యాపించి) రాఘవుని ఆజ్ఞ పొంది ఆకాశమునకు ఎగిరెను (58).

ఖగా తేన విమానేన
హంసయుక్తేన భాస్వతా.
ప్రహృష్టశ్చ తదా రామః
చతుర్ముఖ ఇవాపరః. 59

హంసలతో కూడియున్న ప్రకాశించెడు ఆ విమానమునందు రాముడు అపరచతుర్ముఖుని వలె ప్రకాశించెను (59).

తతో ఖగా భాస్కరబింబతుల్యం
కుబేరయానం తపసాఽనులబ్ధమ్,
రామేణ శోభాం నితరాం ప్రపేదే
సీతాసమేతేన సహానుజేన. 60

సీతా సమేతుడై, రామానుజుడు వెంటనంటి రాగా, వెలిగెడి రాముని సౌందర్యముచేత, కుబేరునికి తపఃఫలముగా లభించిన భాస్కర ప్రభలుగల పుష్పకము మరింత అందమును పొందెను (60).

ఇది శ్రీమదధ్యాత్మరామాయణాంతర్గత ఉమామహేశ్వరసంవాదములో
యుద్ధకాండ త్రయోదశ సర్గము ॥13॥

---- ★★★★ ----

# చతుర్దశ సర్గము

## అయోధ్యానగరమునకు మరలివచ్చుట - భరత సమాగమము

శ్రీమహాదేవ ఉవాచ

పాతయిత్వా తతశ్చక్షుః సర్వతో రఘునందనః,
అబ్రవీన్మైథిలీం సీతాం రామః శశినిభాననామ్. 1

త్రికూటశిఖరాగ్రస్థాం పశ్య లంకాం మహాప్రభామ్,
ఏతాం రణభువం పశ్య మాంసకర్దమపంకిలామ్. 2

అసురాణాం ప్లవంగానామత్ర వైశసనం మహత్,
అత్ర మే నిహతః శేతే రావణో రాక్షసేశ్వరః. 3

కుంభకర్ణేంద్రజిన్ముఖ్యాః సర్వే చాత్ర నిపాతితాః
ఏష సేతుర్మయా బద్ధః సాగరే సలిలాశయే. 4

ఏతచ్చ దృశ్యతే తీర్థం సాగరస్య మహాత్మనః,
సేతుబంధమితి ఖ్యాతం త్రైలోక్యేన చ పూజితమ్. 5

ఏతత్పవిత్రం పరమం దర్శనాత్పాతకాపహమ్,
అత్ర రామేశ్వరో దేవో మయా శంభుః ప్రతిష్ఠితః. 6

అత్ర మాం శరణం ప్రాప్తో మంత్రిభిశ్చ విభీషణః
ఏషా సుగ్రీవనగరీ కిష్కింధా చిత్రకాననా. 7

తత్ర రామాజ్ఞయా తారాప్రముఖా హరియోషితః,
ఆనయామాస సుగ్రీవః సీతాయాః ప్రియకామ్యయా. 8

తాభిః సహోత్థితం శీఘ్రం విమానం ప్రేక్ష్య రాఘవః,
ప్రాహ చాద్రిమృష్యమూకం పశ్య వాల్యత్ర మే హతః. 9

ఏషా పంచవటీ నామ రాక్షసా యత్ర మే హతాః,
అగస్త్యస్య సుతీక్ష్ణస్య పశ్యాశ్రమపదే శుభే. 10

ఏతే తే తాపసాః సర్వే దృశ్యంతే వరవర్ణిని,
అసౌ శైలవరో దేవి చిత్రకూటః ప్రకాశతే. 11

అత్ర మాం కైకయీపుత్రః
ప్రసాదయితుమాగతః,
భరద్వాజాశ్రమం పశ్య
దృశ్యతే యమునాతటే. 12

శ్రీమహాదేవుడిట్లనెను - ''ఓ పార్వతీ! అనంతరము అన్నివంకల దృష్టిని సారించుచు రఘు నందనుడు చంద్రముఖియగు మైథిలి సీతతో యిట్లనెను (1) - త్రికూటగిరిపై నెలకొన్న ప్రభాభాసమానమైన లంకాపురిని చూడుము. ఈ రణరంగము మాంసమయమై పంకిలమై యున్నది, చూడుము. వానరులకు రాక్షసులకు ఇక్కడనే ఘోరముగా పోరు జరిగినది. ఇక్కడనే నాచే రాక్షసరాజు రావణుడు వధింపబడి, నేలకొరిగినాడు (2-3). కుంభకర్ణ, ఇంద్రజిత్తు మొదలగు రాక్షసవీరులు అందరూ ఇక్కడే అసువులు బాసినారు. జలపూర్ణమగు ఈ సాగరమందు ఇక్కడ నాచే సేతువు నిర్మించబడినది (4). ఇది సేతుబంధమను పేర త్రిలోకములందు పూజింప బడుచు కనవచ్చుచున్న సాగర తీర్థము (5). ఇది పవిత్రము, శ్రేష్ఠము దర్శనముచేతనే పాపములు హరింపగలుగునది. ఇచ్చటనే రామేశ్వరుడనుపేర శంకర భగవానుడు నాచే స్థాపించబడినాడు (6). ఇక్కడ మంత్రులతో వచ్చిన విభీషణుడు నావద్ద శరణు పొందినాడు. ఇదియే చిత్రములగు అడవులు నిండిన సుగ్రీవుని నగరము కిష్కింధ (7)''

అంతట సుగ్రీవుడు సీతాదేవి ప్రీతికొరకు, రామాజ్ఞచే తార మొదలగు వానరస్త్రీలను తీసికొనివచ్చెను. వారందరితో వేగమే విమానము ఆకసమున కెగిరెను. అపుడు రాఘవుడు సీతతో యిట్లు చెప్పెను - ''చూడు ఇది ఋష్యమూకాద్రి. వాలి ఇచ్చటనే నాచేత హతుడైనాడు (8-9). ఇదియే పంచవటి. ఇచటనే రాక్షసులు నాచేత మడిసిరి. శుభాననా! ఇవి అగస్త్య, సుతీక్ష్ణ మహర్షుల ఆశ్రమపదములు (10). వరవర్ణినీ! వీరే తాపసులు, అంతటా కనిపించుచున్నారు. ఇదిగో ఈ పర్వతముపై చిత్రకూటము శోభించుచున్నది (11). ఇక్కడే కదా! నన్ను అనుగ్రహింపచేసికొనుటకు కైకేయపుత్రుడు వచ్చినాడు! యమునాతటిలో భరద్వాజ ఆశ్రమము కనవచ్చుచున్నది చూడుము! (12).

ఏషా భాగీరథీ గంగా దృశ్యతే లోకపావనీ,
ఏషా సా దృశ్యతే సీతే సరయూర్యూపమాలినీ. 13

ఏషా సా దృశ్యతేఽయోధ్యా ప్రణామం కురు భామిని,
ఏవం క్రమేణ సంప్రాప్తో భరద్వాజాశ్రమం హరిః. 14

పూర్ణే చతుర్దశే వర్షే పంచమ్యాం రఘునందనః,
భరద్వాజం మునిం దృష్ట్వా వవందే సానుజః ప్రభుః. 15

పప్రచ్ఛ మునిమాసీనం వినయేన రఘూత్తమః,
శృణోషి కచ్చిద్భరతః కుశల్యాస్తే సహానుజః. 16

సుభిక్షా వర్తతేఽయోధ్యా జీవంతి చ హి మాతరః,
శ్రుత్వా రామస్య వచనం భరద్వాజః ప్రహృష్టధీః. 17

ప్రాహ సర్వే కుశలినో భరతస్తు మహామనాః
ఫలమూలకృతాహారో జటావల్కలధారకః. 18

పాదుకే సకలం న్యస్య రాజ్యం త్వాం సుప్రతీక్షతే,
యద్యత్కృతం త్వయా కర్మ దండకే రఘునందన. 19

రాక్షసానాం వినాశం చ సీతాహరణపూర్వకమ్,
సర్వం జ్ఞాతం మయా రామ తపసా తే ప్రసాదతః. 20

త్వం బ్రహ్మ పరమం సాక్షాదాదిమధ్యాంతవర్జితః,
త్వమగ్రే సలిలం సృష్ట్వా తత్ర సుప్తోఽసి భూతకృత్. 21

నారాయణోఽసి విశ్వాత్మన్నరాణామంతరాత్మకః
త్వన్నాభికమలోత్పన్నో బ్రహ్మా లోకపితామహః. 22

అతస్త్వం జగతామీశః సర్వలోకనమస్కృతః
త్వం విష్ణుర్జానకీ లక్ష్మీః శేషోఽయం లక్ష్మణాభిధః. 23

ఆత్మనా సృజసీదం త్వమాత్మన్యేవాత్మమాయయా
న సజ్జసే నభోవత్త్వం చిచ్ఛక్త్యా సర్వసాక్షికః. 24

ఇదియే భగీరథుని వలన దివినుండి భువికి జారిన గంగానది, లోకపావని. ఇట సరయూనది - తీరమునందలి యజ్ఞయూపముల వరుసలు కనబడు చున్నవి (13). ఇక్కడ అదిగో! అయోధ్య కనిపించు చున్నది. భామినీ! నమస్కరించుము''. ఈ విధముగా క్రమముగా రాముడు భరద్వాజాశ్రమము చేరెను (14).

పదునాల్గు సంవత్సరములు పూర్తి అయిన తరువాత, పంచమినాడు ప్రభువగు రఘునాథుడు సానుజుడై భరద్వాజమునిని చూచి నమస్కరించెను (15). మునీశ్వరుడు ఆసీనుడైయుండగా రఘూత్తముడు వినయముతో ఇట్లడిగెను - ''మా తమ్ముడు శత్రుఘ్న సమేతుడైన భరతుని క్షేమము మీరేమైన వింటిరా (16)? అయోధ్య సుభిక్షముగనే యున్నది కదా! తల్లులు జీవించియేయున్నారు కదా!'' రాముని మాట విని, సంతోష మనస్కుడైన భరద్వాజుడు (17) ఇట్లనెను - ''అందరు కుశలమే! మహామనస్వి భరతుడు ఫలమూలాదులు ఆహారముగా జటావల్కలధారియై (18), పాదుకలయందే సకల రాజ్యభారము ఉంచి, నీకొరకే పూర్ణముగా ఎదురుచూచుచున్నాడు. రఘునందనా! దండకము నందు నీచేత చేయబడిన పని (19), రాక్షస నిరాసము, సీతాహరణము అన్నియు నీ యనుగ్రహమువలన లభించిన తపోబలమువలన అంతయు నేనెరింగితిని (20). సాక్షాత్తు నీవే పరబ్రహ్మవు. ఆది మధ్యాంతములు లేనివాడవు. నీవు ముందు నీటినిసృష్టించి అందు శయనింతువు. భూతకోటికి నీవు సృష్టికర్తవు (21). నీవు నారాయణుడవు. విశ్వాత్మవు. నరులలో అంతర్యామివి. నీ నాభియందు పుట్టిన కమలమునుండియే లోకపితామహుడగు బ్రహ్మ ఆవిర్భవించినాడు (22). అందువలన నీవు జగముల నియంతవు. సర్వలోకములచే నమస్కరింపబడువాడవు. నీవు విష్ణుభగవానుడవు. జానకి లక్ష్మి. శేషుడే లక్ష్మణుడు అనుపేర అవతరించినాడు (23). నీవు అధిష్ఠాన రూపమున నీ లోపలనే మాయద్వారా స్వయముగా జగత్తు కల్పన చేయుదువు. కాని ఆకాశమువలె దేనిని అంటక ఉందువు. నీవు నీ చిచ్ఛక్తితో అందరకు సాక్షిగా ఉందువు! (24). రఘునందనా! సమస్త ప్రాణులలో, లోపల వెలుపల

బహిరంతశ్చ భూతానాం త్వమేవ రఘునందన
పూర్ణోఽపి మూఢదృష్టీనాం విచ్ఛిన్న ఇవ లక్ష్యసే. 25

జగత్త్వం జగదాధారస్త్వమేవ పరిపాలకః
త్వమేవ సర్వభూతానాం భోక్తా భోజ్యం జగత్పతే. 26

దృశ్యతే శ్రూయతే యద్యత్స్మర్యతే వా రఘూత్తమ.
త్వమేవ సర్వమఖిలం త్వద్వినాన్యన్న కించన. 27

మాయా సృజతి లోకాంశ్చ స్వగుణైరహమాదిభిః
త్వచ్ఛక్తిప్రేరితా రామ తస్మాత్త్వయ్యుపచర్యతే. 28

యథా చుంబకసాన్నిధ్యాచ్చలన్త్యేవాయసాదయః,
జడాస్తథా త్వయా దృష్టా మాయా సృజతి వై జగత్. 29

దేహద్వయమదేహస్య తవ విశ్వం రిరక్షిషోః,
విరాట్ స్థూలం శరీరం తే సూత్రం సూక్ష్మముదాహృతమ్.
30

విరాజః సంభవంత్యేతే అవతారాః సహస్రశః,
కార్యాంతే ప్రవిశంత్యేవ విరాజం రఘునందన. 31

అవతారకథాం లోకే యే గాయంతి గృణంతి చ,
అనన్యమనసో ముక్తిస్తేషామేవ రఘూత్తమ. 32

త్వం బ్రహ్మణా పురా భూమేర్భారహారాయ రాఘవ,
ప్రార్థితస్తపసా తుష్టస్త్వం జాతోఽసి రఘోః కులే. 33

దేవకార్యమశేషేణ కృతం తే రామ దుష్కరమ్,
బహువర్షసహస్రాణి మానుషం దేహమాశ్రితః. 34

కుర్వన్ దుష్కరకర్మాణి లోకద్వయహితాయ చ,
పాపహారిణీ భువనం యశసా పూరయిష్యసి. 35

ప్రార్థయామి జగన్నాథ పవిత్రం కురు మే గృహమ్,
స్థిత్వాద్య భుక్త్వా సబలః శ్వో గమిష్యసి పత్తనమ్. 36

నుండెడివాడవు. పరిపూర్ణుడవైనను తెలివిలేనివారికి మూఢులకు వేరుగా తోచెదవు (25). ఓ జగత్పతీ! నీవే జగత్తు. జగత్తునకు ఆధారము నీవే! పాలకుడవు నీవే! సమస్త ప్రాణులకు భోక్తవు, భోజ్యము నీవే! (26). రఘుశ్రేష్ఠా! కనవచ్చునది, వినవచ్చునది, స్మరించబడునది నీవే! సర్వమును నీవే! నీకన్న భిన్నము మరొకటి లేదు (27). రామా! నీ శక్తిచే ప్రేరితమై మాయ తన అహంకారాది గుణములతో సమస్త లోకములు సృజించుచున్నది. ఈ కారణమున వీటి రచన నీయందు ఆరోపించబడుచున్నది (28). అయస్కాంతము సన్నిధిలో ఇనుమువంటి జడములు చలనము పొందు రీతిలో నీదృష్టి పడుటచే మాయ జగత్తును సృష్టించుచున్నది (29). విశ్వరక్షణ గావించు కోర్కెతో నీకు దేహము లేకున్నను స్థూల, విరాట్, సూక్ష్మ, సూత్ర దేహములు పొందుదువు (30). రఘునందనా! నీ విరాట్ శరీరము నుండియే వేలకొలది అవతారములు వచ్చుచున్నవి. తమ పని ముగించుకొని నీయందు లీనమగుచున్నవి (31). రఘునాథా! లోకములో అనన్యచిత్తులై ఎవరు నీ అవతారగాథలు గానము చేయుదురో, విందురో వారికి అవశ్యముగా ముక్తి లభించును (32). ఓ రాఘవా! ఒకపుడు బ్రహ్మదేవుడు భూభారము బాపుటకు నిన్ను ప్రార్థించినాడు. అతని తపస్సుచే సంతుష్టుడవై నీవు రఘుకులమునందు అవతరించితివి (33). రామా! దేవతలకు అత్యంత దుష్కరమగు కార్యమును నీవు సాధించితివి. ఇంక నీవెన్నియో వేల సంవత్సరములు మానవదేహమునందుండి, ఇహపరలోక కల్యాణమునకు ఎన్నియో అలౌకికములు, పాపవినాశ కరములగు కార్యములు చేయుచు, సర్వ లోకములను నీ యశస్సుతో పరిపూర్ణము చేసెదరు (34-35). జగన్నాథా! నేడిక్కడ నిలిచి సపరివారముగా భుజించి రేపు పట్టణమును చేరుదురుగాక యని ప్రార్థించు చున్నాను (36)''.

తథేతి రాఘవోఽతిష్ఠత్తస్మిన్నాశ్రమ ఉత్తమే,
ససైన్యః పూజితస్తేన సీతయా లక్ష్మణేన చ. 37

తతో రామశ్చింతయిత్వా ముహూర్తం ప్రాహ మారుతిమ్,
ఇతో గచ్ఛ హనూమంస్త్వమయోధ్యాం ప్రతి సత్వరః.38

జానీహి కుశలీ కచ్చిజ్జనో నృపతిమందిరే,
శృంగవేరపురం గత్వా బ్రూహి మిత్రం గుహం మమ. 39

జానకీలక్ష్మణోపేతమాగతం మాం నివేదయ,
నందిగ్రామం తతో గత్వా భ్రాతరం భరతం మమ. 40

దృష్ట్వా బ్రూహి సభార్యస్య సభ్రాతుః కుశలం మమ,
సీతాపహరణాదీని రావణస్య వధాదికమ్. 41

బ్రూహి క్రమేణ మే భ్రాతుః సర్వం తత్ర విచేష్టితమ్,
హత్వా శత్రుగణాన్సర్వాన్సభార్యః సహలక్ష్మణః. 42

ఉపయాతి సమృద్ధార్థః సహ ఋక్షహరీశ్వరైః,
ఇత్యుక్త్వా తత్ర వృత్తాంతం భరతస్య విచేష్టితమ్. 43

సర్వం జ్ఞాత్వా పునః శీఘ్రమాగచ్ఛ మమ సన్నిధిమ్,
తథేతి హనుమాంస్తత్ర మానుషం వపురాస్థితః. 44

నందిగ్రామం యయౌ తూర్ణం వాయువేగేన మారుతిః,
గరుత్మానివ వేగేన జిఘృక్షన్ భుజగోత్తమమ్. 45

శృంగవేరపురం ప్రాప్య గృహమాసాద్య మారుతిః,
ఉవాచ మధురం వాక్యం ప్రహృష్టేనాంతరాత్మనా. 46

రామో దాశరథిః శ్రీమాన్సఖా తే సహ సీతయా,
సలక్ష్మణస్త్వాం ధర్మాత్మా క్షేమీ కుశలమబ్రవీత్. 47

అనుజ్ఞాతోఽద్య మునినా భరద్వాజేన రాఘవః
ఆగమిష్యతి తం దేవం ద్రక్ష్యసి త్వం రఘూత్తమమ్. 48

ఏవముక్త్వా మహాతేజాః సంప్రహృష్టతనూరుహమ్,
ఉత్పపాత మహావేగో వాయువేగేన మారుతిః. 49

'అట్లే'యని రాఘవుడు ససైన్యవముగా, సీతా లక్ష్మణులతో పూజింపబడుచు, ఆ ఉత్తమాశ్రమములో నిలిచెను (37). అంతట రాముడు ఒక్క ముహూర్తము చింతించి మారుతితో యిట్లు చెప్పెను – ''నీవు వేగమే ఇటనుండి అయోధ్యకు పొమ్ము. రాజభవనమున అందరు క్షేమముగా నున్నారా తెలిసికొనుము. శృంగబేరపురమునకు వెళ్లి, నా మిత్రుడు గుహుని క్షేమ మడుగుము (38–39). నేను జానకీ లక్ష్మణులతో వచ్చితినని చెప్పుము. నందిగ్రామమునకు పోయి నా తమ్ముడు భరతుని చూచి, సీతా లక్ష్మణ సమేతుడనగు నా కుశలము వినిపింపుము. సీతాహరణము మొదలు రావణవధ పర్యంతము జరిగిన చరిత్రమును అంతయు క్రమముగా భరతునకు తెలియ చెప్పుము. శత్రుగణముల సంహరించి భార్యతో, తమ్మునితో కృతార్థుడనై భల్లూక, వానరసమేతుడనై, నేను వచ్చుచున్నానను వార్త చెప్పుము. ఇట్లు చెప్పి, అక్కడి వృత్తాంతమును, భరతుని ప్రవర్తనను అంతయు తెలిసికొని వేగమే తిరిగివచ్చి నా సన్నిధికి చేరుము''. అట్లే యని హనుమ మానవుని రూపము ధరించెను (40–44).

పామును పట్టబోవు గరుడునివలె వాయువేగముతో మారుతి వెంటనే నందిగ్రామమునకు వెళ్లెను (45). శృంగిబేరపురము చేరి, మారుతి గుహుని కలిసి, అత్యంతానందము నిండిన మనస్సుతో మధురముగా ఇట్లు మాటలాడెను – ''శ్రీమంతుడగు దాశరథి రాముడు, ధర్మాత్ముడు నీ స్నేహితుడు సీతతో, సౌమిత్రితో క్షేమముగా ఉన్నాడు. నీ కుశల మడిగినాడు (46 – 47). ఇపుడు భరద్వాజుని అజ్ఞపొంది రాఘవుడు రాగలడు. నీవు దేవుడగు రఘూత్తముని చూడగలవు (48)''. ఇట్లు ఆనందముతో పులకలుగల గుహునికి చెప్పి వేగవంతుడు మారుతి అత్యంత వేగముగా ఎగసెను (49).

సోఽపశ్యద్రామతీర్థం చ సరయూం చ మహానదీమ్.
తామతిక్రమ్య హనుమాన్నందిగ్రామం యయౌ ముదా. 50

క్రోశమాత్రే త్వయోధ్యాయాశ్చీరకృష్ణాజినాంబరమ్.
దదర్శ భరతం దీనం కృశమాశ్రమ వాసినమ్. 51

మలపంకవిదిగ్ధాంగం జటిలం వల్కలాంబరమ్.
ఫలమూలకృతాహారం రామచింతాపరాయణమ్. 52

పాదుకే తే పురస్కృత్య శాసయంతం వసుంధరామ్.
మంత్రిభిః పౌరముఖ్యైశ్చ కాషాయాంబరధారిభిః. 53

మృతదేహం మూర్తిమంతం సాక్షాద్ధర్మమివ స్థితమ్.
ఉవాచ ప్రాంజలిర్వాక్యం హనూమాన్మారుతాత్మజః. 54

యం త్వం చింతయసే రామం తాపసం దండకే స్థితమ్.
అనుశోచసి కాకుత్స్థః స త్వాం కుశలమబ్రవీత్. 55

ప్రియమాఖ్యామి తే దేవ శోకం త్యజ సుదారుణమ్.
అస్మిన్ముహూర్తే భ్రాత్రా త్వం రామేణ సహ సంగతః. 56

సమరే రావణం హత్వా రామః సీతామవాప్య చ.
ఉపయాతి సమృద్ధార్థః ససీతః సహలక్ష్మణః. 57

ఏవముక్తో మహాతేజా భరతో హర్షమూర్ఛితః.
పపాత భువి చాస్వస్థః కైకయీప్రియనందనః. 58

ఆలింగ్య భరతః శీఘ్రం మారుతిం ప్రియవాదినమ్.
ఆనందజైరశ్రుజలైః సిషేచ భరతః కపిమ్. 59

దేవో వా మానుషో వా త్వమనుక్రోశాదిహాగతః.
ప్రియాఖ్యానస్య తే సౌమ్య దదామి బ్రువతః ప్రియమ్. 60

గవాం శతసహస్రం చ గ్రామాణాం చ శతం వరమ్.
సర్వాభరణసంపన్నా ముగ్ధాః కన్యాస్తు షోడశ. 61

రామతీర్థమును, సరయూనదిని చూచి, దాటి సంతోషముగా నందిగ్రామము చేరెను. అయోధ్యనుండి క్రోసుదూరములో, నారచీరలు కృష్ణాజినము ధరించి, దీనుడై, కృశుడై, ఆశ్రమవాసియై యున్న భరతుని హనుమ చూచెను (51). దేహధ్యాస లేమిచే ఒడలంతయు మురికి నిండిపోవగా, జడలు ధరించి, వల్కలములు కట్టి, ఫలమూలములే ఆహారము కాగా, రామునే చింతించుచు, రామపాదుకలను పురస్కరించుకొని భూశాసనము చేయుచు, కాషాయాంబరధారులై మంత్రి పౌరముఖ్యులు పరివేష్టించియుండగా, మూర్తీభవించిన సాక్షాత్తు ధర్మదేవతవలె నిలిచిన భరతుని చూచి, అంజలించి మారుతాత్మజుడు హనుమ ఇట్లనెను (52-54) - ''తాపసుడు, దండకవాసియగు ఏ రామునికై నీవు చింతించుచుంటివో, ఎవరికై పరితాపము చెందుచుంటివో, అట్టి కకుత్స్థకులనందనుడు తన క్షేమమును తెలిపెను (55). దారుణశోకము వదలిపెట్టుము. నేను నీకు అతి ప్రియమైన వార్త తెలుపుదును. ఈ ముహూర్తములో నీ సోదరుడు రామునితో నీవు కలియగలవు (56).

యుద్ధమున రావణుని వధించి సీతను తిరిగి పొంది, సఫలమనోరథుడై సీతతో, లక్ష్మణునితో రాముడు ఇటకు వచ్చును (57)''. ఇట్లు చెప్పబడి మహాతేజుడగు భరతుడు ఆనందాతిరేకమున మూర్ఛపోయెను. కైకేయీ ప్రియనందనుడు స్పృహలేనివాడై భువి వ్రాలిపోయెను (58). కొంతవడికి తెప్పరిల్లి ప్రియవాదియగు మారుతిని గట్టిగా కౌగలించుకొని కపీశ్వరుని ఆనందబాష్పములతో భరతుడు అభిషేకించెను (59).

''నన్ను దయ చూడవచ్చిన నీవు దేవుడవా! మానవుడవా! ఇట్టి ప్రియమగు వార్త చెప్పిన నీకు నీకిష్టమైనది ఏదియైనను యిచ్చెదను చెప్పుము (60). లక్షగోవులా! శతాధిక సమృద్ధమగు గ్రామములా! ముగ్ధలగు సర్వాభరణ సుసంపన్నలగు పదునార్గురు కన్యలా! ఏది ప్రియము తెలుపుము'' అనుచు (61), చెప్పి మారుతికి

ఏవముక్త్వా పునః ప్రాహ భరతో మారుతాత్మజమ్,
బహూనీమాని వర్షాణి గతస్య సుమహద్వనమ్. 62

శృణోమ్యహం ప్రీతికరం మమ నాథస్య కీర్తనమ్,
కల్యాణీ బత గాథేయం లౌకికీ ప్రతిభాతి మే. 63

ఏతి జీవంతమానందో నరం వర్షశతాదపి,
రాఘవస్య హరీణాం చ కథమాసీత్సమాగమః. 64

తత్త్వమాఖ్యాహి భద్రం తే విశ్వసేయం వచస్తవ,
ఏవముక్తోఽథ హనుమాన్ భరతేన మహాత్మనా. 65

ఆచచక్షేఽథ రామస్య చరితం కృత్స్నశః క్రమాత్,
శ్రుత్వా తు పరమానందం భరతో మారుతాత్మజాత్. 66

ఆజ్ఞాపయచ్ఛత్రుహణం ముదా యుక్తం ముదాన్వితః,
దైవతాని చ యావంతి నగరే రఘునందన. 67

నానోపహారబలిభిః పూజయంతు మహాధియః,
సూతా వైతాలికాశ్చైవ బందినః స్తుతిపాఠకాః. 68

వారముఖ్యాశ్చ శతశో నిర్యాంత్వద్యైవ సంఘశః,
రాజదారాస్తథామాత్యాః సేనా హస్త్యశ్వపత్తయః. 69

బ్రాహ్మణాశ్చ తథా పౌరా రాజానో యే సమాగతాః,
నిర్యాంతు రాఘవస్యాద్య ద్రష్టుం శశినిభాననమ్. 70

భరతస్య వచః శ్రుత్వా శత్రుఘ్నపరిచోదితాః,
అలఞ్చక్రుశ్చ నగరీం ముక్తారత్నమయోజ్జ్వలైః. 71

తోరణైశ్చ పతాకాభిర్విచిత్రాభిరనేకధా,
అలంకుర్వంతి వేశ్మాని నానాబలివిచక్షణాః. 72

నిర్యాంతి వృందశః సర్వే రామదర్శనలాలసాః,
హయానాం శతసాహస్రం గజానామయుతం తథా. 73

రథానాం దశసాహస్రం స్వర్ణసూత్రవిభూషితమ్,
పారమేష్ఠ్యన్యుపాదాయ ద్రవ్యాణ్యుచ్చావచాని చ. 74

తిరిగి భరతుడిట్లు చెప్పెను - ''ఘోరాటవులకు నా స్వామి వెడలిన యిన్ని సంవత్సరముల పిదప నా ప్రభువు ప్రియ సమాచారము నేడు వింటిని గదా! బ్రతికియుండినచో నూరేండ్లకైనను సరే మానవుడు ఆనందము పొందగలడు అన్న లోకోక్తి నేడు నిజమైనది. నీకు శుభమగుగాక! రఘునాథునితో వానరులకు ఎట్లు సమాగమము కలిగెను? నీవు చెప్పుము. నిన్ను నేను విశ్వసించెదను'' ఇట్లనగా మహాత్ముడగు భరతునికి హనుమంతుడు (62-65), రామచరితమును క్రమముగా విస్తరముగా వినిపించెను. మారుతివలన విన్న ఆ చరిత్ర భరతునకు అత్యంత ఆనందము కలిగించెను (66). అతడు వెంటనే సంతోషముతో ఆనందపరవశుడైన శత్రుఘ్నునికి ఇట్లు ఆజ్ఞాపించెను - ''రఘునందనా! నగరములో ఎక్కడెక్కడ ఏ యే దేవళములుండినవో అన్నిచోట్ల దేవతలు నానా ఉపహార బలులతో పూజింపబడుదురుగాక! మహాధీశాలురు సూత, వైతాళిక, వందిమాగధులు, వారకాంతలు వందలాదిగా సంఘములై బయలుదేరుదురు గాక! రాజభార్యలు (తల్లులు), అమాత్యులు, గజ తురగ పదాతి దళములు, బ్రాహ్మణులు, పౌరులు, రాముని రాకకై వచ్చిన రాజులు, చంద్రమండల సంకాశుడౌ రాఘవుని చూడ యిపుడే బయలుదేరుదురు గాక!'' (67-70).

భరతుని మాట విని, శత్రుఘ్నుని ఆదేశము మేరకు నగరమును అలంకరించిరి. ముత్యములు, రత్నములు పొదిగిన తోరణములు, చిత్రవిచిత్రములగు పతాకములు అందందు ఏర్పరచిరి. అలంకారమునందు నేర్పరులు ఇండ్లను రకరకములు అలంకరించిరి. రామ దర్శన లాలసులై అందరు గుంపులు గుంపులుగా బయలు దేరి, అతనికి సమర్పించుటకై లక్షగుఱ్ఱములు, పదివేల ఏనుగులు, బంగారు పగ్గముల పదివేల రథములు, రకరకములగు ఐశ్వర్యసూచకములగు వస్తువులు కొని వెడలిరి (71-74).

తతస్తు శిబికారూఢా నిర్యయూ రాజయోషితః,
భరతః పాదుకేన్యస్య శిరస్యేవ కృతాంజలిః. 75

శత్రుఘ్నసహితో రామం పాదచారేణ నిర్యయౌ,
తదైవ దృశ్యతే దూరాద్విమానం చంద్రసన్నిభమ్. 76

పుష్పకం సూర్యసంకాశం మనసా బ్రహ్మనిర్మితమ్,
ఏతస్మిన్ భ్రాతరౌ వీరౌ వైదేహ్యా రామలక్ష్మణౌ. 77

సుగ్రీవశ్చ కపిశ్రేష్ఠో మంత్రిభిశ్చ విభీషణః,
దృశ్యతే పశ్యత జనా ఇత్యాహ పవనాత్మజః. 78

తతో హర్షసముద్భూతో నిస్వనో దివమస్పృశత్,
స్త్రీబాలయువవృద్ధానాం రామోఽయమితి కీర్తనాత్.79

రథకుఞ్జరవాజిస్థా అవతీర్య మహీం గతాః,
దదృశుస్తే విమానస్థం జనాః సోమమివాంబరే. 80

ప్రాఞ్జలిర్భరతో భూత్వా ప్రహృష్టో రాఘవోన్ముఖః,
తతో విమానాగ్రగతం భరతో రాఘవం ముదా. 81

వవందే ప్రణతో రామం మేరుస్థమివ భాస్కరమ్,
తతో రామాభ్యనుజ్ఞాతం విమానమపతద్భువి. 82

ఆరోపితో విమానం తద్భరతః సానుజస్తదా,
రామమాసాద్య ముదితః పునరేవాభ్యవాదయత్. 83

సముత్థాప్య చిరాద్దృష్టం భరతం రఘునందనః,
భ్రాతరం స్వాంకమారోప్య ముదా తం పరిషస్వజే. 84

తతో లక్ష్మణమాసాద్య వైదేహీం నామ కీర్తయన్,
అభ్యవాదయత ప్రీతో భరతః ప్రేమవిహ్వలః. 85

సుగ్రీవం జాంబవంతం చ యువరాజం తథాంగదమ్,
మైందద్వివిదనీలాంశ్చ ఋషభం చైవ సస్వజే. 86

సుషేణం చ నలం చైవ గవాక్షం గంధమాదనమ్,
శరభం పనసం చైవ భరతః పరిషస్వజే. 87

సర్వే తే మానుషం రూపం కృత్వా భరతమాదృతాః,
పప్రచ్ఛుః కుశలం సౌమ్యాః ప్రహృష్టాశ్చ ప్లవంగమాః.88

అంతట పల్లకీలపై రాణివాసము కదలినది. భరతుడు పాదుకల శిరస్సున ధరించి కృతాంజలియై, శత్రుఘ్నుడు తోడురాగా, పాదచారియై బయలుదేరెను. అక్కడనుండి దూరమునగా చంద్రసమానమైన కాంతిగల పుష్పకవిమానము (75-76), సూర్యప్రకాశవంతము, బ్రహ్మచే మనసుతో నిర్మించబడినది కనవచ్చినది. హనుమ ఇట్లు చెప్పెను - ''ప్రజలారా! చూడుడు - ఈ విమానము లోనే జానకీ సహితముగా వీరసోదరులు రామ లక్ష్మణులు కపిరాజు సుగ్రీవుడు మంత్రులతో విభీషణుడు కనబడు చున్నారు'' (77-78). అంతలో ''రాముడు అడుగో! రాముడు అడుగో!'' అనుచు స్త్రీ బాల యువ వృద్ధులు అందరు కీర్తించగా ఆనంద సముద్భవమై ఆ ధ్వని ఆకసముదాక ప్రాకెను (79). అందరు రథ హస్తి అశ్వములను దిగి నేల నిలిచి ఆకసమున చంద్రునివలె నున్న విమానములో వారిని చూచిరి (80).

భరతుడు ప్రహృష్టుడై అంజలి ఘటించి, రాఘవునకు ఎదురేగెను. విమానమునకు ఎదురువెళ్లిన భరతుడు రాఘవునికి సంతోషముతో మేరువుపై నున్న సూర్యునికివలె మిక్కిలి వినయముతో నమస్కరించెను. రామానుజ్ఞచే విమానము క్రిందికి దిగెను (81-82). భరతుడు శత్రుఘ్నుడు విమానమునెక్కి రాముని చేరి, సంతసముగా మరల నమస్కరించిరి (83).

చిరకాలమునకు కానవచ్చిన భరతుని, సోదరుడు రాముడు లేవదీసి ఒడిలో కూర్చుండబెట్టుకొని ఆనందముగా కౌగలించుకొనెను (84). అంతట లక్ష్మణునివంతకు, సీతాదేవిని చేరి పేరు చెప్పుకొని ప్రేమభావము ఉప్పొంగగా భరతుడు నమస్కరించెను (85). సుగ్రీవ, జాంబవంత, యువరాజు అంగద, మైంద, ద్వివిద, నీల, ఋషభులను కౌగలించుకొనెను (86). సుషేణ, నల, గవాక్ష, గంధమాదన, శరభ, పనసులను కూడా భరతుడు ఆలింగనము చేసికొనెను (87). వారందరు మానవ రూపములు దాల్చి భరతునిచే సత్కారము పొందిరి. సౌమ్యులు, ప్రసన్నమతులు అయినవారుకూడా భరతుని కుశలమడిగిరి (88). అంతట సుగ్రీవుని కౌగలించుకొని

తతః సుగ్రీవమాలింగ్య భరతః ప్రాహ భక్తితః,
త్వత్సహాయేన రామస్య జయోఽభూద్రావణో హతః. 89

త్వమస్మాకం చతుర్ణాం తు భ్రాతా సుగ్రీవ పంచమః,
శత్రుఘ్నశ్చ తదా రామమభివాద్య సలక్ష్మణమ్. 90

సీతాయాశ్చరణౌ పశ్చాద్వవందే వినయాన్వితః,
రామో మాతరమాసాద్య వివర్ణాం శోకవిహ్వలామ్. 91

జగ్రాహ ప్రణతః పాదౌ మనో మాతుః ప్రసాదయన్,
కైకేయీం చ సుమిత్రాం చ ననామేతరమాతరౌ. 92

భరతః పాదుకే తే తు రాఘవస్య సుపూజితే,
యోజయామాస రామస్య పాదయోర్భక్తిసంయుతః. 93

రాజ్యమేతన్న్యాసభూతం మయా నిర్యాతితం తవ,
అద్య మే సఫలం జన్మ ఫలితో మే మనోరథః. 94

యత్పశ్యామి సమాయాత
మయోధ్యాం త్వామహం ప్రభో,
కోష్ఠాగారం బలం కోశం
కృతం దశగుణం మయా. 95

త్వత్తేజసా జగన్నాథ పాలయస్వ పురం స్వకమ్,
ఇతి బ్రువాణం భరతం దృష్ట్వా సర్వే కపీశ్వరాః. 96

ముముచుర్నేత్రజం తోయం ప్రశశంసుర్ముదాన్వితాః,
తతో రామః ప్రహృష్టాత్మా భరతం స్వాంకగం ముదా. 97

యయౌ తేన విమానేన భరతస్యాశ్రమం తదా,
అవరుహ్య తదా రామో విమానాగ్ర్యాన్మహీతలమ్. 98

అబ్రవీత్పుష్పకం దేవో గచ్ఛ వైశ్రవణం వహ,
అనుగచ్ఛానుజానామి కుబేరం ధనపాలకమ్. 99

రామో వసిష్ఠస్య గురోః పదాంబుజం
నత్వా యథా దేవగురోః శతక్రతుః,
దత్త్వా మహార్హాసనముత్తమం గురో
రుపావివేశాథ గురోః సమీపతః. 100

భరతుడు భక్తితో ఇట్లనెను - "నీ సాయమువలననే రాముడు జయము సాధించెను (89). రావణుడు హతమారెను. నీవు మా నలుగురకు ఐదవ సోదరుడవు". శత్రుఘ్నుడు అంతట రామలక్ష్మణులకు నమస్కరించెను (90). వినయముతో సీత చరణములకు నమస్కరించెను. రాముడు వివర్ణయై, శోకపరితప్తురాలగు తల్లిని చేరి, అతి వినీతభావముతో చరణము స్పృశించి చిత్తమునకు ప్రసన్నత కలిగించెను. అట్లే కైకేయి, సుమిత్ర ఇతర తల్లులకు నమస్కరించెను (91-92).

ఇన్నినాళ్లుగా బాగుగా పూజించిన రామ పాదుకలను, భరతుడు రాముని పాదములకు భక్తియుతుడై తొడిగెను (93). "ప్రభూ! న్యాసరూపముగా ఉంచబడిన రాజ్యమును నీవు స్వీకరింపుము. ఓ ప్రభూ! ఈనాటికి మీరు అయోధ్యకు తిరిగి వచ్చినందున, నేడు నా జన్మ సఫలమైనది. నా మనోరథము ఈడేరినది (94). నీ తేజస్సుచే కోశాగారము, ధాన్యాగారము, స్కంధావారము నాచేత పదిరెట్లు చేయబడినవి (95).

"జగన్నాథా! నీ పురమునిక పాలించుకొనుము". ఇట్లు చెప్పుచున్న భరతుని చూచి అందరు వానరవీరులు కన్నీరు నించిరి. సంతోషముతో అతనిని ప్రశంసించిరి. అంతట రాముడు ఆనందతరంగిత హృదయుడై భరతుడు తన అంకమందుండగా అదే విమానముపై భరతాశ్రమమునకు పోయెను. అక్కడ విమానము నుండి నేలను దిగెను (96-98).

రాముడంత పుష్పకమునకు ఇట్లు చెప్పెను - "వాహనమా! కుబేరునికడకు పొమ్ము! అనుమతి యిచ్చు చుంటిని. ధనపాలుడు కుబేరునే చేరుకొనుము" (99).

ఇంద్రుడు బృహస్పతికి నమస్కరించినట్లు రాముడు వశిష్ఠునికి నమస్కరించి, గురువునకు గొప్పదగు అర్హమగు ఆసనమిచ్చి అతనిని కూర్చుండబెట్టి, తాను గురువు సమీపమున కూర్చుండెను (100).

ఇది శ్రీమదధ్యాత్మరామాయణాంతర్గత ఉమామహేశ్వరసంవాదములో యుద్ధకాండ చతుర్దశ సర్గము ||14||

---- ★★★★ ----

ఓం

# పంచదశ సర్గము

## శ్రీరామ పట్టాభిషేకము

### శ్రీమహాదేవ ఉవాచ

తతస్తు కైకయీపుత్రో భరతో భక్తిసంయుతః,
శిరస్యఞ్జలిమాధాయ జ్యేష్ఠం భ్రాతరమబ్రవీత్. 1

మాతా మే సత్కృతా రామ దత్తం రాజ్యం త్వయా మమ,
దదామి తత్తే చ పునర్యథా త్వమదదా మమ. 2

ఇత్యుక్త్వా పాదయోర్భక్త్యా సాష్టాంగం ప్రణిపత్య చ,
బహుధా ప్రార్థయామాస కైకేయ్యా గురుణా సహ. 3

తథేతి ప్రతిజగ్రాహ భరతాద్రాజ్యమీశ్వరః,
మాయామాశ్రిత్య సకలాం నరచేష్టాముపాగతః. 4

స్వారాజ్యానుభవో యస్య సుఖజ్ఞానైకరూపిణః
నిరస్తాతిశయానందరూపిణః పరమాత్మనః. 5

మానుషేణ తు రాజ్యేన కిం తస్య జగదీశితుః,
యస్య భ్రూభంగమాత్రేణ త్రిలోకీ నశ్యతి క్షణాత్. 6

యస్యానుగ్రహమాత్రేణ భవంత్యాఖండలశ్రియః,
లీలాసృష్టమహాసృష్టేః కియదేతద్రమాపతేః. 7

తథాపి భజతాం నిత్యం కామపూరవిధిత్సయా
లీలామానుషదేహేన సర్వమప్యనువర్తతే. 8

తతః శత్రుఘ్నవచనాన్నిపుణః శ్మశ్రుకృంతనః,
సంభారాణ్యభిషేకార్థమానీతా రాఘవస్య హి. 9

పూర్వం తు భరతే స్నాతే లక్ష్మణే చ మహాత్మని
సుగ్రీవే వానరేంద్రే చ రాక్షసేంద్రే విభీషణే. 10

విశోధితజటః స్నాతశ్చిత్రమాల్యానులేపనః,
మహార్హవసనోపేతస్తస్థౌ తత్ర శ్రియా జ్వలన్. 11

ప్రతికర్మ చ రామస్య లక్ష్మణశ్చ మహామతిః,
కారయామాస భరతః సీతాయా రాజయోషితః. 12

మహార్హవస్త్రాభరణైరలంచక్రుః సుమధ్యమామ్,
తతో వానరపత్నీనాం సర్వాసామేవ శోభనా. 13

శ్రీమహాదేవుడిట్లనెను - ''ఓ పార్వతీ! అంతట కైకేయి పుత్రుడు భరతుడు భక్తి సంయుతుడై శిరస్సున అంజలి ధరించి, అన్నతో యిట్లనెను (1) - ''నీ యానతిని మాతల్లి సత్కృతయైనది. నీచే నాకు ప్రసాదించబడిన రాజ్యము మరల అదేవిధముగా నీకు తిరిగి యిచ్చుచుంటిని (2)''. ఇట్లు చెప్పి పాదములకు భక్తితో నమస్కరించి, సాష్టాంగపడి, కైకేయితో, గురులతో కూడి రాముని వివిధములుగా రాజ్యము నంగీకరింపచేయుటకు ప్రార్థించెను (3). 'అట్లే'యని మాయను ఆశ్రయించి సకలములైన నరచేష్ట చేయుచున్న ఈశ్వరుడగు రాముడు, భరతునినుండి రాజ్యమును అంగీకరించెను (4). సుఖజ్ఞానైక రూపమగు, వైకుంఠరాజ్యానుభవము కలవాడు అవధి లేని ఆనందమే రూపమైనవాడు అగు పరమాత్మకు ఈ అల్పమగు మానవరాజ్యము ఎందులకు? ఎవని కనుబొమల కదలిక మాత్రమున మూడులోకములు నశించునో (5-6), ఎవరి అనుగ్రహమాత్రమున అఖండ లక్ష్మీసంపద లభించునో, అవలీలగా సర్వసృష్టిని గావించగల మహానుభావునికి రమాపతికి ఈ రాజ్యమెంతటిది (7)? అయినను తనను నిత్యము సేవించువారి కోరికలు ఈడేరచేయు కోరికతో లీలామానుష దేహముతో లోకము ననుసరించి ప్రవర్తించును (8).

అంతట శత్రుఘ్నుని ఆజ్ఞచే నిపుణుడగు క్షురకుడు పిలువబడెను. రాఘవుని పట్టాభిషేకమునకై సంబారములు కూర్చబడెను. మొదటగా భరతుడు స్నానము చేసిన తరువాత, మహాత్ముడగు లక్ష్మణుడు స్నానమాడిన పిదప, వానరేంద్రుడు సుగ్రీవుడు, రాక్షసేంద్రుడు విభీషణుడు (9-10), స్నానమాడిన పిదప, రాముడు జడలు విడిచి స్నానమాడి చిత్రములగు మాలలతో, అంగరాగములతో, గొప్పవస్త్రములతో, శ్రీమంతమగు రూపముతో ప్రకాశించుచు నిలిచెను (11). మహామతియగు లక్ష్మణుడు భరతుడు రాముని అలంకరించగా రాజకాంతలు సుమధ్యమయగు సీతకు రాజోచితములగు వస్త్ర ఆభరణములతో అలంకరించిరి. పుత్రవాత్సల్యముగల కౌసల్య అత్యంత ప్రేమతో సకల

అకారయత కౌసల్యా ప్రహృష్టా పుత్రవత్సలా,
తతః స్యందనమాదాయ శత్రుఘ్నవచనాత్సుధీః. 14

సుమంత్రః సూర్యసంకాశం యోజయిత్వాగ్రతః స్థితః,
ఆరురోహ రథం రామః సత్యధర్మపరాయణః. 15

సుగ్రీవో యువరాజశ్చ హనుమాంశ్చ విభీషణః,
స్నాత్వా దివ్యాంబరధరా దివ్యాభరణభూషితాః. 16

రామమన్వీయురగ్రే చ రథాశ్వగజవాహనాః,
సుగ్రీవపత్న్యః సీతా చ యయుర్యానైః పురం మహత్.17

వజ్రపాణిర్యథా దేవైర్హరితాశ్వరథే స్థితః,
ప్రయయౌ రథమాస్థాయ తథా రామో మహత్పురమ్.18

సారథ్యం భరతశ్చక్రే రత్నదండం మహాద్యుతిః,
శ్వేతాతపత్రం శత్రుఘ్నో లక్ష్మణో వ్యజనం దధే. 19

చామరం చ సమీపస్థో న్యవీజయదరిందమః,
శశిప్రకాశం త్వపరం జగ్రాహాసురనాయకః. 20

దివిజైః సిద్ధసంఘైశ్చ ఋషిభిర్దివ్యదర్శనైః
స్తూయమానస్య రామస్య శుశ్రువే మధురధ్వనిః. 21

మానుషం రూపమాస్థాయ వానరా గజవాహనాః
భేరీశంఖనినాదైశ్చ మృదంగపణవానకైః. 22

ప్రయయౌ రాఘవశ్రేష్ఠస్తాం పురీం సమలంకృతామ్,
దదృశుస్తే సమాయాంతం రాఘవం పురవాసినః. 23

దూర్వాదలశ్యామతనుం మహార్హ-
కిరీటరత్నాభరణాంచితాంగమ్,
ఆరక్తకంజాయతలోచనాంతం
దృష్ట్వా యయుర్మోదమతీవ పుణ్యాః. 24

విచిత్రరత్నాంచితసూత్రనద్ధ
పీతాంబరం పీనభుజాంతరాలమ్,
అనర్ఘ్యముక్తాఫలదివ్యహారై-
ర్విరోచమానం రఘునందనం ప్రజాః. 25

సుగ్రీవముఖ్యైర్హరిభిః ప్రశాంతైః
ర్నిషేవ్యమాణం రవితుల్యభాసమ్,
కస్తూరికాచందనలిప్తగాత్రం
నివీతకల్పద్రుమపుష్పమాలమ్. 26

వానరపత్నులను స్వయముగా అలంకరించెను. అంతట శత్రుఘ్నుని మాటచే ధీమంతుడగు సుమంత్రుడు సూర్యకాంతి కలిగిన రథమును గుఱ్ఱములు పూన్చి కొనివచ్చి ముందు నిలిపెను. సత్యధర్మ పరాయణుడగు రాముడు రథమును అధిరోహించెను (12-15).

సుగ్రీవ, అంగద, హనుమ, విభీషణులు స్నానము చేసి దివ్యాంబరములు, దివ్యభూషణములు ధరించి, రథ అశ్వ గజ వాహనులై రామునికి ముందు వెనుకల అన్వయించిరి. సీత, సుగ్రీవ పత్నులు సుందరములగు పల్లకీలలో నగరమునకు బయలు దేరిరి (16-17).

హరితవర్ణపు తురగముల రథముపై ఇంద్రుడు దేవతలు పరివేష్టించ వెడలినట్లు, రాముడును రథమందు కూర్చుండి పురమునకు వెడలెను (18). మహాతేజస్వియగు భరతుడు సారథ్యము, రత్నదండయుతమగు శ్వేతఛత్రము శత్రుఘ్నుడు, వ్యజనమును లక్ష్మణుడు వహించగా (19), సమీపముననే యుండి, అరిందముడగు సుగ్రీవుడు, అసుర నాయకుడు విభీషణుడు చంద్రప్రభాభాసమానమగు చామరములు దాల్చిరి (20).

ఆ సమయమున దివిజులు, సిద్ధ సంఘములు, దివ్యదర్శనులగు ఋషులు రాముని స్తుతించు మధుర ధ్వని వినబడసాగెను (21). వానరులందరు నరరూపులై గజ వాహనులై, అనుసరింప, భేరీ శంఖ నినాదములతో మృదంగ పణవ ఆనకముల ధ్వనులతో రాముడు చక్కగా అలంకరింప బడిన పురములోని కేగెను. అంతట పురవాసులందరు ఉత్సవసంబారములతో రాముడు వచ్చుటను చూచిరి (22-23).

దూర్వారదళమువంటి శ్యామలగాత్రుని, గొప్పవగు కిరీట రత్న ఆభరణములచేత అలంకరింపబడిన వానిని, ఎర్రనిపద్మపురేకులవంటి అందమైన కన్నులు గలవానిని, విచిత్రములగు రత్నములతో గూడి బంగారు జరిపని తనము గల పీతాంబరధారిని, బలిష్ఠమగు భుజముల అంతర్భాగము గలవానిని, వెలలేని ముత్యముల దివ్య హారముల శోభిల్లువాని, కపిచాంచల్యమును వీడి శాంత చిత్తులైన సుగ్రీవాదిప్రముఖులచే సేవింపబడువానిని, సూర్యకాంతి వంటి కాంతిగలవానిని, కస్తూరి చందనముల లేపనములు అలదుకొన్నవానిని, బాగుగా కూర్చబడిన కల్పతరు పూల మాలలు కలవానిని, రఘునందనుని చూచి అత్యంత భాగ్య శాలురగు ఆ ప్రజలు అతుల ఆనందమొందిరి (24-26).

శ్రుత్వా స్త్రియో రామముపాగతం ముదా
ప్రహర్షవేగోత్ఫుల్లితాననశ్రియః.
అపాస్య సర్వం గృహకార్యమాహితం
హర్మ్యాణి చైవారురుహుః స్వలంకృతాః. 27

దృష్ట్వా హరిం సర్వదృగుత్సవాకృతిం
పుష్పైః కిరంత్యః స్మితశోభితాననాః.
దృగ్భిః పునర్నేత్రమనోరసాయనం
స్వానందమూర్తిం మనసాభిరేభిరే. 28

రామః స్మితస్నిగ్ధదృశా ప్రజాస్తథా
పశ్యన్ప్రజానాథ ఇవాపరః ప్రభుః.
శనైర్జగామాథ పితుః స్వలంకృతం
గృహం మహేంద్రాలయసన్నిభం హరిః. 29

ప్రవిశ్య వేశ్మాన్తరసంస్థితో ముదా
రామో వవన్దే చరణౌ స్వమాతుః,
క్రమేణ సర్వాః పితృయోషితః ప్రభు-
ర్ననామ భక్త్యా రఘువంశకేతుః. 30

తతో భరతమాహేదం రామః సత్యపరాక్రమః,
సర్వసంపత్సమాయుక్తం మమ మందిరముత్తమమ్. 31

మిత్రాయ వానరేంద్రాయ సుగ్రీవాయ ప్రదీయతామ్.
సర్వేభ్యః సుఖవాసార్థం మందిరాణి ప్రకల్పయ. 32

రామేణైవం సమాదిష్టో భరతశ్చ తథాకరోత్,
ఉవాచ చ మహాతేజాః సుగ్రీవం రాఘవానుజః. 33

రాఘవస్యాభిషేకార్థం చతుస్సింధుజలం శుభమ్,
ఆనేతుం ప్రేషయస్వాశు దూతాంస్త్వరితవిక్రమాన్. 34

ప్రేషయామాస సుగ్రీవో జాంబవంతం మరుత్సుతమ్,
అంగదం చ సుషేణం చ తే గత్వా వాయువేగతః. 35

జలపూర్ణాన్ శాతకుంభకలశాంశ్చ సమానయన్,
ఆనీతం తీర్థసలిలం శత్రుఘ్నో మంత్రిభిః సహ. 36

రాఘవస్యాభిషేకార్థం వసిష్ఠాయ న్యవేదయత్,
తతస్తు ప్రయతో వృద్ధో వసిష్ఠో బ్రాహ్మణైః సహ. 37

రామం రత్నమయే పీఠే ససీతం సంన్యవేశయత్,
వసిష్ఠో వామదేవశ్చ జాబాలిర్గౌతమస్తథా. 38

అయోధ్యానగర స్త్రీలు రాముడు ఏతెంచువార్త విని ఆనందించి అత్యంతసంతసమున ముఖములు విప్పారగా, మొదలుపెట్టిన ఇంటిపనులు ఎక్కడివానినక్కడ వదలిపెట్టి తమను తామలంకరించుకొని మేడలను అధిరోహించిరి (27). రాముని రూపమున నున్న 'సర్వదృక్' నాముడగు హరిని, అతని రమణీయాకృతిని చూచి, చిరునవ్వులవెలుగు ముఖములు కల స్త్రీలందరు అతనిపై పుష్పములు జల్లిరి. వారు కనులకు మనసుకు రసాయన స్వరూపుడు ఆనంద మూర్తియగు అతనిని చూపులతో మొదట, మనసుతో తదుపరి ఆలింగనము చేసికొనిరి (28).

విష్ణుభగవానుడగు రాముడు చిరునగవుతో, ప్రేమపూరితమగు దృక్కులతో తన ప్రజలను ఆప్యాయంగా చూచుచు అపరలోకపాలునివలె నెమ్మది నెమ్మదిగా నడుతూ ఇంద్రుని అంతఃపురమువలె అలంకరింపబడిన తన తండ్రి గృహమునకు చేరెను (29).

రాజభవనములోనికి వెళ్లి రాముడు అతి ప్రసన్న చిత్తముతో తన తల్లి కౌసల్య చరణములకు ప్రణమిల్లెను. రఘువంశ శిరోమణి యగు ఆ ప్రభువు ఇతర తల్లులకు కూడా నమస్కరించెను (30).

అంతట సత్యపరాక్రముడగు రాముడు భరతునితో ఈ మాట చెప్పెను - ''సర్వ సంపదలతో నున్న ఉత్తమమగు నా మందిరమును మిత్రుడు సుగ్రీవునికి ఇమ్ము. మిగలినవారికి సుఖనివాసము కొరకు భవంతులు ఏర్పరచుము'' (31-32).

రామునిచే యిట్లు చెప్పబడిన భరతుడు అటులనే చేసెను. అంతట తేజస్వంతుడగు భరతుడు సుగ్రీవునితో (33), ''శ్రీరాముని అభిషేకించుటకు నాల్గు సముద్రముల నుండి మంగళతీర్థమును గొనితెచ్చుటకు శీఘ్రముగా వెళ్లు దూతలను పంపుము'' (34) అని చెప్పెను. ఆ మాట విని సుగ్రీవుడు జాంబవంతుని, హనుమను, అంగదుని, సుషేణుని నియోగించెను. వారు వాయు వేగమున వెళ్లి బంగారుకలశములలో సముద్ర ఉదకము గొనివచ్చిరి. అటుల తెచ్చిన తీర్థమును శత్రుఘ్నుడు మంత్రులతో గూడి, శ్రీరాముని పట్టాభిషేకమునకై వశిష్ఠునికి అప్పగించెను. అంతట సమాహితుడై వృద్ధుడగు వశిష్ఠుడు బ్రాహ్మణులతో గూడి, రత్నమయపీఠమందు సీతతో సహా రాముని కూర్చుండబెట్టెను. వశిష్ఠ, వామదేవ, జాబాలి,